# రావిశాస్త్రి నవలా ప్రపంచం

పరిశోధన
**మందడి మాధవరెడ్డి**

పర్యవేక్షణ
**ఆచార్య సి. ఆనందారామం**

పి.హెచ్.డి. పట్టం కోసం
హైదరాబాదు విశ్వవిద్యాలయానికి
సమర్పించిన సిద్ధాంత వ్యాసం

**1996**

# DEPARTMENT OF TELUGU
# SCHOOL OF HUMANITIES
## UNIVERSITY OF HYDERABAD
### HYDERABAD

June3,1996

**CERTIFICATE**

This is to certfy that I, ***M.MADHAVA REDDY***, have carried out the reseach emboided in the present thisis for the full period prescribed under Ph.D Ordinances of the university. My topic of the Ph.D programme is **"RAAVI SASTRY NAVALAA PRAPANCHAM"**.

I declare to the best of my knowledge that no part of this thesis was earlier submitted for the award of research Degree of any University

**Head**
**Department of telugu**

Dr. R. S[illegible]ARI
Professor and Head
Department of Telugu
University of Hyderabad
Central University Post
HYDERABAD-500 134

**M.MADHAVA REDDY**
**Ph.D Reg No:OH 5063**

**Dean**
**School of Humanities**

DEAN
SCHOOL OF HUMANITIES
University of Hyderabad,
Hyderabad-500 134.

**Signature of the Supervisor**

# ప్రవేశిక

ఆధునిక తెలుగు సాహిత్య రంగంలో రాచకొండ విశ్వనాథ శాస్త్రి గారి పేరు రావిశాస్త్రి గా సుపరిచితం. ఈయన 1938 ప్రాంతంనుండి రచనలు చేయడం ప్రారంభించినా 'అల్పజీవి', సారాకథలు నుండే ప్రశస్తి చెందారు. మార్క్సిస్టు దృక్పథంతో రచనలు చేసే రచయితగా ఎదగడం ప్రారంభించారు.

వృత్తిరీత్యా న్యాయవాది, ప్రవృత్తి రీత్యా రచయిత అయిన రావిశాస్త్రి తన క్లయింట్ల జీవన విధానం, వారి చుట్టూ అల్లుకొని వున్న ప్రభుత్వ యంత్రాంగ స్వరూపాన్ని కేంద్రంగా చేసుకొని రచించారు. 'అల్పజీవి' నుండి 'ఇల్లు' దాకా ఆయన వ్రాసిన నవలలు 'ఏడే' అయినా ప్రపంచంలోని పీడితులు, పీడకులు బడుగు వర్గం, మధ్యతరగతి వర్గం, ఉన్నత వర్గం, లంపెన్ వర్గాలకు చెందిన ప్రజల జీవన విధానాన్ని, వారి సాంఘిక, ఆర్థిక సంబంధాలను ఎంతో స్పష్టంగా చిత్రించారు. అంతేకాకుండా పోలీసు, న్యాయ, వైద్య వ్యవస్థల పని తీరును వాటి వైఫల్యాలను, ప్లీడర్లు, కౌన్సిలర్లు, కాంట్రాక్టర్ల స్వరూప

స్వభావాలనూ, వేశ్యాగృహాల నిర్వాహణ వాటికి పోలీసులు, రాజకీయ నాయకుల అండదండలు, పురుష స్వామ్య వ్యవస్థలో దగాపడ్డ స్త్రీలు వారి నికృష్ట జీవన విధానంతో పాటు నేటి సామాజిక వ్యవస్థ యొక్క విషసంస్కృతిని మన కళ్ళముందుంచారు రావిశాస్త్రి.

మాట్లాడే భాష వేరు. సాహిత్య భాష వేరు. సాహిత్య భాషకే శైలి ప్రాణం. రావిశాస్త్రి తన రచనల్లో ప్రధానంగా ఉపయోగించిన భాష విశాఖ మాండలికమే అయినా సందర్భోచితంగా కవితాత్మక శైలిలో విశిష్టమైన వర్ణనలు చేశారు. ఆ వర్ణనల సందర్భంగా రావిశాస్త్రి ఉపయోగించినన్ని ఉపమ (సిమిలి) లు తెలుగు వచన సాహిత్యంలో ఎవరూ ఉపయోగించ లేదంటే అతిశయోక్తి కాదు. ఈ ఉపమలను రావిశాస్త్రి గారు తన శైలికి ప్రాణమైన వ్యంగ్యధ్వని పదును పెంచుకోవడానికి చక్కగా వినియోగించుకున్నారు.

ఈ సిద్ధాంత వ్యాసంలో అభ్యుదయ నవలా సాహిత్య యుగకర్తగా రావిశాస్త్రిని నిరూపించి వారి నవలల్లోని

పాత్ర చిత్రణ , శైలి పరిశీలన చేసి విశిష్టమైన వర్ణనలను వ్యాఖ్యానించడం జరిగింది.

"రావిశాస్త్రి నవలా ప్రపంచం" అన్న అంశం మీద పరిశోధన చేయడానికి అవకాశం కల్పించిన నాటి తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్య కె.కె. రంగనాథాచార్యులు గారికి,

ప్రస్తుత తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్య రవ్వా శ్రీహరి గారికి,

నా ఈ పరిశోధనా కార్యక్రమంలో పర్య-వేక్షకులుగా వుంటూ ఎంతో వాత్సల్యంతో తగిన విధంగా తమ సంపూర్ణ సహకారాన్ని అందజేసి సిద్ధాంత వ్యాసానికి ఈ రూపాన్ని సంతరింపజేసిన మాతృమూర్తి ఆచార్య సి. ఆనందా-రామం గారికి,

అడిగిన వెంటనే తమ సహాయాన్నందించిన తెలుగు శాఖ బోధనేతర సిబ్బంది భవాని, పరమేశ్వర్లకు, నా హితులు, స్నేహితులకు హృదయపూర్వక కృతజ్ఞతలు.

# విషయ సూచిక

పుట సంఖ్య

1. అభ్యుదయ నవలా సాహిత్యంలో యుగకర్తగా రావిశాస్త్రి 1 - 39

1.1. రావిశాస్త్రి యుగం 28 - 29

1.2. రావిశాస్త్రిపై ఇతరుల ప్రభావం 29 - 30

1.3. ఇతరులపై రావిశాస్త్రి ప్రభావం 30 - 32

1.3.1. బీనాదేవిపై రావిశాస్త్రి ప్రభావం 32 - 37

1.3.2. భూషణంపై రావిశాస్త్రి ప్రభావం 38 - 39

2. రావిశాస్త్రి నవలలు - కథాపరిచయం 40 - 133

2.1. అల్పజీవి 43 - 50

2.2. రాజు-మహిషి 51 - 64

2.3. గోవులొస్తున్నాయి జాగ్రత్త 65 - 75

2.4. రత్తాలు - రాంబాబు 76 - 95

2.5. సొమ్ములు పోనాయండి 96 - 113

2.6. మూడు కథల బంగారం — 114 - 123

2.7. ఇల్లు — 124 - 133

3. రావిశాస్త్రి నవలలు - పాత్రచిత్రణ — 134 - 254

3.1. అల్పజీవి — 141 - 155

3.2. రాజు-మహిషి — 156 - 185

3.3. గోవులొస్తున్నాయి జాగ్రత్త — 186 - 194

3.4. రత్తాలు - రాంబాబు — 195 - 208

3.5. సొమ్ములు పోనాయండి — 209 - 215

3.6. మూడు కథల బంగారం — 216 - 236

3.7. ఇల్లు — 237 - 254

4. రావిశాస్త్రి నవలలు - వర్ణనలు — 255 - 318

4.1. ప్రకృతి వర్ణనలు — 258 - 258

4.1.1. పాత్రలతో సహానుభూతిని కలిగించే వర్ణనలు — 258 - 263

4.1.2. ఇతివృత్తంలోని సన్నివేశంలో సంభవించే వర్ణనలు — 263 - 267

4.1.3. మనోవస్థను వ్యాఖ్యానించే వర్ణనలు — 267 - 275

| | | |
|---|---|---|
| 4.1.4. | భావనార్థ సూచక పక్షుల వర్ణనలు | 276 – 277 |
| 4.2. | ప్రతీకాత్మక వర్ణనలు | 278 – 287 |
| 4.3. | పాత్రల స్వరూప వర్ణనలు | 288 – 298 |
| 4.4. | ఆలంకారిక వర్ణనలు | 299 – 318 |
| 5. | **రావిశాస్త్రి నవలలు – శైలి** | 319 – 337 |
| 5.1. | శైలిని గూర్చి నిర్వచనాలు | 320 – 321 |
| 5.2. | కవితాత్మక శైలి | 327 – 337 |
| 6. | **ఉపసంహారం** | 338 – 343 |
| 7. | **ఉపయుక్త గ్రంథ సూచి** | 344 – 349 |

# అభ్యుదయ
# నవలా సాహిత్యంలో
# యుగకర్తగా రావిశాస్త్రి

అభ్యుదయ నవలా సాహిత్యంలో రావిశాస్త్రి యు-
గాన్ని ప్రతిపాదించే ముందు, అభ్యుదయ నవలలకు భూమికగా ని-
లిచిన సామాజిక సాహిత్య నేపథ్యాన్ని సంగ్రహంగానైనా తెలుసుకో-
వలసిన అవసరం ఎంతైనా వుంది. ఎందుకంటే, తెలుగులో న-
వలా రచన మొదలైనప్పటినుండి ఏయే సామాజిక పరిస్థితుల్లో
ఏయే సమస్యల్ని ప్రతిబింబించే నవలలు వచ్చాయో, ఆ నవల-
ల్లో ఆయా సామాజిక పరిస్థితులు ఎలా ప్రతిఫలించాయో తె-
లుసుకోవడానికీ, ద్వారా రావిశాస్త్రి నవలలు పూర్వం కంటే ఏ వి-
ధమయిన ప్రత్యేకతను సంతరించుకున్నాయో వివరించడానికీ
వీలవుతుంది.

పాశ్చాత్య దేశాలన్నీ పారిశ్రామికంగాను, రాజ-
కీయంగాను అభివృద్ధి చెందుతున్న దశలో భారతదేశం వలసదే-
శంగా వుంది. అప్పుడే మన దేశంలో ఆర్థిక, రాజకీయ రంగాలనుం-
డి విద్యా సాంస్కృతిక రంగాల వరకు అన్ని రంగాలలోను గొప్ప
మార్పులు వచ్చాయి. " ఆంగ్ల విద్యా వ్యాప్తి వల్ల పుస్తకాల ద్వా-

రా పాశ్చాత్య దేశాలలోని ఆర్థిక ప్రగతిని, అభివృద్ధి చెందుతున్న నాగరికతను, సాహిత్యాన్ని అర్థం చేసుకున్న తరువాత 19వ శతాబ్దం చివరి భాగంలో భారతీయులలో కొత్త చైతన్యం పుంజుకొన్నది. మేధావులు, రచయితలు ప్రభావితులయ్యారు. దీని పరిణామమే సంస్కరణ వాదం."(1)

పాశ్చాత్య దేశాలలో నవ్య సాహిత్య వికాసం, సంస్కరణోద్యమం; రెండూ 16వ శతాబ్దంలో ప్రారంభమైతే, మన దేశంలో 19వ శతాబ్దం పూర్వార్థంలో ప్రారంభమయ్యాయి. అయితే ఇది ఆంధ్ర దేశంలో మాత్రం 19వ శతాబ్దం ఉత్తరార్థంలో ప్రారంభమైంది. బాల్య వివాహాల నిరసన, వితంతు పునర్వివాహ ప్రోత్సాహం, అస్పృశ్యతా నివారణ, అనాథ శిశు సంరక్షణ, దేవదాసీ విమోచన, వ్యభిచార ఖండన, స్త్రీ విద్య మొ॥నవి ఆనాటి సంఘ సంస్కర్తల ఉన్నత ఆశయాలుగా వుండేవి. ఆ కాలంలోనే సర్వమానవ స్వేచ్ఛకూ, సమానత్వానికీ సంబంధించిన ఉదార

---

1. ఆధునిక తెలుగు సాహిత్యంలో విభిన్న ధోరణులు పు. VI-VII.

భావాలు ప్రచారంలోకి వచ్చాయి.

వీరేశలింగం పంతులుగారు గొప్పకవి, పండితుడు. అన్నిటికంటే గొప్ప సంస్కర్త ఆయన. అందుకే తన ఆశయాల, ఆదర్శాల ప్రచారానికి వచన రచననే (నవలనే) ఆయుధంగా స్వీకరించాడు. తత్ఫలితమే 'రాజశేఖర చరిత్ర' 'సత్యరాజు పూర్వదేశయాత్రలు' 'సత్యవతీ చరిత్రం' మొ॥నవి. అయితే, ఆనాటి సాంఘిక సమస్యలన్నీ దాదాపు "స్త్రీలకి" సంబంధించినవే కావడం వల్ల పంతులుగారు కూడా తమ నవలల్లో "స్త్రీల" సమస్యలనే చిత్రించడం జరిగింది. ఆ కాలంలో సమాజ సాహిత్యాలలో స్త్రీ సమస్యల్ని పట్టించుకున్న ప్రథమ రచయిత వీరేశలింగం పంతులుగారే. ఆయన స్త్రీ విద్య కోసం, వితంతు పునర్వివాహాల కోసం, బాల్య వివాహాల నిషేధం కోసం, కన్యాశుల్కాన్ని నిరసించడం కోసం ఎంతో కృషి చేశారు.

తొలి తెలుగు నవలగా పేర్కొన బడుతున్న "రాజశేఖర చరిత్ర" 1878లో రచింపబడింది. ఇందులో

జ్యోతిష్యము, స్వర్ణవిద్య, భూతవైద్యం మొ॥న మూఢ నమ్మకాల వ్యతిరేకత, స్త్రీ జనోద్ధరణ, స్త్రీ విద్య, జీవితం పట్ల శాస్త్రీయ దృక్పథం, మనుష్యుల్లో నిజాయితీ ఆనాటి సమాజ సంక్షేమానికి అవసరమని సూచించారు. వీరి 'సత్యరాజా పూర్వదేశయాత్రలు' (జొనాథన్ స్విఫ్ట్ రచించిన "గలివర్స్ ట్రావెల్స్"కు అనుసరణ) నవల మొదటి భాగమైన "ఆడుమళయాళం"లో మన సంఘంలో స్త్రీలు ఎలాంటి దుస్థితిలోనున్నారో, ఎటువంటి సామాజిక దురన్యా-యాలకు గురవుతున్నారో పురుషులకు తెలియజేయడమే దీని ప్రధాన ధ్యేయం. అంతేకాకుండా, వీరి 'సత్యవతీ చరిత్రం' అనే సాంఘిక నవలలో 'స్త్రీ' జీవితంలో చదువు ద్వారా కొత్త విలువల్ని ప్రవేశపెట్టి స్త్రీ విద్యకున్న ప్రాధాన్యతను నొక్కి చెప్పడం జరిగింది.

సంస్కరణోద్యమ కాలంలోనే స్త్రీల అభ్యుదయం కోసం కలం పట్టిన గొప్ప రచయిత గుర-జాడ. వీరు నవలలు రాయకున్నా రాసినటువంటి 'కన్యా

శుల్కం నాటకంలోను, ఇతర కథల్లోనూ స్త్రీలకు సంబంధిం-
చిన అనేక సమస్యల్ని చిత్రించి, వారి జీవితాల్లో విప్లవా-
త్మకమైన మార్పును కోరారు.

"1880 నుంచీ 1920 వరకు వచ్చిన నవల-
లో అగ్రవర్ణాల వారి స్థితిగతులు, ముఖ్యంగా నాటి బ్రాహ్మణ్యం
యొక్క ఆర్థిక దుస్థితి మనకు చక్కగా బోధపడుతుంది. వ్యా-
వస్థ మారుతూ ఉండడం వల్ల బ్రతుకు తెరువు మార్చుకో-
వలసిన అవసరం వచ్చింది. సంస్కారాధ్యయనమూ, పౌరోహి-
త్యమూ అప్పని సరి అయ్యాయి."[1] ఆ రోజుల్లో ఇంగ్లీషు చ-
దువు చదివి ఉద్యోగం చేయడం కొత్తగా ఏర్పడుతున్న మార్గం.
కాబట్టి ఇంగ్లీషు చదువుపైన ఆసక్తి ప్రజల్లో అధికమైంది. కాని,
ఆ చదువు చదవడానికి ఎక్కువ డబ్బు అవసరమయ్యే-
ది. ఆర్థిక స్థోమత లేనివారు ఇంగ్లీషు చదువులు చదవడం
చాలా కష్టంతో కూడుకున్న పని. ఇదే ఇతివృత్తాన్ని ఆధారం-

1. తెలుగు నవల - నూరు సంవత్సరములు పు. 44.

గా చేసుకొని చిలకమర్తి (1894లో) 'రామచంద్ర విజయం' అన్న నవల రాశారు. ఇందులో 'బ్రాహ్మణులకు సాంప్రదాయిక విద్యా వల్ల పొట్ట గడవదనీ, వారు ఇంగ్లీషు లాంటి లౌకిక విద్యలు నేర్చుకోవాలనీ చిలకమర్తి సూచించాడు.(1) ఒక పేద బ్రాహ్మణ యువకుని జీవితం చిత్రించబడిన నవల యిది. ఆర్థిక స్థోమత లేని రామచంద్రుడు కష్టపడి ఇంగ్లీషు చదువుకొని పైకి రావడమే అతడు సాధించిన ఘన విజయం. "రామచంద్ర విజయమే' కాకుండా హేమలత, కర్పూర మంజరి, గణపతి, రాజరత్నం మొ॥న నవలలు కూడా రాశారు చిలకమర్తి.

'కేతవరపు వేంకటశాస్త్రి' గారు రాసిన 'లక్ష్మీప్రసాదం' అనే ఆంగ్ల విద్యపై తెలుగువారి వ్యామోహం గురించి చక్కగా చిత్రించడం జరిగింది. భారతదేశంలో ఆంగ్ల విద్యా ప్రవేశం తర్వాత దాని ప్రభావం తెలుగు వారిపై, తెలుగు సంస్కృతిపై ఎలాంటి ప్రభావం పడిందో పై నవలలను

1. నవలా శిల్పం, పు. 100.

పరిశీలిస్తే మనకే అవగతమవుతోంది.

వీరేశలింగం గారి 'రాజశేఖర చరిత్ర'నుం-
డి చిలకమర్తి వారి "రాజరత్నము"(1919) వరకు దాదాపు ఎలాం-
టి రాజకీయ, తాత్త్విక భావ చిత్రణ లేకుండా సాధారణమైన
సాంఘిక, చారిత్రక ఇతివృత్తాల నిర్వహణే కొనసాగింది." వీరేశ-
లింగం, చిలకమర్తి మొ॥న రచయితలు ప్రధానంగా సంస్కరణ
వాదులు మాత్రమే. వీరు సమాజంలో తమకు నచ్చని అంశాల-
ను ఖండించి, సామాజికాభ్యుదయానికి తమకు నచ్చిన మార్పు-
లను సూచించారు. కానీ, రచయితకు ఒక తత్త్వం ఉండాల.
న్న ఆలోచన తెలుగు నవలా సాహిత్యంలో ఉన్నవ తోనే ప్రా-
రంభమైంది."[1]

రాజకీయంగా గాంధేయవాది అయిన ఉ-
న్నవ 1920 వ సం॥రంలో 'మాలపల్లి'ని రచించారు. ఆయన
స్వయంగా స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని జైలు జీవితాన్ని

1. నవలా శిల్పం, పు. 106.

అనుభవించడం వల్ల, జైళ్లలోని, సెటిల్‌మెంట్స్‌లోని జీవితం ఎంత దుర్భరంగా ఉండేదో సమర్థవంతంగా చిత్రించారు. అంతే కాకుండా ఇందులో రైతు కూలీల సమస్యను, వర్గ సంఘర్షణను, బ్రాహ్మణ వ్యతిరేకతను, అంటరానితనాన్ని నిర్భయంగా రాసిన మొదటి వ్యక్తి ఉన్నవ అని చెప్పవచ్చు.

ఇందులో సంగదాసు గాంధీ మార్గానికి, తక్కెళ్ళ జగ్గడు విప్లవ మార్గానికి ప్రతీకలుగా చెప్పుకోవచ్చు. అంతర్జాతీయంగా 1917వ సం॥రంలో రష్యాలో బోల్షివిక్ విప్లవం విజయవంతం కావడం వల్ల సోషలిస్టు భావాలు కూడా ఆయనను ప్రభావితం చేయవచ్చు. అందుకే చనిపోతున్న తక్కెళ్ళ జగ్గడి చే సోషలిస్టు భావాలను చెప్పించడం జరిగింది." ఒకే నవలలో భిన్న భావాలను సృష్టించిన ఉన్నవ మనస్సులో ఈ రెండు భావాల మధ్య సంఘర్షణ ఉన్నట్లుగా తోస్తుంది. ఏది ఏమైనా ప్రధానంగా రాజకీయ నవల అయిన 'మాలపల్లి'లో అభ్యుదయ భావాలు కూడా చో

టు చేసుకోవడం వల్ల దీనిని "అభ్యుదయ దృక్పథంతో సాగే ర-
చనలకు మొదటి ప్రయత్నం అని చెప్పుకోవచ్చు"[1].

ఉన్నవ తర్వాత "తెలుగు నవలా సాహి-
త్యోద్యమం లోనికి దాదాపు ఒకేసారి ప్రతిభావంతులైన రచయి-
తలు తమ కలాలను ఆయుధాలుగా చేపట్టి రంగంలోకి ప్రవే-
శించారు. ఇద్దరిలోను తీవ్రమయిన అన్వేషణ కనిపిస్తుంది. ఎవ్వ-
రు తోను వారు రాజీపడరు. తమ తమ అభిప్రాయాల మీద
ఎనలేని విశ్వాసం వున్నవారు. ఇద్దరికీ భాష మీద అమోఘమైన
అధికారం వుంది. కాని, ఇద్దరి మార్గాలు వేరు. భాష దగ్గరినుంచి
భావాల వరకు ఒకరికొకరు ప్రత్యర్థులు వారే విశ్వనాథ-చ-
లం.[2]

విశ్వనాథ మన సామాజిక వ్యవస్థను రాజకీయ వ-
ర్ణ వ్యవస్థతో పునాదిగా భావించాడు. సాంప్రదాయ వివా-

---

1. నవలా విమర్శ, పు. 39
2. వాసిరెడ్డి సీతాదేవి, ఆధునిక నవలా పరిణామం (వ్యాసం), ఆంధ్రప్రదేశ్ - దర్శిని (కళలు - సాహిత్యం - సంస్కృతి), పు. 65.

హ వ్యవస్థ మీద అంతులేని విశ్వాసమున్న విశ్వనాథ వ్యక్తి ప్రేమ-ను తీవ్రంగా నిరసించాడు. అందుకోసం ఆయన " నీ తల్లిని నువ్వు ఎన్నుకున్నావా! లేదుకదా? అలాంటప్పుడు నీ పెళ్ళాన్ని మాత్రం ఎన్నుకోవాలని ఎందుకనుకుంటున్నావు?"[1] అని విచిత్రమయిన వాదాలను సృష్టించాడు.

బ్రిటీషు వారి పరిపాలనా కాలంలో వచ్చిన ద్రవ్య ఆర్థిక విధానం, పారిశ్రామికీకరణ, నిర్బంధ విద్య, రైలుమార్గాలు కరెంటు, కొళాయిలు మరియు నీటిపారుదల సౌకర్యాలు మొ॥న అభ్యుదయతరమైన ప్రతి సామాజిక మార్పుని ద్వేషించాడు. తెలుగు దేశంలో వచ్చిన ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలన్నింటినీ తన 'వేయి పడగలు' నవలలో స్పష్టంగా చిత్రించాడు. సనాతన సాంప్రదాయాల పరిరక్షణే విశ్వనాథ విషయం. వేయి పడగలు, చెలియలికట్ట, ఏకవీర, తెఱచిరాజు, స్వర్గానికి నిచ్చెనలు మొ॥లగు నవలలన్నింటినీ తన భావప్రచారం కోస-

1. నవలా శిల్పం, పు. 100.

వేం రాశాడు.

విశ్వనాథకు సాంప్రదాయ వివాహ వ్యవస్థ మీద అంతులేని విశ్వాసంవుంటే చలానికి ఏ మాత్రమైనా గౌరవం లేదు. స్త్రీని బానిసగా తయారు చేసిన ఈ సమాజం మీద అంతులేని ద్వేషం ఉంది. సాంఘిక నీతి పేరుతో చెలామణీ అవుతున్న ఆత్మవంచనను చలం సహించలేకపోయాడు. ప్రాచీన సాంప్రదాయాలను కూకటి వేళ్ళతో పెకలిస్తేనే గాని స్త్రీకి విముక్తి లేదనే నమ్మకం కలవాడుగనుకనే,

" పురుషుడు స్త్రీ ఆత్మగౌరవాన్ని చంపాడు. స్త్రీ దాన్ని మళ్ళీ తిరిగి సంపాదించుకోవాలి. తన ఇష్టం వచ్చినట్లు తనకి తోచిన మార్గాన ఆమె తన గౌరవాన్ని తిరిగి పొందాలి. అందుకు ముఖ్య సాధనం ఎదిరింపు. అన్నిటికీ - గృహానికీ, భర్తకీ, పెద్దలకూ, పురాతన ధర్మాలకూ, బూజు పట్టిన నీతులకూ తన అభివృద్ధికి ఆటంకం కలిగించే ప్రతి సంస్థపై తిరగబడి వెలిగిన తన జీవితం అర్పిస్తేనే గాని పోయిన ఆత్మను స్త్రీ తి-

రిగి పొందలేదు.[1] అనే ఉద్దేశంతో స్త్రీ పాత్రల్ని సృష్టించాడు చలం. ఆ స్త్రీ పాత్రలు అలాగే ప్రవర్తించి చివరికి స్వేచ్ఛకోసం తమ జీవితాలనే అర్పించాయి.

చలం స్త్రీ స్వేచ్ఛా స్వాతంత్ర్యాల పట్ల తనకున్న అభిప్రాయాలను నిర్భయంగా, నిర్మొహమాటంగా ప్రచారం చేశాడు. అందుకు నవలే చక్కని ఆయుధంగా ఉపయోగపడింది.

చలం తర్వాత నవలా సాహిత్యంలో అభ్యుదయ దృక్పథానికి మార్క్సిజమే ప్రధాన ప్రాతిపదిక. మొదట కవిత్వానికే పరిమితమైన ఈ 'దృక్పథం' ఆ తర్వాత వచన సాహిత్యానికి వ్యాపించి కొ.కు. వంటి రచయితలను వెలుగులోకి తెచ్చింది. కొడవటిగంటి అభ్యుదయ సాహిత్యానికి ఇన్స్పిరేషన్ గా, ఆధునిక వచన వికాసానికి పట్టుగొమ్మగా, కథానికా రచయితలకు మార్గదర్శకుడుగా యువకుల సాహిత్య ప్రయోగాలకు గీటు-

---

1. సమకాలీన తెలుగు సాహిత్యంలో స్త్రీవాద ధోరణులు పు.

రాయిగా వున్నాడు.[1] అని అన్న రా.రా. గారి మాటలు కొ.కు. యే మొదటి "అభ్యుదయ నవలా రచయిత"గా నిర్ధారిస్తున్నాయి.

అయితే, అభ్యుదయ నవలా సాహిత్యాన్ని పరిశీలించే ముందు ఆ సాహిత్యావిర్భావానికి పూర్వరంగమైన చారిత్రక, సామాజిక నేపథ్యాన్ని కూడా తెలుసుకోవటం అవసరం. ఎందుకంటే, ఎటువంటి పరిస్థితులలో అభ్యుదయ సాహిత్యం ఆవిర్భవించిందో, అందుకు ప్రపంచ దేశాల్లో జరిగిన వివిధ చారిత్రక సంఘటనలు విశ్వ పరిణామానికి ఏ విధంగా దారితీశాయో, అందులో భాగంగానే అటు భారత దేశంలోనూ, ఇటు ఆంధ్రదేశంలోనూ ఎలాంటి సామాజిక మార్పులు కలిగాయో, అవి తెలుగు నవలా సాహిత్యంలో ఎలా ప్రతిఫలించాయో, తెలుసుకోవడానికి వీలవుతుంది.

" మొదటి ప్రపంచ యుద్ధం తరువాత ప్రపంచాన్ని ఆర్థిక మాంద్యం ఆవరించింది. జర్మనీలో ఫా-

---

1. సారస్వత వివేచన, పు. 156.

సిజం తలయెత్తింది. రచయితలు, మేధావులు, శాస్త్రజ్ఞులు కొందరు నాజీల వేటకు గురికాగా, మిగతావారు పరాయి దేశాలలో తలదాచుకున్నారు. ఫ్రాన్స్‌లో ఫాసిజాన్ని నెలకొల్పే ప్రయత్నాన్ని ఫ్రెంచి కార్మిక వర్గం వీరోచితంగా ఎదుర్కొని వమ్ముచేసింది. ఆస్ట్రియాలో కార్మిక వర్గం విఫలమైనా ఉదాత్త చారిత్రాత్మక సంఘటన."[1] ఇలాంటి వాతావరణంలో లండన్‌లోని భారతీయ రచయితలు, మేధావులు మార్క్సిజాన్ని అధ్యయనం చేస్తూ "ఇండియన్ ప్రోగ్రెసివ్ రైటర్స్ అసోసియేషన్" ను స్థాపించి ప్రచారం చేయసాగారు.

ఇదే సమయంలో " సుప్రసిద్ధ ఫ్రెంచి రచయిత హెన్రీ బార్బూస్' కృషి ఫలితంగా 1935 లో పారిస్‌లో సంస్కృతీ పరిరక్షణకై 'ప్రపంచ రచయితల మహాసభ' జరిగింది. ఈ మహాసభకు విభిన్న దేశాలనుండి విభిన్న దృక్పథాలు గల రచయితలు వచ్చారు. స్వేచ్ఛను, ఆలోచనా, భావ ప్రకటనా స్వాతంత్ర్యాలను సంరక్షించుకోవాలని ఈ మహాసభ నిశ్చయించింది. పారిస్

---

1. తుమ్మల వెంకటరామయ్య, అభ్యుదయ సాహిత్యం (వ్యాసం), ఆంధ్రప్రదేశ్ - దర్శిని (కళలు - సాహిత్యం - సంస్కృతి), పు. 31.

లో అంతర్జాతీయ అభ్యుదయ సాహిత్య కేంద్రం నెలకొల్పబడింది. లండన్‌లో భారతీయ అభ్యుదయ రచయితల సంఘాన్ని కూడా దీనికి అనుబంధం చేయాలని నిర్ణయించబడింది.(1) ఇవే భారత దేశంలో అభ్యుదయ రచనా వ్యాసంగానికీ, సంఘస్థాపనకు దోహదం చేసిన అంతర్జాతీయ పరిస్థితులు.

రష్యాలో 1917 అక్టోబర్ విప్లవం విజయవంతమై సోషలిస్టు భావాలు అన్ని దేశాలకు వ్యాపించినట్లుగానే మన దేశంలోకీ వ్యాపించాయి. మన దేశంలో జాతీయోద్యమం కొనసాగుతున్న కాలంలో " ఆ ఉద్యమ నాయకులు సామ్రాజ్యవాదులతో సాగించే రాజీ బేరాలూ, రాయబారాలూ చాలా మంది యువకులను నచ్చక వారిలో అసంతృప్తి బయలు దేరింది. ప్రత్యామ్నాయంగా మార్క్సిజాన్ని అధ్యయనం చేయసాగారు. అప్పటికే, 1925లో కమ్యూనిస్టు పార్టీ స్థాపించబడింది. ఎంతోమంది సోషలిస్టులూ, కమ్యూనిస్టు-

---

1. Ibid, పు.31.

లా కలిసి కాంగ్రెసు సోషలిస్టు పార్టీని ఏర్పాటు చేశారు. అందులో భాగంగానే ట్రేడ్ యూనియన్లు, రైతు సంఘాలు ఏర్పాటు చేసి వాటి ఆధ్వర్యంలో హక్కుల కోసం పోరాటాలు సాగించారు. ఆ పోరాటాల వెలుగులోనే నజ్రుల్ ఇస్లాం ఇత్యా-దులు విప్లవ కవితలు రాస్తే; ముల్క్ రాజ్ ఆనంద్, ప్రేమ్‌చంద్-లాంటి వాళ్ళు సామాజిక వాస్తవికతను, వాటి వైరుధ్యాలను చి-త్రించే కథానికా నవలా సాహిత్యాన్ని రాశారు. వీటన్నిటి ప-రిణామ ఫలితమే 1936 లో ఏర్పడిన "అఖిల భారత అ-భ్యుదయ రచయితల సంఘం" అందులో సభ్యులైన అబ్బూరి రామకృష్ణారావు శ్రీశ్రీల చేత లండన్ రచయితల మేనిఫె-స్టోని చదివించి సాహిత్యంలో భావ పరిణామానికి దారి-తీశారు. ఆ ప్రభావంతోనే శ్రీశ్రీ, నారాయణబాబు, పఠాభి, శిష్ట్లా ఇత్యాదులు అభ్యుదయ కవిత్వాన్ని రచించారు[1]. ఈ ప-రిణామాల ఫలితంగానే తెలుగు దేశంలో 1943 వ సంలో

1. ఆధునిక తెలుగు సాహిత్యంలో విభిన్న ధోరణులు, పు. 80-81.

అభ్యుదయ రచయితల సంఘం ఏర్పడింది.

ప్రారంభ దశలో అన్ని ఉద్యమాలు (సంఘాలు) ఎదుర్కొనే సాధారణ సమస్యల్నే (ఈ అభ్యుదయ సాహిత్యోద్యమం) 'అరసం' కూడా ఎదుర్కోవలసి వచ్చింది. 1943లో టాపీ ధర్మారావు గారి అధ్యక్షతన తెనాలిలో జరిగే "ఆంధ్ర అభ్యుదయ రచయితల సంఘంలో 'అభ్యుదయం' అంటే ఏమిటి? అభ్యుదయ సాహిత్యమంటే ఏమిటి? అందులోనుండే కొత్తదనం ఏమిటి? వస్తువులోనా? రూపంలోనా? ఇతివృత్తంలోనా? శైలిలోనా? దేనిలో అభ్యుదయం? దేన్ని అభ్యుదయసాహిత్యం అంటారు? అన్న చర్చలు జరిగాక అభ్యుదయ సాహిత్యమంటే ఏమిటో నిర్వచించడం జరిగింది.

" గత చరిత్ర అధ్యయనానికి మార్క్సిజం తోవ చూపుతుంది. గతంలోని మంచిని స్వీకరించి, చెడును తొలగించుతుంది. అందు చేతనే ఆనాటి అభ్యుదయ సంఘ ప్రణాళిక, సాహిత్యాన్ని ప్రజలకు సన్నిహితం

చేయాలనీ, హేతు వాద బుద్ధితో పాత నమ్మకాల్ని, ఆచారాల్ని పరిశీలించి చూడాలని కోరింది. భారతీయ సంస్కృతిలోని సంప్రదాయాలను, పరిరక్షించడంతో పాటు, సమాజంలో క్షీణ ధోరణులను నిష్పాక్షికంగా విమర్శించాలని కోరింది. నిస్తబ్దత, నిష్క్రియా పరత్వను నిరసించింది. జాతి మత కక్షలను, జాతి విద్వేషాన్ని, వర్గ దోపిడిని ప్రేరేపించే రచనా ధోరణులను ప్రతిఘటించాలని కోరింది. అభ్యుదయకరమైన మార్పులకు దోహదం చేసే ప్రతి రచనా అభ్యుదయకరమని నిర్వచించింది".(1)

అభ్యుదయ రచయితలు ఒక సంఘంగా ఏర్పడి సాహిత్య సృష్టి చేస్తున్న కాలంలో "వెట్టి చాకిరీ భావంతో క్రుంగిపోతూ, మానవుణ్ణి మానవుడుగా బతకనీయని పరిస్థితులకూ, జాగీర్దార్లూ, దేశ్‌ముఖ్‌లూ, పటేలు, పట్వారీల దోపిడీకి వ్యతిరేకంగా ఆంధ్ర మహాసభ నాయకత్వంలో సాగించిన

1. తుమ్మల వెంకటరామయ్య, అభ్యుదయ సాహిత్యం (వ్యాసం), ఆంధ్రప్రదేశ్ దర్శిని-(కళలు-సాహిత్యం-సంస్కృతి), పు. 31.

పోరాటం ఉన్నత స్థాయికి పోయింది. సాయుధ పోరాటం తిరుగుబాటు రూపాన్ని ధరించింది."[1] ఆ పోరాట కాలంలోనే నిజాం నవాబు తొత్తులయిన రజాకార్లు, స్థానిక పెత్తందార్లయిన దొరల రథచక్రాల క్రింద నలిగిన "తెలంగాణా ప్రజల జీవన విధానాన్ని చిత్రించిన నవలలు వచ్చాయి. అవి బొల్లిముంత శివరామకృష్ణ 'మృత్యుంజయులు', మహీధర రామమోహనరావు 'ఓనమాలు', 'మృత్యువు నీడల్లో' మొ॥నవి. అంతేకాకుండా తెలంగాణా సాయుధ పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొన్న వారు కూడా ఆ పోరాట విరమణానంతరం రచించిన తమ నవలల్లో ఆనాటి నవాబు పాలనలోని తెలంగాణా జన జీవితాన్ని కళ్ళకు కట్టినట్లు చిత్రించారు. వీటన్నిటినీ రాజకీయ సిద్ధాంత అవగాహనలో రాసిన నవలలుగా చెప్పుకోవచ్చు.

ఈ కాలంలోనే అభ్యుదయ దృక్పథంతో రాసిన రచయిత కొడవగంటి కుటుంబరావు గారు. ఈ-

---

1. ఆధునిక తెలుగు సాహిత్యంలో విభిన్న ధోరణులు పు. 84.

యిన మధ్య తరగతినే కథా వస్తువుగా స్వీకరించి వారి జీవితాల్ని యథాతథంగా చిత్రించారు. ఆయన మార్క్సిస్టు దృక్పథంలోనే రచనలు చేసారు. వీరి రచనల్లో హేతువాదం, మానవతా వాదం, మనస్తత్వ నిరూపణ ముఖ్యంగా కనిపిస్తాయి. జీవితంలోని చిక్కిన విలువలన్నింటికి ఆర్థిక పరమైన విలువలే పునాది అని ఆయన రచనల్లో స్పష్టంగా చెప్పడం జరిగింది. దాదాపు వీరి (నవలల్లోని) కథా నాయకులందరూ మధ్య తరగతి కుటుంబంలో జన్మించి ఏదో ఒక విధంగా ఆర్థికంగా చితికి పోయిన వారే. వాళ్ళంతా నిత్య జీవితంలో తమ ఉన్నత ఆదర్శాలకూ, కఠిన వాస్తవాలకూ పొంతన కుదరక ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని రకరకాల వృత్తులను చేపడతారు. అయినా వారు ఆర్థికంగా అభివృద్ధి చెందలేక పోతారు. అందుకే, కె.వి. రమణారెడ్డి గారు "ఆదర్శ వాదియైన అభాగ్య యువకుని అసమర్థపు జీవియాత్ర కొ.కు. నవలలకు ప్రాణం పోసి కథా వస్తువు నిచ్చిందంటారు.[1] వీరి రచనల్లో " మధ్య తరగతి కుహనా విలువలు, భేషజాలు, ఆత్మవం-

1. భారతి, పు. 21, ఫిబ్రవరి, 1966.

చనలు, ఆశానిరాశలు ఇతి వృత్తాలుగా వున్నాయి. సున్నితమయిన వ్యంగ్యం కనిపిస్తుంది."[1] చదువు, అరుణోదయం, ఇద్దరు రోజులు, కురూపి-ఎండమావులు మరియు పంచకళ్యాణి మొదలైనవి. ఆయనా ఆలోచనా శక్తికి నిదర్శనాలు. ఆయన చిత్రించిన 'మధ్యతరగతి' మనస్తత్వ చిత్రణ అద్భుతం. అనితర సాధ్యం.

అయితే ఇదే కాలంలో 'తత్వచింతన'లో కూడిన నవల కంటే మనోవిశ్లేషణాత్మక నవలలే అధికంగా వచ్చాయి. అంత వరకూ సంఘటనలే ప్రధానంగా సాగిన నవలా రచన ఇప్పుడు పాత్రలు ప్రధానంగా సాగింది. వస్తువులోను, శిల్పంలోనూ, పాత్రచిత్రణలోనూ పూర్తిగా కొత్త దారుల్ని తొక్కి ఆధునిక తెలుగు నవలకు రూపకల్పన చేసారు. వారే గోపీచంద్, బుచ్చిబాబు మరియు రావి శాస్త్రి.

తెలుగు నవలా సాహిత్యంలోనే ఒక విలక్షణమైన నవల 'అసమర్థుని జీవయాత్ర' ఇది "హేతువాదంలో పుట్టి పె-

1. వాసిరెడ్డి సీతాదేవి, ఆధునిక నవలా పరిణామం (వ్యాసం), ఆంధ్రప్రదేశ్ దర్శిని, పు-66.

రిగిన గోపీచంద్ ఆ దృక్పథం యొక్క లోటుపాటును గ్ర-
హించి, దాని పరిధుల్ని దాటి ప్రగమిస్తూ, తన అనుభవాన్ని
పొందుపరచిన నవల".[1] ఇందులో హేతువాద దృక్పథంలో వెలు-
డత్తైన ఆయన సాహిత్య సృష్టి ఆత్మిక చింతనలో మునుగుతుం-
ది. తండ్రి మరణానంతరం గోపీచంద్ చేసిన జీవయాత్రే ఈ అ-
మర్థుని జీవయాత్ర. ఇందులోని 'సీతారామరావు' పాత్ర గోపీ-
చంద్ కు ప్రతిబింబమే. సాధారణంగా సీతారామరావులో కనిపిం-
చే ఈ మానసిక సంఘర్షణ అప్పుడప్పుడు మనందరిలోనూ కని-
పిస్తుంది. "సీతారామరావు భూస్వామ్య వ్యవస్థ నుండి పారిశ్రా-
మిక వ్యవస్థలోకి మారుతున్న సంధియుగంలోని ఆర్థిక సంక్షోభాన్ని
ఎదుర్కోలేని అసమర్థుడు మారుతున్న సమాజంలో మారలేని మ-
నిషి అనుభవించే మానసిక సంఘర్షణనిందులో చిత్రించాడు."[2]

'సీతారామరావు' పాత్ర తెలుగు నవలా సాహి-

---

1. సాహిత్యంలో దృక్పథాలు, పు. 149.

2. వాసిరెడ్డి సీతాదేవి, ఆధునిక నవలా పంచశతం(వ్యాసం), ఆంధ్రప్రదేశ్ పత్రిక, పు.66.

త్యంలో ఎన్నటికీ మరవలేని పాత్ర అటువంటి పాత్రను సృష్టించిన ఘనత 'గోపీచంద్'కే దక్కుతుంది. అదే విధంగా "మెరుపుల మరకలు'లోని ఉషారాణి పాత్ర కూడా విశిష్టమైందే." "ఈ సమాజంలో జీవిత విలువల్ని తెలుసుకోడానికి చేసిన ప్రయత్నంలో గోపీచంద్ పడిన వేదన, తపన, మానసిక సంఘర్షణ మొ॥నవన్నీ ఆయన నవలల్లో స్పష్టంగా కనిపిస్తాయి." మెరుపుల మరకలు, శిథిలాలయం, పండిత పరమేశ్వర శాస్త్రి వీలునామా, యమపాశం, చీకటి గదులు మొ॥నవి ఆయన ఇతర రచనలు.

ఒకే ఒక నవల రాసి తెలుగు సాహిత్యంలో చిరస్థాయిగా నిలిచిపోయిన వాడు బుచ్చిబాబు. ఆయన 'చివరకు-మిగిలేది'లోని దయానిధి సమస్య సీతారామరావు సమస్యకంటే అతిక్లిష్టమైన మానసిక సమస్య. ఫ్రాయిడ్ వివరించిన 'Oedipus complex' దయానిధి మనస్తత్వంలో ఒక ముఖ్యమైన అంతర్భాగమైంది. అందువల్ల దయానిధి ప్రపంచాన్ని ప్రపంచంగా చూడలేకపోయాడు అనే అభిప్రాయముంది. కాని, అది నిజం

కాదు. దయానిధిలో Oedipus Complexe లేదు. తల్లి పట్ల ద్వేషం లేదు. ప్రేమవుంది. ప్రేమ-ద్వేషం రెండింటి సంఘర్షణే అతని జీవితాన్ని పాడు చేయలేదు. తన చుట్టూ వున్న వాళ్ళంతా తల్లి శీలాన్ని గురించి తక్కువగా చేసి నిందిస్తుంటే, ఆ పుకార్లే దయానిధిని బాధిస్తాయి. కాని, అవి తల్లి పట్ల ద్వేషాన్ని పెంచవు. Oedipus Complexe వున్నచోట ఆ పాత్రలో తల్లి పట్ల ద్వేషము, మమత, ఈర్ష్య ఒక దానిలో ఒకటి ధారణగా సంఘర్షించుకొని ఆ మనసును వికలం చేస్తాయి. ఈ నవలలో దయానిధి మనసులో తల్లిపట్ల ద్వేషం నీడగానైనా రచయిత ఎక్కడా చూపించలేదు.

దయానిధి కూడ సీతారామరావు మాదిరిగా తాను ఏర్పరచుకున్న కొన్ని విలువలతో ప్రపంచాన్ని పరిశీలిస్తాడు. సీతారామరావు తన అనుభవంలో ఏమీ నేర్చుకోలేకపోయాడు. కాని, దయానిధి అలా కాదు. ప్రతి అనుభవమూ అతని జీవన విధానానికి ఒక కొత్తదనాన్నిచ్చింది. ఇదే వారిద్దరికీవున్న ముఖ్యమైన తేడా. అంతేగాకుండా, "దయానిధి నిరంతరం అన్వేషి తాను

ప్రపంచాన్ని తెలుసుకునే ప్రయత్నం చేశాడు. తనలో తనకు, ప్రపంచానికి తనకు సామరస్యం కుదిరే వరకు దయానిధి పోరాడుతూనే ఉన్నాడు. చివరకు ఆ సామరస్యం కుదిరింది. అందుకే దయానిధి సీతారామరావు లాగ పతనం కాలేదు.[1]

తెలుగు నవలా సాహిత్యంలో చలం ఒక విధమైన విప్లవాన్ని సృష్టిస్తే, రావిశాస్త్రి మరో విధమయిన విప్లవాన్ని సృష్టించారని చెప్పవచ్చు. ఎందుకంటే, సంప్రదాయాల పైన, ఈ సాంఘిక వ్యవస్థపైన తన రచనల ద్వారా తిరుగుబాటు చేశాడు. సంఘంలో అట్టడుగుకు నెట్టివేయబడిన సామాన్యులను, దళిత వర్గాలకు చెందిన పీడితులను, లంపెన్ వర్గాన్ని పాత్రలుగా స్వీకరించి వారి కష్టసుఖాలను, మనస్తత్వాన్ని, సమాజంలో వారికి జరిగే అన్యాయాలను సహజంగా చిత్రించారు.

రావిశాస్త్రి శైలి వర్ణనాత్మకమైనది. ఆయన రచనాశైలి ఎందరినో ప్రభావితం చేసింది. ఎందరో ఆయ-

---

1. తెలుగులో ఆధునిక నవల. కళాకేళి (సా.మా.ప) పు.28

న శైలిని అనుకరించడానికి ప్రయత్నించారు. వీరి మొదటి నవల అల్పజీవి. ఇది "చైతన్య స్రవంతి" శిల్పాన్ని ఉపయోగించి రచించబడిన మొట్టమొదటి మనోవైజ్ఞానిక తెలుగు నవల[1]. దీనిని ప్రముఖ మనస్తత్వ శాస్త్రవేత్త 'ఫ్రాయిడ్' శిష్యుడైన 'ఆడ్లర్' ప్రతిపాదించిన 'ఆత్మన్యూనతా (Inferiority)' సిద్ధాంతాన్ని ఆధారంగా చేసుకుని రచించడం జరిగింది. ఇందులో ఆత్మన్యూనతతో బాధపడే అధీర నాయకుడు సుబ్బయ్య. ఇతను ఒక ఆఫీసు గుమస్తా. చాలా భయస్తుడు మరియు పిరికివాడు కూడా. అందువల్ల అవమానాల్ని, బాధలను కిమ్మనకుండా సహించేవాడు. లంచాలు తీసుకోవడం ఇతనికి చేతకాదు. ఎందుకంటే, లంచం తీసుకున్నదని పై అధికారికి తెలిస్తే సస్పెండ్ అవుతానేమో! ఉద్యోగం పోతుందేమోనన్న భయం వల్లే లంచం తీసుకోడు. లేకుంటే తీసుకునేవాడే. అయితే, ఒకసారి తన బావమరిది వెంకట్రావు వత్తిడి చేస్తే గవరయ్యకు సు ౫౦౦ రూ॥లు అవసరము-

1. ఆధునికాంధ్ర సాహిత్యంలో చైతన్య స్రవంతి, పు. 84

న్నాయని అడుగుతాడు. శివరయ్య తన బిల్లు పాస్ చేస్తాడని అడిగిన వెంటనే డబ్బు ఇస్తాడు. అది గమనించిన హెడ్ క్లర్క్ రామస్వామి మళ్ళీ సుబ్బయ్యను డిస్పాచ్ సెక్షన్ కు మారుస్తాడు. తన బిల్లు పాసవ్వకుండానే సెక్షన్ మారిన సుబ్బయ్యను తన డబ్బు తనకివ్వమని అడగడం, సుబ్బయ్య (వెంకట్రావు ఇవ్వనందువల్ల, తన దగ్గర లేకపోవడం వల్ల) ఇవ్వకపోవడం జరుగుతుంటుంది. తన బావమరిదిని గట్టిగా అడగలేక శివరయ్యకు డబ్బు ఇవ్వనని చెప్పలేక సతమతమవుతాడు సుబ్బయ్య. ఒక పనిచేసాక దానివల్ల ఉత్పన్నమైన నైతిక సమస్యను ఎదుర్కోలేని ఒక పిరికివాడి మనస్తత్వాన్ని ఇందులో చక్కగా చిత్రించారు రావిశాస్త్రి.

అంతేగాకుండా, సొమ్ములు పోనాయండి, గోవులొస్తున్నాయి జాగ్రత్త, రాజు-మహిషి, రత్తాలు-రాంబాబు, మూడు కథల బంగారం, ఇల్లు మొదలైన ఇతర నవలలో కూడా రావిశాస్త్రి. ఒక్కో నవలలో ఒక్కొక్క ఇతివృత్తాన్ని తీసుకొని వస్తువైవిధ్యాన్ని సాధించారు. వీటన్నింటినీ తర్వాత అధ్యా-

యంలో వివరంగా చర్చించటం జరిగింది.

## రావిశాస్త్రి యుగం

అభ్యుదయ కవితా ప్రపంచంలో శ్రీశ్రీకి ఎటువంటి స్థానం వుందో వచన సాహిత్యంలో రావిశాస్త్రి అదే స్థానం ఉంది. శ్రీశ్రీకి "ఋక్కులు" కవిత నుండి కథావస్తువును స్వీకరించిన రావిశాస్త్రి అదే పేరుతో కథలను రాసి తన ప్రజ్ఞను చాటుకున్నారు. శ్రీశ్రీ పెట్టుబడిదారీ విధానాన్ని ఢీకొనడంలోనే ఆగిపోతే రావిశాస్త్రి ప్రభుత్వ యంత్రాంగాన్ని (పాలక వర్గాన్ని) కూడా ఢీకొనడం జరిగింది. వృత్తిరీత్యా న్యాయవాది, ప్రవృత్తిరీత్యా రచయిత అయిన రావిశాస్త్రి భాషలోను, భావనలోను, శైలిలోను, కథలోను, కథనంలోను, వర్ణనలోను మరియు పాత్ర చిత్రణలోను విశిష్టతను కలిగియుండి తరువాతి రచయితలకు మార్గదర్శకులయ్యారు.

రావిశాస్త్రి యుగాన్ని ప్రతిపాదించే ముందు రావిశాస్త్రిపై ఎవరి ప్రభావమైనా ఉందా? లేదా?

ఉంటే ఎవరి ప్రభావం వుందో తెలుసుకొని ఆ తర్వాత ఎవ-రెవరి మీద రావిశాస్త్రి ప్రభావం ఉందో పరిశీలించడం అవసరం.

## రావిశాస్త్రిపై ఇతరుల ప్రభావం.

రావిశాస్త్రి తనపై జేమ్స్ జాయిస్, చెహోవ్ మరియు శ్రీశ్రీ మొ॥ వారి ప్రభావముందని ఆయనే స్వయంగా చెప్పుకున్నారు. చైతన్య స్రవంతి శిల్పాన్ని ఉపయోగించి రచింపబడిన మొదటి తెలుగు మనో వైజ్ఞానిక నవల అల్పజీవి. ఈ నవల చివర్లో ఆఖర్లో మాట శీర్షిక క్రింద రచయిత ఈ విధంగా చెప్పుకున్నాడు. "ఈ నవల్లోని రచనా విధానానికి ఆధారం కొంత మట్టుకు జేమ్స్ జాయిస్ గారి రచనలు, తక్కువ మేరకి శ్రీశ్రీ గారి రచనలూను. ఆ రచయితల ప్రతిభ ఈ రచయితకి లేదు. వారి ప్రభావం మాత్రం ఈ నవల్లో కనిపిస్తుంది. ఇందులో సుబ్బయ్యా పాత్రకి శ్రీశ్రీ గారి "కోనేటి రావు" కొంత నమూనా. అయితే శ్రీశ్రీ మాత్రం "నేను రాసిన 'కోనేటి రావు' కథల ప్రభావం ఆ నవలకి

(అల్పజీవి) మీద ఉందో లేదో కాని, ఆత్రేయ 'గుమస్తా', ఆరుద్ర 'క్లార్క్ సూర్యారావూ' అల్పజీవి ప్రభావంతో ప్రభవించిన వాళ్లే[1] నని అన్నారు "రావిశాస్త్రి మీద గురజాడ 'కన్యాశుల్కం' ప్రభావం చాలా ఉంది. అది ఆయన కథలలో, పాత్రల పోలికల రూపంలో, సంభాషణాల రూపంలో, కథా వ్యాఖ్యానాల రూపంలో కనబడుతుంది."[2] ఇంకా వివరంగా చెప్పాలంటే — రావిశాస్త్రి మధురవాణి (ముత్యాలు) గురజాడ మధురవాణికి నమూనాయేనని నిస్సందేహంగా చెప్పవచ్చు. ఎందుకంటే, రత్తాలు-రాంబాబు నవలలోని ముత్యాలు మాటల్లోను, చేతల్లోను, స్వభావములోనూ మధురవాణికి చాలా సన్నిహిత సంబంధం కనిపిస్తుంది.

## ఇతరులపై రావిశాస్త్రి ప్రభావం

జేమ్స్ జాయిస్, చెహోవ్, గురజాడ, శ్రీశ్రీ మొ-

1. జులై, 30 (రావిశాస్త్రి షష్టిపూర్తి సంచిక) పు. 6
2. రావిశాస్త్రి సాహిత్య దృక్పథం, పు. 79

దలగు వారి ప్రభావమున్న రావిశాస్త్రి [illegible] బాణీలో ప్రత్యేకమైన రచనా శిల్పంతో ఎంతో మంది రచయితలను ప్రభావితం చేశారు. అయితే ఈ ప్రభావం ఆయా రచయితల యొక్క వస్తు వైవిధ్యంలోనూ, ఇతివృత్త నిర్వహణలోనూ, పాత్ర చిత్రణలోనూ మరియు రచనా శిల్పంలోనూ కన్పిస్తుంది.

"అనితర సాధ్యమయిన శైలిలో అద్భుతంగా రచన చేయగల ఒకే ఒక్క తెలుగు రచయిత శ్రీ రాచకొండ విశ్వనాథ శాస్త్రి. ఆయన శైలిని, ఆయన ప్రయోగించే ఉపమానాలను అనుకరిస్తూ ఎంతో మంది యువ రచయితలు వ్రాశారు. వ్రాస్తున్నారు కూడా. ఇంత మంది పాఠకుల్ని, ఇంత మంది రచయితల్ని ప్రభావితం చేసింది ఆయన రచనా శిల్పం."[1] అని అన్న సత్యవతి గారి మాటలు అక్షర సత్యాలు.

రావిశాస్త్రి ప్రభావం బీనాదేవి, భూషణం, పతంజలి, ఆరుద్ర, ఆత్రేయ మొ॥ లగు వారిపై వుందని వారి రచనలను పరి-

1. పి.సత్యవతి. నవలా సాహిత్యం (వ్యాసం), ఆంధ్ర ప్రదేశ్ దర్శిని, పు.59

శీలిస్తే మనకు అవగతమవుతుంది.

## బీనాదేవి పై రావిశాస్త్రి ప్రభావం

'రావిశాస్త్రి'ని తన సాహితీ గురువుగా చెప్పుతున్న బీనాదేవి[1] గురించి వాసిరెడ్డి సీతాదేవి గారు " వీరి శైలి చూస్తే (వారు కాదన్నా) రాచకొండ వారి శైలికి పూర్తిగా అనుకరణ అనిపిస్తుంది"[2] అంటారు.

వస్తువులోనూ, రచనా విధానంలోనూ, ఇతివృత్త నిర్వహణలోనూ మరియు సన్నివేశ కల్పనలోనూ బీనాదేవిపై రావిశాస్త్రి ప్రభావం ఉందని చాలా స్పష్టంగా చెప్పవచ్చు. 'రాధమ్మ పెళ్ళి ఆగిపోయింది' కథ (ఎత్తుగడలోనే) ప్రారంభంలోనే 'అల్పజీవి' ప్రభావం కనిపిస్తోంది. ఈ కథలో నీతి, నిజాయితీ గల 'సాంబశివరావు' సబ్ జడ్జిగా మంచి పేరు తెచ్చుకున్నాడు. ఆయన గురించి ఇతరుల అభిప్రాయాలను, తన భార్య అభిప్రాయాన్ని

1. ఈ దశాబ్దంలో తెలుగు సాహిత్యం, (1980-90), పు.34

2. వాసిరెడ్డి సీతాదేవి, ఆధునిక నవలా పరిణామం (వ్యాసం), ఆంధ్రప్రదేశ్ పత్రిక, పు.70.

పరిశీలిస్తే 'అల్పజీవి' అయిన 'సుబ్బయ్య' గురించి ఇతరుల అభిప్రాయాల మాదిరిగానే వుంటుంది.

ఈ కథ ప్రారంభంలో "సౌజన్యారావు"ను 'అల్పజీవి' లో సుబ్బయ్య మాదిరిగానే రచయిత ప్రవేశపెడతారు.

"మాకు మంచి ఎంకరేజిమెంటిస్తారు" అంటారు కుర్రకారు లాయర్లు,
"తెలివైన బుర్ర" అంటారు తలనెరిసిన వకీళ్ళు,
'కష్టం, సుఖం తెలిసిన మనిషి' అంటారు ప్లీడరు గుమస్తాలు,
"ధర్మప్రభువు' అంటారు అతని స్టాఫు,
"న్యాయం కనిపెట్టేస్తారు' అంటారు పార్టీలు,
" నా పూర్వ జన్మ సుకృతం' అంటుంది సుగుణమ్మ." (1)

సన్నివేశ కల్పనలోను ఆలంకారిక (ఉపమాన) శైలీ ప్రయోగం రావిశాస్త్రిగారి ప్రత్యేకత ఈ గుణం బీనాదేవిలో కూడా స్పష్టంగా కనిపిస్తుంది.

'పుణ్యభూమీ – కళ్ళు తెరు' నవలలో రాజమ్మ

---

1. రాధమ్మ పెళ్ళి ఆగిపోయింది, పు. 13

తల్లి ప్రసవించే సమయంలో సన్నివేశ కల్పన ఇలా వుంటుంది.

"ఆ చల్లని ఉదయం.

సూర్యుడు ఉదయిస్తూనే బంగారు లేసు తెర కప్పేడు ప్రపంచానికి.

ఆ ఇంట్లోంచి చూస్తే దడిమీద పాదు ఆ తెరలో ఆకుల్లా వుంది.

ఆ వెల్తుర్లో గడ్డిమేటు బంగారు దిబ్బలా వుంది.

ఇంటి పక్కన ఆవు 'అంబా' అని ఎలుగెత్తి పలికింది.

ఇంటి ముందు కోడిపెట్ట రెక్కలు టపటపలాడించింది. ఆ గాలికి పిల్లలు దొర్లినట్లు పారిపోయాయి.

దూరంగా గాజులు గలగలలాడిస్తున్న ప్రౌఢ స్త్రీలా భారంగా పారుతోంది ఏరు.

ఆవల గట్టు సరుగుడు తోట గంధర్వుల ఈలలా పాడుతోంది.

ఏట్లో తెరచాప నడిచి వస్తున్న తెలిమబ్బులా వుంది.

దూరాన నీలికొండ నిదుర లేవని పట్టపు రాణిలా వుంది.

దాని మీదున్న తెల్లమబ్బు, దేవతలు వేసిన దోమ తెరలా వుంది.

కాని,

ఆ ఇంట్లో,

ఒక మూలన నులక మంచంలో కదలలేక - మెలికలు తిరిగి
పోతున్న తల్లి పక్కన - ఆమె తల్లి మెదడులో కార్క్‌స్క్రూలు తిరు-
గుతున్నట్లు, తన కడుపు లోంచి ఏదో చీల వెళ్ళిపోతున్నట్లు, యీ
జీవితానికి యిక రేపు లేదు అన్నట్లు, చింకి ఆశతో, మాసిన
మనసులో బాధ పడుతోంది."(1) అదే విధంగా ఇంకో చోట - 'సెకండు-
షో మొదలు పెట్టి గంట పైనే అయింది. అప్పుడే వాన వచ్చి వెలిసిం-
ది. ఆ వాన వెలిసిన తర్వాత సినిమా హాలు ఎదురుగానున్న పరి-
సర ప్రాంతాల్ని యిలా వర్ణిస్తారు.

" ఆ సినిమా హాలుకెదురుగా రోడ్డు మీ-
దున్న రిక్షాలు ఆకాశంలోంచి చూస్తే తడిసిన గొర్రెల్లా ఉంటా-
యి. వాన చినుకులు రిక్షాటాపుల మీదనుండి ముత్యాల
కోవల్లా జారుతున్నాయి. ఆ సినిమా హాలు ప్రక్కగా ఓపెన్ ఎ-
యిర్ 'టీ' షాపులున్నాయి. ఆ దుకాణాల్లో నిరుడు చేసిన

1. పుణ్యభూమీ - కళ్ళు తెరు - పు. 6

రొట్టెలూ, బిస్కట్లూ, ఈ ఏడు చేసిన కొబ్బరి ఉండలు, జంతి-కలు, బెల్లం జీళ్ళూ, గాజు సీసాల్లో ఉన్నాయి. సోడాబండి వాడు ప్రయాణం పూర్తి చేసి అలసిపోయిన ఎద్దులా పడుకున్నాడు. కిళ్ళీ షాపు వాడు బూతు పుస్తకాల్ని తీసి దాచేస్తున్నాడు. ముం-తకింద పప్పు వాడూ, వేరుశెనగ బుట్టవాడూ ఒకరి సరుకు యింకోడు రుచి చూస్తున్నారు. బజారు ఆడవాళ్ళు బజార్లలో తిరుగుతున్నారు.[1]

మరొక చోట —

కోర్టు తీర్పు సింహాచలానికి వ్యతిరేకంగా వస్తుంది. కోర్టు వేలంలో పాత బాకీ క్రింద సింహాచలం ఇంటినీ భూమినీ షావుకారు కొనేస్తాడు. అయితే అప్పుడు కూడా ఆ వూళ్ళో ఉండడం ఇష్టం లేని సింహాచలం ఊరు వదలి పట్నం వెళ్ళ-డానికి నిశ్చయించుకొని బయలుదేరతారు. ఆ ఊరి బయట ఒక ఏరుంది. ఆ ఏటి ఒడ్డునే బస్సు ఆగుతుంది. ఆ ఏటి

1. పుణ్యభూమీ-కళ్ళు తెరు, (పు. 256).

వర్ణన యిలా సాగుతుంది.

"ఆ మర్నాడు -

సరుగుడు తోట పాటలో ఎండ వేడి తెలియడంలేదు. ఏట్లో ఎండ వెండి ముక్కల్లా తేలుతోంది.

ఏట్లో ఎగురుతున్న చేపలు - వెన్నెల చేపల్లా ఉన్నాయి.

ఏటి అంచు ఇసుకరేణువులు కన్నీటిలో కడిగిన ఆణిముత్యాల్లా ఉన్నాయి.

గట్టు చేరిన గులకరాళ్ళు రుద్రాక్ష పోగుల్లా ఉన్నాయి.

ఏటి మధ్య తీర్థపు రాళ్ళు స్నానం చేస్తున్న అడవి ఏనుగుల్లా ఉన్నాయి.

గట్టునున్న పొగడ చెట్టు పువ్వుల చాటు పెళ్ళి కూతురిలా ఉంది"[1]

ఇలా ఎన్నింటినో ఉదాహరించవచ్చు. అంతే-కాకుండా బీనాదేవి గారు పోలీసు న్యాయ వ్యవస్థ తీరుతెన్ను-లను, వాటి స్వరూప స్వభావాలను కూడా చాలా స్పష్టంగా చి-త్రించారు. ఇలా వస్తువు విషయంలో కూడా బీనాదేవి-పై రావిశాస్త్రి గారి ప్రభావముంది.

1. పుణ్యభూమీ - కళ్ళుతెరు, పు. 170

## భూషణం పై రావిశాస్త్రి ప్రభావం :

పాత్రల చిత్రీకరణకు, మనస్తత్వ్వ నిరూపణకు, సన్నివేశ కల్పనకు రావిశాస్త్రి వాడే ఉపమానాత్మక శైలిని వాడడానికే భూషణం కూడా ప్రయత్నించాడు. 'తీర్పు' కథలో పాపినాయుడి నవ్వును వర్ణించిన సందర్భం గమనించదగింది.

" పాపినాయుడు హాయిగా నవ్వేడు. కరంటుసాద్ది కెంబారిగా పట్టుగలిగినందుకే చేపను పట్టుకొన్న కొంగలాగా, ఈగను పట్టిన సాలెపురుగులాగా, లేడిని పట్టుకున్న పులిలాగా, కప్పను పట్టుకున్న పాములాగా, ఎలకను పట్టుకున్న పిల్లిలాగా నవ్వేడు."[1]

అంతేగాకుండా భూషణం కథలపై పరిశోధన చేసిన చెన్నారెడ్డి తన సిద్ధాంత వ్యాసంలో "'సిక్కోలు జీవితాలు' అనే పుస్తకంలో - భూషణం - అక్కడక్కడ మాటల్ని బట్టి ఆయన కథారచనా విధానం 'సోషలిస్టు రియలిజం' వైపు మళ్లే-

1. కొండగాలి - కొన్ని కథలు, పు. 8

దానికి రావిశాస్త్రి, (శ్రీశ్రీ)ల ప్రభావమే కారణం అని చెప్పవచ్చు. కథా సాహిత్యంలో పోషిస్తున్న రియలిజానికి రాచకొండను యుగకర్తగా భావిస్తే, గిరిజన పోరాట కథలకు భూషణాన్ని యుగకర్తగా భావించాలి[1] అని పేర్కొన్నారు.

ఏదేమయినా ధనిక వర్గం మరియు అధికార వర్గం ఏకమై శ్రమ జీవులను దోచుకునే సామాజిక వ్యవస్థ మనది. అటువంటి ఈ సమాజం భూషణం కథారచనకు కేంద్రం కావడం రావిశాస్త్రి ప్రభావమేనని చెప్పవచ్చు.

తెలుగు వచన సాహిత్యంలో వర్గసంఘర్షణకే ప్రాతిపదికగా వచ్చిన నవలలు రావిశాస్త్రి తరువాతనే ప్రారంభమయ్యాయని చెప్పవచ్చు. ఆ తరువాత ఎందరో రచయితలు ఈ దృక్పథంలో రచనలు చేశారు. అయితే ఈ ధోరణికి రావిశాస్త్రిగారే ఒరవడి. అందుకే రావిశాస్త్రిని అభ్యుదయ నవలా సాహిత్యంలో యుగకర్తగా పేర్కొనడం జరిగింది.

1. భూషణం కొండగాలి కొన్ని కథలు - పరిశీలన, పు.

రావిశాస్త్రి నవలలు

# కథాపరిచయం

తెలుగు సాహిత్యంలోని ఉత్తమ నవలా రచయితలలో రావిశాస్త్రిగారొకరు. వీరు రాసిన నవలలు తక్కువే అయినా ఒక్కొక్క నవల ఒక ఆణిముత్యం లాంటిది. రావిశాస్త్రిగారి రచనల్లో సమాజంలోని ప్రతి సమస్య చిత్రించబడిందంటే అతిశయోక్తి కాదేమో. వీరి రచనలన్నీ ఒకే మూసలో పోసినట్లుగా వుండవు. దేని ప్రత్యేకత దానికే వుంది.

ఏ రచయిత (కవి) అయినా సమాజంలోని వ్యక్తే. సమాజం నుండే పుట్టుకొస్తాడు. ఎక్కడి నుండో వూడిపడడు. అందుకే దాదాపు అందరు రచయితలూ (కవులూ) తన చుట్టూ వున్న పరిసర ప్రాంతాలలో జరిగే సంఘటనలను, సమస్యలను, సన్నివేశాలను ఇతివృత్తంగా తీసుకుంటారు. వానికి ప్రభావితులై రచనలు చేస్తారు. ఈ విధంగా రాసిన రచనల్లోనే వాస్తవికత వుంటుంది.

సవిమర్శక వాస్తవికత, సామ్యవాద వాస్తవికత అని ఈ వాస్తవికత రెండు రకాలు. సమాజంలోని అన్యాయాలను, అసమానతలను, ఆర్థిక సామాజిక వ్యత్యాసాలను సవిమర్శకంగా

ఖండిస్తూ చేసిన రచనే సవిమర్శక వాస్తవిక రచన; "కమ్యూనిస్టు అన్వీక్షకి విషయంలో అచంచల నిష్ఠ, ప్రజా సేవా నిరతి, సాక్షికత, శ్రామిక జన సమరాలతో సన్నిహిత సంబంధం, శోషితపక్ష మానవత్వ, అంతర్జాతీయత, చారిత్రక ఆశాభావం, రూపవాద, వృత్తివాద, సహజ వాదాల అతిస్మృతి ఈ లక్షణాలతో కూడిన రచనే 'సామ్యవాద వాస్తవిక' రచన."[1]

రాచకొండ విశ్వనాథశాస్త్రి గారి సాహిత్యా-దృక్పథం. శోషితపక్ష సిద్ధాంతమే అయినా ఆయన రచనల్లో శోషితపక్ష ప్రావస్థ స్పష్టంగా కన్పించదు. శోషితపక్ష వాస్తవికతా దృక్పథం కన్పించినా మొత్తం మీద వీరి రచనలు సవిమర్శక వాస్తవికతా రచనల కిందికే వస్తాయని చెప్పవచ్చు.

రావిశాస్త్రి గారు వృత్తిరీత్యా న్యాయవాది కావడం చేత "ఆయన దగ్గరికి ప్రతిరోజు పతితులు, భ్రష్టులు, బాధాసర్పదష్టులు, అనాథలు, అభాగ్యులు ఎంతోమంది వస్తారు. వాళ్ళకు చేతనైన సహాయం చేసి పంపిస్తారు. అలగా జనమే ఆయన ఊపిరి."[2]

1. ఆధునిక తెలుగు సాహిత్యంలో విభిన్న ధోరణులు, పు. xi.
2. జులై 30 (రావిశాస్త్రి షష్టి పూర్తి సంచిక) పు. 26.

ఈ విధంగా నేరస్థులు (అనబడేవారు) ఎంతోమంది వారి చెంత చేరడం వలన వారి దయనీయమైన పరిస్థితికి ప్రభావితులైన రావిశాస్త్రిగారు ఇలాంటి వాస్తవిక రచనలు చేసారని చెప్పవచ్చు. "చిన్న వాళ్ళకు చిన్న తగవులే మహా విషమ సమస్యలవుతాయన్న విషయం ఆధారంగా "అల్పజీవి" నవలను రాసాను. ఆ నవల రాయడానికి ముందు నేను ఓ వెయ్యిమంది గుమస్తాలతో కలిసి పని చేసేను. గుమస్తాలు ఎలా ఉంటారో నాకు బాగా తెలుసు. అందుచేత ఆ నవల్లో చిన్నవాడిగా చిత్రించడానికి గుమస్తా పాత్రని తీసుకున్నాను."[1]

రావిశాస్త్రిగారి నవలలు 1. అల్పజీవి 2. రాజు-మహిషి 3. గోవులొస్తున్నాయి జాగ్రత్త 4. రత్తాలు - రాంబాబు 5. సొమ్ములు పోనాయెండి 6. మూడు కథల బంగారం మొదలైనవి. వీటన్నిటినీ ఈ అధ్యాయంలో స్థూలంగా పరిచయం చేయడం జరిగింది.

---

1. రావిశాస్త్రీయం (ఎందుకు రాసేను?) పు. 18-19.

# అల్పజీవి

రావిశాస్త్రిగారు రచించిన మొదటి నవల అల్పజీవి. 1952 లో చైతన్య ప్రవంతి (Stream of conciousness) కథన శిల్పంతో రాసిన మనోవైజ్ఞానిక నవల యిది. ఎంతో మంది పాఠకులను, విమర్శకులను ఆకర్షించిందీ నవల. బాహ్య సంఘటనలను మాత్రమే వర్ణించి కథాగమనాన్ని నిర్వహించడమే గాక, అంతర సంఘర్షణలను కూడా ఎంతో నేర్పుతో చిత్రించారు రావిశాస్త్రిగారు.

తెలుగు నవలా రచనలోనే క్రొత్త ప్రయోగం అల్పజీవి. ఇందులో కథానాయకుడు సుబ్బయ్య. ఇతడు చాలా భయస్థుడు. పిరికివాడు. అవమానాలను, పీడనలను కిమ్మనకుండా సహించడం అతని సహజ లక్షణం. లంచాలు తీసికోలేడు. వంచన మాటలు మాట్లాడలేడు. నిర్భయంగా తలెత్తి వీధిలోకి చూడలేడు. భార్యమీద కూడా తన దర్పాన్ని, ధైర్యాని ప్రదర్శించలేడు. "చిన్నతనంలో అతనిలో సుప్త చైతన్యంగా ప్రవేశించిన భయం, ఆత్మన్యూనత శంకగా పరిణామం చెంది, తానెందుకూ కొరమాలిన వాడిననే నమ్మకం అతనిలో స్థిరపడింది."(1) దానికి అతని జీవితంలో ఎదురైన అనేక సంఘట-

---

1. తెలుగు నవల. పు. 27.

సలు, వాతావరణమే కారణాలు.

సుబ్బయ్యా చిన్నతనంలోనే తల్లి చనిపోయింది. సవతితల్లి సరిగా చూడక పోవడమే గాకుండా ప్రతిరోజు సుబ్బయ్యను కొట్టేది. సంవత్సరం తిరక్కుండానే ఆమె పక్కింటి పెద్దమనిషితో లేచిపోయింది. అది జరిగిన కొద్ది రోజుల తర్వాత (అప్పటికింకా సుబ్బయ్యకి ఆరు సంవత్సరాలు మాత్రమే) ఒక సారి సుబ్బయ్యా తన తండ్రి చేయి పట్టుకొని ఎక్కడికో వెళ్తున్నాడు. ఇద్దరూ జనసంచారం లేని వీధిలో నడుస్తుండగా ఎవరో ముగ్గురు వ్యక్తులు హఠాత్తుగా వచ్చి వారిపై దాడి చేయగా సుబ్బయ్యా పక్కనున్న రాళ్ళగుట్ట మీద పడ్డాడు. భయంతో వణికిపోతూ తన తండ్రిని కొడుతున్న దెబ్బలు, బాధతో అతను చేస్తున్న అరుపులు, ఆక్రందనలూ విన్నాడు. ఆ తర్వాత ఇంకా కొన్ని కేకలు, ఈలలూ, గందరగోళంగా ఏవో భయంకరమైన శబ్దాలు వినబడ్డాయి. ఇంతా ఏం జరిగిందో తెలుసుకునే లోపల సుబ్బయ్య స్పృహతప్పిపోయాడు. పై రెండు సంఘటనలే సుబ్బయ్య మనసులో గాఢమైన భయం ముద్రవేసి అతని ప్రవర్తనను, మనస్తత్వాన్ని మార్చివేశాయి.

'పబ్లిక్ వర్క్స్' శాఖలో గుమస్తాగా చేరిన సుబ్బయ్య

కు జమీందారుల వంశంలో పుట్టిన తన భార్య 'సావిత్రి' అంటే భయం. ఆమె అతన్ని ఏమీ అనదు. కాని తిరస్కార భావంతో చూస్తుంది. అతనితో ఎప్పుడూ మాట్లాడదు. అందుకే సుబ్బయ్య జీవనోత్సాహం అంతా వీధిన పోయే వాళ్ళ గురించి అతడూహించుకునే ఊహాల్లో మాత్రమే వ్యక్తమవుతుంది. ప్రతి రోజూ చీకటి వేళల్లో చాలాసేపు వీధిన పోయే వాళ్ళను చూస్తూ కూర్చుంటాడు. వాళ్ళలో ముఖ్యంగా 'ఎర్రచీర నల్లావిడ మనిషి' 'మునిస్వార్ల వారు' 'లేడిపిల్లలు' అతనికి ఇష్టులు. వాళ్ళందరికీ సుబ్బయ్య సుఖమైన భవిష్యత్తును ఊహిస్తాడు.

సుబ్బయ్య ఆఫీసులో పని జాగ్రత్తగా చేస్తాడు. కాని చాలా నెమ్మదిగా చేస్తాడు. అందుచేత ఆఫీసులో అందరూ అతని మీద విసుక్కుంటారు. అతను భయం వల్ల ఆఫీసర్లతో సరిగా మాట్లాడలేడు. వాళ్ళడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పడానికి కూడా అతడు తడబడతాడు. అందుకే ఒకసారి కోపిష్టి స్వభావం గల ఆఫీసరొకరు సుబ్బయ్య నసుగుడు, కంగారు చూసి "నువ్వు చాలా ఇనెఫిషియన్ట్‌గా కన్పిస్తున్నావు. రేపట్నుంచి డిస్పేచ్ సెక్షన్లో" (పు 15-16). అని కసిరేడు. అప్పట్నుంచీ కొన్ని సం॥ల దాకా సుబ్బయ్య డిస్పేచ్

సెక్షన్లోనే పని చేసేవాడు. కానీ, కొత్త హెడ్ క్లర్క్ 'రామస్వామి' వచ్చిన తర్వాత సుబ్బయ్యని మళ్ళీ అక్కౌంటు సెక్షన్కి మార్చారు. అందుకు కారణం; సుబ్బయ్య లంచం పుచ్చుకోడనీ, అవన్నీ తనకే వస్తాయని -

అక్కౌంటు సెక్షన్లో చాలా చిక్కులుంటాయి. అందులో ముఖ్యమైనవి. కాంట్రాక్టర్ల బిల్స్ చెక్ చేయడమే. ఈ బిల్స్ విషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరించాలి. ఎందుకంటే కాంట్రాక్టర్లు డబ్బాశ పెట్టుంటారు. ఆశకుపోయి 'బిల్స్' సరిగా చెక్ చేయకుండా పాస్ చేస్తే ఉద్యోగమే ఊడిపోయే ప్రమాదముంది. అందుకే సుబ్బయ్య ఇలాంటి విషయాల్లో చాలా జాగ్రత్తగా వుంటాడు.

అనుకోకుండా ఒకసారి సుబ్బయ్య బావమరిది వెంకట్రావు వచ్చి 'అర్జంటుగా ఓ అయిదు వందలు కావాలోయ్' అని అడిగితే, నా దగ్గర లేవంటాడు సుబ్బయ్య. 'గవరయ్య (కాంట్రాక్టర్) నడుగు. అతని బిల్స్ నీ దగ్గరే వున్నాయి. కాబట్టి తప్పకుండా యిస్తాడు. మళ్ళీ నేను సాయంకాలం వస్తానని' చెప్పి వెళ్ళిపోతాడు. వెంకట్రావు వెళ్ళిపోయిన తర్వాత గవరయ్యను డబ్బులడగాలంటే భయపడతాడు.

సుబ్బారయ్య. "కూరల మనిషి ఉల్లిపాయలయినా అరువివ్వడు కదా నాకు! అటువంటిది అయిదు వందలు నాకిస్తాడా ఆయన (పు.35)" అని మనసులో ఇంకా ఇలా అనుకుంటాడు. నవరయ్య దగ్గర తాను లంచంగా తీసుకోవడం లేదని, అయినా ఈ అయిదు వందలు తనకు కాదని, వెంకట్రావు కోసమనీ, జమీందారు వంశంలో పుట్టిన వెంకట్రావు తనెప్పుడూ డబ్బులు అడగలేదనీ, ఎంత అవసరమై అడిగాడోనన్న. ఇవ్వకుంటే బాగుండదనీ, వెంకట్రావు ఇవ్వగానే తిరిగి నవరయ్య డబ్బులు నవరయ్యకిచ్చేస్తానని" ధైర్యం కూడగట్టుకొని ఆఫీసులో అడిగితే అందరూ 'లంచం' అనుకుంటారనీ. నవరయ్య ఆఫీసు నుండి బయటకు వెళ్ళాక అతని దగ్గరకెళ్ళి - "నవరయ్య గారూ! నాకో అయిదు వందలు అర్జంటుగా కావాలి. మీరెలాగయినా సరే సాయంకాలం లోపున సదుపాయం చేసి సహాయం చెయ్యాలి. (పు.49)" అని అడిగితే సాయంకాలం ఇంటికే పంపిస్తానని చెప్పి వెళ్ళిపోతాడు నవరయ్య.

ఆఫీసులో మేనేజరు ఈ సంగతి పసిగట్టి సుబ్బారయ్యని నానా తిట్లు తిట్టి వెంటనే డిస్పాచ్ సెక్షన్కి బదిలీ చే-

స్తాడు. గవరయ్య 'బిల్స్' పాస్ చేయకముందే ఇదంతా జరగడంతో తన అయిదు వందలు తనకివ్వమంటాడు. కాని ఆ సొమ్ము అప్పుడే వెంకట్రావు వాడుకున్నాడు. సొమ్ము ఇవ్వకపోతే సుబ్బయ్య అంతు చూస్తానని బెదిరిస్తాడు గవరయ్య. ఆ విధంగా క్లిష్ట పరిస్థితుల్లో ఇరుక్కున్నాడు సుబ్బయ్య. నిజానికి సుబ్బయ్య తనకు తానుగా జన్మలో లంచం అడిగివుండేవాడు కాడు. ఇచ్చినా పుచ్చుకునేవాడూ కాడు. గవరయ్యకు బదులు చెప్పే ధైర్యం కూడ సుబ్బయ్యకు లేదు. అయినా గత్యంతరం లేక చివరికి పోతన్న ప్రోద్బలంతో గవరయ్యకు డబ్బులివ్వనని చెప్పి పంపిస్తాడు. దాని పర్యవసానంగా గవరయ్య, అతని మనుషులు ఒకరోజు చీకటిలో సుబ్బయ్యని బలవంతంగా కారులో తీసుకెళ్ళి, భయపెట్టి 1000 రూ॥లకు ప్రామిసరీ నోటు రాయించుకుంటాడు. ఆ సమయంలో గవరయ్య అనుచరులు, గవరయ్య చేసిందల్లా చావగొడతామని బెదిరించడం మాత్రమే. సుబ్బయ్య ఒంటి మీద ఒక్క దెబ్బకూడా పడలేదు. కాని, భయం అతన్ని తారుమారు చేసింది. బాల్యంలోని సంఘటనలన్నీ మళ్ళీ అనుభవించినట్లు ఫీలవుతాడు. ఆ దెబ్బలన్నీ ఇప్పుడు తానే తింటున్నట్టు ఏడుస్తాడు.

సుబ్బయ్య పిరికితనం, అతడు బెంబేలు పడిపోవడం చూసి నవ్వుకుంటాడు గవరయ్య. ప్రోనోటు మీద సంతకం చేయగానే సుబ్బయ్యని క్షేమంగా ఇంటికి పంపించేస్తాడు. కాని, ఇంటికి వెళ్ళిన తర్వాత కూడా సుబ్బయ్య ఏడుస్తూ భయంలో వణికిపోతుంటాడు. అతణ్ణి చూసిన భార్యాపిల్లలు కారణ-మడిగితే చెప్పలేక ఏదో చిన్న యాక్సిడెంటు జరిగిందనీ, జట్కాలోంచి పడ్డాననీ కల్పించి చెప్తాడు.

సుబ్బయ్యకు మనోరమతో పరిచయమై క్రమంగా అత్యంత సన్నిహితులవుతారు. అప్పుడప్పుడు సుబ్బయ్య మనోరమ దగ్గరికెళ్ళి తన బాధలను ఆమెతో చెప్పుకొని "రిలీఫ్" అవుతుం-టాడు. అదే విధంగా సుబ్బయ్యను గవరయ్య అతని మనుషులు తీసికెళ్ళి 1000 రూ॥లు తీసుకున్నట్లుగా ప్రామిసరీ నోటు రాయించుకొని పంపించిన తర్వాత ఆ రోజు సాయంత్రమే మనోరమ దగ్గరికొస్తాడు సుబ్బయ్య! దీన వదనంలోనున్న సుబ్బయ్యను చూసి అన్ని వివరాలు తెలుసుకొని గవరయ్య తల్లితో తనకున్న పరిచయం వల్ల ప్రామిసరీ నోటును తిరిగి ఇవ్వటానికి సహాయపడుతుంది మనోరమ. అవధాని, పోతన్న కలిసి

గవరయ్యాను లొంగదీస్తారు. ప్రోనోటు తిరిగి సుబ్బయ్యా చేతికి వస్తుంది. ఈ విధంగా అల్పజీవి అయిన సుబ్బయ్యా గవరయ్యా మీద విజయం సాధిస్తాడు.

సుబ్బయ్యా తనకు వచ్చిన ఆపదను తట్టుకొని నిలబడటానికే, గవరయ్యా బెదిరింపు నిర్లక్ష్యం చెయ్యడానికి అవసరమైన ధైర్యాన్ని ప్రసాదించి, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించిన వారు పోతన్న అవధాని, వెంకట్రావు మరియు మనోరమ. ఆత్మవిశ్వాస భరితమయిన సుబ్బయ్యా భవిష్యత్ జీవితానికి ప్రతీక మనోరమ. అందుకే సుబ్బయ్యా చివరికి మనోరమ దగ్గరికే వెళతాడు. ఈ ఇతివృత్త నిర్వాహణాలో, కథాసంవిధానంలో రావిశాస్త్రిగారు చూపిన ప్రతిభ అపూర్వమైనది.

సముద్రంలాగే జీవితం చలనశీలనమైనది. సముద్రానికి ఆటుపోట్లు తప్పనట్లే జీవితంలో కష్టసుఖాలు తప్పవు. మనిషి వేటికీ బెదరకూడదు. ఇది ఈ ...... నవల ద్వారా రచయిత చెప్పిన సందేశం.

## రాజు-మహిషి

రావిశాస్త్రిగారు తెలుగు వారికందించిన రెండో నవల రాజు-మహిషి. దీని తర్వాత మరో నాలుగు నవలలు రాసినా, మరెందుకోగాని దీన్ని పూర్తి చేయలేదు. ఇందులో రచయిత ప్రేమ, మనిషి, దైవం, న్యాయం, ధర్మం, సత్యం అనేవి మానవ జీవితంలో ఏ విధంగా చెలగాటమాడుతూ చెలామణీ అవుతున్నాయో చక్కగా చిత్రించారు రావిశాస్త్రి. ఇందులో కథ ముఖ్యం కాదు. శిల్పమూ కాదు. ప్రధాన పాత్రలూ లేవు. కానీ, ఈ నవల్లోని పాత్రలన్నీ ప్రపంచంలోని చిత్ర, విచిత్ర, సహజ స్వాభావిక ప్రవృత్తులకు ప్రతినిధులుగా కనిపిస్తాయి. ఆధునిక సమాజంలో ఏయే వేళల, ఏయే ప్రదేశాలలో ఏ విధంగా దగా, కుట్ర, మోసం, వంచన మొ॥నవి అభ్యుదయ పరంపరగా వృద్ధి చెందుతూ విజృంభిస్తాయో చూడవచ్చు.

గంగరాజు, పేడల రాజమ్మ యిద్దరూ భార్యాభర్తలు. పాల వ్యాపారమే వారి జీవనాధారం. రాజమ్మంటే ఆ పరిసర ప్రాంతాలన్నింటికీ సుపరిచితమే. ఆమె పేడలు ఎప్పుడూ

వీధిలో పేచీల్లు చేస్తూ చాలా కంగాళీ చేస్తుంటారు. అయితే ఆ వీధిలోని వారంతా రాజమ్మను చాటుగా తిడుతుంటారు. కాని ఆమె ఎదుట నోరు మెదపరు. అయితే, ఒకసారి అదే ప్రాంతంలో ఉన్న, మధ్య తరగతి వర్గంలో జన్మించిన (సోనాస్పోర్ట్ ఫ్యాక్టరీలో చిన్న క్లెర్క్‌గా పనిచేసే) 'భవానీ శంకర ప్రసాద్' అనే వ్యక్తి రాజమ్మ(గొడల కంగాళీ) పై అధికారులకి పిటిషన్ పెట్టినా ప్రయోజనం లేకపోయింది. ఆమెకు కౌన్సిలర్ అయిన 'మందుల భీముని' సపోర్టుంది. ఒకనాడు ప్రసాద్ ఇంటి ఆవరణలోనున్న చెట్ల పాదులను రాజమ్మ యొక్క సూడిగేద పాడు చేస్తుండగా ప్రసాద్ ఇంట్లోని పని మనిషి (అమ్మలు) ఆ గేదను రాయితో కొట్టగా అది మర్నాడు ఈనడము ఆ దూడ చావడము జరిగింది. ప్రసాద్ కొడితేనే ఆ దూడ చనిపోయిందని కల్పించుకొని ఏ విధంగానైనా ప్రసాద్‌ని దెబ్బతీయాలనుకుంటుంది. ఒకరోజు మధ్యాహ్నం పథకం ప్రకారం బంగారి కిల్లీకొట్టు ముందు ప్రసాదుతో గొడవపడి రాజమ్మ, గంగరాజు, అతని మనుషులు కలిసి చితక

బాడగా పడిపోయిన ప్రసాద్ ను ఆస్పత్రిలో వేస్తారు. గంగరాజునే-మో పోలీసులు జెయిల్లో వేస్తారు. రాజమ్మ మంచుల భీముడనే కౌన్సిలర్ ద్వారా 'సీనియర్ లాయర్' అయిన 'ముకుందరావు' దగ్గర-కు వెళ్తుంది. ముకుందరావు బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చే-సినా కోర్టులో ఉండే రాజకీయాల వల్ల గంగరాజుకు బెయిలు దొరక-దు. చివరికి రాజమ్మ మరో లాయర్ ద్వారా గంగరాజును విడిపి-స్తుంది.

మున్సిపల్ ఛైర్మన్ భీమసేనరావు కూతురు 'మిస్ పద్మజ' కాలేజీ 'ప్రేమ' గురించి "ప్రేమ లేకపోతే భగవత్సృష్టి లేదు" మాన-వత్సృష్టి లేదంటూ గొప్ప ఉపన్యాసం యిచ్చి ప్రైజ్ కొట్టేసి మిస్ 'ప్రేమ'గ పేరుగాంచింది. ఒకసారి పిక్నిక్ కు వెళ్ళిన-ప్పుడు సున్నిత మనస్కుడూ, నిజయితీపరుడూ అయిన భవానీ శంకర ప్రసాద్ అనే చిన్న ఉద్యోగితో మిస్ ప్రేమకు సినిమా-టిక్ ప్రేమ అటష్ఠిస్తుంది. ఈమె వున్నచోట రెండు పాములు కొట్లాడుకుంటూ వుండడం, వాటిని చూసి భయపడిన ఈమె-

ను ప్రసాదు రక్షించి దూరంగా తీసుకుపోవడంలో వాళ్ళ ప్ర-
ణయం ప్రారంభమవుతుంది. ఆ తర్వాత అక్కడే చాలాసార్లు
కలుసుకుంటారు. కాని, ఆమె సాంఘిక హోదా వారి ప్రేమ సం-
బంధాన్ని అడ్డుకుంటుంది. గేదల రాజమ్మతో దెబ్బలు తిని ఆస్ప-
త్రిలో వున్న ప్రియుణ్ణి వెళ్ళి పలకరించడానికి కూడా ఆమె సం-
దేహిస్తుంది. అటువంటి లోక్లాసు మనుష్యుల్ని పలకరించడానికి వె-
ళ్ళడం తన మర్యాదకు భంగం అనుకుంటుంది. ఈమెకు ప్రి-
యుని మీద కంటె 'ప్రేమ' భావం మీదనే ప్రేమ ఎక్కువ. తన
ప్రేమ భావానికి ఆధారంగా ఎవరో ఒక ప్రేమికుడుండాలి అంతే.
పనీపాటాలేక ప్రేమను గురించి వూహించుకుంటూ కలలుగనే
"టీనేజర్స్" యొక్క ప్రేమ వుదంతాలు ఎలా వుంటాయో దీన్ని బ-
ట్టి వూహించుకోవచ్చు.

ఇక మరో వైపునుండి భవానీశంకర ప్ర-
సాదుతో ప్రేమలో పడ్డ యువతి గిరిజ- నేటి సాంఘిక జీవి-
తంలో పెరిగి డబ్బు విలువను బాగా ఆకళింపు చేసుకున్న వ-

ర్ధనమ్మగారి కూతురు గిరిజ. ఒకసారి చనిపోతున్న రోగిని బతికించడానికి ప్రసాద్ పాతిక రూపాయలు బదులు అడిగితే ఇంట్లోవున్నా లేవంటుంది వర్ధనమ్మ. తన ముందే అలాంటి సంఘటన జరగడంతో చాలా బాధపడుతుంది గిరిజ. తన తల్లి ఆ విధంగా అబద్ధమాడినందుకు సిగ్గుతో తలదించుకుంది ప్రసాదు ముందు. అదే రోజు అర్ధరాత్రి వరకు తీవ్రంగా బాధపడిన గిరిజ తల్లికి చీటీ రాసిపెట్టి పెట్టెలోనున్న డబ్బును తీసుకొని వెళ్ళి ప్రసాదుకు ఇచ్చే లోపల ఆ రోగి చనిపోతాడు. కాని, ఆ సంఘటనే వాళ్ళ మధ్య ప్రేమకు నాంది పలుకుతుంది. మానవీయమయిన ఒక మామూలు సామాజిక సంబంధం అన్యోన్యతకు ఎలా దారితీయగలదో చక్కగా చిత్రించబడిందీ నవలలో.

రాజమ్మ గొడవలో దెబ్బలు తిని ఆస్పత్రి పాలైన భవానీ శంకర ప్రసాదును చూడ్డానికి హైక్లాస్ మిస్ ప్రేమ సందేశమిస్తే, వర్ధనమ్మ కూతురు గిరిజ మాత్రం ఎంతో

ఆప్యాయతతో పలకరిస్తుంది. అసంపూర్తిగానున్న ఈ నవలలో గిరిజ ప్రేమకు ముగింపు ఇవ్వకపోయినప్పటికి భవానీ శంకరప్రసాదును అతిగాఢంగా ప్రేమించిన వ్యక్తిగా నిలిచిపోయింది.

భవానీ శంకర ప్రసాదు పనిచేసే కంపెనీలోనే రంగారావు కూడా పని చేస్తుంటాడు. అతని తండ్రి పేరు మందుల భీముడుకి చాలా కాలం కిందట ఓ మందుల షాపుండేది. మొదట్లో అది బాగానే నడిచినా కొంత కాలం తర్వాత దివాలా తీసింది. అతని నాలుకకి కూడ మందంటే యిష్టమనీ, మందులతో అతనికి సంబంధం వుండడం వలన "మందుల భీముడనే" పేరు వచ్చింది. ఆ తర్వాత కూడా మందుల భీముడు చాలా వ్యాపారాలు చేశాడు. కాని, ఎందులోనూ పైకి రాలేదు. ఆ సమయంలోనే మునిసిపల్ ఎన్నికలు రావడమూ, ఆ ఎన్నికల్లో నానా రాజకీయాలు చేసి కౌన్సిలర్‌గా ఎన్నిక కావడమూ జరిగింది. అతడు కౌన్సిలర్ అయ్యాక నేటి రాజకీయ నాయకుల మాదిరిగానే కుళ్ళు రాజకీయాలు చేసి, అడ్డదారులు తొక్కి అ-

భివృద్ధి చెందుతాడు. ఆ అభివృద్ధిలో భాగంగానే మందులభీ-
మ్ముడు తన కొడుకు రంగారావుకు చైర్మన్ భీమసేనరావు కూతురైన
మిస్ ప్రేమతో పెళ్ళి జరిపించడానికి ఎన్నో ఎత్తులు వేస్తుంటాడు.

చైర్మన్ భీమసేనరావు ఉన్నత వంశంలోంచి
వచ్చిన వ్యక్తి. ఇరవై ఏళ్ళలోనే అతడు ఓ అగ్గిపెట్టెల కంపె-
నీకి మేనేజర్ అవుతాడు. డబ్బు గల సంబంధాల కోసం వెతికి వె-
తికి నిరీక్షించి చివరికి తన ముప్పయ్యవ(30వ) ఏట జమీం-
దారయిన పురుషోత్తంగారి చిన్న కూతురు శ్యామలను పెళ్ళి చేసు-
కుంటాడు. ప్రేమించిన వాణ్ణి పెళ్ళి చేసుకుంటానన్న శ్యామలకు(ఆ-
మె ప్రియుణ్ణి మట్టుబెట్టి) బలవంతంగా భీమసేనరావుతో వివాహం
జరిపిస్తాడు. అప్పుడా శ్యామల తన తండ్రి దగ్గర చేసిన ప్రతిజ్ఞ
ప్రకారం పెళ్ళయిన సంవత్సరంలోగా "పద్మజ"ను కని ఆత్మ-
హత్య చేసుకొని అతనిపై కసి తీర్చుకుంటుంది. ఆర్థిక సం-
బంధాలు మారినప్పటికీ; స్త్రీపురుష సంబంధాల విషయంలో
మనమింకా ఫ్యూడల్ దశను దాటలేదన్న విషయం మనకీ పా-

తుల ద్వారా తెలుస్తోంది. కాలక్రమంలో జమీందారు పురుషో-త్తంగారు 'పద్మజ' పేర సగం ఆస్తి రాసి మరణించడం, 'శ్యామల' అక్కగారైన విశ్వమోహిని పద్మజను లేపుకొని భీమసేన్‌రావు దగ్గ-రికి రావడమూ జరుగుతాయి. ఆ తర్వాత భీమసేన్‌రావుగారు చాలా పెద్దవారయ్యారు. అగ్గిపెట్టెల కంపెనీ నుంచి పంచదార ఫాక్టరీలోకి ఆ తర్వాత బాంకు డైరెక్టర్ల హోదాల్లోంచి 'పురపాలక సంఘం ఛైర్మన్' దాకా ఎదుగుతారు.

నేటి రాజకీయకులు ఎన్నో అడ్డదార్లు తొక్కు-తూ అంచెలంచెలుగా ఎలా అభివృద్ధి వృద్ధిచెందుతారో రావిశా-స్త్రిగారు ముందుల భీముడి మాటల్లో స్పష్టంగా చెప్పించారు. "మన ఛైర్మనుగాడున్నాడు. ఆడు మనకంటె పెద్దోడా? కాడే! కాని పెద్దోడ-యేడు? ఎలాగయ్యేడు? మసిబూసి మారేడు కాయ జేసి తరాయిబు-ర్రాలు తాటికాయజేసి, చెందాలు పోగుచేసి కంపెనీలు తయార్జేసి, పిల్లిమీదెలకనీ, ఎలకమీద పిల్లినీ, రెండింటి మీదా ఇంకో కోతినీ ఎక్కించి మళ్ళీ మధ్యని మధ్యవర్తిగ తనే ఉండి, పెళ్ళాం సైడు డ-

బ్బులాగి, ఒదిన్ని మాయచేసి దాని డబ్బంతా లాగి, లొంగినోణ్ణి అణిచేసి, లొంగనోడి కాళ్ళట్టుకొని, పెద్దగిరానాగా తిరిగి ఊరికి మొగుడని పిచ్చుకొని, అందరి నోటా 'శెబాస్ రాజా'! అనిపిచ్చుకొంటు-న్నాడు మన చేర్మన్ గాడు. ఆడికంటె మనవేం తీసిపోలేదే----(ర.మ.పు. 142)." అని అంటూ కొడుకు రంగారావుకు నీతిబోధ చేస్తూ, ఆ ఛైర్మన్‌కు ఆదర్శంగా తీసుకుని తామూ 'బాగు'పడాలంటాడు. అందులో ఎవడు పెరిగితే వాడికి మంచిరుంటాడు. అయితే అందరూ పెరగాలని చూస్తారు. ఆ పోటీలో ఆ యుద్ధంలో ఎవడు ఎన్ని ఏం చేసినా అడిగే దిక్కుండడు. "సాగినన్నాళ్ళు ఆళ్ళేంజేస్తే అదే నాయెం! ఇప్పుడు మనం ఏంచేస్తే అదే నాయెం! అంచేత దెబ్బకి దొరక్కుండా మన బాక్కోసరం మనం ఏచ్చేస్తే అదే నా-యెం (పు.144)" అంటూ ఈ వ్యవస్థలోని ప్రబలమయిన న్యా-యం గురించి తన కొడుకైన రంగారావుకు చక్కగా వివరి-స్తాడు మంచుల భీమడు.

ఇందులో కేవలం చిన్న, పెద్ద రాజకీయ నా-

యతుల గురించి, వారి కుట్రలు, కుతంత్రాల గురించే కాకుండా,
కోర్టుల గురించీ, అందులోని లాయర్లు, జడ్జీలు, మెజిస్ట్రేట్ల గురిం-
చి వారి స్వరూప స్వభావాల గురించి స్పష్టంగా చెప్పడం
జరిగింది. ఇందులో ముకుందరావు చిన్న సైజు లాయరు నుంచి పెద్ద
ప్లీడరుగా ఎదిగిన వ్యక్తి. మందుల భీముల్లాంటి కేసులు ఎన్నో
'డీల్' చేసి ఆ స్థానికెదిగిన బడా ప్లీడరు ముకుందరావు. తానెంతో
నిద్రలో వున్నా పేదల రాజమ్మ కేసును కౌన్సిలర్ మందుల భీముడు
పట్టుకొచ్చాడు కాబట్టే ఓ ఐదువందలు తీసుకొని కేసు టేకప్ చే-
స్తాడు. చిట్టిబాబు ముకుందరావు దగ్గర జూనియర్ లాయర్-రా-
జమ్మ తరఫున ముకుందరావు పేరుతో జూనియర్గా దాఖలు చే-
సి పిటిషన్నూ, చిట్టిబాబునూ కోర్టుహాలు బయటకు గెంటిస్తా-
డు మెజిస్ట్రేటు. తాను వేసిన పిటిషన్ను తిరస్కరించడమేగాక,
తన జూనియర్ చిట్టిబాబును గెంటివేడంలో ఇన్సల్ట్గా ఫీ-
లయిన ముకుందరావు బార్కౌన్సిల్లో చర్చకు తెస్తాడు. బార్
కౌన్సిల్ చైర్మన్ 'రాజశేఖరం' చేత మెజిస్ట్రేట్కు వ్యతిరేకంగా

తీర్మానం పాస్ చేయిస్తాడు. దానికి తోటి ప్లీడరయిన సూర్యచంద్ర-
రావు అభ్యంతరం చెప్పినా ఆ తీర్మానం జారీ అవుతుంది. సూర్య-
చంద్రరావుని చుక్క బాబు అని. (బోగస్ కేసులు, అప్పుల కేసుల్ని "డీ-
ల్" చేయడం వలన అప్పుల ప్లీడరనీ, ఎగస్పార్టీవాళ్ళు "ముండబ-
త్తేల బాబు" అనీ పిలుస్తుంటారు. డబ్బు సంపాదించడానికి మనిషికి
వుండవలసిన లక్షణాలేవని ప్రశ్నిస్తే " ఉండవలసిన లక్షణాలు ఏవి
అని అడక్కండి! ఉండకూడని లక్షణాలు మాత్రం 'సిగ్గూ లజ్జా"
అని టక్కున సమాధానం చెబుతాడు అప్పుల ప్లీడరయిన
సూర్యచంద్రరావు.

అతి చిన్న వయసులోనే నానాగడ్డి కరిచి 'జి-
ల్లా జడ్జీ"గా ఎదిగిన శ్రీధరరావు కోర్టు రాజకీయాల్లో ఉద్దండ
పండితుడు. చిన్న మేనమామ కూతురుతో శ్రీధరరావు వివాహం
నిశ్చయమయినాక కూడా, అనుకోకుండా పెద్దమామయ్యకు కా-
లం కలిసి వచ్చి కోటీశ్వరుడు కావడంతో ఆయన కూతుర్నే
పెళ్ళి చేసుకోవాలనుకుని, చిన్నమామ కూతుర్ని ఎలాగైనా

వదిలించుకోవాలనుకుని తీవ్రంగా ఆలోచిస్తున్న సమయంలో శ్రీధరరావుకు ఎలాంటి సమస్యా లేకుండా (రాకుండా) సెరిబ్రల్ మలేరియా తో చిన్నమామ కూతురు చనిపోతే దుఃఖించకుండా భగవంతుడికి నమస్కరిస్తాడు. డబ్బుకు దాసోహమనే మనస్తత్వం, సాధారణ ప్రజలకు మాత్రమే కాకుండా ఉన్నత పదవుల్లో వుండి న్యాయం చెప్పాల్సిన వాళ్ళకు కూడా వుంటుందనీ. అందుకు శ్రీధరరావులాంటి జడ్జీలే తార్కాణమనీ, న్యాయవాది అయిన రావిశాస్త్రిగారు కోర్టుల స్వరూపాన్ని చక్కగా చిత్రించారు.

కోర్టులో విషయం తెలిసిన జిల్లా జడ్జి శ్రీధరరావు ప్లీడరు ముకుందరావుని, మేజిస్ట్రేటును పిలిపించి మేనేజ్ చేస్తాడు. అంతే కాకుండా ముకుందరావు, తాను, మేజిస్ట్రేటు మన ముగ్గురం ఒకే కులానికి చెందిన వాళ్ళం కాబట్టి గొడవలొద్దని చెప్తాడు. అందుకు ముకుందరావు ఒప్పుకుంటాడు. తీర్మానం బార్ కౌన్సిల్లో విత్‌డ్రా అవుతుంది. బార్ కౌన్సిల్ చైర్మన్ రాజశేఖరం కూడా పెద్ద వాళ్ళతో గొడవలు తప్పిపోయినందుకు

ఎంతో సంతోషిస్తాడు. ఆవుల ప్లీడరు సూర్యచంద్రరావు మాత్రం ఆ విషయం తెలిసి ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తాడు.

మెజిస్ట్రేటు తనకు వ్యతిరేకంగా వచ్చిన తీర్మానం బార్ కౌన్సిల్లో విత్‌డ్రా కాగానే రిలాక్స్‌గా షీలయి ఎత్తు-కు పైఎత్తుకు వేసి ఒక పంతుల కుర్రాణ్ణి అదే రాత్రి 'సేదల రాజమ్మ' దగ్గరికి పంపించగా, అతడు "ప్లీడర్ని మార్చేసి నువ్వేకూ-డా కోర్టుకి హాజరయి పో! ఈ రాత్రే ఎస్సయ్ దగ్గరకు వెళ్ళు! వాడికి పారేసేది వాడికి పారే! ప్లీడరుకిచ్చిన డబ్బులో పాతిక్కో వందు పోలీసోడికి పారేస్తే ఈ పాటికి పన్లన్నీ అయిపోను (పు.387)". అంటూ రాజమ్మను రూటు మార్పిస్తాడా పంతుల కుర్రాడు. ము-కుందుణ్ణి మార్చి ఆ రాత్రికి రాత్రే సూర్యచంద్రరావుకు ఆ కేసు-ను అప్పగిస్తారు. మర్నాడు బెంచీ గుమస్తా అయిన పంతులు కు-ర్రాడు కోర్టు హాల్లో రాజమ్మ, గంగరాజుల కేసు పిలిచే సరికి ముకుందరావు గారు లేరు. సూర్యచంద్రరావు హాజ-రయ్యాడు. రాజమ్మని హాజరు పర్చారు. భార్యాభర్తలిరువురూ

జామీను పై విడుదలవుతారు. బయటికి వచ్చాక వారిరువురితో సూర్యా చంద్రరావు "ఇంతటితో అయిపోలేదు, ఆడవలసిన నాటకం 'ఇంకా చాల ఉంది" అని అనటంతో ఈ నవల ముగుస్తోంది.

## గోవులొస్తున్నాయి జాగ్రత్త.

శ్రీశ్రీ తన కవితలో "కుక్కపిల్ల, అగ్గిపుల్ల, సబ్బుబిళ్ళ కాదేదీ కవిత కనర్హం, ఉండాలోయ్ కవితావేశం"---అని ప్రకటించిన తొమ్మిది ఋక్కులకు రావిశాస్త్రిగారు రూపకల్పన చేసి శ్రీశ్రీ వాక్కును రుజువు చేశారు. ఈ ఋక్కులలో మొదటి ఎనిమిది కథలు (1962-68) ఒక భాగంగాను, 'గురుప్రకళ్ళెం'ను "గోవులొస్తున్నాయి జాగ్రత్త" పేరుతో రెండవ భాగంగాను (1973లో) ప్రచురించడం జరిగింది. నవలగా పరిణమించిన ~~ఈ~~ కథ '1972'లో రచింప బడినా ఇతివృత్తం మాత్రం 1930 ప్రాంతానికి చెందింది. అప్పటికింకా మనకి స్వాతంత్ర్యం రాలేదు. బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా జాతీయోద్యమం జరుగుతున్న రోజులవి. అయినా అప్పుడు ఫ్యూడల్ జమిందారీ వ్యవస్థే కొనసాగుతోంది. వాళ్ళే, (జమిందారులు, భూస్వాములు) ఖద్దరు ముసుగులో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ఉద్యమాల్లో పాల్గొంటున్నారు. నాయకులు కూడా వాళ్ళే. భారతదేశ విముక్తి కొరకు బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరా-

డినా తమ అస్తిత్వానికి భంగం వాటిల్లే సమయంలో వాళ్ళంతా ఏకమై సామాన్య ప్రజానీకాన్ని ఏ విధంగా అణచివేతకు గురిచేస్తారో చక్కగా చిత్రించారు నవలలో!

ఏదేమైనా ఉద్యమాల్లో పాల్గొనేది, వాటికి బలైపోయేది సామాన్య ప్రజలే. అలా నష్టపోయిన వాళ్ళంతా ఏకమై ఆత్మవిశ్వాసంతో ఏదో ఒక రోజున జమిందారీ వ్యవస్థని కూకటి వేళ్ళతో ఎలా పెకిలించ గలరో, చక్కగా చిత్రించారు. ప్రభుత్వ యంత్రాంగంలో భాగమైన పోలీసు, న్యాయ వ్యవస్థల తీరు తెన్నులనూ, అవి ఉన్నవారికి సహాయపడే విధానాన్నీ "కిరీటిరావు" చేత ఎంతో స్పష్టంగా చెప్పిస్తారు రావిశాస్త్రి.

కిరీటిరావు బెంగాల్‌లో "సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్"గా ఉన్నప్పుడు ఒక ఊరిలో అల్లర్లు జరుగుతాయి. ఆ గొడవలో సామాన్య ప్రజలు పోలీసుల మీద రాళ్ళు విసిరితే చాలా మంది పోలీసులకి దెబ్బలు తగలడం వల్ల కిరీటిరావు ఫైరింగ్ ఆర్డర్ జారీ చేస్తాడు. చాలా మంది ప్రాణాలు కోల్పోయారు. అ-

ప్పుడా అల్లర్లు తాత్కాలికంగా అణగిపోయినా, ఆ తర్వాత మ-
ళ్ళీ ఎక్కువయ్యాయి. ఆ అల్లర్లకు భయపడిన పై అధికారులు "కిరీ-
టిరావు"ను సస్పెండ్ చేయకుండా 'ట్రాన్స్‌ఫర్' చేసి రెండేళ్ళపాటు
ప్రమోషన్ రాకుండా ఉండేందుకు ఉత్తర్వులు జారీ చేశారు.

అధికారం చేతిలో వున్నవారు ముందూ, వెనకా
ఆలోచించకుండా ఏ విధంగా ప్రవర్తిస్తారో, అధికారులు తప్పు-
లు చేసే ప్రభుత్వం వారిని 'ట్రాన్స్‌ఫర్'ల ద్వారా ఎలా రక్షిస్తుందో,
అలాంటి కీలక పదవుల్లో వున్నవారు శిక్షింపబడకుండా ఏ విధంగా
పూర్తి రక్షణ పొందుతారో, అందుకు మనకీ నవలలోని "కిరీటి-
రావే" మచ్చుతునక. పోలీసు, రెవిన్యూ శాఖలలో ఉన్న చాలా
మంది అధికారులు, రాజకీయ నాయకుల అండదండలతో వి-
విధ వ్యాపార సంస్థల్లో వాటాలు పొందడం, మేనేజింగ్ డైరెక్టర్లు-
గా వుంటూ నాలుగు చేతులా డబ్బు సంపాదించడం జరు-
గుతోంది. ఇలాంటి అక్రమాలకు గల్లీ నాయకులనుంచి ఢిల్లీ-
లో వుండే రాజకీయ నాయకుల వరకూ ఎంతెంత వాటాలుం-

టాయిమో కిరీటి పాత్ర ద్వారా స్పష్టంగా చెప్పించారు రచయిత.
తప్పు చేసిన అధికారులను ట్రాన్స్‌ఫర్ చేసి, లేదా ప్రమోషన్ లేకుండా కొం-
త కాలం ఆపడం లేదా డిమోషన్ చేయడం వంటి చర్యలు దేశాన్ని
ప్రజానీకాన్ని తప్పుడు త్రోవలు తొక్కించడంగా భావించే నేటి
అధికారులకు కిరీటి రావే ప్రతీక. అందుకే —

"పెథీవల బెదిరింపులకి ప్రభువులు లొంగిపో-
వడం చాలా అన్యాయము, అసందర్భమూ అని నాకు అనిపిస్తుం-
టూంది. ఎవరు మంచి ఎవరు చెడ్డ అని ఆలోచిస్తూ, తర్కిస్తూ
ప్రభువులు చీకట్లో గింజులాడుకోడం కంటె, ఎవరికి ఏది మంచి,
ఎవరికి ఏది చెడ్డ అని తర్కించినట్లయితే వారు వెంటనే వెలుగు-
లోకి వస్తారని నేను తలుస్తుంటాను. అలగా జనం ఆనాడు చేసిన
అల్లరికి భయపడిపోయిన పాలకులు తమ కర్తవ్యం మర్చిపో-
యి ప్రవర్తించేరని నేను ఖచ్చితంగా చెప్పగలను. అలగా జనం
మంచి వారే కావచ్చును. కాని, వారి మంచి మనకి కూడా మంచి-
జగునా కాదా అనే విషయం తెల్సుకోకుండా వ్యవహరించినట్లు-

యితే మనం దేశాన్ని ఇప్పుడు తోవలు తొక్కించిన వాళ్ళం అవుతామని నేను అభిప్రాయ పడుతుంటానని (పు. 217) అంటాడు.

కిరీటిరావు చిన్నతనంలో తన రాజయోగి పెదనాయనగారి ఆశ్రమంలో జరిగిన సంఘటన గురించి పాఠకులకు చెపితే మంచిదనీ, చాలా అవసరమనీ, భావిస్తాడు. తాను అంతకు ముందు పాలనా రంగంలో వున్నప్పుడు తన కళ్ళకు కమ్మిన పొరలు ఆ సంఘటన తలచుకోగానే పటాపంచలైనట్లు, గుణపాఠం నేర్చుకున్నట్లు, అధికారంలో వున్న ఏ వ్యక్తికైనా ఆ సంఘటన తెలుసుకోవడం అత్యంత ఆవశ్యకమని వివరంగా చెప్తాడు.

సాధారణంగా తల్లిదండ్రుల పోలికలు పిల్లలకు వస్తూయుంటాయి. మాటల్లో, రూపురేఖల్లో ఈ పోలికలు ఎక్కువ. కాని, ఆలోచనల్లోను, ప్రవర్తనలోనూ, అలవాట్లలోనూ ఆయా వర్గాల వారి ప్రభావం తమ పిల్లల్లో ఎలా కనబడుతుందో కిరీటిరావు పాత్ర ద్వారా స్పష్టంగా చిత్రీకరించారు.

కిరీటి పుట్టిన రోజుననే, అతని మాతామహుల వారి తోటమా-
లి వాడి కొడుకు (గోదాసుడు) కూడా పుట్టడం అతనికి. చాలా
అసూయగా వుండేది. అందుకే అతడు చిన్నతనంలో ఒకసారి
వాళ్ళమ్మనను - "అమ్మా! నేను పుట్టిన్నాడే వాడు కూడా ఎలా
పుట్టేడమ్మా? అని అడిగితే, అదేం ఫరవాలేదు శ్యాం! అంత
మాత్రం చేత వాడు సమానం అవగలడా? అవలేడు! ఆవేళ
నీతో పాటు వాడే కాదు, చాలా జంతువులూ, పక్షులూ కూడా
పుట్టిండొచ్చు. అంత మాత్రం చేత అవన్నీ నీతో సమానం
అవుతాయా?! పు. (219)" అని అనడం వలన ఉన్నత వర్గంలోని వా-
రు తనతో సమానంగా మరొకరుంటే సహించలేరనేది పై మాట-
ల ద్వారా స్పష్టమవుతోంది.

"ప్రజలు మూర్ఖులు, అజ్ఞానులు. వాళ్ళ కష్టం-
మీదే మనం డైరెక్టుగానో, ఇన్‌డైరెక్టుగానో ఎలాగయినా సరే వాళ్ళ
కష్టం మీదే మనం బతుకుతున్నాం. ఇది వాళ్ళు తెలుసుకోకపో-
వడం మనకి ఇష్టం. వాళ్ళు తెలుసుకోవడం మనకి నష్టం అ-

యితే, ఆ జ్ఞానం వాళ్ళు సంపాదించుకున్నా, సంపాదించుకోలేక
పోయినా బాధలు వాళ్ళు భరించలేక వాళ్ళు తిరుగుబాటు చేస్తుం-
టారు. వాళ్ళకి బాధలు తప్పవు. కాబట్టి ఎప్పుడైనా, ఏ క్షణంలోనైనా,
ఏ చిన్న కారణం వల్లనైనా వాళ్ళు తిరుగుబాటు చెయ్యగలరు(పు.290)"
అని, అందుకు ఉదా।గా లచ్చుయ్యమ్మ వృత్తాంతాన్ని చెప్తాడు.

కిరీటి పెదనాయన రాజయోగిగారు చాలా
భోగిగా జీవించేవారట. యోగిగా మారాక కూడా భోగిగా ఉ-
న్నారంటే, అంతకు ముందు ఎంత భోగాన్ని అనుభవించారో
ఊహించవచ్చు. అందుకు చక్కని ఉదాహరణే ఈ లచ్చుయమ్మ
(మరిడీ మహాలక్ష్మి) వృత్తాంతం.

ఒకసారి రాజయోగిగారు తన స్నేహి-
తులతో కలిసి వేటకి వెళ్ళి వస్తూ చీకటి పడటం వల్ల మార్గమ-
ధ్యంలో తన జమీలోని ఒక కుగ్రామంలో విశ్రమించవలసి
వస్తే, ఆ గ్రామ కరణం యింట్లో విడిది చేశారు. కరణంగారిం-
టికి అతిథులొచ్చారు కాబట్టి అక్కడికి పాలు పట్టుకువెళ్ళ-

మని ఆవూరి భూస్వామి చెప్పగా అతని పాలేరు తన కూతురికి పాలిచ్చి పంపాడు. ఆ పాలు తెస్తున్న లచ్చుయమ్మ కరణం గారింట్లో ప్రవేశించగానే రాజయోగి, ఆమెని చూసి మోజు పడ్డాడు. రాయబారం కూడా పంపాడు. డబ్బూ, ఆస్తిపాస్తులను ఎరగా వేశాడు. కాని, ఆమెకు అప్పటికే మేనమామతో పెళ్ళి నిశ్చయం కావడంతో లచ్చుయ్యమ్మ తల్లిదండ్రులు, అన్నదమ్ములు రాజయోగి కోరికను తిరస్కరించారు. అప్పుడు రాజయోగి కోరిక మరింత అధికమై తన అంగబలంతో లచ్చుయ్యమ్మను కిడ్నాప్ చేశాడు. తన కూతురును కిడ్నాప్ చేసింది రాజయోగి గారేనని లచ్చుయ్యమ్మ తల్లిదండ్రులు, అన్నదమ్ములు పోలీసులకు ఫిర్యాదు చేసినా, తగిన సాక్ష్యాధారాలు లేకపోవడం చేత ఆ కేసు నిలబడలేదు. చివరికి సామాన్య ప్రజలందరూ (లచ్చుయ్యమ్మ తల్లిదండ్రులతో కలిసి) ఉద్యమం చేపట్టినా అర్థబలమూ, అంగబలమూ ఉన్న రాజయోగి తన అధికార పరిచయాలతో ఉద్యమాన్ని మరియు లచ్చుయ్యమ్మ తల్లిదండ్రుల్నీ, అన్నదమ్ములను మ-

ష్టి కలిపించాడు. దీని ద్వారా ప్రజాబలం కన్నా అర్థ,అంగ బలాలే మిన్న అని రాజయోగి విషయంలో ఋజువైంది.

దీనితో మానసికంగా దెబ్బతిన్న లచ్చు-య్యామ్మ ఏమీ చేయలేని స్థితిలో వుంది. అయినా తన శరీరా-న్ని తాను అమ్మకొలచుకోలేదు. కాని, కపటోపాయంతో రాజ-యోగి లచ్చుయ్యామ్మ (మరిడీ మహాలక్ష్మి)ని లొంగదీసుకున్నాడు. తన కామ వాంఛను తీర్చుకున్నాడు. చివరికి తన సర్వస్వం కోల్పో-యిన లచ్చుయ్యామ్మ తన కొడుకునే రాజయోగికి వారసుడిగా ప్రకటించడమేకాక యువరాజుని కూడా చేయాలని పట్టుబట్టిం-ది. కాని, రాజయోగి ఆమె అభిప్రాయాన్ని తిరస్కరించాడు.అ-తనికి లచ్చుయ్యామ్మ కులము, హోదా అందుకు కారణం. తన కా-మ తృష్ణను తీర్చుకునేటప్పుడు. అడ్డురాని లచ్చుయ్యామ్మ కులం, హోదాలు, ఆమె కుమారున్ని తనకు వారసునిగా ప్రకటించేట-ప్పుడు మాత్రమే అడ్డొవచ్చాయి.

లచ్చుయ్యామ్మ కుమారుడు పెరిగి

పెద్దవాడు అవుతున్నకొద్దీ అనేక కష్టాల్లో పడ్డాడు రాజయోగి. చివరికి ఆ పిల్లవాణ్ణి తప్పించి తన రక్త సంబంధీకులకే ఆస్తిని కట్టబెట్టాలనుకున్నాడు. వెంటనే లచ్చుయ్యమ్మ కుమారుణ్ణి మాయం చేసి అతని స్థానంలో తన తమ్ముని కుమారుణ్ణి (అతడే కిరీటరావు) దత్తత తీసుకోవాలనుకున్నాడు రాజయోగి. ఈ విధంగా రాజయోగి తన అస్తిత్వాన్ని కాపాడుకునే దశలో ఎంతో మంది ప్రాణాలను బలి తీసుకున్నాడు. బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా, కాంగ్రెస్ వాదిగా స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న రాజయోగిని బూర్జువా వ్యవస్థకు ప్రతినిధిగా చిత్రించారు రావిశాస్త్రి.

రాజయోగి తన కొడుకును మాయం చేయగానే పిచ్చెక్కిన లచ్చుయ్యమ్మ తన శక్తినంతటినీ కూడదీసుకుని మరిడీ మహాలక్ష్మియై ఇంటినంతటినీ ధ్వంసం చేస్తుంది. ఇల్లంతా గాలించినా తన కొడుకు జాడ తెలియదు. పిచ్చిగా ప్రవర్తిస్తున్న మరిడీ మహాలక్ష్మిని నాలుగు వేటకుక్కలతో బంధి-

స్తాడు రాజయోగి. 'ఇదంతా చూసిన రాజయోగి తన అమ్మోడు కొడుకుని తన వారసునిగా ప్రకటించాలనుకున్నాడు. వెంటనే కిరీటాన్ని రప్పించాడు. కొడుకు పోవడంతో పిచ్చెక్కిన మరిడీ మహాలక్ష్మి కిరీటం రాకతో ప్రాణాలకు సైతం తెగించి రాజయోగి సేవకులపై తిరగబడ్డది. కుక్కలకీ, తుపాకులకీ బెదరకుండా ఆ బంగళా నుండి విముక్తురాలై జన చైతన్యంలో కలిసి కొండల్లోకి పోయింది. ఎంతటి గొప్పవాడైనా అణగారిన వర్గాల్లో వచ్చే చైతన్యాన్ని ఎక్కువ కాలం అణచిపెట్టలేరు. ఆ అణచివేత తాత్కాలికం మాత్రమేనన్న విషయాన్ని రావిశాస్త్రిగారు లచ్చుమ్యమ్మ పాత్ర ద్వారా స్పష్టంగా చిత్రించారు.

అదే విధంగా నౌకర్లలో (సేవకులలో) స్వామిభక్తి ఉండడం ఎంత సహజమో, వర్గాభిమానం ఉండడమూ అంతే సహజం. అందుకే వర్గాభిమానం ఎలా పుడుతుందో, చైతన్యం ఎలా కలుగుతుందో గోదాసు పాత్ర ద్వారా చూపించారు రచయిత. నేటికీ మన సమాజంలో అణ-

గారిన ప్రజల్లో ఇంత వరకూ సరియైన చైతన్యం లేకపోవ-
డానికి కారణం: పాలకులు తమకు అనుకూలురయిన వాళ్ళని పెంచుకుంటూ వుంటారు. అందుకే "నౌకర్లలో, అణగారిన జనంలో వారి స్వజనంపై అభిమానం తగ్గాలంటే సాధ్యమైనంత వరకూ వాళ్ళని అజ్ఞానంలో వుంచి వాళ్ళలో మనం దుర్గుణాల్ని పెంచాలి. ధనదాహం పెట్టించాలి. ఏదో విధంగా వాళ్ళకి వాళ్ళలో కొందరి చేతే ద్రోహం చేయించాలి. వాళ్ళల్లో ఎవరైనా స్వజాతికి ద్రోహం చేసేడు అంటే వాడు మరింక ఖచ్చితంగా మనలోనే వుంటాడు తప్ప మళ్ళీ అటువైపు ఎప్పుడో కాని వెళ్ళడు (పు 381-382)" అని కిరీటి చేత సామాన్య జనాన్ని ఎలా నిర్వీర్యుల్ని చేయాలో చెప్పించారు.

అదే విధంగా అధికారం ఉన్నవాడు పులిలా బతకాలని, అలాంటప్పుడు పులి చేసే పనులు మనిషిగా ఆలోచించే వాడికి కొంచెం క్రూరంగా అనిపించవచ్చు. కాని,

ఇలా ఆలోచించకూడదు." ఒక వేళ నీవు కూడా పులిలా బతకాలనుకుంటే మూడు విషయాలు మాత్రం గుర్తుంచుకో <u>ఒకటి</u>: గుండు దెబ్బకు దొరక్కు! <u>రెండు</u>: ఎవరి బోనుకీ చిక్కకు! <u>మూడు</u>: మేక కాలికి మొక్కకు" అని కిరీటికి వివరిస్తాడు రాజయోగి.

ఉన్నత వర్గం వారు తమ డబ్బు అధికారంలో సామాన్య ప్రజల్ని భయపెట్టి వారిని అణచివేటకి గురి చెయ్యడం శాశ్వతంగా జరగని పని. అది తాత్కాలికం మాత్రమే. ఎప్పుడో ఒకప్పుడు; ఏదో ఒక రోజున అణగారిన వర్గం అంతా ఏకమై ఉన్నత వర్గంపై తిరుగుబాటు చేసి బంధ విముక్తులవడం సహజం. అది సత్యం కూడా. అందుకు ఉదా॥గా రావిశాస్త్రిగారు 'గోవుల్ని బంధించి పెంచాలనుకున్న రాజయోగిని, ఆ గోవులే తిరగబడి చంపేస్తాయని ప్రతీకాత్మకంగా చెప్పారు. అంటే ఇక్కడ గోవులు సామాన్య జనానికి ప్రతీక అయితే రాజయో-

గ ఉన్నత వర్గానికి (జమీందారీ వ్యవస్థకి) ప్రతీక. అందు-
కే సాధు జంతువుల్లా జీవించే సామాన్య జనం ఎన్నో వి-
ధాలుగా అణచివేతకి గురైనా ఏదో ఒక రోజున తిరు-
గుబాటు చేస్తారనే విషయాన్ని 'కిరీటరావు' 'పెద్దలకు, ము-
ఖ్యంగా పాలకులకు "గోవులొస్తున్నాయి జాగ్రత్త" అని ప్ర-
తీకాత్మకంగా చెప్పడం వలన అణచివేతపై తిరుగుబా-
టు తప్పక వస్తుందనే నగ్న సత్యాన్ని ఋజువు చే-
శారు రావిశాస్త్రి.

## రత్తాలు-రాంబాబు

రావిశాస్త్రిగారి నవలల్లో ఒకే ఒక్క సినిమాటిక్ నవల రత్తాలు - రాంబాబు. అయితే సినిమాటిక్‌గా ఉన్నా ఎన్నో అభ్యుదయ దృక్పథాల్లో సాగడం దీని ప్రత్యేకత. దీన్ని 1975 సం॥రంలో ఎమర్జెన్సీలో జైల్లో ఉన్నప్పుడు ప్రారంభించారు. ఇది 1976 వ సం॥రంలో 'ఆంధ్రజ్యోతి' సచిత్ర వార పత్రికలో సీరియల్‌గానూ, అదే సం॥రంలో (ప్రథమ భాగం) పుస్తక రూపంలో వచ్చింది. ఇందులోని ఇతివృత్తం సాధారణమయ్యింది. ఒక అబ్బాయి చదువు సంధ్యలు లేని ఒక పల్లెటూరి అమ్మాయిని పెళ్ళి చేసుకుంటానని మాయమాటలు చెప్పి ఇంటినుండి లేవదీసికెళ్ళి పట్నంలో ఒక వ్యభిచార గృహానికి అమ్మడం మొదలు, ఆమె ఆ నరక కూపం నుండి పవిత్రంగా, సురక్షితంగా బయటపడడమే ఇందులోని ప్రధాన ఇతివృత్తం. అయితే, ఆ ఇతివృత్త నిర్వహణలో భాగంగానే సంఘంలో అనాది నుండీ కొనసాగుతూ వస్తున్న దురాచారాన్ని, డబ్బు మరియు పలుకుబడి వున్న వారికి అధికార యంత్రాంగం ఏ విధంగా సహాయపడుతుందీ స్పష్టంగా చిత్రించారు. ఈ నవలలోని ప్రతీ పాత్ర, ప్రతీ సంఘటన, ప్రతీ సన్నివేశం సహజ చిత్రాలుగా, ప్రస్తుత సమాజానికి ప్రతిబింబంగా కనిపిస్తోంది.

మన సమాజంలో అమ్మాయికి యుక్త వయస్సు రాగానే (కొన్ని చోట్ల రాక ముందు కూడా) ఆమెకు వివాహం చేసి అత్తవారింటికి పంపించడం అనాదిగా వస్తున్న సంప్రదాయం. కాని, ఊహ తెలియక ముందే తల్లిదండ్రులను పోగొట్టుకున్న రత్తాలు పెద్దమ్మ (వరాలమ్మ) కాఫీ కొట్లోనే పెరిగి పెద్దదై, యుక్త వయసు వచ్చినా పెళ్ళికాకుండా ఉంటుంది. అది ఆమె తప్పు కాదు. కాని, ఆ ఊళ్ళో రత్తాల్ని తెలిసిన వాళ్ళు అందరూ – 'మీ పెద్దమ్మ నీకెళ పెళ్ళి చేయదా! ఇంకెప్పుడు చేస్తుంది?! ఆఁ! ఇంకేమి చేస్తుందిలే! పెళ్ళి చేసి నిన్ను అత్తవారింటికి పంపిస్తే ఆమె బతుకెలా సాగుతుంది? ----- ఇలాంటి ప్రశ్నలెన్నో వేసినా కూడా ఆమె తన పెళ్ళి గురించి ఆలోచించలేదు. తన పెద్దమ్మను అనుమానించలేదు కూడా. కానీ, ఒకరోజు సింహాచలం వచ్చినపుడు తమ కాఫీ కొట్లోనే ఆ ఊరి కరణం అయిన నారాయుడికీ తన పెద్దమ్మకీ జరిగిన సంభాషణ వల్ల తన పెద్దమ్మపై కొంచెం అనుమానం కలుగుతుంది. అంతకు ముందు రోజు సంతలో సోమినాయుడి కోడలు అన్న మాటలు గుర్తుకు రాగానే ఆ అనుమానం అధికమై

"తనకీ జన్మలో పెళ్ళికాదనీ, ఇంకా ఇక్కడే వుంటే కాఫీకొట్లో ఈ---
చాకిరీ తప్ప తనకు విముక్తి లేదని భావించి మదనపడుతుంది. ఆమె పరిస్థితిని గమనించిన సింహాచలం ఎవరూలేని సమయంలో రత్తాల్తో తనకింకా పెళ్ళికాలేదనీ, నీకిష్టమైతే పెళ్ళి చేసుకుంటాననీ ...... ఇంకా ఏ-వో మాయ మాటలు చెపితే, అతని మాటలకు ప్రేరణ చెందిన రత్తాలుకి పెళ్ళిపైన ఆసక్తి ఇంకా పెరిగింది.

ఒకరోజు అందరు ఆడవాళ్ళు ఆలోచించినట్టే రత్తాలు కూడా, తన సింహాచలాన్ని పెళ్ళి చేసుకుంటే కుటుంబ పోషణ ఎలా సాగుతుంది (అంటే, అతడు ఏదైనా వుద్యోగం చేస్తున్నాడా! లే-దా! అని) తెలుసుకోవడానికి సందర్భోచితంగా అడిగితే, అప్పుడా సింహాచలం - " ఓయ్, రత్తాలోయ్! నాకు ఆరబార్లో ఉద్జోగం ఎరికా? ఫూటుకు పదిస్తారు. రోజుకి ఇరవై. అదోరాల్సేస్తే ఎకస్ట్రాం-డి. ఓవర్టైమంటారు. ఆ డబ్బులో - ఓయ్, నిన్నే కాదు - నిన్ను, నీతో-పాటు పదిమంది బిడ్డల్ని - ఏదీ గవర్నమెంటోడు కన్నిస్తే - పది మంది బిడ్డల్ని కూడా పోసాకారం సెయ్యగల్ను! ఏటనుకుంటున్నావ్

ఏటో ?! (పు. 24)" అని సమాధానం చెపుతాడు. ఏమీ చేయకున్నా పట్నంలో ఏదో ఉద్యోగం చేస్తున్నానని చెపితే పల్లెటూరి, చదువులేని అమాయకులెవ-రైనా నమ్ముతారు. అదే విధంగా రత్తాలు కూడా నమ్మింది. నమ్మి ఎవరికీ చెప్పకుండా ఒకరోజు తెల్లవారు జామునే సింహాచలంతో బయలుదేరింది. ఆ విధంగా మాయమాటలు చెప్పి రత్తాల్ని తీసికెళ్ళిన సింహాచలం విశా-ఖపట్నంలో సరాసరి నరసమ్మ ముండల కంపెనీకి చేర్చి అక్కడ 1000 రూ॥కి అమ్మేస్తాడు రత్తాల్ని. అప్పటి నుండి పంజరంలో చిక్కిన చిలుకలా ర-త్తాలు కష్టాలు ప్రారంభమైనాయి. అంతా జరిగిపోయాక తెలియక మో-సపోయిన తన అమాయకత్వానికి బాధపడుతుంది రత్తాలు.

ఒకసారి కంపెనీకి చేర్చబడిన మనిషి అం-దులోనుండి బయటపడడం చాలా కష్టం. ఒకవేళ తప్పించుకుని బ-యటపడినా ఆమె, సమాజంలో ఒక విధమయిన నిందకు గురికావాల్సి వస్తుంది. ఆమెను గౌరవంగా బతకనీయదీ సమాజం. రత్తాలు పరిస్థితీ అదే. అయితే రత్తాలు తన అమాయకత్వంతో ముత్యాలు (ఈమె నర-సమ్మ కంపెనీలోని మనిషి) అభిమానాన్ని, ఆప్యాయతనే సంపాదించు-

కుంది. ఆ అభిమానంతోనే కొంతకాలం యజమానురాలికి ఏదో ఒక సాకు చెప్పి కాపాడుకుంటూ వచ్చింది. కాని, ఒకరోజు తప్పని పరిస్థితిలో రత్తాల్ని తీసికెళ్ళి ఒక గదిలో కూర్చోబెట్టి వస్తుంది. ముత్యాలు. అప్పుడే సింహాచలం ఓ రసికుణ్ణి తీసికెళ్ళి రత్తాల్ని చూపించి డబ్బులు బయానా పుచ్చుకుంటాడు. కొత్తగా వచ్చిన ఆ రసికుడు రత్తాలపై పడడం ఆమె అతని బారినుండి తప్పించుకోవడం జరుగుతుంది. ఇదే సమయంలో క్రింది గదిలో వున్న 'సత్యాలు' ఆ వృత్తిలోకి దిగలేక నూతిలోకి దూకి మరణిస్తుంది. ఆ సందడిలో రత్తాల్ని రక్షించడానికి ఇదే చక్కని అవకాశం. వెంటనే తగిన ఏర్పాటు కూడా చేసింది. కానీ, ఇంతా కొద్ది క్షణాల్లో బస్సు బయలుదేరుతోందనగా 'నరసమ్మ' మనుషులు అక్కడికి చేరుకుని రత్తాల్ని బలవంతంగా తీసికొచ్చి ఒక చీకటి గదిలో పెడేసి మూడు రోజుల దాకా భోజనం పెట్టరు. ఆ మూడు రోజులు తిండీ, సరైన నిద్ర లేకపోవడం వల్ల రత్తాలుకి జ్వరం వస్తుంది. అప్పుడు ఒక కాంపౌండర్ ని పిలిపించగా ఒక 'ఇంజెక్షన్' ఇచ్చి పోతూ పోతూ నరసమ్మతో —

"ఓ వారం రోజులు దీన్ని మంచానెక్కించి బిజినెస్లోకి దించక, పెద్దాసుపత్రికి పంపించు. ఎందుకైనా మంచిది. ఓదానికొకటయిందంటే ఆ వెనుక కొంపలంటుకోగలవు. (పు.118)" అని చెప్పి వెళ్ళిపోతాడు. అది విన్న నరసమ్మ ఇప్పటికే 1500 రూ॥లు ఖర్చయిందని గొడవచేస్తుంది. కాని. తప్పని పరిస్థితిలో ముత్యాలు చొరవతో, పెద్దాసుపత్రికి పంపిస్తుంది. రెండు రోజుల తర్వాత ఆసుపత్రికి బయలుదేరుతుంటే ఒక నాలుగురోడ్ల కూడలిలో షేక్ బంగారప్ప (ముండల కంపెనీ) మనుష్యులు రత్తాల్ని బలవంతంగా తీసికెళ్ళడానికి రావడం, వచ్చి రత్తాలున్న రిక్షాను అటకాయించడం, వాళ్ళకు ఎదురు తిరిగిన అడ్డబుర్రను కొట్టడం అతడు పారిపోవడం జరుగుతుంది. అదే సమయంలో ఐ.ఏ.యస్ ఇంటర్వ్యూ చేసివస్తున్న రాంబాబు, కృష్ణలు అక్కడికి రావడం, బంగారప్ప మనుష్యులను తన్ని రత్తాల్ని రక్షించడం నిమిషాల్లో జరిగిపోయింది.

ఒకరోజు సాయంత్రం రాంబాబు అనుకోకుండా ఒక పార్టీలో బాగా తాగి రావడం, రోడ్డుమీద సరిగా నడవలేక

రిక్షా ఎటు తప్పుకుంటే అటే తూలి కిందపడిపోవడం జరుగుతుంది. అదే రిక్షాలో రత్తాలు ముత్యాల్తో కలిసి రావడంవల్ల కిందపడిన రాంబాబుని చూసి గుర్తుపట్టిన రత్తాలు 'ఆ బాబే! ఆ బాబే! ఆ బాబే!' అని బంగారప్ప మనుషుల నుండి తనను రక్షించిన రాంబాబు గురించి గుర్తు చేస్తుంది. అప్పుడు వాళ్ళిద్దరూ కలిసి ఎదురుగానున్న ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పిస్తారు.

ప్రభుత్వ ఆసుపత్రులలో ఎవరికైనా (ధనిక, పేద - అనే తేడా లేకుండా) ఉచిత చికిత్స చేస్తారు. అందుకు కావాల్సిన మందులు కూడా ప్రభుత్వమే సరఫరా చేస్తుంది. కాని ఆ మందులు రోగులకి చేరకుండా అధికారులకి సంబంధించిన మందుల దుకాణాలకి చేరుతుంటాయి. ఆస్పత్రిలో మాత్రం వుండవు. రోగులు మాత్రం ఎవరికి కావాల్సిన మందులను వారే కొనుక్కోవాలి. అదే పరిస్థితి రత్తాలుకి కూడా ఎదురైంది. మందులకు కనీసం వంద రూ॥లు అయినా కావాలి. కానీ తన దగ్గర ఒక్క పైసా లేదు. ముత్యాలు దగ్గర కూడా లేకపోవడంతో అప్పుడు తనేం చేయాలో అర్థం కాలేదు రత్తాలుకి. కాని, తను చేరదీసిన

ప్రాణి, తనను రక్షించిన ప్రాణి బ్రతకాలి. బతికి తీరాలన్నదే ఆమె తపన కోరికానూ.

ఇంత కాలం నుంచీ తాను ఏం కాపాడుకోవాలని ఆ కంపెనీ నుండి బయట పడడానికి ప్రయత్నించిందో, ఆ సర్వస్వాన్ని పోగొట్టుకొనైనా రాంబాబుని రక్షించాలని నిర్ణయించుకుంది. ఆ విధంగా నిర్ణయించుకున్న రత్తాలు ముత్యాల్తో కలిసి కొత్త సినిమా హాలు దగ్గరికి వెళ్తుంది. అదే సమయంలో అప్పుడే తన భార్యా బిడ్డల్ని రైలెక్కించి వచ్చిన ఒక విలాస పురుషుడు అక్కడికి వచ్చి 100 రూ।లు ఇచ్చి రత్తాల్ని పక్కనే వున్న లాడ్జికి తీసికెళ్తాడు. వెళ్ళిన కొద్దిసేపటికే రెయిడ్ కాబోతుందన్న వార్త రావడమూ, రత్తాలు ఆ గండంనుండి సురక్షితంగా పడడమూ జరుగుతాయి. ఆ విధంగా వచ్చిన డబ్బుతో మందులు కొని రాంబాబుకి వైద్యం చేయిస్తుంది. అయితే రాంబాబుని ఆస్పత్రిలో చేర్పించిన నాటినుండీ అతని ఆరోగ్యం కుదుట పడేంత వరకూ అతనికి కావాల్సిన అన్ని సపర్యలూ రత్తాలే చేస్తుంది. అది గమనించిన డాక్టరు గారూ, రాంబాబుకి పక్క మంచం మీదున్న ముసలి వేషంటూ

రత్తాలు రాంబాబు భార్యేనని అనుకుంటారు అదే విషయాన్ని 'నీ భార్య లేకపోతే నీవు బ్రతికే వాడివే కావని' రాంబాబుతో కూడా అంటారు.

రత్తాలు రాంబాబు భార్య కాదు. కానీ, ఒక ఇల్లాలు తన భర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటూ అతనికి ఏ విధంగా సేవ చేస్తుందో అదే విధంగా రత్తాలు కూడా రాంబాబుకి (భార్య కాకున్నా) సేవ చేస్తుంది. అది గమనించిన వాళ్ళుద్దరూ 'నీ భార్యే లేకుంటే నీవు బ్ర-తికే వాడివి కావని' అనడం వల్ల రాంబాబు ఆశ్చర్యపోయి 'ఏదీ! ఎక్క-డుంది ఆవిడ!" అని అడగ్గానే అప్పుడే వస్తున్న రత్తాల్ని చూపిస్తాడా ముసలాయన. రత్తాలు తన దగ్గరకు రాగానే రాంబాబు ఆమెతో 'నువ్వు రోడ్డు మీది అమ్మాయివి కదూ! ----- అని రెండు మూడు సార్లు అనడం వల్ల, ఆ మాటను తట్టుకోలేని రత్తాలు వస్తున్న కన్నీళ్ళను పైట చెంగుతో వత్తుకుంటూ తన పరిస్థితిని తెలియజేస్తుంది. అ-యినా రాంబాబు అడక్కుండా వుండలేక పోయి —

"మరైతే --- మరైతే --- నువ్వు నా-భార్యవని ----- నా భార్యవని ----- (పు.88) అని రత్తాల్ని అడిగితే—

బాబూ! నోకం అలా అనుకుంటే నానేం సేసేది? వింతకీ నువ్వెవరు? నానెవరు? నువ్వి నాకాడికొచ్చి జప్పెందుకు పడాల? నానెందుకు బాధపడి నీకు సేవజేయ్యాల? మరందుకే నోకమలా.... అనుకున్నదేమో! వింతకీ, నరుడి నాలికె మంచి పలుకుద్ది, సెడ్డా పలుకుద్ది మరింకే ఒయిస్తున్న ఆడామొగా జోడయూతలికి మంచికో సెడ్డకో నరుడి నాలికె ఏదో ఒకటి పలుకుద్దిగదా బాబూ? నలుగురన్న మాట నలుగురన్నారు కదా అస్సెప్పి నిజమైపోదు కదా? మరింకె ఆ మాటకి నువ్వెందుకు బాధ పడాల? నానెందుకు బాధపడాల (పు.88) అని రాంబాబు ప్రశ్నకు సమాధానం చెప్తుంది. అప్పుడు రాంబాబు మారు మాట్లాడకుండా నిశ్శబ్దంగా కూర్చున్నాడు.

మరుసటి రోజుదయం రత్తాలు, ముత్యాల్తో కలిసి హాస్పిటల్కి వచ్చేసరికి ఊరినుండి వచ్చిన కృష్ణ రాంబాబు దగ్గరికి రావడం, అతని ఆరోగ్యం గురించీ, అతన్ని రక్షించిన రత్తాలు గురించీ తెలుసుకుంటాడు. రత్తాలు తమ దగ్గరికి రాగానే కృష్ణకి పరిచయం చేస్తాడు. ఆ తర్వాత తన మందుల కోసం ఖర్చుపెట్టిన

విషయం చెప్పి 200 రూ॥లు ఇవ్వబోయాడు రాంబాబు. కాని కత్తాలు ఆ డబ్బులను తీసికోదు. మరో రెండు సార్లు ప్రయత్నించినా తీసికోకపోవడంతో రాంబాబు విసుగుచెంది ...' అయితే నువ్వు నా-కెందుకు సహాయం చేశావని' అడుగుతాడు. అప్పుడు —

" నీవు జ్వరం వచ్చి రోడ్డు మీద పడిపోయి-నావు. తోటి మనిషిగా నిన్ను చేరదీసి సాయం చేశాను. ఒకవేళ నేనే అలా పడిపోతే మీరు మాత్రం సాయం చెయ్యరా?? అప్పుడు నేను కూడా డబ్బులిస్తే మీరు పుచ్చుకుంటారా? (పు. )" అన్న కత్తాలు సమాధానం విని కృష్ణ రాంబాబులిద్దరూ నిశ్చేష్టులయ్యారు. వెంటనే కృష్ణ తేరుకుని 'ఒరే రాంబాబూ! ఆ అమ్మాయి నిన్ను ప్రే-మిస్తోంది! అటు చూస్తే వసంత, ఇటు చూస్తే కత్తాలు. తల్చు-కుంటేనే నాకు భయం వేస్తోందంటాడు.

పెట్టుబడిదారీ సమాజంలో డబ్బుకే ప్రాధాన్య-తనిస్తారు. డబ్బుతో (సాధించలేనిదీ) కొనలేనిదేదీ లేదనుకుంటారు. కాని, డబ్బుతో కొనలేనివీ, వెలకట్టలేనివీ వున్నాయి. అవే మంచితన-

మూ, అభిమానమూ, ఆప్యాయతా మొ॥నవి. వాటిని డబ్బుతో కొన-లేమనీ, వాటి విలువ అనంతమనీ ఉన్నత వర్గీయులకి తెలియదు. వాటికి కూడా విలువ కట్టడానికి ప్రయత్నిస్తుంటారు కృష్ణలాంటివారు. అందుకే రాంబాబుకి చేసిన సేవకు, మందుల ఖర్చుకు కలిపి 2000 రూ॥లు ఇవ్వమంటాడు కృష్ణ. కానీ, వాటి విలువ అనంతమనీ, విలువ కట్ట-లేమనీ, ఒకవేళ విలువ కట్టినా వాటికి విలువే ఉండదని తెలిసిన రత్నాలు డబ్బులు తీసుకోదు. అప్పుడు ఆ రత్నాలు రాంబాబునే ప్రే-మిస్తోందనీ, అందుకే డబ్బులు తీసుకోవడం లేదని, ఆమెను పెళ్ళి చేసుకోకపోతే ఏ అఘాయిత్యానికైనా పాల్పడతానని బెదిరిస్తుందో ఏమోననీ సందేహించడం వలన కృష్ణలో వున్న ఉన్నత వర్గ స్వభావం స్పష్టంగా వెల్లడవుతోంది.

మరోసారి ప్రయత్నించు రాంబాబూ? తీసుకుం-టుందేమోనని కృష్ణ అంటుండగానే మల్యాలే దగ్గరికి వచ్చి—తామి-ద్దరమూ నరసమ్మ ముండల కంపెనీకి చెందిన వాళ్ళమనీ,------ అం-దులోకి రత్నాలు ఏ విధంగా తీసుకురాబడిందీ, అప్పటినుండీ

తనే విధంగా రత్నాల్ని రక్షించుకుంటూ వచ్చిందో, రత్నాలు డబ్బులెం-
దుకు తీసుకోవడం లేదో, ప్రస్తుతం రత్నాలు అవసరం ఏమిటో వివరం-
గా చెపుతుంది. అప్పుడు రత్నాలు పరిస్థితిని అర్థం చేసుకున్న రాం-
బాబు; ఎప్పుడైనా, ఏదైనా సహాయం కావాల్సివస్తే ఈ అడ్రస్ కి
తెలియజేయండి. చేతనైన సహాయం చేస్తాననీ, తన, కృష్ణ అడ్ర-
సులు రాసిచ్చి, డబ్బులను ముత్యాలు చేతికిస్తాడు. ముత్యాలు
వాటిని తీసికొని వెళ్ళివస్తామని చెప్పి రత్నాల్తో కలసి నరసమ్మ
కంపెనీకి బయలుదేరుతారు.

రత్నాలు, ముత్యాలు హాస్పిటల్ నుండి బయలుదేరి న-
రసమ్మ కంపెనీకి చేరుకునే సరికి అప్పటికే పోలీసు రైడింగు జరగడమూ
ఒక్క అడ్డబుర తప్ప అందరూ దొరికి పోవడమూ జరిగింది. అప్పుడు మ-
ళ్ళీ రత్నాల్ని రక్షించడానికి మరో అవకాశం లభించడంతో అందుకు
తగిన ఏర్పాట్లు చేస్తుంది. ఆ విషయాన్ని కృష్ణకు తెలియజేసి
మరుసటి రోజు ఉదయం 11.30 గం॥లకి నీలా టాకీసు దగ్గరికి రమ్మని
కబురు పంపిస్తుంది. కృష్ణ కూడా తన స్నేహితులతో కలసి అనుకున్న

సమయానికే చేరుకుని రత్తాల్ని టాక్సీ కారులో తీసికెళ్ళి 'శృంగవరపుకోట' బస్సెక్కించి వెళ్ళిపోతాడు.

రత్తాల్ని పంపించిన రోజే నరసమ్మ జామీనుపై విడుదలై వస్తుంది. వచ్చీ రాగానే రత్తాలు తప్పించుకు పోయిందన్న వార్త వినేసరికి తన మీద పిడుగు పడ్డట్టే అదిరి పడింది. ఎందుకంటే, మొదట - తన కంపెనీలో 'సత్యాలు' అనే అమ్మాయి బావిలో దూకి ఆత్మహత్యా చేసుకోవడం; ఆ తర్వాత, పోలీసు రెయిడింగ్ లో దొరికిపోయి మూడు రోజులు స్టేషన్లో వుండి అతి కష్టమ్మీద జామీనుపై బయటకి రావడం; వచ్చీ రాగానే వెయ్యిరూపాయలు పోసి కొన్న రత్తాలుకు రెక్కలొచ్చి ఎగిరిపోవడం జరగ్గానే ఏం చెయ్యాలో తోచని నరసమ్మ, మళ్ళీ సింహాచలంతో మంతనాలాడి మూడు వందల యాభై రూపాయలు, అతనికి సహాయంగా అడ్డబుర్రనిచ్చి రత్తాల్ని బలవంతంగా తీసుకురావడానికి పథకం రూపొందించింది. కానీ, ఆ పథకం కూడా బెడిసికొట్టి పోలీసులకి 'రెడ్ హేండెడ్'గా (రత్తాల్తో కలిసి) దొరికి పోయారు.

సింహాచలం, అర్ధబుర్ర కలిసి రత్తాల్ని బలవంతం-గా తీసికొని కార్లో వస్తుండగా దారికాచి పట్టుకున్న పోలీసు అధికారులు వాళ్ళిద్దరినీ నేరస్థులుగా నిర్ధారించి, రత్తాల్ని నిర్దోషిగా విడిచి పెట్టగా ఆమె సరాసరి కృష్ణ ఇంటికే వస్తుంది. రత్తాల్ని చూ-డగానే రాంబాబు పంపిన డ్రాఫ్ట్ గుర్తుకు వచ్చి, రాంబాబు వెయ్యి రూపాయలు పంపాడనీ, అవి తీసికొని ఏదైనా మంచి పని చేసుకుని బ్రతకమని చెపితే, రత్తాలు ఆ డబ్బులు తీసుకో-కుండా మీరే ఏదైనా పని చూపించమనీ, కనీసం వంటపనైనా ఫరవాలేదని అనడంతో కృష్ణ తన అక్క 'రాధమ్మ' ఇంట్లో వంట మనిషిగా కుదుర్చుతాడు.

రత్తాలు వంట మనిషిగా కొత్త జీవితాన్ని ప్రారంభించిన తర్వాత ఒక విధమయిన సుఖ సంతోషాలతోనే గడిపిందని చెప్పవచ్చు. ఎందుకంటే, ప్రతిరోజు వంట పూ-ర్తవగానే రాధమ్మ పిల్లలతో కలిసి (వారి ప్రోద్బలంతోనే) తా-ను కూడా చదవడం, రాయడం నేర్చుకుంది. చదువుకున్న వారిలా

మాట్లాడ గల్గుతుంది. ఇప్పటి రత్తాల్లో, ఏడాదికి ముందున్న రత్తాలు కంటె ఎంతో మార్పు వచ్చింది. అందుకు — "రత్తాలు కేసులో తుది తీర్పు ఇచ్చే రోజుకు ముందు రోజున పోలీసుస్టేషన్లో గంగరాజు హెడ్డు మరియు రత్తాలు తరఫున వాదించే P.P.-గారు ఇద్దరూ రత్తాల్ని చూడగానే ఎవరో జమీన్దారు గారి కూతురనుకుని తాము కూర్చున్న కుర్చీల్లోంచి లేచి నిలబడి దయచేయండి, దయచేయండి (పు. 132-135)." అని వినయంగా, గౌరవ పూర్వకంగా మాట్లాడడమే చక్కని నిదర్శనం. ఆ విధంగా తయారయిన రత్తాలు చివరికి రాధమ్మ ఇంటి నుండి కూడా బయటకు రావల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.

రాధమ్మ ఇంటి నుండి మళ్ళీ సమాజంలోకి అడుగుపెట్టిన రత్తాలు ఎక్కడికి వెళ్ళింది. ఏ విధమైన జీవితాన్ని గడిపింది? చివరికి ఏమైంది? రత్తాలుకు రాంబాబుతో వివాహమైందా? లేదా? అన్న విషయాలు (ఏడవ భాగం రాకపోవడం వల్ల) ప్రశ్నార్థకంగానే మిగిలి పోయినా విద్యావంతురాలైన రత్తాలు మాత్రం

గతానుభవంతో సమాజ స్వరూపాన్ని ఆకళింపు చేసుకుని కొత్త జీవితంలోకి ప్రవేశించిందని మాత్రం నిస్సంకోచంగా చెప్పవచ్చు.

## సొమ్ములు పోనాయండి

ఈ వ్యవస్థలో హక్కులన్నీ ఉన్నవారికే. లేనివారి జీవితం చాలా దుర్భరంగా ఉంది. శ్రమజీవుల కష్టం మీద బ్రతికే పరాన్నభుక్కులు సుఖంగా, క్షేమంగా ఉండే వ్యవస్థ మనది. దీన్ని మార్చాలనే దృక్పథంగల రచయితలు తెలుగు సాహిత్యంలో చాలా తక్కువ మందున్నారు. వారిలో "రావిశాస్త్రి" గారొకరు. ఈ దృక్పథంతోనే రాసిన నవలే "సొమ్ములు పోనాయండి" ఇందులో దోపిడీ, వర్గస్వభావం చాలా స్పష్టంగా చిత్రించబడింది.

'ప్రభుత్వ యంత్రాంగం' యొక్క వివిధ రూపాల్లో 'గ్రామాధికార వ్యవస్థ' ఒకటి. వీనికే 'స్థానిక సంస్థలని' పేరు. ఈ గ్రామాధికారులు ప్రభుత్వం యొక్క ప్రతినిధులు. వీరు ప్రభుత్వము చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలను స్థానిక ప్రజలకందజేసి గ్రామాభివృద్ధికై తోడ్పడాలని మన పాలనా శాస్త్రం చెప్తోంది. కానీ, వాళ్ళలా తోడ్పడరు. ఎందుకంటే, గ్రామం అభివృద్ధి చెందితే ప్రజలు కూడా చైతన్యవంతులవుతారు. ప్రజలు చైతన్యవంతులయితే వాళ్ళ అధికారం, బలం పనికి రాకుండా పోతాయి.

అందుకే వాళ్ళను చైతన్యవంతులవకుండా చూస్తూ, వాళ్ళకున్న కొద్ది ఆస్తిపాస్తులను కూడా ఏదో ఒక విధంగా మోసం చేసి తమ సొంతం చేసుకుంటూ తమ యొక్క అస్తిత్వాన్ని కాపాడుకుంటుంటారు.

గ్రామాధికారులైన ప్రెసిడెంటు, కరణమున్నసబులు గ్రామ ప్రజలను ఎన్ని విధాలుగా మోసం చేసి దోచుకొంటారో, ఈ దోపిడీలో ప్రభుత్వ యంత్రాంగ శాఖలైన కార్యనిర్వాహక, న్యాయశాఖలు వారికి ఏ విధంగా సహకరిస్తాయో "సొమ్ములు పోనాయండి" లో కళ్ళకు కట్టినట్టుగా చిత్రించారు. రావిశాస్త్రి గారు.

బూర్జువా మనస్తత్వం గల వారందరికీ సామాన్యులను (ఈ సామాన్యత ఏ విషయంలోనైనా కావచ్చు) దోచుకు తినాలనే సరదా ఎక్కువ. దానికి తోడు అర్థబలమూ, అంగబలమూ ఉంటే మరీను. చంద్రునిలో మచ్చలాగా తల పొలం మధ్యలో ఒక సామాన్యుని పొలముంటే దానికి చెప్పాల్సిన అవసరమే లేదు. ఇది మేకవన్నె పులులకైతే మరీ లాభిస్తుంది. ఈ నవ-

లలోని ప్రెసిడెంటు మేకవన్నె పులి. దానికి బలి దాసరిబోడి. ఇతడు అతి సామాన్య రైతు. ఒక ఎకరా నలభై సెంట్ల పొలముంది. తక్కువ పొలముందని కాదు దాసరి బోడి సమస్య. తన పొలం ప్రెసిడెంటు రెండు పొలాల మధ్యనుండడమే. ఈ పొలమే తనకెన్ని సమస్యలను తెచ్చిపెడుతుందని బోడికి తెలియదు. అనుభవమయ్యాకే తెలుస్తుంది.

“అది ఆరంబావండి, చెత పోటులండి. సామ్ములు పోనాయండి” అన్న వాక్యాలతో మొదలవుతుంది నవల. ఈ చెత పోటులు తేవడానికి కావలసిన మూడు వందల రూపాయలను ప్రెసిడెంటు దగ్గర తెస్తాడు బోడి. ఆ అవకాశాన్ని సరాగా చేసుకున్న ప్రెసిడెంటు మూడు వందలిచ్చి ఆరు వందలకు ప్రోనోటు రాయించుకుంటాడు. ప్రోనోటులో రాయించిన వడ్డీ వందకు నెలకు ఒక్క రూపాయి మాత్రమే. కానీ, ఒప్పందం మాత్రం పాతిక రూపాయల చొప్పున కుదిరింది.

తెచ్చిన ఆ మూడు వందలతో చెత పో-

యలు తెస్తాడు బాబు. కానీ, వాటిని తెచ్చిన పదిహేను రోజులకే ప్రెసిడెంటు మనుషులు తోలుకుపోయారు. "ఒళ్ళు తోలుకు పోనా-లో ఏటో అనుమానాలున్నాయండి. లేకపోలేదండి. కాని రుజూలూ, సాచ్చికాలూ లేవండి. అంచేత ఒల్లకున్నానండి" అని అనడంవల్ల ఆ పని చేయించింది ప్రెసిడెంటేనని మనకు తెలుస్తుంది. కానీ, తెలిసీ ఊరుకున్నాడా ? అని ఎవరైనా అనుకోవచ్చు (అనుమానం కలుగు-తుంది కూడా). ప్రెసిడెంటే తోలుకుపోయాడన్న అనుమాన-ముంది. కానీ, దానికి తగిన సాక్ష్యాధారాలు లేవు. అందుకే 'రుజూలూ, సాచ్చికాలూ లేవంటాడు.

నిజానిజాలెలా వున్నా సాక్ష్యాన్ని బట్టే (ఆ సాక్ష్యమది దొంగదైనా కావచ్చు, మంచిదైనా కావచ్చు) తీర్పు చెప్పబడుతు-న్న న్యాయవ్యవస్థ మనది. అటువంటప్పుడు ఏమీలేని దాసరి బాబు సరైన సాక్ష్యాధారాలను చూపించలేడు. కనుక ఆయ-నకు న్యాయం జరిగే అవకాశమూ లేదు.

పెట్టుబడిదారీ వ్యవస్థలో డబ్బే ప్రధానం. ఆ డ-

బ్బుంటేనే అధికారం లభిస్తుంది. గౌరవం దక్కుతుంది. న్యాయం జరుగుతుంది. అన్నింటికీ మూలం డబ్బే. ఈ డబ్బులేనిదే ఏ పనీ జరగదు. ఇలాంటి వ్యవస్థలో ఏమీలేని దాసరిబాడిలాంటి సామాన్యులకు గౌరవముండదు. న్యాయం జరగదు. సరికదా ఏ పనీ జరగదు.

ఊళ్ళో ఏవైనా గొడవలు జరిగినట్లయితే పోలీసు రిపోర్టివ్వాల్సిన బాధ్యత మునసబుది. ఆ మునసబు పోలీసు రిపోర్టిస్తానన్న బాడిని చూసి వేదాంతిలా ఓ చిరునవ్వు నవ్వి, "ఆళ్ళకి లచ్చా తొంబై పన్లుంటే, బాడి సన్నాసిగాడి పోతల్లజల పోనాదని జెప్పి ఎతకటానికి పయనమవుతారేట్రా ? పయనమయినా ఆళ్ళ కరుసులు సువ్వెట్టుకోగలవా ?" అని అంటాడు. ఇదీ నిజమే. ఎందుకంటే, ఈ వ్యవస్థలోనున్న పోలీసులు ఏ అధికారో, ఏ రాజకీయ నాయకుడో, ఏ ధనవంతుడో రిపోర్టిస్తే వెంటనే (ఎన్ని పనులున్నాసరే) రెక్కలు కట్టుకు వాల్తారు. కానీ, సామాన్యులు, ఖర్చులు పెట్టలేని వాళ్ళు, లంచాలివ్వలేని వాళ్ళు రిపోర్టిస్తే (ఏ-

పనీ లేకపోయినా సరే) వెంటనే రారు. ఒకవేళ వచ్చినా న్యాయం జరగాల్సిన వాళ్ళకు జరగదు. ఇది జగమెరిగిన సత్యం.

పోతుల జత పోయిన తర్వాత ప్రెసిడెంటు, డబ్బు ఇస్తాడో లేదోనన్న అనుమానంతో బోడిని పిలిపించి అందరిలాగే తాను గూడా సానుభూతి వ్యక్తం చేస్తున్నట్టు మాట్లాడి, చివరకు నా డబ్బు మాట ఏంజేశావంటాడు. అనుమానంతో ఎంతివ్వాలంటాడు బోడి. ప్రోనోటు ఎంతకు రాసిచ్చావో ఎరగవా? ప్రోనోటు 600 రూ॥లకు రాసిచ్చావు. కాబట్టి వడ్డీతో సహా మొత్తం వారం రోజుల్లో కక్కమంటాడు. ప్రెసిడెంటు.

ప్రోనోటు రాసింది కరణమే కాబట్టి ఆయనయినా రక్షిస్తాడేమోనని వెళ్ళి చెపుతాడు. అంతా విన్నాక కరణం:-

“ఒరే బోడి గాడిదా! నిన్ను ఒప్పుడ్రా ఆ రొందలకి నోట్రాయి మన్నాడూ. రాసియిచ్చిన కాడికి యిచ్చుకోవాల్సిందే. ఇచ్చుకోక పోతే ఆడు కోరుటుకెక్కుతాడు. అప్పుడు కోరుటోళ్ళు గూడా ఆ రొందలే గాదు, వడ్డీ, అందుక్కరుసులు అన్నీ కలిపి

ఇందు మీద మరో మూడొంతలేస్తారు. మరింక తడిసి మోపెడై-
నాదంటే తప్పదించుకోలేవు జాగరత్త" అని అంటాడు. రక్షిస్తాడను-
కొని కరణం దగ్గరికెళ్ళిన బోడికి నిరాశే మిగిలింది.

ఈ విషయం తెలిసిన దాసరి బోడి భార్య ప్రెసి-
డెంటుని తిడుతుంది. ప్రెసిడెంటు వినీ విననట్లున్నాడు. కానీ, ఆయన
చిన్న కొడుకు (పేరు చిన్నారావు) దాసరి బోడి భార్యను కొడతాడు.
అది చూసిన 'బోడి - చిన్నారావును, చిన్నారావు - బోడిని --- ఒక-
రినొకరు కొట్టుకుంటారు. ఆ గొడవలో చిన్నారావు చిటికెన వ్రేలు
చిట్లిపోతుంది. బోడి తల పగిలిపోతుంది.

ఊళ్ళో ఏదైనా గొడవ జరిగినట్లయితే
గ్రామ పెద్దలకు ఫిర్యాదు చేయాలి. అలాగే దాసరి బోడి తనకు జ-
రిగిన అన్యాయాన్ని గ్రామపెద్దలకు చెప్పుకుంటాడు. గ్రామపె-
ద్దలు ఏ కేసు గురించయినా విచారించి తీర్పు చెప్పాల్సివస్తే
ఇరుపక్షాల వారిని పిలిపించి, వాదప్రతివాదాలను విని ఏం జ-
రిగిందో? ఎందుకు జరిగిందో? ఎలా జరిగిందో? అలా జ-

రగడానికి గల కారణాలేమిటో? తెలుసుకొని విచారించి తీర్పు చెప్ప-డం సమంజసం. కానీ, మరో పక్షం వారయిన ప్రెసిడెంటు, ఆయన అన్న కొడుకును పిలవకుండానే —

“ఒరే బాడే, నీ పెళ్ళాం ఆళ్ళను తిట్టినాది. తిట్టడం తప్పు. అందుకు ఆడు కొట్టాడు. కొడితే నువ్వు అడ్డ కొ-డితే కొట్టొచ్చు గాని కళ్ళు తిరగెయ్యకూడదు గదా. కాని తిరగే-సినావు. అందరూ తప్పు చేసినారు. ఒకటికొకటి అన్నీ సెల్లు. గాబట్టి, అందరుకూడ మరింక తగూలాడక ఒల్లకోండి” అని తీర్పు చెప్తారు.

గ్రామ పెద్దలు తమ గ్రామానికి సంబంధించి-న ఏ సంఘటననయినా విచారించి తీర్పు చెప్పాలి. కానీ, కొ-ట్లాట గురించి తీర్పు చెప్పిన పెద్దలు 'అప్పు' తగవు గురించి కూడా చెప్పమంటే, అది మేం చెప్పేది కాదు. మీరూ మీరూ తేల్చుకోవాలి. లేకపోతే కోర్టుకెళ్ళి తీర్మానం చేసుకో-వాలంటారు.

ప్రెసిడెంటు బోడిని మోసం చేశాడని పెద్దలందరికీ తెలుసు. మూడు వందల రూపాయలిచ్చి ఆరు వందలకి ప్రోనోటు రాయించుకున్నాడనీ తెలుసు, తెలిసే ఊరుకున్నారు. ఊరుకోడానికి కారణం వాళ్ళ అశక్తతా కాదు. అసమర్థతా కాదు. వాళ్ళంతా ప్రెసిడెంటుతో లాలూచీ పడి, అది మీ స్వంత విషయం. మీరూ మీరూ చూసుకోండి. లేకపోతే కోర్టుకెళ్ళండి. కానీ, మాకు మాత్రం దాంతో సంబంధం లేదని తప్పించుకుంటారు. దాసరిబోడి కోర్టుకు వెళ్ళలేడు. ఒకవేళ వెళ్ళినా ప్రెసిడెంటే నెగ్గుతాడు. ఎందుకంటే, అక్కడ (కోర్టులో) నిజానిజాలతో సంబంధం లేకుండా ప్రోనోటు ప్రకారమే తీర్పు చెప్పబడుతుంది కాబట్టి. అంతేగాకుండా స్వయంగా దాసరి బోడే ప్రోనోటుపై సంతకం చేశాడు. అదే వాళ్ళ ధైర్యం.

దాసరి బోడికి మూడు వందల రూపాయలిచ్చి ఆరు వందలకి ప్రోనోటు రాసివ్వమన్నది ప్రెసిడెంటు. రాసింది కరణం. వాళ్ళిద్దరూ తోడు దొంగలే. చేన్ను మేసే కంచెలయిన గ్రామాధి-

కారులున్నపుడు బాడిలాంటి బడుగు జీవులకు న్యాయమెలా జరుగుతుంది ?

అందరూ తప్పు చేశారు. ఒకదానికొకటి చెల్లు. అంచేత ఇకనుండి తగవుల్లేకుండా ఉండండని చెప్పి బాడిని రిపోర్టివ్వకుండా చేసిన గ్రామపెద్దలు ప్రెసిడెంటుకి అవకాశమిస్తారు.

గ్రామ పెద్దల తీర్పు ప్రకారం పోలీసు రిపోర్టివ్వకుండా ఉంటాడు బాడి. నెల రోజుల తర్వాత బాడిని తీసికెళ్ళడానికొక పోలీసు వస్తాడు. అంతవరకు ప్రెసిడెంటు తనపై కేసు పెట్టాడన్న విషయమే తనకు తెలియదు. పోలీసొచ్చాకే తెలుస్తుంది. గ్రామ పెద్దలు కూడా ఎంతటి డ్రామా ఆడారో నన్న విషయం దాసరి బాడికి.

కేసు బాడి ఒక్కడిపైన్నే పెడితే వినడనుకున్నాడో ఏమో! భార్యా బిడ్డలపై కూడా పెడతాడు. అలా అందర్నీ నాలుగు రోజులు కోర్టు చుట్టూ తిప్పిస్తే వాళ్ళే లొంగుతారనుకున్నాడు. కానీ, అలా లొంగకుండా ప్రెసిడెంటు పెట్టే

ఇబ్బందులన్నింటినీ ఎదుర్కొంటాడు బోజి.

దాసరి బోజి జైలుకు వెళ్ళకుండా రెండువందల రూపాయలిచ్చి జామీను మీద బయట పడతాడు. కానీ, జైలుకు వెళ్ళడం తప్పినా వాయిదా వాయిదాకి కోర్టుకెళ్ళడం తప్పలేదు. ప్లీడర్ని పెట్టుకోవడం తప్పలేదు. ప్లీడరుకు, ప్లీడరు గుమస్తాకు డబ్బులివ్వడం తప్పలేదు. ఏమీలేని దాసరి బోజికి ఇవన్నీ మీద పడేసరికి ఇంకా అప్పు చేయాల్సి వచ్చింది. ఈ పరిస్థితిలో బావమరిది, అన్న జగితేడు కలిసి కొంత ఆర్థిక సహాయం చేస్తుంటారు బోజికి. అది గమనించిన ప్రెసిడెంటు మూడు కుటుంబాలపైన 'బైండోవర్' కేసు పెడతాడు. వాయిదాల ప్రకారం కోర్టుకు హాజరయినట్టే, ఈ బైండోవర్ కేసుకూడా R.D.O కోర్టుకు హాజరు కావాలి. ఇలా రెండు కేసులకూ తిరగలేక లొంగిపోతారనుకుంటాడు ప్రెసిడెంటు.

ఇలా కోర్టుల చుట్టూ తిరిగేటప్పుడే దాసరి బోజి కూతుర్ని కొంతమంది అధికారులు( డి.యస్పీ, తహ-

సిల్దారు వీరితోపాటు ఒక కాంట్రాక్టరు, (బ్రాందీ షాపు యజమాని కూడా వుంటారు) కలిసి అత్యాచారం చేయగా చనిపోయింది. తన కూతురిపై అత్యాచారం జరిపిన ఆ అధికారులపై చర్య తీసుకొని తనకు న్యాయం జరిగేటట్లు చూడమని పై అధికారులకెన్నో అర్జీలు పెట్టుకున్నాడు బోడి. కాని, శిక్షించే అధికారులే నేరస్థులయినపుడు వాళ్ళపై చర్య తీసుకొని శిక్షించే వాళ్ళెవరు? ఎవరూ లేరు. అంచేత బోడి పెట్టుకున్న అర్జీలన్నీ బుట్టదాఖలయ్యాయి.

బైండోవర్ కేసప్పుడే దాసరి బోడి భూమికి ప్రథమ జప్తు వస్తుంది. అప్పుడు బోడి తన నలభై సెంట్ల స్థలాన్ని 'జగితడుకు' ప్రోనోటు రాసిచ్చి కోర్టు ఖర్చులకని ఇంకొంత డబ్బు వాడుకుంటాడు.

జగితడుకు బాంకులో లోనుంది. ఆ బాంకు చైర్మన్ కూడా ఊరి ప్రెసిడెంటే. ఈ మాట్లో జగితడుని లొంగదీసుకొని బైండోవర్ కేసునుండి తప్పించి, దా-

సరి బాడి జగిలోడుకు రాసిచ్చిన ప్రోనోటును తన పేర ట్రాన్స్‌ఫర్ చేయించుకుంటాడు ప్రెసిడెంటు.

మిగతా డబ్బులు తీసుకుని ఆ భూమిని తన పేర రిజిస్ట్రేషన్ చేస్తే దాసరి బాడిపై పెట్టిన కేసులన్నింటిని కొట్టేయిస్తానని కరణంతో అడిగిస్తాడు ప్రెసిడెంటు. అప్పుడు కరణం దాసరి బాడితో—

“ఒరే బాడీ! కోర్టులో ప్రెసిడెంటు నెగ్గినా, నీవు నెగ్గినా ఆ భూమి నీకు దక్కదు గదా, దక్కేది జగిలోడుకే గదా, జగిలోడు నీకు మోసం చేశాడు గదా, అలాంటప్పుడు కురదా డబ్బులు తీసుకుని ప్రెసిడెంటుకే రిజిష్టర్ చేస్తే నీ పైనున్న కేసు కొట్టేయిస్తాడు గదా! రాజీ కుదుర్చుకుంటే బాగుంటుంది. అలా బించుకొమ్మని” చెపుతాడు. ఈ విషయాన్ని తన భార్యతో, బావమరిదితో చెప్పితే వాళ్ళు కూడా రాజీకుదుర్చుకొమ్మంటారు.

రాజీ కుదిరిన తర్వాత రిజిస్ట్రేషన్ చేసుకునే

ముందు భూమిని ఒకసారి కొలవాలంటాడు కరణం. నలభై సెంట్లు ఉంది గదా! మళ్ళా కొలవడం దేనికంటే—

“చెంబు వొందు రూపాయైనపుడు - ఆ నెక్కమీనే నువ్వు జగిలీడుకు పురోని రయ్యిచ్చినావు. ఆ పురోని పెసిడెంటుకి టాన్సుపర్ అయినాది - అలాంటప్పుడు నీ జగిలీడ్కైతే నువ్వు కొల్సక్కరలేక పోవచ్చు - గాని పెసిడెంటుకి కొల్సి సూపెట్టొద్దా? కొల్సి సూపెట్టకుండానే, చెంబుకి ఒందు సొప్పున ఆడి ముక్కుమీన గుద్ది గుంజాలనుకొంటున్నావా?” అని అంటాడు కరణం.

అన్యాయంగా నా కక్కరలేదు. కొలత ప్రకారమే డబ్బివ్వమంటాడు బోడి.

భూమి కొలవడం, రిజిస్ట్రేషన్ చేయించడం, కుల, ఆదాయ, ఆస్తి సర్టిఫికెట్లు రాయడం మొ॥లగు పనులన్నీ కరణాలే చేస్తారు. ఇటువంటి సమయాల్లోనే కరణాలు పనిలో పనిగా తమ చేతులు తడుపుకుంటుంటారు. అంతేకాకుండా భూములు కొలిచేటప్పుడు ఎక్కు-

వ, తక్కువ లెక్కలు చూపెట్టి డబ్బులు గుంజుతారు. డబ్బులు తీసుకొని ఒకరి భూమిని మరొకరి పేర రిజిష్టర్ చేస్తారు. ఒక్కోసారి ఇద్దరి మధ్య తగాదా పెట్టి కూర్చుంటారు. ఇలా కరణాలు. తమ చేతిలోనున్న పని కాబట్టి సమయానుకూలంగా సద్వినియోగం చేసుకుంటారు. ఇక్కడ దాసరిబోడి పొలాన్ని కొలిచిన కరణం కూడా ప్రెసిడెంటుతో కుమ్మక్కయి నలభై సెంట్లున్న పొలాన్ని ముప్పై సెంట్లుందని చెపుతాడు.

దాసరిబోడి తండ్రి ఈ పొలాన్ని కొన్నప్పుడు కొలిపించుకునే నలభై సెంట్లకు డబ్బు కట్టాడు. దాసరిబోడి తండ్రి కొన్నప్పుడు నలభై సెంట్లున్న భూమి దాసరిబోడి అమ్మేటప్పటికి ముప్పై సెంట్లకి తగ్గింది. అంటే పది సెంట్ల భూమి తగ్గిందన్న మాట. ఏ ధాన్యమో, ధనమో అయితే తగ్గడానికి అవకాశం ఉంది గాని భూమి తగ్గడానికి అవకాశమే లేదు. ఇక్కడ భూమి కొలతల్లో తగ్గలేదు. కరణం మాటల్లో తగ్గింది. ఇప్పుడు చదువుకున్న వాళ్ళకే భూమి లెక్కలు

సరిగ్గా తెలియవు. ఇక చదువు సంధ్యలు లేని దాసరి బోడికేం తెలుస్తుంది. అందుకే ఏం ఉందంటే అంతే ఉండొచ్చనుకుంటాడని మోసం చేయడానికి ప్రయత్నిస్తాడు కరణం. కానీ, అప్పటికే ఎన్నోసార్లు మోసగింపబడటం వల్ల కొంత లౌక్యాల్ని సంపాదించాడు బోడి. అందుకే కరణం తమను మోసం చేస్తున్నాడని గ్రహించిన బోడి, ఆయన బావమరిది ఇద్దరూ కలిసి నలభై సెంట్లకు నాలుగువేల రూపాయలు కడితేనే అనుకున్న ప్రకారం రిజిస్ట్రేషన్ చేస్తాం, లేకుంటే లేదని ఖచ్చితంగా చెపుతారు. అప్పుడు కరణం:- 'జగిలోడు ప్రెసిడెంటుకు ప్రోనోటు ట్రాన్స్‌ఫర్ చేసినప్పుడే రిజిస్టర్ అయిందనీ, మీరిప్పుడు కోర్టుకు పోయినా ఏమీ చేయలేరని' చెపుతాడు.

ఇది జరిగిన రెండు వారాల తర్వాత ప్రెసిడెంటు కొంతమంది కిరాయి గూండాలతో దాసరి బోడి, ఆయన భార్య, ఆయన బావమరిది, జగిలోడు, జగిలోడు భార్యసూరప్పడు మొ॥న వారంతా పోయి వారిని ఎదుర్కొంటారు. ఆ

ఘర్షణలో దాసరి బూడి భార్య, జగితడు చనిపోతారు. అంతలో ఊరి ప్రజలంతా ఏకమై వచ్చేసరికి గూండాలంతా పరారవుతారు. ఆ తర్వాత ప్రజలంతా తిరిగివచ్చి ప్రెసిడెంటు ఇంటికి నిప్పంటిస్తారు. ఈ సంఘటనలో పోలీసులు అందరినీ అరెస్టు చేశారు. కానీ, వారిలో ప్రెసిడెంటుకు మాత్రమే జామీనిచ్చి బూడికి, ఆయన బావమరిదికి, సూరప్పడికి జామీనివ్వలేదు. అప్పటి నుండీ ప్రెసిడెంటు ఆ ఊరికి రావడమే మానేశాడట. కానీ, ఆయన ఆస్తినంతా పోలీసులే కాపలాకాస్తూ ఆ ఊరి జనాన్ని హింసిస్తున్నారు. ఆనాటి నుంచి ఆ ఊరికి పెద్దల పీడ వదలిపోయింది. కానీ పోలీసుల పీడ పట్టుకుంది. ప్రెసిడెంటు ఆ ఊళ్ళోకి వెళ్ళకుండా ఉండే ఆ ఆస్తి అంతా ఏమైనట్టు? ఏం కాలేదు - ఎప్పుడైనా వచ్చి అమ్ముకోనైనా అమ్ముకోవాలి. లేకుంటే కౌలుద్వారానైనా చేయించుకోవాలి.

గ్రామాధికారులు ఎన్ని తప్పులు చేసినా, వారు పేద ప్రజలపై ఎన్ని దౌర్జన్యాలు జరిపినా, పే-

డ ప్రజలకున్న ఎకరం, అరెకరమూ లాగి ఏమీ లేని వారిగా తయారు చేసినా, గ్రామాల్లో ఉండే స్త్రీలను ఎన్ని రకాలుగా ఉపయోగించుకున్నా 'న్యాయం' మాత్రం గ్రామాధికారులవైపే ఉంటుంది. కానీ, ప్రజల్లో వారికి (గ్రామాధికారులకు) వ్యతిరేకంగా ఏ మాత్రం తిరుగుబాటు (వ్యతిరేకత) కనిపించినా దానిని అణచి వేయడానికి ప్రభుత్వ యంత్రాంగం, పోలీసులూ సర్వ సన్నద్ధంగా ఉంటాయని ఈ నవల ద్వారా తెలుస్తోంది.

విమల తండ్రి రెయిల్వే ఇంజనీరు. అవకాశంవున్నా లంచాలు తీసుకోకుండా నిజాయితీగా జీవించాడు. ఇద్దరు కుమారు-లు, నలుగురు కుమార్తెలతో గంపెడు సంసారాన్ని ఈదలేక అష్టకష్టా-లు అనుభవించాడు. తన తండ్రి అవకాశం వున్నా లంచాలు తీసుకో-కుండా ఆయను పేదగా వుంచారనే అభిప్రాయం కొడుకులకుంది. అందుకే ఉద్యోగాలు రాగానే తండ్రిలా కాకుండా లంచాలు తీసుకొని డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో చెల్లెళ్ళ పెళ్ళి గురించి మాకు సం-బంధం లేదని వేరుకాపురాలు పెట్టారు.

కొడుకులు సహాయం చేయకపోయినా నా కూ-తుళ్ళకి నేనే పెళ్ళిళ్ళు చేస్తానని పట్టుదలతో ఇద్దరి పెళ్ళి చేశాడు విమల తండ్రి. రెండో పెళ్ళికి చేసిన అప్పు తాలుకూ కట్టాల్సిన వ-డ్డీలకే సరిపోయేది కాదు. ఆయనకు వచ్చే పెన్షన్ డబ్బులు. ఆ వి-ధంగానున్న తన కుటుంబ పరిస్థితిని గమనించిన విమల చిన్నక్క సరళకి, తనకి కట్నం ఇచ్చి పెళ్ళి చేస్తారనే నమ్మకాన్ని కోల్పోయి, కట్నం లేకుండానే పెళ్ళి చేసుకుంటానన్న చిలకల దాసుతో లేచిపో-

ఉంది. ఆ ఉద్యోగ మోసపోయిన సరళ ఇంటికెళ్ళి తన ముఖం చూపించలేక సముద్రంలో దూకి ఆత్మహత్య చేసుకుంటుంది. తన అక్క ఆత్మహత్యకు కారకుడైన చిలకల దాసును చెప్పుతో కొట్టి వచ్చిన విమల, శోక సముద్రంలో మునిగిపోయిన తల్లిదండ్రులకి అండగా ఉండి వారికి ధైర్యం చెప్పి ఎంతో పట్టుదలతో పిల్లలకి ట్యూషన్లు చెప్తూ కుటుంబ పోషణకు పూనుకుంటుంది.

సరళ చనిపోయిన ఏడాదికి ఏ విధంగానైనా విమలకి పెళ్ళి చేయాలన్న ఆలోచన విమల తండ్రికి ఉంది. తండ్రి తనకి పెళ్ళి చేస్తే అన్నలకు బుద్ధి చెప్పినట్లు అవుతుందన్న అభిప్రాయం విమలకుంది. అదే సమయంలో ఒక పల్లెటూర్లో విమల తాతలకి సంబంధించిన నాలుగు ఎకరాల బండరాళ్ళ భూమి ఉందని తెలుస్తుంది. ఆ నాలుగు ఎకరాల భూమి అమ్మగా 30 వేల రూ॥లలో 20 వేలు విమల అన్నలు తీసికొని 10 వేలు తండ్రికి ఇస్తారు. దాన్తో విమల పెళ్ళి చేయాలని నిశ్చయించుకుంటాడు విమల తండ్రి. చివరికి శేషారావు కొడుకు 'వరహాలు'తో విమల పెళ్ళి. ఆరు వేల

రూపాయలకి కుదురుతుంది.

విమల పెళ్ళి నిశ్చయమైన కొద్ది రోజులకే విమల తల్లిని కడుపునొప్పి వస్తే హాస్పిటల్లో చేర్పించడం, నెల రోజుల చికిత్స తర్వాత క్యాన్సర్ అని తేలడం, ఆపరేషన్ చేసినా లాభం లేక మరణించడమూ జరుగుతుంది. విమల పెళ్ళి కోసం వుంచిన డబ్బులోంచి తల్లి మందులు, హాస్పిటల్ ఖర్చులు, ఆపరేషన్ మరియు దహన సంస్కారాల నిమిత్తమై కొంత ఖర్చు అవుతుంది. పెళ్ళివారికి ఇవ్వవలసిన డబ్బులో కొంత తక్కువవుతుంది. ఈ విషయాన్ని విమల తండ్రి తన మిత్రుడు సుందరమూర్తితో చెప్పి తన భయాన్ని వ్యక్తం చేస్తాడు. అప్పుడు ఆ సుందరమూర్తి పెళ్ళికుమారుని తండ్రి శేషారావు తనకు తెలుసునని, చెపితే వింటాడని పెళ్ళి జరపమని చెపుతాడు. కాని, చివరికి కట్నం డబ్బుల పేచీతోనే పెళ్ళిపీటల మీద విమల పెళ్ళి అర్థాంతరంగా ఆగిపోతుంది.

**బంగారుబాబు :**

బంగారుబాబు తండ్రి ఒక ప్లీడరు దగ్గర గు-

మస్తాగ పని చేసేవాడు. అతనికి ఆ జీతంతప్ప మరే విధమయిన రాబడి లేదు. భార్య, ఒక కూతురు, కొడుకూ తప్ప వేరే స్థిరాస్తులు లేవు. బంగారు బాబుకి ఆరు సం॥రాల వయస్సులో వాళ్ళ అక్క పెళ్ళి అవుతుంది. ఆ పెళ్ళికి చేసిన అప్పు తీర్చలేక పోవడం వల్ల అప్పిచ్చిన ఆసామీ 6 నెలలకే ఇంటి మీదికొచ్చి గొడవ చేస్తుంటే తన తల్లి మెడలోని పుస్తెల తాడుని తాకట్టు పెట్టి అప్పు తీర్చడం జరుగుతుంది. జీవితంలో బాధల్ని జయించడానికి బంగారం ఏ విధంగా పనికొస్తుందో స్వయంగా చూసిన బంగారు బాబుకి ఆ విధంగా బంగారం విలువ మనస్సులో నాటుకు పోతుంది.

బంగారు బాబు తండ్రి మూడు సం॥రాల తర్వాత పుస్తెల తాడుని తాకట్టు నుంచి విడిపించుకువచ్చి — 'ఇది సంపాదించడానికి ఎంత కష్టపడ్డావో, దాన్ని విడిపించుకు రావడానికి అంతకంటే ఎక్కువ కష్టపడ్డాను, తెలిసిందా! (పు.60-61) అని తన తల్లితో అన్న మాటల ద్వారా 'బంగారం అంటే మనిషి కష్టం' అని తెలిసికొని తన నోటు పుస్తకంలో "మనిషి కష్టం-మం-

చి బంగారం" అని రాసుకుంటాడు బంగారు బాబు. ఈ సంఘటన జరిగిన 10 రోజులకే తండ్రి చనిపోవడంతో తల్లి,చెల్లితో కలిసి అక్క ఇంటికి వెళ్తారు. అక్క ఇంటికెళ్ళిన మూడు సం॥రాలకే తల్లిని, మరో మూడు సంవత్సరాలకు అక్కను పోగొట్టుకుంటాడు బంగారు బాబు.

అక్క చనిపోయిన తర్వాత బంగారు బాబు బావ మరో పెళ్ళి చేసుకుంటాడు. అప్పుడు బంగారు బాబు తన స్నేహితుడు కామూ (కామేశ్వరరావు) వాళ్ళింటికి వెళ్ళి అక్కడే పడుకునేవాడు. బంగారు బాబు చెల్లి ఇంటి దగ్గరే ఉండి ఇంటిపనులు చేస్తుండేది. ఒకరోజు హరికథ వినడానికి వెళ్ళిన బంగారు బాబు చెల్లిని చిన్నత్త కొడుకు నాలుగు రోజుల నాటు సారా సౌఖ్యం కోసం బంగారం తీసుకుని నూతిలో తోసేస్తాడు. ఈ విషయం తెలిసిన బంగారు బాబు -

"బంగారం అది మా నాన్న కష్టం. బంగారం అది మా చెల్లి అందం. బంగారం అది మా చినబావ

దుర్మార్గం. బంగారం అది నా జీవితానికి నాశనం. బంగారం బంగారం బంగారం!!! (పు.86) అని పిచ్చిగా కేకలేస్తూ ఏ బం-గారానికి అందమూ, విలువ నిస్తున్నారో ఆ బంగారాన్ని సంపాదించ-డానికే కంకణం కట్టుకుని జీవన రణ రంగంలోకి దూకుతాడు బంగారు బాబు.

## బంగారిగాడు :

బంగారిగాడిగా మారిన బంగారు బాబు రెండు సం॥రాలు చిన్న చిన్న నేరాలు చేసి కామూ చెల్లెలు అమ్మలు గు-ర్తుకు వచ్చి వాళ్ళింటికి వెళతాడు. వాళ్ళంతా ఎంతో సంతోషం-లో ఇంట్లోకి ఆహ్వానించి ఇక్కడే ఉండు ఏదైనా ఉద్యోగం ఇప్పిస్తామంటారు. వాళ్ళింట్లోనే నాలుగు రోజులుండి కామూ చెల్లెలు అమ్మలు కున్న సినిమా మోజును ఆసరాగా చేసుకుని ఆమెను లేవదీసుకెళ్తాడు. రాజమండ్రికి వెళ్ళి అక్కడే ఒక సత్రంలో దిగి అమ్మల్ని అక్కడే వుంచి బజారుకెళ్ళి వస్తువులు తెస్తానని చెప్పి అమ్మలు 40 తులాల బంగారంతోపాటు ఎని-

మిది వందల రూపాయలను తీసుకొని అమ్మలు తల్లిదండ్రులకి ఫోన్ చేసి రైలు ఎక్కి ఆముదాలవలసికి వెళ్ళి పోతాడు. ఆ విధంగా తనను ప్రేమగా చూసుకునే వాళ్ళనే మోసం చేసిన బంగారిగాడు ప్రేమ, స్నేహం, బంధుత్వాలను పక్కకు పెట్టి ఏ విధంగానైనా బంగారం సంపాదించాలనే పట్టుదలతో ఉంటాడు. వివిధ నేరాలతోపాటు దొం-గనోట్ల వ్యాపారం కూడా చేసిన బంగారిగాడికి తిరుపతి వెళ్ళి పెళ్ళిబృం-దానికి సంబంధించిన ఆరువందల తులాల బంగారాన్ని దోచు-కునే అవకాశం వస్తుంది. ఆ విధంగా దోచుకున్న బంగారిగా-డు "మనిషి కష్టం బంగారం - మనిషి దోపిడీ బంగారం' అని తెలు-సుకుంటాడు.

## బంగారయ్య:

1934 సం॥రంలో జన్మించిన బంగారుబాబు 16 సం॥రాలకే బంగారిగాడిగా అవతరించి 18 సం॥రాలు వివిధ నేరాలు (జేబుదొంగతనాలు, దొంగతనాలు, దొంగనోట్ల వ్యాపారం మొ॥నవి) చేసి 'బంగారయ్య'గా కొత్త అవతారమెత్తి బస్సులు కొని కొం-

ట కాలం నడిపించి వాటిలో కూడా సరైన లాభాలు లేవని గ్రహించి 'సారా రెంటర్' గా మారిపోతాడు. సారా వ్యాపారంలో దిగి విజయం సాధించిన బంగారయ్య అడిగిన వారందరికి చందాలిచ్చి అన్ని రంగాల వారికి ఆప్తుడయ్యాడు. ఈ విధంగా అష్టైశ్వర్యాల-లో తులతూగుతూ "నిత్య సూర్యుడి లోకంలో పచ్చతోరణాల కళ్యాణశోభల్లా నా జీవితం ఫెళఫెళ్ళాడుతూ వెళ్తోండగా ఆడదాని రూపంలో (విమల) నాకు ప్రమాదం ఎదురైంది" అని అంటాడు బంగారయ్య. అది ప్రమాదం కాకపోయినా బంగారయ్య జీవితంలో (ఒక విధ-మయిన పతనం) ప్రధానమైన చోటు చేసుకుందని చెప్పవచ్చు.

బంగారయ్య తన బావ రామచంద్రయ్యకు గుండె పోటు వస్తే హాస్పిటల్ కు తీసికెళ్తాడు. ఆ హాస్పిటల్లోనే నర్సుగా పనిచేసే విమలతో కలిసిన పరిచయం పెరిగి పరిణయంగా మా-రుతుంది. వివాహం అయిన తర్వాత విమల సారా వ్యాపారాన్ని పూ-ర్తిగా మానెయ్యాలంటుంది. కానీ బంగారయ్య వ్యాపారం మానెయ్యకుం-డా పరోక్షంగా కొనసాగించాడు. అలా కొద్ది రోజులు గడిచిన తర్వాత

ఒకరోజు ఉషాను రాత్రి దూదిపులి కొడుకు బంగారయ్య ఇంట్లో ప్రవేశించి గది గోడల్లో దాచిన గుప్త ధనం (బంగారం) కోసం ప్రయత్నించినప్పుడు అది గమనించిన బంగారయ్య వాణ్ని చితకబాదడం జరుగుతుంది. ఆ సంఘటనను ప్రత్యక్షంగా చూసిన విమల ఏమీ మాట్లాడకుండా వెళ్ళిపోయి పై అధికారులకి రిపోర్టు ఇస్తుంది. అప్పుడు విమల నిండు గర్భవతి. ఉషాను వెతికిన మరుసటి రోజు ఉదయం కొండ మీది గుడికి బంగారయ్యతో కలిసి బయలుదేరుతుంది. ఆ కొండ మెట్లు ఎక్కేటప్పుడు మార్గ మధ్యలో విమలకు నొప్పులు ప్రారంభమవుతాయి. అప్పుడు బంగారయ్య విమలను అక్కడే వదిలి దగ్గర్లోనే వున్న హాస్పిటల్ కు బయలుదేరుతాడు. డాక్టర్ లేకపోవడంతో నర్సు,మంత్రసానిని తీసుకొని వచ్చేసరికి ఒక దొంగ బంగారం కోసం విమలను కత్తితో పొడిచేస్తాడు. ఏ బంగారం కోసం ఎన్నో కుట్రలు, కుతంత్రాలు, నేరాలు చేసి ఆతర్వాత సారా వ్యాపారంలో కోట్లు గడించాడో ఆ బంగారం కోసమే తన చెల్లి

మాదిరిగ భార్యా కూడా బలై పోయింది. పాపను సంరక్షణకోసం హాస్పిటల్లోనే వుంచి విమలకు దహన సంస్కారాలు చేసి ఇంటికి వచ్చే సరికి పోలీసుల సహాయంతో 'ఇన్‌కంటాక్స్ ఆఫీసర్లు' ఇంట్లో వున్న గుప్త ధనాన్ని (నల్లధనాన్ని) స్వాధీనం చేసుకున్నారు. అందు నిమిత్తమై బంగారయ్యకు 5 సం॥రాల కఠిన కారాగార శిక్ష పడుతుంది.

విమల మరణం తర్వాత పశ్చాత్తాపంతో జైలు శిక్షను అనుభవించిన బంగారయ్య శ్రమ విలువను గుర్తించి సమాజానికి శ్రమ శక్తి మాత్రమే ఆరాధ్యమనే పరిజ్ఞానంతో పునర్జీవితుడై ఆన వల్ల సర్వనాశనమయిన భైరాగినాయుడుతో కలసి శ్రమ జీవితంలోకి ప్రవేశిస్తాడు.

గ్రామ కరణం అయిన చిట్టెమ్మ భర్త కోటపేటలో తురుష్కులకి, బాలరి వాళ్ళకి మధ్యనున్న మరుభూమి తగవు గురించి తీర్పు చెప్పడానికి వెళ్ళి ఆ గొడవలోనే అసువులు విడిచాడు (ప్రాణాలు కోల్పోయాడు). అదే రోజు తన ఆడపడుచు అయిన వెంకటలక్ష్మి తన ఒక్క కొడుకుతో సహా చిట్టెమ్మ (తమ్ముడిది) ఇంటికి వచ్చింది. భర్తపోయిన చిట్టెమ్మకు వెంకటలక్ష్మి తప్ప 'నా' అన్న వాళ్ళెవరూ లేరు. అందుకే తనకు తోడుగా వెంకటలక్ష్మిని తన ఇంటిలోనే ఉంచుకుంది ఒక వాటాలో. మరొక వాటాలో ప్రభుత్వ ఆసుపత్రిలో గుమస్తాగా పని చేసే అనంతం (కుటుంబంతో సహా) అద్దెకి ఉంటున్నాడు. నాలుగు గదులున్న అనంతం వాటాకి అద్దె 60 రూపాయలు మాత్రమే. ఈ లోగా ఇంటి పన్ను పెరిగింది గాని ఆరు సం॥లు అయినా అద్దె మాత్రం పెరగలేదు. చిట్టెమ్మ పెంచలేదు కూడాను. అయితే పెరిగిన ఇంటి పన్ను తగ్గించు కొవడానికి తమ వార్డు మున్సిపాలిటీ కౌన్సిలర్ అ-

యిన సోమయాజుల్ని కలుసుకొని పెరిగిన ఇంటిపన్నును తగ్గించుకుంది చిట్టెమ్మ. ఆ విధంగా పరిచయం అయిన సోమయాజులు మాత్రం వయసులో ఉండి, అందంగా ఉండి ఎవరూ లేని విధవరాలయిన చిట్టెమ్మపై మనసుపడి ఎందుకయినా మంచిదని చిట్టెమ్మ ఇంటికి తరచూ వచ్చి పోతూ ఆమెతో పరిచయం పెంచుకుంటాడు. ఆ సందర్భంలోనే అనంతం వాటా అద్దె గురించి చర్చ రావడం వెంటనే 60 రూ॥ల నుండి 150 రూ॥లకు అద్దె పెంచడం జరిగింది. కాని అనంతం మాత్రం 15 రూ॥లు మాత్రమే పెంచమని కోరుతాడు. అప్పుడు చిట్టెమ్మ సోమయాజులు ప్రోద్బలంతో ఇల్లు ఖాళీ చేయమని, నెలకి 150 రూ॥ల చొప్పున ఆరునెలల నుండి అద్దె చెల్లించడం లేదని అనంతం మీద దావా వేస్తుంది. అయినా పిసినారి అనంతం తిరిగి దావా వేస్తాడే కానీ ఇంటి అద్దె మాత్రం పెంచడు.

అనంతం మీద దావా అయితే వేసింది కానీ, దావాకయ్యే ఖర్చుల క్రింద సోమయాజులు దగ్గరే 2000 రూ॥లు అప్పు చేయవలసి వచ్చింది చిట్టెమ్మకు. అందుకు ప్రోనోటు రాసిస్తానంటే 'చింతాకంత పాపమైనా తెలియని చిట్టెమ్మ మీద నాకు నమ్మకముంది ప్రోనో-టు అవసరం లేదు' అని అన్న సోమయాజులు మాటల-కు పొంగి పోయిన చిట్టెమ్మ అతని మీద అంతులేని విశ్వాసాన్ని పెంచుకుంది. ఆ విశ్వాసంతోనే సోమయా-జులు ( రాయించినవీ, రాయించనివీ) తెచ్చిన అన్ని కాగి-తాల మీదా సంతకాలు పెట్టింది.

అనంతం మీద వేసిన దావాలో ఇ-ల్లు ఖాళీ చేయించి చిట్టెమ్మకి అప్పజెప్పమని కోర్టు తీర్పు చెప్పుతుంది. కోర్టు మనుష్యులు వచ్చే సరికి అ-నంతం ఇంట్లో ఉండడు. ఆడిటింగ్ విషయమై ఆసు-పత్రి కెళ్తాడు. కోర్టు మనిషి బేటా అమీను వచ్చి తా-

ము ఎందుకు వచ్చిందీ శాంతమ్మకు వివరంగా చెప్తాడు.
కాని శాంతమ్మ వినదు. జ్యోతిర్మయి పెళ్ళి అనంతాన్ని తీసికొ-
స్తుంది. అప్పుడు అమీను కూడా బలవంతంగా సామాను బ-
యట పడేయండని వెంట వచ్చిన మనుష్యులను పురమా-
యిస్తాడు. కాని, ఆ సమయంలో శాంతమ్మ మిరప కాయలు
దంచే రోకలిని అందుకొని కోపంతో "కదిలేరంటే లంజా-
కొడకల్లారా! కాళ్ళూ, చేతులూ విరిచేసి కట్టకట్టేసి, చాప చుట్టేసి
కాలవలోకి విసిరేస్తా నబ్బాసుకోండి. కాసుకోండి. గదిలోకి అడుగు
పెట్టేరో, ఏ సామాను మీదైనా చెయ్యి వేసేరో ఇక్కడే రక్తఖ-
ళ్ళై పోతాయి.......... కాదన్న వాణ్ణి నరికేసి కాకులకీ, గద్ద-
లకీ విసిరి పారేస్తా (పు. 31)" అని తిడుతుంది. అప్పుడు చేటా
అమీన్ ఇక లాభం లేదని తెలుసుకొని పోలీసులను తీసికొస్తా-
నని చెప్పి వెళ్ళిపోతుండగా చిట్టెమ్మ మేనల్లుడు అరుణప్ర-
కాశం వచ్చి జరిగిన విషయం తెలుసుకొని చిట్టెమ్మని, అ-
నంతాన్ని పిలిచి చీవాట్లు పెట్టి ఈ రోజు నుండి అద్దె నెలకి

150 రూ॥లు ఇస్తాడనీ చిట్టెమ్మకీ, ఇవ్వాలనీ లేకపోతే ఇల్లు ఖా-
ళీ చేయాల్సి వస్తుందని అనంతానికి చెప్పి అందర్నీ పంపించేస్తా-
డు. ఒక వైపు ఇంటి అద్దె సమస్య మరొకవైపు చిన్న కూతురు
అరుణ ప్రకాశాన్ని ప్రేమిస్తున్నందుకు చాలా సంతోషిస్తుంది శాం-
తెమ్మ.

అదే రోజు కడుపు నొప్పితో బాధపడుతున్న వెం-
కటలక్ష్మిని చిట్టెమ్మ, అరుణప్రకాశం డా॥ సువర్ణ సుందరి దగ్గరి-
కి తీసికెళ్ళగా బిడ్డసంచిలో క్యాన్సర్ ఉందని ఆపరేషన్ చే-
స్తుంది. అయినా లాభం లేకపోతే రాయవెల్లూరులోని క్యాన్సర్ హా-
స్పిటల్‌కు తీసికెళ్తాడు. అందుకు (ఆపరేషన్‌కు) కావలసిన ఐ-
దు వేల రూపాయలను అప్పుగా తీసికొని అరుణ ప్రకాశానికి-
చ్చి పంపిస్తుంది చిట్టెమ్మ.

పోస్టుమాన్ లెటర్స్ ఇవ్వడానికి చి-
ట్టెమ్మ ఇంటికి వచ్చిన ప్రతిసారీ అక్కడే కౌన్సిలర్ సోమయా-
జులుండడం వలన వాళ్ళిద్దరికీ బాగా పరిచయమున్నట్లు గ్ర-

పిస్తాడు. అయితే ఒకరోజు ఉత్తరం ఇవ్వడానికి వెళ్ళిన పోస్టుమాన్ సోమయాజులుతో "సార్! మీ యింటి పన్ను డబుల్ చేసేసేరు సార్. మాదసలు సూరికొంప. ఈ మధ్యే రేకులు వేసేం అని పన్ను పెంచేసేరు సార్! తంపర్లు పట్టుకుంటే పన్ను తగ్గుతుందనీ, పని జరుగుతుందనీ చిట్టెమ్మగారు చెప్పేరు సార్! ఖర్చులు ఏమైనా వుంటే ఇంత అవుతుందని చెప్పండి సార్ ఇచ్చుకుంటాను (పు. 58)." అని అంటాడు. అంతకుముందే ఒకసారి చిట్టెమ్మ సోమయాజులుతో వెంకటలక్ష్మి బెంగంతా పెద్దకొడుకు గురించేనని, ఆ విధంగా బెంగపెట్టుకునే ఈ జబ్బు తెచ్చుకుందని అంటూ వెంకటలక్ష్మి పెద్దకొడుకు ఉదయ భాస్కరు గురించి పూర్తిగా చెపుతుంది. అప్పుడు గమనించాడు సోమయాజులు 'చిట్టెమ్మ ఉరఫ్ సుందరమ్మ' అని చిట్టెమ్మ కొచ్చే ఉత్తరాలన్నీ నక్సలైటు అయిన ఉదయభాస్కరం నుండే వస్తున్నాయని.

చిట్టెమ్మ తనలో (మంచి గున్నంత సేపూ) స్నేహంగా

ఉన్నంత కాలం ఫరవాలేదు. కాని, ఇప్పుడు తనకు చిట్టెమ్మకు కళ్యాణమే, అంటే పడడం లేదు కాబట్టి ఇప్పుడు చిట్టెమ్మను తన గుప్పెట్లో పెట్టుకోవచ్చునని గ్రహించి తన వద్దకు వచ్చిన పోస్టుమాన్‌తో "మా మరదలు పిల్లకి ఏదైనా ఉత్తరం ఉందా!" అని అడిగి తెలుసుకొని ('బొల్లా ప్రగడ చిట్టెమ్మ ఉరఫ్ సుందరమ్మ అన్న చిరునామాతో') వచ్చిన ఉత్తరాన్ని తీసుకొని దానిని డి.ఎస్పీ చిట్టిబాబుకిస్తాడు. దానివల్ల నక్సలైట్లు ముఖ్యమంత్రిని చంపడానికి వేసుకున్న పథకమంతా ఉండడంతో చిట్టిబాబు ముఖ్యమంత్రి వచ్చే రోజు గట్టి భద్రతా ఏర్పాట్లు చేస్తాడు. ఆ విషయం నక్సలైట్లకు తెలియదు. యథాప్రకారంగా అక్కడికి ఇద్దరు నక్సలైట్లు వచ్చి తమ పథకం ప్రకారమే ప్రయత్నిస్తారు. కాని అది "సూకరాజు హెడ్డు" గమనించి ఎదురు తిరగడంతో ఇరువర్గాలకి మధ్య కాల్పులు జరగడం, ఆ కాల్పుల్లో సూకరాజు హెడ్డు, ఇద్దరు నక్సలైట్లు మరణించడం జరుగుతుంది. మరణించిన వారిలో ఉదయభాస్కరం ఉన్నాడో లేడోనని గుర్తుపట్టడానికి చిట్టెమ్మను తీసికొ-

నివచ్చి ఒక గెస్ట్‌హౌస్‌లో బంధించి వుంచడం, ఆ సమయంలోనే రాయవెల్లూరులో చికిత్స పొందుతున్న వెంకటలక్ష్మి చనిపోయిం-దని టెలిగ్రాం రావడం జరుగుతుంది. ఆ తర్వాత చిట్టిబాబు మధ్య-వర్తిత్వంలో చిట్టెమ్మ తన ఇంటిని అమ్మేసి ఊళ్ళోవున్న పొలాన్ని కూడా అమ్మేసి లక్ష రూ॥ల చెక్కును అరుణకివ్వమని జ్యోతిర్మ-యికిచ్చి అరుణ వచ్చేదాకా ఉంటే మళ్ళీ తాను అరుణను విడిచి వెళ్ళలేక కుటుంబ బంధాల్లో చిక్కుకు పోతాననే భయంతో కా-శీకి వెళ్ళి పోయిందా చిట్టెమ్మ.

అరుణ ప్రకాశం రాయవెల్లూరులో తన తల్లి శవానికి దహన సంస్కారాలు చేయించి తిరిగి వచ్చే సరికి తన ఇంటి ఆనవాళ్ళే మారిపోతాయి. చివరికి జ్యోతిర్మయిని క-లుసుకొని ఇద్దరూ పెళ్ళి చేసుకొని ఒక ట్యుటోరియల్ కాలేజి స్థా-పించుకొని జీవనం కొనసాగిస్తుంటారు. ఒకరోజు సాయంత్రం అ-రుణ ప్రకాశం, జ్యోతిర్మయిలు సముద్రపుటొడ్డున కూర్చుని వుండ-గా ఎస్సై వేషంలో ఒక నక్సలైటు వచ్చి ఓ.ఎస్పీగారు రమ్మంటు-

స్నారని తీసికెళ్ళి కిడ్నాప్ చేస్తారు. అక్కడ ఉదయ భాస్కరం అరుణ ప్రకాశంలో — " ఫలానా రోజున ఫలానా శుక్రవారము ఫలానా ఉత్తరము రహస్యంగా ఉంచుతుండా నమ్మక ద్రోహం చేసి ప్రజా ద్రోహులయిన వారికి అందజేసి ఇద్దరు మా కామ్రేడ్స్ అ-మర జీవులకి (కావడానికి) కారకుడివి అయ్యావు. నీకు మరణశిక్ష విధిస్తున్నాం. ఏమైనా చెప్పుకుంటారా! (పు 81)". అని అడిగితే ఆ రోజు ముందు రోజు నుండే తన తల్లి క్యాన్సర్ వ్యాధి చికిత్స కోసం రాయ వెల్లూరులో వున్నాననీ, మరుసటి రోజు (శుక్రవారం) తన తల్లి 'ఉదయం, ఉదయం' అని పిల్చి అస్తమించిందని, శనివారం నాడు భౌతిక కాయం భస్మం అయిందని రికార్డులు కూడా చూ-సుకోవచ్చుననీ, ఉత్తరం సంగతి తనకు తెలియదనీ, ఎక్కడో మో-సం జరిగిందని సమాధానం చెప్పగానే తన తల్లి మరణవార్త విన్న ఉదయ భాస్కరం కొద్దిసేపు కళ్ళు మూసుకుని తర్వాత—

" తమ్ముడూ! అరుణా! నీ మాటలు న-మ్మలేమన్నాం ---- ఆమె చిన్నలా ఉంది, పోల్చుకోలేక పోయేను-

---- సరే! సుఖంగా వుండగలిగితే ఉండండి! ఆ కాలి దారిని వెళ్తే ఓ కుగ్రామం తగుల్తుంది. అక్కడ బస్సు మార్గం చూపిస్తారు. ఇటు వైపు మా దారి. మీకా సుఖం కావాలనుకుంటే ఆ దారి! ఇప్పుడు కష్ట పడినా, అందరూ సుఖ పడాలనుకుంటే మా దారి! మరి మేం వస్తాం! అదిగో ముఖం కడుక్కోండికి ముంతడు నీళ్ళు, ఇదిగో తాగడానికి ముంతడు గంజి. మరి మేం వస్తాం. ఆమెని లేపకు" ----- విప్లవం వర్ధిల్లాలి, విప్లవం వర్ధిల్లాలి (పు.82) అని కేకలు వేస్తూ వెళ్ళి పోతారు.

పోతూ పోతూ ఉదయ భాస్కరం తమ్ముడు అరుణి ప్రకాశం తో అన్న మాటలు అద్భుతంగానూ, వాస్తవానికి దగ్గరగాను ఉన్నాయి. ఇందులోని ప్రతీ పాత్ర సజీవమైంది. ప్రతి సంఘటనా, ప్రతి సన్నివేశమూ నిజ జీవితానికి చాలా దగ్గరగా ఉన్నాయి. నిరుద్యోగ యువకులు ఆకలితో అలమటించలేక ఈ దోపిడీ రాజ్యాన్ని ఎదుర్కోవడానికి నక్సలైటవడమే తప్పని సరి అనీ, అదే సరియైన మార్గమనే ధ్వని గర్భితంగా చెప్పారు రావిశాస్త్రి గారు.

రావిశాస్త్రి నవలలు

# పాత్ర చిత్రణ

ఒక రచయిత రచనలు సజీవంగా కొంతకాలం నిలువగలగాలంటే అతడు తన రచనల పట్ల మిక్కిలి శ్రద్ధ వహించి రాయాలి. ముఖ్యంగా అతడు ఎన్నుకునే ఇతివృత్తం, పాత్రలు, సంఘటనలు నిజజీవితానికి దగ్గరగా (సహజంగా) ఉండాలి. అప్పుడే అతడు గొప్ప రచయితగా ప్రశస్తి చెందుతాడు.

"రచయిత పాత్రల్ని సృష్టించడు. వాటిని వెదికి పట్టుకుంటాడు. ఒక రకంగా చూస్తే అవి పంసరాల వెలుపరుల్లా ఎదుటి బెంచీమీద కూర్చుని తమను గురించి తాము రచయితకు చెప్పుకునే సహప్రయాణీకుల వంటివి"[1] అని ఎలిజబెత్ భోవెన్ రచయితకూ పాత్రలకూ గల సంబంధాన్ని గూర్చి అభిప్రాయ పడ్డాడు.

రచయిత తాను సృష్టించబోయే పాత్రలను [illegible] కల్పించే విధానాన్ని పాత్రచిత్రణ అంటారు. దీనినే పాత్రపోషణ, పాత్ర నిర్మాణం, పాత్ర సృష్టి అని కూడా అంటారు. స్థూల దృష్టికి ఒకే అర్థంలో కనిపించినా ఈ పదాలన్నింటికి సూక్ష్మ భేదం ఉంది. ఈ పాత్ర సృష్టి వలన

---

1. డా. ఎ. శరత్ జ్యోత్స్నా రాణి, ఎల్లోరా రచనలు-సమగ్ర పరిశీలన, పు. 103.

నవలలో కథ నడిచే క్రమంలో చెప్పదలచిన భావం వ్యక్తమయ్యేందుకు వీలవుతుంది. నవలకు ఇతివృత్తం మూలమైతే ఆ ఇతివృత్త గమనానికి పాత్ర చిత్రణ మూలం. ఈ రెండింటికీ గల సంబంధాన్ని గూర్చి -

"While in every novel Plot and characters must be combined there is a right way and an wrong way of treating their relationship. The wrong way is to bring than logically up on each the right way is to conceive then through out as forces vitally interacting in the movement of the story"[1] అని హెన్రీ హడ్సన్ తెలియజేశారు.

నవలలో ప్రధాన పాత్రలతో పాటు అప్రధాన పాత్రపోషణ కూడా సందుపడకుండా సాగాలి. అప్పుడే ఆ రచయిత గొప్పతనం, ఆనవల విశిష్టత వ్యక్తమవుతాయి. నవలలో ప్రధాన

1. An Introduction to the Study of Literature, P. 200

పాత్రల మీదనే రచయిత తన దృష్టిని కేంద్రీకరిస్తే చిన్న చిన్న పాత్రలు మరుగున పడిపోతాయి. కనుక తాను పరిచయం చేసే ప్రతి పాత్రనూ నవలలో అవసరమైనంతవరకూ పోషించి, వాటి అవసరం తీరిపోతే ఏదో ఒక సంఘటనను కల్పించి తొలగించాలి. అలా కాక వాటిని మధ్యలోనే విస్మరిస్తే పాఠకులకు వాటి గురించి తెలియక తికమక పడే అవకాశముంటుంది. అలా అని కేవలం అప్రధాన పాత్రల మీదనే దృష్టిని కేంద్రీకరిస్తే ప్రధాన పాత్రల ఔన్నత్యం దెబ్బతింటుంది. కనుక ఈ రెండు రకాల పాత్రల్ని సృష్టించేటప్పుడు రచయిత జాగ్రత్తపడాల్సి వుంటుంది.

ఒక సామాజిక స్పృహ కలిగిన రచయిత పాత్రచిత్రణ చేయవలసిన విధానాన్ని గూర్చి - "You have to develop the events, develop the characters, in such a way that you can expose the society that is disintegrating, bring out the living characters of the new society that is being born."[1] అని E.S. నంబూద్రిపాద్ అభిప్రాయపడ్డారు.

1,

ఇలా వృత్తానికనుగుణంగా మానవ జీవితం నుంచి సాహిత్యంలోనికి మలచబడే వ్యక్తే పాత్ర. సాహిత్యంలో ఉంటే పాత్ర. సమాజంలో ఉంటే అతడు వ్యక్తి. ఇదే విషయాన్ని పోరంకి దక్షిణామూర్తి గారు - "ఒక రచనలో తన స్వాభావిక లక్షణాలను మాటల్లోగాని, చేతల్లోగాని వ్యక్తం చేసే వ్యక్తిని పాత్ర అంటాం"[1] అని తెలిపారు.

నవలలో ఒకానొక పాత్ర ప్రవేశించినది మొదలు నిష్క్రమించే వరకు ఆ పాత్ర స్వభావంలో గాని, దృక్పథంలో గాని ఎలాంటి మార్పు లేకుండా దాదాపు స్థిరంగా ఉండవచ్చు. లేకపోతే పరిణామం చెందవచ్చు. కాని, "ఆద్యంతాల మధ్య పాత్రలో మార్పు వచ్చినా రాకపోయినా రూపుగట్టిన సన్నివేశం నుంచి అతడు హఠాత్తుగా విడివడి అలాని ప్రవృత్తి విషయమై అంతకు పూర్వం మనకు తెలిసి ఉన్న దానికి విరుద్ధంగా గాని, అసంభావ్యమని పించే విధంగా గాని నటించకూడదు."[2]

1, తెలుగు కథానిక స్వరూప స్వభావాలు, పు. 318.

2, Ibid. పు. 319.

"ఒకొకటి పాత్ర ప్రవేశం మొదలు నిష్క్రమణ వరకూ స్వభావంలో గాని, దృక్పథంలో గాని ఏ మార్పు లేకుంటే వాటిని 'ఫ్లాట్ కేరెక్టర్' అనీ, మారే పాత్రను 'రౌండ్ కేరెక్టర్' అని" E.M. ఫార్స్టర్ పాత్రలు ప్రధానంగా రెండు రకాలని తెలియజేశాడు.[1]

వాస్తవ జీవితంలోని వ్యక్తిని ప్రదర్శించడం ఎంత కష్టమో నవలలో (రచనలో) 'రౌండ్ కేరెక్టర్స్'ని ప్రదర్శించడం అంత కష్టం. అంతే కాకుండా ప్రపంచంలోని వాస్తవ వ్యక్తులలాగే ఈ కల్పిత పాత్రలు కూడా మనల్ని ఆశ్చర్యంలో ముంచెత్తడం సహజం. పాత్రల్ని ఆ విధంగా చిత్రించడంలో రాచకొండ విశ్వనాథ శాస్త్రి గారు సిద్ధహస్తులు.

రావి శాస్త్రి నవలల్ని మనం పరిశీలించినట్లయితే అందులో మనకి కింది వర్గానికి, లంపెన్ వర్గానికీ, మధ్యతరగతి వర్గానికి చెందిన పాత్రలే ఎక్కువగా కనపడతాయి. అలా అని ఉన్నత వర్గానికి చెందినవి లేవని కాదు. ఉన్నా అవి చాలా తక్కువ. అయితే కింది వర్గంలోంచి

1. నవలా శిల్పం, పు. 27.

వచ్చిన పాత్రలు దోపిడీలు, దొంగతనాలు, చీటింగులు మొ॥న నేరాలు చేసేవే ఎక్కువ. అలా నేరాలు చేసి మధ్యతరగతికి, ఉన్నత తరగతికి ఎగబాకిన వాళ్ళూ ఉన్నారు. అంతే కాకుండా మధ్యతరగతి ఉద్యోగులు, వాళ్ళ జీవితాలు, ఉన్నత తరగతికి ఎగబాకాలనే వాళ్ళ ప్రయత్నాలు, కంపెనీ యజమానులు, పోలీసులు, కోర్టులు, జడ్జీలు, మేజిస్ట్రేటులు వాళ్ళ అటెండెన్సు, ప్లీడర్లు, గ్రామాధికారులు వారి మోసాలు, గుమాస్తాలు, జమిందారులు, వార్డు కౌన్సిలర్లు మొ॥ వారంతా అసలు స్వరూపాలలో చిత్రించబడ్డారు.

రావిశాస్త్రి నవలల్లోని దుష్ట పాత్రలన్నీ ఒక విధంగా సమాజమే వాళ్ళను ఆ విధంగా మలిచిన విలన్స్‌గా కనిపిస్తారు. వాళ్ళలో ఎవరూ బందిపోటు దొంగలూ, హంతకులూ కారు. సమాజంలో ప్రతిరోజూ చూసే పెద్దమనుష్యులే. అందరికీ తెలిసి అందరూ ఆమోదించే 'గౌరవనీయులే', సమాజ శాసకులే. ఉదా॥ రాజయోగి, కేంటు రావు, సోమయాజులు, మనోహరం. చైతన్య భీమసేనరావు మొ॥న వారు.

దోపిడీ చేసే సామర్థ్యం కలవారు, దోచుకునే

వెనుకబాటు ఉన్నవారు పెద్దమనుషులుగా చలామణీ అయిపోతున్నారు. అది తెలిసినవాడు సామాన్యుడుగా మిగిలిపోతున్నాడు, దోపిడీకి గురవుతున్నాడు. ఈ విషయం చెప్పడానికే రావిశాస్త్రి గారు తన పాత్రల్ని సృష్టించినట్లు కనబడుతోంది. ఉదా॥ గవరయ్య, వెంకటప్పులు, మనోహరం, బంగారంగాడు, మందుల భీముడు మొ॥ వాళ్ళంతా సమాజం అడుగు వర్గం నుంచి వచ్చి దోచుకోగలిగిన సామర్థ్యాన్ని బట్టి పెద్దమనుషులుగా చలామణీ అయ్యారు. ఇదంతా ఎలా సాధ్యపడిందంటే కుళ్ళుబోతే సమస్త విలువలకీ ప్రమాణంగా భావించబడే సామాజిక వ్యవస్థలో ఉన్నాము కనుక. ఇది నిరూపించడానికే ప్రయత్నించారు రావిశాస్త్రి. ఇది ఇలా విచ్ఛిన్నంగా సాగడానికి అజ్ఞానం ఒక్క కారణమైతే, అలసత్వం మరో కారణం.

# అల్పజీవి

**సుబ్బయ్య:** తెలుగు నవలా రచనలోనే కొత్త ప్రయోగమైన అల్పజీవిలో కథానాయకుడు సుబ్బయ్య. ఇతడు భయస్తుడే కాకుండా పిరికివాడు కూడా. సుబ్బయ్య చిన్నతనంలో తన తండ్రిని ఎవరో దుండగులు కొట్టినపుడు కలిగిన భయమే అతనిలో అజ్ఞాతంగా నిలిచిపోయి సుబ్బయ్యను జీవితమంతా పిరికి వానిగా చేసింది. ఈ పిరికితనం కారణంగానే అతనిలో ఆత్మవిశ్వాసం పోయి ఆత్మన్యూనతా భావం ప్రవేశించింది. ఈ రెండు కారణాల వల్ల సుబ్బయ్య తనను తాను గౌరవించుకోలేడు. ఇతరుల చేత గౌరవాన్ని పొందలేడు. ఈ నవల సుబ్బయ్యకు తనపై తనకు గల అభిప్రాయంతో ప్రారంభమవుతుంది.

"సుబ్బయ్య సుందరుడు కాడు
సుబ్బయ్య పొట్టి బచ్చు దద్దమ్మ". ఇవి రెండూ సుబ్బయ్యపై సుబ్బయ్యకు గల అభిప్రాయాలే. ఇవి అతనిలోని ఆత్మన్యూనతా భావాన్ని ప్రతిబింబిస్తున్నాయి. ఒక వ్యక్తిలోని ఇలాంటి ఆత్మ-

న్యూనత పోవాలంటే చుట్టుప్రక్కల వ్యక్తులెవరైనా అండగా వుండి అతనికి ఆత్మవిశ్వాసం కలిగించాలి. కాని, సుబ్బయ్యకు అలాంటి సన్నిహితులెవరూ అండగా ఉండి ఆత్మవిశ్వాసం కల్గించలేకపోయారు.

'సుబ్బయ్యను జమిందార్ లేదని భార్య సావిత్రికి కోపం'. జమిందారీ అలా పోయినా జమిందార్ల పిల్లనన్న అహం. భావం పోని సావిత్రిని పెళ్ళి చేసుకోవటంతో సుబ్బయ్యకు డబ్బు లేక పోవడం' పెద్దలోపంగా కనిపిస్తోంది. తనకు జమిందారీ లేకపోవడం భార్యకు కోపకారణంగా ఉందని గ్రహించిన సుబ్బయ్య సావిత్రికి తాను తగననే అభిప్రాయ పడ్డాడు. అందుకే సావిత్రి యెడల భయ భక్తులతో మెదలడం తప్ప ఎన్నడూ ఆమె దగ్గర నోరు విప్పి మాట్లాడ లేదు.

సుబ్బయ్య పై ఆఫీసరుకు 'సుబ్బయ్య ఈజ్ వెరీ ఇనెఫిషియంట్' అనే అభిప్రాయం వుంది. 'సుబ్బయ్య పట్ల భయస్తుడని అని అందరి అభిప్రాయం. ఈ విధంగా సుబ్బయ్యను భయస్తుడిగా తప్ప ఏ ఒక్కరి దగ్గరా గౌరవం సంపాదించుకోలేని వ్యక్తిగా చిత్రించారు.

రిబెయిల్.

సుబ్బయ్యపిరికితనమే అతని వ్యక్తిత్వాన్ని నాశనం చేసింది. భార్యను చూసినా, కూరగాయల మనిషిని చూసినా, అధికార్లను చూసినా భయపడే సుబ్బయ్య, తాను కూడా ఏ డాక్టరయినా, ఇంజనీరో అయితే ఈ విధంగా ఎవరికీ భయపడకుండా గౌరవంగా (బతికే) వాడినని తన గుమాస్తా జీవితాన్ని తలచుకొని కుంగిపోయే సమయాల్లో అనుకొనే వాడు.

సుబ్బయ్య సంఘమర్యాదలను కాని, సామాజిక నీతి సూత్రాలను కాని అతిక్రమించక పోవడానికి అతనిలోనున్న భయమే ప్రధాన కారణం. అతనికి లంచం తీసుకోవాలంటేనే భయం. అందుకు కారణం. లంచం తీసుకుంటే అధికారులకి తెలిసి సస్పెండ్ చేస్తారేమో, ఉద్యోగం ఊడిపోతుందేమోనన్న భయమే తప్ప నైతిక విలువలు కావు. వెంకట్రావు బలవంతం పెట్టడం వల్లనే గవరయ్యను లంచం అడిగాడు. లంచం అడగడానికి ఉన్న భయాన్ని వెంకట్రావు పట్ల ఉండే భయం జయించింది. గవరయ్య దగ్గరనుండి రు. 500 లు

రాగానే సంతోషపడిన సుబ్బయ్యా ఆ రు.500 లను వెంకట్రా-
వుకు ఇచ్చిన వెంటనే మళ్ళీ భయం గుప్పెట్లో ఇరుక్కుపోతాడు. తన చిట్టి పాసవుతుందనే సీటు మార్చిన సుబ్బయ్యాను తన డబ్బులు తిరిగి ఇవ్వమని గవరయ్యా అడిగితే, ఇస్తానని, ఇవ్వనని చెప్పలేక తన బావమరిది వెంకట్రావును డబ్బులివ్వమని గట్టిగా అడగలేక సతమతమవుతాడు. చివరికి అవధాని, పోలన్న, వెంకట్రావుల సలహామేరకే గవరయ్యా ముఖంలో డబ్బులు ఇవ్వనని చెప్పగలుగుతాడు కాని, ఆ తర్వాత ఎలా చెప్పగలిగానా! అని ఆశ్చర్య పోతాడు సుబ్బయ్యా.

మనోరమతో పరిచయం అయి కాస్త చనువుగా మాట్లాడే సమయంలో తనకు ఏ విధమైన సమస్యలు వచ్చినా, చికాకు కలిగినా ఆమె దగ్గరకెళ్ళి మానసిక ప్రశాంతతను పొందేవాడు. మనోరమ మీద వాంఛ వున్నా ...."రేపు సాయంకాలం తప్పకుండా వస్తారుగా మీతో ఒక ముఖ్య విషయం మాట్లాడాలని (పు.155)" మనోరమ అంటే, డబ్బు అడుగుతుందేమో, పెళ్ళి చేసుకోమంటుందేమో నని అనుమానించి

దూరంగా ఉండాలనుకుంటాడు. దీని బట్టి సుబ్బయ్య పైకి మంచి వాడిగా కనిపించినా అతడు చేసిన మంచిపని ఒకటిలో కనిపించదు. తన పొలానాటును అలాగే ఇప్పించినప్పుడు కూడా కనీసం కృతజ్ఞతలు అయినా చెప్పడు. ఎదురింటి మాస్టారు చనిపోయినప్పుడు కూడా మనోరమ ఇంటికి వెళ్తాడే కాని, కడసారి చూపుకోసమైనా వెళ్ళడానికి ప్రయత్నించడు. తన స్వార్థం, సంకుచిత స్వభావం తప్ప మంచి మాన-వతా లక్షణాలు లేని వ్యక్తిగా చిత్రించబడ్డాడు సుబ్బయ్య.

**వెంకట్రావు**:- జమిందారీ కుటుంబంలో జన్మించిన వెంకట్రావు ఫ్యూడల్ భావజాలాన్ని కలిగియుంటాడు. కాని, వాళ్ళకున్న ఆస్తి పాస్తులన్నీ వెంకట్రావు తండ్రిలోనే అంతరించిపోయాయి. తండ్రి ఉన్నంతవరకూ ఎవరి దగ్గరా "దాసోహం" అని ప్రవర్తించకుండా "నువ్వెంతక?" అన్న నిర్లక్ష్య భావంతో వ్యవహరించే వాడు. వెంకట్రావు తండ్రి జమిందారే అయినా అతను చనిపోయేనాటికి కొన్ని డబ్బులు లేక పోయినా అప్పుల వాళ్ళు వచ్చి ఉన్న ఆస్తినంతా జప్తు చేసుకున్నారు. అప్పుడు 18 ఏళ్ళ వయసులో ఉన్న వెంకట్రావుకు ఏం చేయాలో

అర్థం కాలేదు. అటువంటి పరిస్థితుల్లో తన మేనమామ నర్సయ్య తన అక్క కుటుంబ పరిస్థితి బాగా లేదని తెలిసి తన చేతనయిన సహాయం చేస్తామని, వీలుంటే తన కూతుర్ని వెంకటావుకు ఇచ్చి పెళ్ళి చేస్తామని కూడా వచ్చాడు. కాని, తీరా వచ్చాక చూస్తే అప్పులు తప్ప ఆస్తి శూన్యం. అందుకే కొద్ది రోజులుండి పరిస్థితిని గమనించిన నరసయ్య 'ఎస్టేట్ మేనేజర్ కామేశంతో' చేతులు కలిపి కొంత సొమ్ము కాజేసి వెంకటావుకు చెప్పకుండా వెళ్ళిపోయాడు. ఆ సంఘటనలతో వెంకటావులో విపరీతమైన మార్పు చోటు చేసుకుంటుంది.

నికృష్టమైన ఈ సమాజాన్ని చూసి వెంకటావు _

"లోకానికి దయలేదు; దాక్షిణ్యం లేదు; విశ్వాసం లేదు; స్నేహం లేదు; ప్రేమ లేదు; అభిమానం లేదు; కనికరం లేదు; కారుణ్యం లేదు; ఇవన్నీ వున్నాయని నమ్మి ప్రయోజనం లేదు. మానవలోకం అనే ఈ మార్కెట్టులో ఎవడి జాగ్రత్త మీద వాడుండాలి. ఎవడి లాభం వాడు చూసుకోవాలి. అవతల వాడి లాభనష్టాల్లో, సుఖసంతోషాలలో ఇవతల వాడికి సంబంధం లేదు. ఎవడి కష్టం వాడు మాన్పుకోవాలి; ఎవడి సుఖం

వాడు చూసుకోవాలి. బహు పరాగ్గా ఉండాలి ప్రపంచంలో. ఈ అడవిలో ఏది తాడో ఏది పామో తెలుసుకోవడం కష్టం. తరచుగా తాడే పామవుతుంది. పాము కరుస్తుంది. కరవకుండా కాపాడుకోవాలి. అవసరమైతే మనమే ముందు కరవాలి అని అనుకొని, సిగ్గూ లజ్జా విడిచిపెట్టేసి మొండి కవచం తొడిగి, స్వలాభమనే ఖండా ఎత్తి జీవితం అనే యుద్ధంలోకి దిగి (పు. 32-33)[9] గొప్ప కంట్రాక్టర్ అవుతాడు.

ఈ విధంగా డబ్బు సంపాదనే ధ్యేయంగా గల వెంకట్రావు ఎంత కఠినంగా, ఎంత దుర్మార్గంగా ప్రవర్తించడానికైనా సిద్ధపడతాడు. చివరికి తన చెల్లెలి భర్త, అమాయకుడు, మంచివాడూ అయిన సుబ్బయ్యను కూడా వదిలి పెట్టడు. స్వతహాగ వెంకట్రావు దుర్మార్గుడు కాడు. సామాజిక పరిస్థితులే అతన్ని ఆ విధంగా తయారు చేశాయి. ఏ సమాజం చేత మోసగించబడ్డాడో ఆ సమాజాన్నే దోచుకోవడానికి సిద్ధపడ్డాడు వెంకట్రావు. కఠినంగా, దుర్మార్గంగా తయారు చేయబడిన వెంకట్రావు సామాజిక జీవితాన్ని ఎంతో సహజంగా చిత్రించారు రాచకొండ.

**గవరయ్య**:- వెంకట్రావు మాదిరిగానే సమాజం చేత మోసగించబడి, అవమానించబడిన గవరయ్య ఆ సమాజానికే ఎదురు తిరిగి తన అస్తిత్వాన్ని నిలుపుకున్నాడు. అట్టడుగు వర్గంలో జన్మించి, ఆఫీసులో అటెండరుగా చేరిన గవరయ్య పై ఆఫీసరుతో తన భార్యకు గల అక్రమ సంబంధం కారణంగా దాంపత్య జీవితాన్ని వదులుకొని నైతిక విలువలను పక్కన పెడితే డబ్బు సంపాదించడం తేలికేనని తెలుసుకున్నాడు. తన భార్య రామాయమ్మ కారణంగా ఆఫీసరునుండి వసూలు చేసిన డబ్బుతో లక్షలు సంపాదించి పెద్ద కంట్రాక్టరుగా మారాడు.

సాధారణంగా కంట్రాక్టర్లందరూ తమ బిల్లు పాస్ చేయించుకోవడానికి ఎంతో కొంత ముడుపులు చెల్లించుకోవాల్సి వస్తుంది. అలాగే గవరయ్య కూడా సుబ్బయ్యకు రు500/-లు లంచం ఇస్తాడు. కాని, సుబ్బయ్య లంచం పుచ్చుకున్నాడని తెలిసిన వెంటనే హెడ్ క్లర్క్ రామస్వామి సుబ్బయ్యను మళ్ళీ డిస్పాచ్ సెక్షన్ కి మారుస్తాడు. బిల్లు పాస్ చేయక ముందే సీటు మారిన సుబ్బయ్యను తన

డబ్బులు తిరిగి ఇవ్వమంటాడు గవరయ్య. సుబ్బయ్య మొండి చెయి చూపెట్టడంతో, గవరయ్య తన మనుష్యులతో కలిసి 1000/- రూల ప్రొనోటు మీద సుబ్బయ్య చేత బలవంతంగా సంతకం చేయించుకుంటాడు. ఆ విషయం తెలిసిన అవధాని, వెంకటావు, మనోరమలు కలిసి ఒకొక్కరు ఒకోరి మార్గంలో గవరయ్యను లొంగదీసుకుని ప్రొనోటును తిరిగి సుబ్బయ్యకిప్పిస్తారు. దీనిని బట్టి కంట్రాక్టర్ అయిన ప్రతి ఒక్కరూ అంగ, అర్థబలాలను ఉపయోగించడం సహజమని, అలా ఉపయోగించక పోతే తమ అస్తిత్వాన్ని నిలుపుకోవడం కష్టమని గవరయ్య పాత్ర ద్వారా మనకు స్పష్టమవుతోంది.

**అవధాని** :- ఏ సీటులో కూర్చున్నా డబ్బు సంపాదించే నేర్పున్నవాడు అవధాని. అందుకే తన సీటుని అకౌంటు సెక్షన్ నుండి డిస్పాచ్ సెక్షన్‌కి మార్చినందుకు ఏ మాత్రం చింతించడు సరికదా నేర్పుంటే ఎక్కడైనా సంపాదించవచ్చంటాడు. త్వరలోనే మామూలు సెక్షన్‌కి తిరిగి రాలేక పోతానా అన్న ధీమా కూడా ఉందతనికి. అందరితోనూ చనువుగా ఉంటాడు. అందరూ అతనితో చనువుగా వ్యవహరిస్తారు. అందుకు

కారణం, ఆఫీసులో అన్ని శాఖల పనులు అతనికి బాగా తెలుసు. అందుకే అవధాని అంటే ఆఫీసులో ఒక విధమైన గౌరవం ఉంది. మామూళ్ళు (లంచం) పుచ్చుకోవడంలో కూడా ఇతను నిర్మొహమాటంగా వ్యవహరిస్తాడు. అందుకే ఇతనికి హెడ్‌క్లర్కు రామస్వామికి పేచీ వచ్చింది. అవధాని బిల్సు సెక్షన్లో ఉంటే తనకి డబ్బులు రా(ల)వని డెస్పాచ్ సెక్షన్‌కి మారుస్తాడు. ఆ సమయంలోనే సుబ్బయ్యా బిల్సు సెక్షన్‌కి రావడం గవరయ్యా వద్ద లంచం తీసుకోవడం, అతనితో గొడవ పడటం జరుగుతుంది. తన సహోద్యోగికి (సుబ్బయ్యకు) అన్యాయం జరుగుతుంటే ఊరుకోకుండా కొండంత అండగా ఉండి, ఆఫీసులోని సిబ్బందినంతా ఏకం చేసి గవరయ్యచేత ప్రోనోటును తిరిగి ఇచ్చేవిధంగా చేసిన సహృదయుడు అవధాని.

**రామస్వామి**:- ఇతను పబ్లిక్ వర్క్సు ఆఫీసులో హెడ్‌క్లర్కు. ఆఫీసులో ఎవరినీ నమ్మడు. అందరినీ భయంలో ఉంచాలనేదే ఇతని పాలసీ. అమాయకులైన (అమాయకులలో) వాళ్ళలో అరవ చాకిరి చేయించుకుంటాడు. అన్నిరకాల కాంట్రాక్టులకు సంబంధించిన బిల్లులన్నీ

పాసయ్యేది ఈ సెక్షన్లోనే.

కాంట్రాక్టర్ల బిల్లు తొందరగా పాస్ చెయ్యాలంటే ఎంతో కొంత లంచమివ్వాల్సిందే. లంచమివ్వనిదే ఫైలు కదలదు. అలాంటి శాఖలో పనిచేస్తున్న రామస్వామి హెడ్‌క్లార్క్ కావడం వల్ల లంచం తీసుకోని వాళ్ళని, అమాయకులని చూసి బిల్లు సెక్షన్లో నియమిస్తాడు. కొద్ది రోజుల తర్వాత వాళ్ళు కూడా లంచం పుచ్చుకోవడానికి అలవాటు పడితే వాళ్ళని మార్చి వేరే వాళ్ళను నియమిస్తాడు. ఇలా చెయ్యడం ఎందుకంటే వాళ్ళే డబ్బులు తీసుకుంటే తనదాకా రావని. అందుకే అవధానికి బదులు సుబ్బయ్యను నియమిస్తాడు. కాని, తప్పని సంపరిస్థితుల్లో సుబ్బయ్య కూడా తీసుకునే సరికే సుబ్బయ్యను తొలగించి రామారావును నియమిస్తాడు. ఈ విధంగా హెడ్‌క్లార్క్ రామస్వామి ఎవరు లంచం పుచ్చుకుంటే వాళ్ళ సీటు మార్చి కొత్త వాళ్ళని నియమిస్తూ ఎక్కువ మొత్తాన్ని స్వాహా చేస్తుంటాడు. ఆఫీసుల్లో జరిగే తతంగాన్ని రామస్వామి పాత్ర చిత్రణ ద్వారా పాఠకుల మనోనేత్రం ముందుంచారు రావిశాస్త్రి.

**సావిత్రి :-** జమీందారీ కుటుంబంలో జన్మించిన సావిత్రి అతి పేదవాడు, అమాయకుడు, ఆఫీసులో గుమాస్తా అయిన సుబ్బయ్యని తప్పని సరి పరిస్థితుల్లో పెళ్లి చేసుకోవాల్సి వస్తుంది. పెళ్ళి సమయంలో సావిత్రి సుబ్బయ్యను చూడగానే "ఇతను నాకు పెనిమిటి" అని అనుకుంటుంది. అంత వరకూ ఏ రాజకుమారుని లాంటి వాణ్ణో పెళ్ళి చేసుకోవాలనుకున్న సావిత్రి ఎలాంటి రాజ చిహ్నాలు లేని సుబ్బయ్యను చూసేసరికి చిన్నతనంలో తనను షికారుకు తీసుకెళ్ళే ఆయా కొడుకు గుర్తుకొస్తాడు. అంటే జమీందారీ వంశంలో పుట్టిన వారికి తమ సేవకులూ, వారి పిల్లలూ మనుష్యులుగా (చూడక పోవడం వల్ల) కన్పించరు. అదే దృక్పథం కలిగియున్న సావిత్రి కూడా తనలాంటి జమీందారీ పిల్లని పెళ్ళాడ్డానికి సాహసించిన సుబ్బయ్యంటే గౌరవం లేదు. అయితే సుబ్బయ్య కూడా సావిత్రికి తను భర్తగా తగనని అభిప్రాయం మొదట్లోనే కలిగింది. అందుకే సావిత్రి యెడల భయభక్తుల్తో మసలుకుంటాడు అని తెలియచేస్తారు రచయిత.

ఏ తల్లి అయినా తన బిడ్డలందర్నీ ప్రేమగా

చూస్తుంటుంది. తల్లి దృష్టిలో పిల్లలందరూ సమానులే. కానీ, సావిత్రి స్వభావం అందుకు విరుద్ధంగా కనిపిస్తుంది. సావిత్రికి ఇద్దరు పిల్లలు. వారు కమల, కృష్ణుడు. సావిత్రి సుబ్బయ్యల స్వరూప స్వభావాలలో ఎంత తేడా ఉందో కమలా కృష్ణుల విషయంలోనూ అంతే. కమల సుబ్బయ్యలా మెతకగా, నలుపుగా వుంటే కృష్ణుడు సావిత్రిలా ఉంటాడు. అందుకేనేమో సావిత్రికి కృష్ణుడంటే ఇష్టమని ఒకా-నొక పరిస్థితిలో సుబ్బయ్య తన మనసులో అనుకుంటాడు.

సావిత్రి ఎప్పుడు సినిమాకెళ్ళినా తనవెంట కృష్ణుణ్ణి తీసికెళ్తుంది. అదే పరిస్థితి మరోసారి కూడా పునరావృతమైతే కమల బాగా ఏడుస్తుంది. సుబ్బయ్య ఎంత చెప్పినా ఊరుకోదు. అప్పుడే గవరయ్య మనిషి పోలన్న ఆరోజికి రావడం, కమలను సినిమాకి తీసికెళ్ళడం జరుగుతుంది. సినిమాకెళ్ళి ఇంటికి తిరిగి వచ్చిన పోలన్న సావిత్రితో-

"అమ్మగారు మీరు పెద్దవారు. నేను మీకు చెప్పదగ్గ వాణ్ణి కాను. కానీ మీరు సినిమాలకి వెళ్ళి చిన్నపిల్లని అలా వదిలివెయ్యడం ఏమీ బాగులేదు. మీకున్న సరదా చిన్నపిల్లకుండదా? ఇకమీదటెప్పుడూ ఇలా చెయ్యకండి.

ఏం? (పు.81)" అని అంటే, అహం దెబ్బతిన్న జమిందారీ బిడ్డ సావిత్రి పోతున్నాని ఏమీ అనలేక తన భర్త సుబ్బయ్యకి వినిపించేలా "మొగుడు మొగుడు కాకపోతే ఆడదాని బతుకేంటి (పు.82)" నని ఇంట్లోకి వెళ్ళిపోతుంది.

ఈ విధంగా జమిందారీ వంశంలో పుట్టిన సావిత్రి ఒక సామాన్యుని (గుమాస్తాని) చేసుకొని ఇద్దరు పిల్లలు కలిగిన తర్వాత కూడా తన స్వభావాన్ని, అభిప్రాయాలనూ మార్చుకోకుండా ఎంతో మూర్ఖంగా ప్రవర్తిస్తుంది. కూలిపోయిన జమిందారీ వ్యవస్థకే ప్రతీకగా నిలుస్తోంది సావిత్రి.

**మనోరమ** :- మనోరమ తన వారంటూ ఎవరూ లేని స్త్రీ. టీచరు ఉద్యోగం చేస్తుంది. అందరినీ నిష్కల్మషంగా అభిమానిస్తుంది. అదే విధంగా సుబ్బయ్యను కూడా అభిమానించింది. సుబ్బయ్య ఆ అభిమానానికి ఎంత ఆనందించాడో అంతకు పదిరెట్లు భయపడి పోతాడు. మనోరమ పైకి ఇల్లాలు కాలేని విలాసినిలా కనపడుతుంది. కాని, ఆమెను రచయిత మొదటినుంచీ స్నేహమయిగా, సహృదయినిగా

చలించారు. ముదుసలి స్కూల్ హెడ్‌మాస్టరు జబ్బులో ఉన్నప్పుడు మానవతా దృక్పథంలోనే పరామర్శించడానికి వెళ్ళింది. సుబ్బయ్యా కథ విని జాలితో అతనికి కాస్త ఓదార్పునిచ్చి, అతనికి అండగా ఉండడానికే స్నేహ భావంతోనే సన్నిహితురాలయింది. ఆమె కేవలం విలాసిని కాదు. స్కూల్ హెడ్‌మాస్టరు మరణించారని తెలియగానే సరళామె మరలి ఆయన్ని సాగనంపడానికే వెళ్ళింది. ఆ సమయంలో సుబ్బయ్య గాని, అతని స్నేహం గాని, మరో విషయమైనా కాని ఆమె మనసులోకి రాలేదు. ఆమె స్నేహమయి. స్నేహమయి అయిన మనోరమ ఆదర్శమానవత్వానికి ప్రతీక.

## రాజు - మహిషి

**గంగరాజు**:- ఈనవల పేరులోనే గంగరాజున్నా అతను నామమాత్రంగానే కనిపిస్తాడు. ఇందులో గంగరాజును అంత ప్రాధాన్యాల వాడు. కాని, అంతా రాజమ్మనదే పైచేయి. రాజమ్మ ఏం చెపితే అది చేయడమే ఇతని పని.

మరదలు రాజమ్మ మొదట తనింటికి వచ్చినపుడు చీదరించిన గంగరాజు తన భార్యను అమ్మవారు పోకినపుడు వస్తే కాదన లేకపోయాడు. భార్య చనిపోయాక ఆమెనే భార్యగా స్వీకరించాడు. మొదట భార్య ఉన్నపుడు బొగ్గుల దుకాణం పెట్టి మామూలు జీవితాన్ని గడిపిన గంగరాజు "మరదలు రాణీగా మారి కాపురానికి వచ్చాక కర్రలకే బొగ్గులకే అందముండా తారాజువ్వలా పైకి లేచాడంటారు (పు.6)" రచయిత. అది గంగరాజు గొప్పతనం ఏ మాత్రం కాదు. నిజజీవితంలో ఎన్నో ఢక్కాముక్కీలు తిని అను-భవం సంపాదించిన రాజమ్మ పాల వ్యాపారం పెట్టించి అభివృద్ధి చేసింది. అందుకే గంగరాజుకు రాజమ్మంటే అంత అభిమానం, అనురాగం కూడా.

**భవానీ శంకర ప్రసాద్:-** పుట్టకముందే తండ్రిని పోగొట్టుకున్న ప్రసాద్ ని తల్లి శాంతమ్మ ఎంతో కష్టపడి పెంచి పెద్ద చేసింది. డిగ్రీ పూర్తి చేసిన ప్రసాద్ సోమాపాలెం కంపెనీలో క్లర్క్ ఉద్యోగం చేస్తున్నాడు. అద్దె ఇళ్ళలో ఉండి విసుగెత్తి పోయిన ప్రసాద్ ఒక ఖాళీ జాగాలో (ఆక్రమించుకొని) పాక వేసుకొని ప్రశాంతంగా జీవనం సాగిస్తున్నాడు. కాని ప్రసాద్ అక్కడ పాక వేయకముందు గేదెల రాజమ్మ గేదెల్ని ఆ జాగాలోనే కట్టేసేది. ప్రసాద్ వచ్చాక పాక ప్రక్కనే కట్టేస్తూ మాటిమాటికీ గేదెలను వదిలేసేది. వదిలేసినప్పుడు అవి ప్రసాద్ ఇంట్లోకి ప్రవేశించి మొక్కలను నాశనం చేస్తుండేవి. అందువల్ల రాజమ్మ మీద మున్సిపాలిటీ వాళ్ళకి రిపోర్టు ఇచ్చినా ప్రయోజనం లేకుండా పోయింది.

అయితే. ఒకసారి యధాప్రకారంగా ఇంట్లోకి వచ్చిన గేదెను ప్రసాద్ అవతలికి వెళ్ళగొడితే రాజమ్మ ఇంటికి వెళ్ళక ఆ గేదె ఈని దూడ చచ్చి పోతుంది. అప్పుడు రాజమ్మ ప్రసాద్ కొట్టడం వల్లనే ఇలా జరిగిందని, దాని ఖరీదు చెల్లించమని గొడవ చేస్తుంది. రాజమ్మ తన ఇంటిమీదికి వచ్చి నానా కంగాళి చేస్తుందని పోలీసు రిపోర్టు ఇస్తాడు ప్రసాద్. అది తెలిసిన రాజమ్మ మరుసటిరోజు

బంగారప్ప కిళ్ళీ కొట్టు దగ్గర నిల్చున్న ప్రసాద్‌ను తన భర్త గంగరాజు, తన మనుషులతో కలిసి వచ్చి కొడతారు. అప్పుడు ప్రసాద్‌ను అమ్మలు, కిళ్ళీకొట్టు బంగారప్ప కలిసి ఆసుపత్రిలో చేర్పిస్తారు.

అసంపూర్తిగా మిగిలిపోయిన ఈ రాజా-మహాలి నవలలో కథానాయకుడైన ప్రసాద్ దిగువ మధ్యతరగతి కుటుంబానికి చెందినవాడు. ఎవరిపోలికే వెళ్ళకుండా ఉన్నంతలోనే తృప్తిగా జీవిస్తూనే ఇతరులకు కూడా తన చేతనైన సహాయం చేసేవాడు. అందుకే ఇతనిలో కనిపించే ఉత్తమ గుణానికి ఆకర్షితురాలై, అతనిపట్ల ప్రేమను పెంచుకుంది గిరిజ. కానీ ప్రసాద్ ఇంతకు ముందే ధైర్యంగా భీమసేనరావు కూతురు పద్మజతో కలిసి పార్టీలకి వెళ్తుండేవాడు. అయితే ఈ నవల అసంపూర్ణం కావడంవల్ల ప్రసాద్ అసలు ఎవర్ని ప్రేమిస్తున్నాడు? ఎవర్ని పెళ్ళి చేసుకుంటాడు? లాంటివి జరగబోయే పరిణామాలేమిటో మనకు తెలియదు.

మొత్తం మీద ప్రసాద్ అందరిలాగా చూస్తూ పోయేగుణం, ఎన్ని బాధలు, సమస్యలున్నా వాటిని ఆనందంగా ఆహ్వానిస్తూ, ఇతరులను ఏమాత్రం ఇబ్బంది పెట్టకుండా, తనే ఇతరులకు సహాయం చేస్తుండే ఉత్తమ పౌరుడిగా చిత్రించబడ్డాడు.

**రంగారావు:-** సోడా ఫ్యాక్టరీ కంపెనీలో ఉద్యోగి అయిన రంగారావు 'రంగేళీ పురుషుడే' కాకుండా రంగుల పురుషుడు కూడా. ఛైర్మన్ భీమసేనరావు కూతురు పద్మిని పెళ్ళాడాలని ఎంతో ప్రయత్నిస్తాడు. అందుకు తన గురు, తండ్రి మందుల భీముడి ప్రోత్సాహం కూడా ఉంటుంది. కాని మిస్.పద్మ భవాని శంకర ప్రసాద్‌ని ప్రేమిస్తుందని తెలుసుకున్న రంగారావు గేదెల రాజమ్మని ప్రసాదుమీదకి రెచ్చగొడతాడు.

ఎవరు ఏమై పోయినా ఫరవాలేదు. తను మాత్రం బాగు పడిపోవాలి. ఏదో విధంగా బాగా ఆస్తి సంపాదించాలి అన్న ఆలోచన లోనే ఛైర్మన్ భీమసేనరావు ఒకే ఒక ముద్దుల కూతురును వలలో వేసుకోవడానికి ప్రయత్నించి విఫలమవుతాడు. స్వార్థం తప్ప నైతిక విలువలు లేని, పచ్చి అవకాశవాది అయిన రంగారావు ఉద్యోగ వ్యవస్థలో స్వంత లాభం బాగా చూసుకుంటూ, యాజమాన్యానికి విశ్వాస పాత్రుడిగా తనను తాను తయారు చేసుకోవడంలో తండ్రి దగ్గరే పాఠాలు నేర్చుకున్నాడు.

**మందుల భీముడు:-** ప్రస్తుత సమాజంలో స్త్రీ, పురుష సంబంధాల్ని ఆర్థిక, సాంఘిక వాదాలు ఏవిధంగా ప్రభావితం చేస్తాయో ఈ మందుల

భీముడి పాత్ర ద్వారా చెప్పించారు రావిశాస్త్రి. కింది మధ్యతరగతికి చెందిన ఇతని అసలు పేరు భీమసేనరావు. కాని, మందులభీముడంటేనే అందరికీ తెలుస్తుంది. అందుకు కారణం, మొదట ఇతను మందులషాపులో పనిచేసేవాడు. అది వదిలేశాక రకరకాల వ్యాపారాలు చేశాడు. ఏదో ఒకవిధంగా (ఏంచేసైనాసరే) పైకి రావాలనే గట్టి ప్రయత్నం చేసేవాడు. అందులో భాగంగానే మంత్రిసాని నల్లరాధతో సంబంధాన్ని పెట్టుకున్నాడు. ఆమె తన సంపద-నంతా ఇతనికే ఖర్చుచేసేది. ఎన్నో ప్రయత్నాల తర్వాత మున్సిపల్ కౌన్సిలర్‌గా అవతారమెత్తాడు. తన సాంఘిక హోదా పెరిగాక నల్లరాధతో సంబంధాన్ని తెంచుకుంటాడు.

కౌన్సిలర్ అయ్యాక మర్యాదలన్నీ తెలుసుకున్న మందుల భీముడు "ఈ కలికాలంలో బాగు పడాలి అంటే ఒకటే మార్గం! వక్రమార్గమే అయినప్పటికీన్నీ అది చక్కని మార్గం! సిగ్గు దైవభక్తి లజ్జ పాపభీతి విడిచిపెట్టిన మార్గమే భాగ్యలక్ష్మికి దగ్గరమార్గం (పు-166)" అని తెలుసుకొని ఆచరణలో పెట్టాడు. ఇదేవిషయాన్ని ఇంకోచోట "రజ్జుసర్ప-భ్రాంతి అర్థమయితేనేగాని ఆదిశంకరులకి అద్వైతం అంతా అర్థం అయి

పోయినట్లు, మాయమార్గం తెలుసుకున్నాక మందులభీముడికి మనిషి జీవితమంతా స్పష్టంగా తెలిసిపోయిందంటారు (పు.106) రచయిత.

మందుల భీముడు కౌన్సిలర్ అయ్యాక ఛైర్మన్ భీమసేనరావుతో తనకున్న దూరపు బంధుత్వాన్ని చాలా గొప్పగా చెప్పుకునేవాడు. ఛైర్మన్ గారి ఏకైక కూతురు 'పద్మ'ను తన కొడుకు పెళ్ళి చేసుకుంటే ఆస్తి అంతా తనకే దక్కుతుందని, ఇకముందు తాను కూడా ఛైర్మన్ కావచ్చునని ఆశపడ్డవాడతను. ప్రేమాయణం సాగించమని తన కొడుకు రంగారావును ప్రోత్సహిస్తాడు. డబ్బు చుట్టూ తిరిగే ఈ సమాజంలో డబ్బుకే అధిక విలువ వుంది. అందుకే మందుల భీముడు కూడా ఏ విధంగానైనా సరే, ఎన్ని కుట్రలు, కుతంత్రాలైనా సరే చేసి డబ్బు సంపాదించాలనే ధ్యేయంతో వుంటాడు. అదే విధంగా ప్రవర్తిస్తాడు.

**ఛైర్మన్ భీమసేనరావు:-** జమిందారీ వంశంలో పుట్టిన భీమసేనరావుకు పురుషోత్తమ రావు కూతురు శాంతమ్మతో వివాహం అవుతుంది. ఆమె పెళ్ళయి సంవత్సరం తిరక్కుండానే కూతుర్ని కని ఆసుపత్రిలో చనిపోతుంది.

భీమసేనరావు దూరపు బంధువు అయిన మున్సిపాలిటీలోని

పవర్ ను గుర్తించి తమ అగ్గిపెట్టెల కంపెనీలో మేనేజర్ గా నియమిస్తాడు. మేనేజర్ గా తన జీవితాన్ని ప్రారంభించిన భీమసేనరావు అందులోనే వుండి మొదట ఖండసార చక్కెర, ఆల్కహాల్ పంచదార ఫ్యాక్టరీని సొంతంగా స్థాపించి బ్యాంకు డైరెక్టర్ నుండి పురపాలక సంఘం చైర్మన్ దాకా ఎదిగారు. ఇప్పుడు ఆయన లేనిదే జిల్లాలో ఏ పనీ జరగదు. అంతటా పేరు ప్రతిష్ఠలను సంపాదించారు భీమసేనరావు.

**పురుషోత్తమరావు**:- జమిందారయిన పురుషోత్తమరావు చాలా మంచివారనే విషయం జిల్లా అంతటికీ తెలుసు. ఆయన జమిందారీ ఆదాయంలో ఎక్కువ భాగం రైతుల వ్యవసాయాభివృద్ధికే ఖర్చు చేసేవారు. అంతేకాకుండా సామాన్య ప్రజానీకానికి ఉపయోగపడే ఎన్నో మంచి పనులు చేశారు. పాఠశాలలు నెల-కొల్పారు. బీదవిద్యార్థులకు చదువు చెప్పించారు. ఆయన ఎన్నో మంచి పనులు చేసి ఎంతో మంచి వారని పేరు తెచ్చుకున్నారు. అతను గొప్పవాడని అందరూ చెప్పుకునే వారు. అది పురుషోత్తమ రావుకి గర్వంగా ఉండేది. కాని పురుషోత్తమ రావు చిన్ననాయుడి శాస్త్రుల తనవద్దే పనిచేసి చనిపోయిన బంట్రోతు కొడుకుని పెంచి, అతన్నే తప్ప మరెవరినీ పెళ్ళి చేసుకోనని చెప్పే-

సరికే క్షమించలేకపోయాడు. ఆ బంట్రోతు కొడుకుని తనే చదివించాడు. అలాంటి వాడు ఆస్తి, అంతస్థులు, కులమతాలు మరిచి తనకూతురుని ప్రేమించే సరికి తనగౌరవప్రతిష్ఠలని వదిలి జమిందారీ పౌరుషాన్ని పుణికిపుచ్చు-కొని ఫలానా రూం తన పులి పంజాలో శానిముల ప్రియుణ్ణి మట్టుబెడతాడు.

**రామారావు:-** రామారావు చాలాచోట్ల సరిహాసు చేసి ఎక్కడా స్థిరంగా ఉండ-లేక చివరికి సోషలిస్టు కంపెనీలో స్టైనోగా చేరాడు. చేరిన ఆరునెలలకే అందరికీ స్నేహితుడై ఎవరికి ఏ ఆపద వచ్చినా వెంటనే లాలగించేవాడు. అందరిలోకి సులభంగా చొచ్చుకుపోయే మనస్తత్వం కలిగి ఉండడంవల్ల అందరికీ దగ్గరైన రామారావు గుమాస్తాల సంఘాన్ని స్థాపించి దానికి ఏకగ్రీవంగా కార్యదర్శిగా ఎన్నికవుతాడు. అలాంటి రామారావు యూనియన్ ప్రెసిడెంట్ అయ్యేసరికి కంపెనీ యాజమాన్యానికి నిద్రపట్టలేదు. వాళ్ళకి పాలిట చక్రం అయ్యాడు. అందువల్ల మరుసటి ఎలక్షన్లో యాజమాన్యం రామారావుకి వ్యతి-రేకంగా కృష్ణారావుని నిలబెట్టి, అందుకు కొంతమంది కార్మికులు లొంగిపోయినా అప్పటికీ రామారావుని గెలవకుండా చూస్తుంది. ఆ ఎలక్షన్లో ఓడిపోయిన రామారావు పలుకుబడి పూర్తిగా తగ్గిపోయాక అతన్ని ఉద్యోగంలోంచి తీసేస్తారు.

అప్పుడు గుమాస్తాల సంఘం రామారావు మద్దతు తెలపకుండా నిస్సహాయంగా ఉండిపోతుంది. ఉద్యోగం పోయిన రామారావు ఎన్ని ప్రయత్నాలు చేసినా ఉద్యోగం లభించదు. ఆ తర్వాత కొద్దిరోజులకే అతనికి T.B. వ్యాధి సోకుతుంది. కనీసం అప్పుడుకూడా గుమాస్తాల సంఘం కానీ, తోటి కార్మికులు కానీ మానవతా దృక్పథాన్ని ప్రదర్శించరు. పెట్టుబడిదారీ వ్యవస్థలోని సంస్థల యాజమాన్యం పనితీరును ఈ రామారావు పాత్రచిత్రణ ద్వారా ప్రదర్శించారు రాచకొండ.

**ముకుందరావు:-** నలభైయ్యేళ్ళు వయసు వచ్చేవరకు మామూలు జీవితాన్ని గడిపి విలాసాల జీవితపు విలువలన్నీ రూపాయల్లోనే ఉన్నాయని తెలుసు-కున్న ముకుందరావు - "బతికినన్నాళ్ళు బతుకు శాశ్వతం. ఆ బతుకులో స్వార్థమే శాశ్వతం. తల్లిదండ్రులూ, తోబుట్టువులూ, చుట్టాలూ, బంధువులూ, స్నేహితులు - అంతా పోతారు. ఇవాళ్ళున్నవాళ్ళు రేపుండరు. ఎవరుపోయినా తనకి మిగిలేది తానే కదా! అనే అభిప్రాయాన్ని తాత్కాలికమైన వికారాల శాశ్వతమైన స్వార్థాన్ని మార్చకూడదని నిశ్చయించుకొని (పు.288-85)" అలాగే జీవించసాగాడు. ఎలాంటి కేసయినా వాదించి గెలువగల ప్లీడరుగా పేరు ప్రతిష్ఠలు సంపాదించి ఎంతో ముందుకెళ్ళాడు ముకుందరావు.

భవానీ శంకర్‌ప్రసాద్‌ని కొట్టిన కేసులో రాజమ్మ, మందుల భీముడు కలిసి గంగరాజును బెయిలుపై విడిపించడానికి ఇతని దగ్గరకొస్తారు. అప్పుడే ముకుందరావు తన జూనియర్ అయిన చిట్టిబాబును కోర్టుకు పంపిస్తాడు. కానీ, మెజిస్ట్రేటు చిట్టిబాబును లక్ష్యపెట్టకుండా గంగరాజును 15 రోజులు జైలులో ఉంచవలసిందిగా రిమాండు ఆర్డరు రాసి పోలీసు వారికి హుకుం జారీచేస్తాడు. అది తెలిసిన ముకుందుడు కోపంలో బార్‌రూమ్‌కు వెళ్ళి నలుగురు సీనియర్ లాయర్లతోనూ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడితోనూ చర్చించి మేజిస్ట్రేటుపై నిరసన తీర్మానం ప్రవేశపెట్టాలని నిర్ణయిస్తారు. అది తెలిసిన జిల్లా జడ్జి శ్రీధర్‌రావు మేజిస్ట్రేటు, ముకుందరావులతో చర్చించి ఇద్దరి మధ్య రాజీ కుదుర్చడం జరుగుతుంది. కానీ, ఆ లోపల ఏం జరుగుతుందో ఊహించని ముకుందరావు మేజిస్ట్రేటు చేతిలో దెబ్బతిని రాజమ్మ, గంగరాజుల కేసును కోల్పోతాడు.

**మేజిస్ట్రేటు**:- కోర్టులో వాదప్రతివాదనలు విని ఏది న్యాయమో ఏది అన్యాయమో తెలుసుకొని తీర్పు చెప్పడం వారి పని. కానీ, ఉచితంగా ప్రవర్తించాలంటే ఎంతో ఓర్పుండాలి. అలా ఉన్నప్పుడే సరైన న్యాయం జరిగే అవకాశముంటుంది.

గంగరాజును బెయిలు కొరకు పిటిషన్ పెట్టుకోవడానికి చిట్టిబాబు వస్తే అతడు తనపట్ల అమర్యాదగా ప్రవర్తించాడని అతని పిటిషన్ను పరిశీలించకుండానే, అతన్ని పట్టించుకోకుండానే గంగరాజును 15 రోజులు జెయిల్లో ఉంచండని రిమాండు రాసి హుకుం జారీచేస్తాడు.

ఒక మేజిస్ట్రేటు న్యాయవాదులను అవమానపరచడం మంచిది కాదని బార్ అసోసియేషన్ ఇతనపై నిరసన తీర్మానం ప్రవేశపెట్ట-డానికి నిర్ణయించుకుంటారు. ఆ విషయం తెలిసిన మేజిస్ట్రేటు జిల్లా జడ్జికి విన్నవిస్తే అతను ఇద్దరిమధ్య రాజీకుదుర్చుతాడు. కాని, మేజిస్ట్రేటు మాత్రం తనపై తీర్మానం ప్రవేశపెట్టించిన ముకుందరావును ఎలాగైనా దెబ్బతీయాలన్న ఉద్దేశంతో రాజమ్మని దగ్గరికి తన బెంచిగుమాస్తాని పంపించి (రాత్రికి రాత్రే) స్టేట్మెంట్ మార్పించి ప్రతీకారం తీర్చుకుంటాడు.

ఈ విధంగా తీర్పు చెప్పవలసిన మేజిస్ట్రేటే రాజకీయాలు చేసి ప్రతీకారం తీర్చుకోవడం చూస్తే న్యాయానికి న్యాయం జరుగుతుందా? సరికదా, ప్రజలకు న్యాయవ్యవస్థమీద (గౌరవం) విశ్వాసం వుంటుందా? అనే అభిప్రాయం సాధారణ పాఠకులకి కూడా కలగకపోదు.

**శ్రీధరరావు:-** భారత దేశానికి స్వాతంత్ర్యం రాకపూర్వమే శ్రీధరరావు బి.ఏ. పూర్తిచేశాడు. కాని, ఉద్యోగం దొరకలేదు. అందుచేత సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అయిన అతని తండ్రి జిల్లా కలెక్టర్ సహాయంతో "ప్రొక్యూర్‌మెంటు డిపార్టుమెంటులో ఉద్యోగం ఇప్పించాడు. అందులో చేరిన 1½ సం॥ అయిన తర్వాత రెండవ ప్రపంచ యుద్ధం పూర్తయిపోవడంతో ఇతని ఉద్యోగం కూడా ఊడిపోయింది. తర్వాత శ్రీధరరావు చెన్నపట్నంలో "లా" చదివాడు.

శ్రీధరరావుకు ఇద్దరు మేనమామలు. అందులో పెద్ద మేనమామ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని జైలుకెళ్ళగా చిన్న మేనమామ వ్యవసాయం చూసుకుంటున్నాడు. శ్రీధరరావుకు చిన్న మేనమామ కూతురితో పెళ్ళి నిశ్చయమైంది. కాని, పెద్ద మేనమామ జైలునుంచి వచ్చాక పెళ్ళిచేద్దామని ఆపుచేశారు. అయితే తాను "లా" చదువుతున్నప్పుడే పెద్ద మేనమామగారు జైలునుండి విడుదలవుతున్నారని తెలియగానే శ్రీధరరావుకు క్రొత్త ఆలోచనలు పుట్టసాగాయి. స్వాతంత్ర్యం వచ్చాక పెద్దమామగారికే కొత్తహోదాలూ పదవీ, పలుకుబడీ వుంటాయని గ్రహించి ఆయన కూతురినే పెళ్ళిచేసుకుంటే తనకు లాభం కలుగుతుందని భావిస్తాడు. కాని, చిన్నమామ కూతురితో నిశ్చయమైన

సంబంధాన్ని ఎలా వదులుకోవాలా? అని ఆలోచిస్తూనే పెద్దమామ గారమ్మాయిని పెళ్ళికావాలని భగవంతుణ్ని ప్రార్థిస్తాడు. అదే సమయంలో చిన్న మామగారింటికి సెరిబ్రల్ మలేరియా వచ్చి చనిపోవడంతో ఎంతగానో సంతోషిస్తాడు.

"లా" పూర్తిచేసిన శ్రీధరరావు ఒక పెద్దలాయరు వద్ద జూని-యర్‌గ ఉన్నప్పుడే పెద్దమేనమామగారి కూతురితో వివాహమవుతుంది. ఆలాగైతే పెద్ద మేనమామగారికి అల్లుడవగలిగినందుకు తాను కనీసం హైకోర్టు జడ్జి అయినా కావాలనుకునే వాడు. కాని, అందుకు తగిన తెలివితేటలు తన దగ్గర లేవని తెలుసు-కున్న శ్రీధరరావు పెద్దమామ గారి పలుకుబడితో చాలా చిన్న వయసులోనే జిల్లా జడ్జీగా ఉద్యోగం సంపాదించాడు.

**చిట్టిబాబు:**— చిట్టిబాబు హైస్కూలులో వున్నా అర్థవంతంగా తెలివైనవాడు. కాని, ఇతనికి స్త్రీ వాంఛ అధికం. బి.ఏ. మొదటి సం॥లోనే అనేక కొంతమంది ఆడవాళ్ళతో శారీరక సంబంధం పెట్టుకున్నాడు. చలం పుస్తకాలు బాగా చదివి ఆలాగాల్ సెక్సు పుస్తకాలు చదవనారంభించాడు. ఈ కోసం వెళ్ళడంలోనే అతను బి.ఏ. పరీక్ష తప్పేడు. దానితో చిట్టిబాబుకి జీవితమంటే నిరాశా-నిస్పృహలు ఏర్పడ్డాయి. అలా తిరుగుతున్న సమయంలోనే "సంఘసేవా పార్టీ"

మనిషిలా స్నేహం ఏర్పడుతుంది చిట్టిబాబుకి.

"సంజకెంజాయ పార్టీ" పేదవారి పార్టీయే కాని, అలానికి పరిచయమైన వ్యక్తి అగ్రవర్ణం వాడు. ఎంతో మంచి పేరున్నవాడు. ఆపార్టీ ప్రభుత్వంతో పోరాటం సాగిస్తుండేది. చిట్టిబాబు తాను ఈర్ష్యతోనూ, ద్వేషంతోనూ, భయంతోనూ చూసే పెదవారందర్నీ అలాను (సంజకెంజాయ పార్టీ మనిషి) వారిని పశువుల్లా, పురుగుల్లా, తలవెండ్రుకల్లాగా చూడ్డం ఆశ్చర్యం కలిగించింది. అలానితో స్నేహం చేసిన చిట్టిబాబు ఆ పార్టీకి సంబంధించిన పుస్తకాలు కూడా చదివాక కొత్త ఉత్సాహం వచ్చింది. ఆ పోరాటం ద్వారానే, ప్రజల అలజడి చూస్తే, సంజకెంజాయ పార్టీ మనిషి చెప్పే కబుర్లు వింటుంటే, విప్లవం విజయం పొంది అలాని కాలంలోనే పేదల రాజ్యం స్థాపించబడుతుందనే నమ్మకం కలిగిపోయింది చిట్టిబాబుకి. త్వరలోనే తానొక నాయకుణ్ణి కాబోతున్నాననే నమ్మకం కూడా అతనికి గట్టిగా కుదిరిపోయింది (పు. 325)."

చిట్టిబాబు సంజకెంజాయ పార్టీ మనుషులతో తిరగాడేకొద్దీ ఆ పార్టీ మెంబరు కాలేదు. అలాణ్ణి పార్టీలో చేర్చుకోవడానికి జిల్లా నాయకుడు అభ్యంతరం తెలుపుతాడు. అలాడు చిట్టిబాబును చూసి- " అలాను కాయిక్

వర్గం వాడు కాడు. పోనీ, నిజాయితీ అయినవాడా, అంటే అందుగురించి కూడా నాకు నమ్మకం లేదు (పు. 324)" అని అంటాడు. ఆలోగాల కొద్ది రోజులకే చట్టిబాబు స్నేహితుల్ని పోలీసులు తీసుకుపోయారు. అది తెలిసిన చట్టిబాబు తనకేమవుతుందోనన్న భయంతో ఇంటికెళ్ళేసరికే "పోలీస్ స్పెషల్ బ్రాంచ్" లో పనిచేసే ఎస్సై 'సుబ్బారావు' తన తండ్రితో మాట్లాడుతుంటాడు. చట్టిబాబు వెళ్ళాక అతనితో సుబ్బారావు రహస్యంగా ఏమేమో చెప్పాడు. ఆ రహస్య బోధ అయిన కొద్ది రోజులకే సంజకెంజాయ పార్టీ నాయకులంతా చంపబడ్డారు. దాంతో సంజకెంజాయ పార్టీ రంగు మార్చుకుండా దిసుబమ్ముంది. అందులోంచి ఎంతోమంది చట్టిబాబులు బినామీలు అయ్యారు. వాళ్ళే ఆ పార్టీకి నాయకత్వం వహించారు.

"చట్టిబాబు పోలీసు గిలాటు విని భక్తి మార్గం చేపట్టిన రోజులకే అతనికి జ్ఞానోదయం అయింది. మనం హైక్లాసా? లోక్లాసా? అని ప్రశ్నించుకున్న చట్టిబాబు, హైక్లాసులా ఉండవలసిన వాళ్ళు లోక్లాసులా చేరి బాధపడ్డం అనవసరం అని నిర్ణయించుకున్నాడు (పు. 335)" ఆలోగాల్ చట్టిబాబు ఓ కాంట్రాక్టరు కూతుర్ని పెళ్ళిచేసుకుని, బి.ఏ. పాసయి, 'లా' కూడా పూర్తిచేసి ప్రాక్టీసు

పెట్టాడు. కాని, అది సరిగా సాగకపోవడం వల్ల ముకుందరావు దగ్గర జూనియర్‌గా చేరలేదు. జూనియర్ గానే ఉంటున్నాడు ఆత్మాభిమానాన్ని చంపుకొని.

**సూర్యచంద్రరావు:-** ప్లీడరు సూర్యచంద్రరావుని పిలవడానికి సులభంగా ఉంటుందని అందరూ "చంద్రావ్" అని పిలుస్తారు. ఇతను చుక్క (మద్యం) వేసుకుంటాడు కాబట్టి "చుక్కబాబు" అని అంటారు. బ్రోతెల్ హౌస్ యజమానులంతా బాగా తెలియడం వల్ల ఆ కంపెనీల ఆడవాళ్ళను పోలీసులు పట్టుకెళ్ళి కేసుపెడితే విడిపించడానికి ఇతనే వెళ్తాడు. అందుకే ఇతణ్ణి "ఆవుల ప్లీడరు" అని కూడా అంటారు. మగవాళ్ళ కేసుల్లో కూడా తరచూ వాదించడం వల్ల గిట్టని వాళ్ళంతా "ముండబత్తేల బాబు"ని విమర్శిస్తుంటారు. ఇంతమంది ఇలా విమర్శిస్తున్నా ఏమీ పట్టించుకోడితను. ఇతనికి కావలసిందల్లా డబ్బు. అందుకే "మనిషన్నవాడికి కరెన్సీనోటు తప్ప కావలసిన బంధువులెవరూ లోకంలో లేరంటాడు. డబ్బు సంపాదించాలంటే మనిషికి ఉండవలసిన లక్షణాలు ఏవి? అని ప్రశ్నిస్తే ఉండవలసిన లక్షణాలు ఏవీ అని అడక్కండి! ఉండకూడని లక్షణాలు మాత్రం- సిగ్గూ లజ్జా! (పు.351)" అని సమాధానం చెప్పే సూర్యచంద్రరావు నిజ జీవితంలో కూడా ఈ సిద్ధాంతాన్నే ఆచరిస్తాడు.

**రాజమ్మ**:- "రాజ-మహిషి" నవల పేరులాగున్న మహిషి(రాణి) ఈ రాజమ్మ. ఇందులోని ప్రధాన పాత్ర రాజమ్మనే. 'ఈమె లేకపోతే గేదెలు లేవు. గేదెలు లేకపోతే తిండీలేదు' అంటారు రచయిత. ఈ రాజమ్మ అట్టడుగు వర్గానికి చెందినదే అయినా పాలవ్యాపారం ప్రారంభించాక క్రమంగా శ్రమవర్గలక్షణాలు అణగిపోయి దొరసానీ వర్గలక్షణాలు ఆమెలో అధికమయ్యాయి.

రాజమ్మ మొదట ఎన్ని సమస్యలనెదుర్కొన్నా గంగరాజును పెళ్ళి చేసుకున్నాక గేదెలు కొని పాలవ్యాపారం ప్రారంభిస్తుంది. క్రమంగా అభివృద్ధి చెందిన రాజమ్మ పట్టణంలోనే తనకంటూ ఒక స్థానాన్ని సంపాదించుకుంటుంది. రాజమ్మ తన గేదెలను భవాని శంకర ప్రసాద్ ఇంటి పక్క కట్టివేస్తుంది. ఒకోసారి కావాలనే వదిలేస్తుంది. అలాంటి పద్ధతిలాగా గేదెలు వీధంతా కంగాళి చేస్తున్నాయని రాజమ్మకు నచ్చచెప్పినా వినదు. మునిసిపాలిటీ వారికి ఫిర్యాదు ఇచ్చినా రాజమ్మ మీద చర్య తీసుకోరు. అప్పుడు భవానీశంకరం రాజమ్మ మీద పోలీసులకు రిపోర్టిస్తాడు. అందుకోసమే పగబట్టి పట్టపగలు నడివీధిలో ప్రజలు చూస్తుండగానే తన మనుషులతో కలిసి అతన్ని కొట్టిస్తుంది. అందుకు గాను పోలీసులు రాజమ్మ గంగరాజులపై కేసుపెట్టి

రాజమ్మని దొరకపోతే గంగరాజును తీసికెళ్ళి కోర్టులో హాజరుపరుస్తారు. మెజిస్ట్రేటు 15 రోజుల రిమాండుకు పంపిస్తాడు. తన భర్తను విడిపించుకోవడానికి కౌన్సిలర్ మందుల భీముడి ద్వారా స్పీకరు ముకుందరావు దగ్గరకు వెళ్తుంది. అతని వల్ల పని కాకపోతే స్పీకర్ని మార్చి గంగరాజును బెయిలుపై విడిపిస్తుంది.

క్రిందిస్థాయిలోంచి వచ్చిన రాజమ్మ పాల వ్యాపారంలో అభివృద్ధి చెంది ఈ పెట్టుబడిదారి (ప్రయివేటు ఫైనాన్సు) సమాజంలో తనకంటూ ఒక స్థానాన్ని సంపాదించి అందరిమీద పెత్తనం చెలాయించడానికి ప్రయత్నిస్తుంది. వినకపోతే కిరాయి మనుష్యులతో కొట్టిస్తుంది. అవసరమైతే ఎంత డబ్బు అయినా ఖర్చుపెడుతుంది. పెద్దరికాన్ని పెట్టుకొని తన పనులన్నీ సులభంగా చేసుకుపోతుంది.

**పద్మజ**:- పద్మజ ఛైర్మన్ భీమసేనరావు ఏకైక కూతురు. బి.ఎ చదువుతోంది. ఒకరోజు పద్మజ చదివే కాలేజీకి ఓ కవి వచ్చి "రాధా-కృష్ణుల' ప్రేమ గురించి ఉపన్యాసం ఇచ్చి చివరికి "ప్రేమే ప్రపంచం-ప్రపంచమే ప్రేమ!" అని ముగిస్తాడు. ఆ ఉపన్యాసం విని ప్రభావితురాలైన

పద్మజ ప్రేమకంటే ముఖ్యమైన పదార్థం ప్రపంచంలో వేరేలేదని నిర్ణయించుకుంటుంది. ఆదిసంవత్సరం కాలేజీలో జరిగిన వక్తృత్వపు పోటీలో ప్రేమ గురించి చాలా ఆవేశంగా మాట్లాడిన పద్మజ "మిస్ ప్రేమ" గా ప్రఖ్యాతిపొందింది.

"ప్రేమ" అనబడే పద్మజకు ఒక వ్యక్తి పట్ల ప్రేమకన్న ప్రేమ భావన అంటేనే ఎంతో ఇష్టం. కాని, ఎవరికివ్వాలి తన ప్రేమ అన్నది ఆమె ఎన్నడూ నిర్ణయించుకోలేదు. నిర్ణయించుకోకుండానే ఆమె భవానీ శంకర ప్రసాద్‌ని ప్రేమిస్తున్నాననుకుంటుంది. తన పుట్టిన రోజునాడే తన ప్రేమ గురించి తండ్రికి చెబుదామనుకుంటుంది. కాని తండ్రి ఏదో పనిమీద ఉదయాన్నే వెళ్ళిపోవడం, తన ప్రియుడు భవానీశంకరం రాకపోవడం వల్ల ఎంతో బాధపడుతుంది. అంతేకాకుండా అలాగే మరో కోపంతో రంగారావుతో కలిసి సినిమాకెళ్తుంది. సినిమా చూసి ఆమె ఇంటికి వచ్చేసరికే తండ్రికి యాక్సిడెంటు కావడం, హాస్పటల్లో చేర్పించడం జరుగుతుంది. ఆ సందర్భంలో తన తండ్రికి సానుభూతి తెలియజేయడానికి కొంతమంది ప్రత్యక్షంగా నూ, మరికొందరు ఫోన్ ద్వారా, ఇంకొందరు టెలిగ్రాంల రూపంలో తెలియజేస్తారు. మనుషులతోబాటు పేపర్లో కూడా వస్తుందా వార్త. వాటిలాగే తన తండ్రి స్నేహితులు ఎంతోమంది తెలుసుకున్న 'మిస్ ప్రేమ'

ఆనందంగా కాలేజీకి వెళ్ళి అక్కడ ప్రిన్సిపాల్ మరియు స్నేహితుల ద్వారా సాను-
భూతినందుకొంటుంది.

మిస్.ప్రేమకి సానుభూతి పొందడంలా కల్గిన (ఆనందం)
సరదా సానుభూతి చూపించడంలా కలగదు. అందుకే యాక్సిడెంటు అయిన
రోజునే భువనేశ్వరం రాజమ్మ (మనుషులు) చాలాలా దెబ్బలు తాకి ఆసుపత్రి)
పాలవుతాడు. తన ప్రియుడు ఆస్పత్రిలో ఉన్నాడని తెలిసినా, నల్లనర్సు మంగ
"మెరిసే ఎర్రటిపిల్ల అక్కడ కూర్చుంది. ఎగరేసుకు పోగల్గ జాగ్రత్త. చూపుల తళ్ళు,
పిల్ల చక్కగానే ఉంది (పు.216)" అని పద్మజకు వార్నింగ్ ఇచ్చినట్లు మాట్లాడినా -
'పెద్ద దెబ్బలేమయినా తగిలాయా?' అని అడుగుతుండే తప్ప వెళ్ళి తన ప్రియుణ్ణి
చూడడానికి సందేహిస్తుంది. అందరూ తనను చూసి ఏమనుకుంటారోనని అనుమా-
నిస్తుంది. అటువంటి లోకాన్ని మనుష్యులని పలకరించడానికి వెళ్ళడం తమ మర్యాద
భంగం కలుగుతుందని అనుకుంటుంది హైక్లాస్ పద్మ. అప్పుడు నల్లనర్సు మంగ-

"ఏం వెళ్ళడానికి బయల్దేరి మళ్ళీ డీటింగ్‌లా పడిపోయావేం?
నిజంగా (ఆనాడు)న్నే లవ్ చేస్తున్నావా? లేకపోతే నీలువుగా మా నర్సుల మీద
డాక్టర్లు చూపించే లవ్వులాంటిదేనా? (పు.219)" అని అన్నప్పుడే, ఇక వెళ్ళక

పోతే బావుండదేమోనని చెప్పిందే లేదు అలానికి ఎలావుందోనన్న ఆదుర్దా కానీ, ఆరాటం కానీ ఆమెలో ఏమాత్రం కనిపించవు.

ఉన్నత కుటుంబాల్లో పుట్టిన అమ్మాయిలంతా ఏం చదివినా పాటూ తెగ "ప్రేమ" గురించి ఊహించుకుంటూ ఎవరో ఒకర్ని ప్రేమించాలి కాబట్టి అలాను అగ్రవర్ణమా, కిందివర్ణమా అని ఆలోచించకుండా, కాస్త అందంగా కనిపిస్తే చాలు ప్రేమించేస్తారు. ప్రస్తుత సమాజంలో ఇలాంటి ప్రేమ ఉదం-తాలు చాలా తరచుగా జరుగుతుంటాయి. అదే విధంగా రావిశాస్త్రి గారు కూడా "పద్మజ, భవానీశంకరం" ల ప్రేమను సినిమాటిక్‌గా చిత్రించారు.

**గిరిజ**:- మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన గిరిజ బి.ఏ. చదువుతోంది. ఆమె తల్లి పేరు వర్ధనమ్మ. ఈ వ్యవస్థలో డబ్బు విలువను బాగా గ్రహించిన చేసుకున్న వ్యక్తి వర్ధనమ్మ. ఒక రోజు రాత్రి తన తల్లికి బాగా పరిచయమున్న గోపాలమ్మ కొడుకు భవానీశంకరం వచ్చి చూపోతున్నా ఒక రోజూ బలాత్కరించ-బోనికే పాలికడాపోయాడు అప్పుడా అడిగితే ఇంట్లో ఉన్నాయని చెప్పే తల్లిని నిద్రనుండి లేపుతుంది. కానీ, వర్ధనమ్మ మాత్రం ఒక్కసారైనా లేదంటుంది. అప్పుడు గిరిజ ఏం చేయాలో అర్థంకాక అలాగే ఉండి తల్లి అబద్ధమాడినందుకు

సిగ్గుతో తలవంచుకుంటుంది. ఆ రోజు అర్ధరాత్రి వరకూ తీవ్రంగా ఆలోచించిన గిరిజ తల్లికి చెప్పకుండా చీటీ రాసి పెట్టెలోనున్న పాతిక రూపాయలు తీసుకొని భవానీశంకరం వద్దకు వెళ్ళేసరికి అతడు మరణిస్తాడు.

ఈ విధంగా మొదటి సారే పరిచయమైన ప్రసాద్ యందు అంతర్గతంగానున్న ఉత్తమగుణాలకు ఆకర్షితురాలై ప్రేమను పెంచుకుంటుంది గిరిజ. రాజమ్మ చేతిలో దెబ్బలు తిని ఆసుపత్రిలో పడిన ప్రసాద్‌ను వచ్చి చూడ-డానికే సందేహించిన ప్రసాద్ పెద్దల కంటే కాలేజీ మానేసి అతని దగ్గరే సేవ చేసిన గిరిజ ఎంతో ఉన్నతవ్యక్తిగా కనపడుతుంది. ఒక సాధారణ సంఘ-టనే ఓ ఇద్దరు వ్యక్తుల అనుబంధాలను ఏవిధంగా మార్చివేయగలదో చక్కగా చిత్రిం-చారు రచయిత్రి. అందుకు గిరిజ పాత్రే చక్కని నిదర్శనం.

**నల్లరాధ**:- "ఆవిడ చాలా నల్లగా ఉండడం చేత (ఆవిణ్ణి) కర్రిరాధ లేక నల్లరాధ లేక కాకి రాధ అని అందరూ అంటుండేవారు. కాళ్ళు కొంచెం పొడు-గవడం చేత ఆవిణ్ణి కొక్కిరాధ అని కూడా చాలా మంది అనేవారు (పు. 107)" అని రచయిత ఈమె గురించి పరిచయం చేస్తారు.

నల్లరాధ మంత్రసాని పని చేసేది. ఈమెకి 14వ ఏటనే

పెళ్ళయింది. 20వ ఏట భర్త చనిపోయాడు. అప్పటికే ఆమెకి 5 నెలల వయస్సున్న కూతురుంది. పేరు మంగ. ఆ కూతురికే రాధను అమ్మా అని పిలవకుండా అక్కా అని పిలవడం అలవాటయింది. రాధ కూడా కూతుర్ని 'చెల్లెమ్మా' అని పిలిచేది.

భర్త పోయిన నల్లరాధ మందుల భీముడితో అక్రమ సంబంధం ఏర్పరచుకుంది. అతన్ని భర్త కన్నా చాలా గొప్పగా చూసుకునేది. తన సంపాదనంతా అతనికే ఖర్చు చేసింది. తన సర్వస్వాన్ని అతనికే సమర్పించి అతన్నే పూర్తిగా నమ్ముకొని బ్రతుకుతుంది. కానీ మందుల భీముడు మాత్రం మున్సిపాలిటీ ఎన్నికల్లో కౌన్సిలర్‌గా ఎన్నికయిన తర్వాత రాధ ఇంటికి రావడం తగ్గిస్తాడు. అంతేగాక ముందే మందుల భీమునికి ఇతర ఆడవాళ్ళతో సంబంధాలున్నాయని తెలుసుకున్న నల్లరాధ కౌన్సిలర్ అయినా తనకి దక్కకుండా పోతాడేమోనన్న భయంతో "రాధకే కృష్ణుడు అన్నట్లే నీవు కూడా నాకే కావద్దా?" అని కూతురు మంగను ఎరగా చూపుతుంది. అంతకుముందు నుండే రాధను ఏ విధంగా వదిలించుకోవాలా అని ఆలోచిస్తున్న మందుల భీముడు ఇదే మంచి అవకాశమని గ్రహించి "హమ్మ నీ ముండా! ఎంత పెద్ద ప్లానే వేసేవే! నీ అదృష్టం బాగుంది ఇన్నాళ్ళు నన్ను భరించింది చాలు ఇప్పుడు నా డబ్బు

కోసరం కూడా ప్లాన్ వేస్తున్నావా ?....(పు. 114)" అని డెబ్బలంటి నల్లరాధలో గల సంఘర్షణని చాలా సులభంగా తీర్చుకుంటాడు. కాని, అలాంటి "మంగళాలు" కూడా చెరిచాడని తెలుసుకున్న నల్లరాధ గుండె పగిలిపోయి, మాటపడి-పోయి కొద్ది రోజుల తర్వాత చనిపోతుంది.

**నల్లనర్సు మంగ**:- మంటెన సాని నల్లరాధ కూతురే ఈ మంగ. చిన్నప్పుడే తండ్రిని దూరం చేసుకున్న మంగ, లచ్చిని 'అక్కా!' అని పిలుస్తూ లచ్చితో సంబం-ధమున్న మందుల భీమయ్యని కూడా 'బావా!' అని పిలిచేది. మెట్రిక్యులేషన్ పాసయిన మంగ కూడా మందుల భీముని చెలిలో తన శీలాన్ని కోల్పోతుంది. తన లచ్చి చనిపోయాక హాస్పిటల్ లో చేరి 'నర్సు' జీవితాన్ని ప్రారంభిస్తుంది.

**బంగారప్పు**:- గౌడల రాజమ్మలాగే కింది వర్గంలో జన్మించిన బంగారప్పు 18.వ ఏటనే భర్తను పోగొట్టుకొంది. అప్పటికే ఆమెకి 2 సం॥ల వయసున్న కొడుకున్నాడు. భర్త పోయిన తర్వాత కల్లుకొట్టు పెట్టి కొత్త జీవితాన్ని ప్రారంభించింది. ఇప్పటికీ కల్లుకొట్టే నడుపుతోంది. మంచితనానికి మారుపేరయిన బంగారప్పు రాజమ్మని ధాటికి తట్టుకోగల సమ ఉజ్జీగా కనబడుతోంది.

శాంతమ్మ:- మధ్యతరగతి వర్గానికి చెందిన శాంతమ్మ, ఆమె భర్త ఎంతో అన్యోన్యంగా ఉండేవారు. అత్తా మామలను కులదైవాలుగా చూస్తున్న శాంతమ్మ భర్తకు క్షయ వ్యాధి వస్తే అతనికి మనస్ఫూర్తిగా సేవ చేయడానికి పూనుకుంటుంది. కాని ఆమె భర్త తన వల్ల ఎవరికీ ఆ జబ్బు సోకకూడదని ఇల్లు విడిచి వెళ్ళిపోయి చనిపోతాడు. అప్పటికే శాంతమ్మ వయసు 14 సం॥లు. ఆమె కొడుకే భవానీ శంకర ప్రసాద్. చిన్న వయసులోనే భర్తను పోగొట్టుకున్నా ఎన్నో సమస్యలనెదుర్కొని కొడుకుని పెంచి పెద్ద చేసి యోగ్యునిగా తీర్చిదిద్దుతుంది. మంచితనానికి మారుపేరుగా చిత్రించబడింది శాంతమ్మ.

అమ్మలు:- అమ్మలు భవానీ శంకర ప్రసాద్ ఇంట్లో పనిమనిషి. వయసులో చిన్నదైనా గుండె ధైర్యం ఉన్న మనిషిగా చిత్రించబడింది. అంతేకాకుండా బంగా-రప్ప కల్లుకొట్టు దగ్గర రాజమ్మ గంగరాజులు తన మనుష్యులతో కేకేసి వచ్చి భవానీ శంకరంతో ఘర్షణ పడుతుంటే, అమ్మలు కలుగ జేసుకుని రాజమ్మతో గోడని ఆ బాబు కొట్టలేదని, తానే రాయిసిరి అవతలికి పంపించాననీ ఎంతో ధైర్యంగా చెపుతుంది. అయినా రాజమ్మ వినకుండా తనని ఏదో తప్పుమాటంటే ఊరుకోకుండా ఆమెతో ఘర్షణకి దిగుతుంది. దెబ్బలు తిన్న భవానీ శంకర ప్రసాద్‌ను

బంగారప్ప సతీయంలో ఆసుపత్రిలాగా చెప్పుటుంది. వయసులో చిన్నదయినా ఎదుటి వారిలో చాకచక్యంగా, ఎంతో ధైర్యంగా అవసరమైతే పోట్లాడడానికి కూడా వెనకాడని పాత్రగా తీర్చిదిద్దారు.

**శ్యామల:-** శ్యామల జమిందారు పురుషోత్తమ రావు గారి చిన్న కూతురు. ఈమె అక్క విశాలమోహిని. తన కళ్ళముందే అక్క జీవితం నాశనం కావడం చూసిన శ్యామల పెద్దలు నిర్ణయించిన పెళ్ళికంటే ప్రేమవివాహమే గొప్పదని భావించి తన తండ్రి దగ్గర పనిచేసిన, తనతండ్రి చదివించిన బంట్రోతు కొడుకుని ప్రేమిస్తుంది. అతన్నే తప్ప మరొకర్ని పెళ్ళిచేసుకోనని తండ్రికి తెలియజేస్తుంది.

దయా, దాక్షిణ్యాలు కలిగిన జమిందారు పురుషోత్తమరావు తన కూతుర్ని ప్రేమించిన వాన్ని క్షమించలేకపోయాడు. తన పరువు, ప్రతిష్ఠలను కాపాడుకోవాలంటే అతను బ్రతకకూడదని భావించి ఎవరికీ తెలియకుండా శ్యామల ప్రియుణ్ణి చంపేస్తాడు. తరువాత తండ్రి బలవంతాన శ్యామల భీమసేనరావును పెళ్ళిచేసుకుంటుంది. కాని, తండ్రి దగ్గర చేసిన ప్రతిజ్ఞ ప్రకారమే పెళ్ళయిన సం|| లాగే (ప్రద్యుమ్ను) కూతుర్ని తన ఆశ్రితులని చేసుకుంటుంది. ఆర్థిక సంబంధాలు మారినప్పటికీ స్త్రీ,పురుష సంబంధాల విషయంలో

మనయింకా ఫ్యూడల్ దశను దాటలేదని శాసకుల జీవిత చిత్రణ ద్వారా తెలియజేశారు రావిశాస్త్రి.

**విశ్వమోహిని**:- జమిందారు పురుషోత్తమ రావు పెద్దకూతురే విశ్వమోహిని. జమిందారి వంశంలో పుట్టిన విశ్వమోహిని అటు వర్గ స్వభావాన్ని నరనరాల్లో జీర్ణించుకుంది. అందరికంటే తానే గొప్ప అన్న స్వభావం ఆమెది.

విశ్వమోహిని భర్త యోగ్యుడు. ఎంతో మంచివాడు. దానగుణం కలవాడు. చేతికి ఎముక లేనివాడనిపించుకున్నాడు. కాని, అలాంటి ఎన్ని సుగుణాలున్నా చిల్లరరకపు స్త్రీలంటే వ్యామోహం ఎక్కువవడంచేత పెళ్ళయిన మరునాటి రోజు నుంచే తనభర్త పట్ల [illegible] ఏర్పడింది. భర్తను చక్కదిద్దుకునే శక్తి తన చేతిలోనున్నా ఆమెకి అభిమానం, అహంకారం అడ్డు వచ్చాయి. ఇద్దరి మధ్యా స్పర్థ ఎక్కువయింది. ఆమె ప్రవర్తనను అతడు తోటలో కొట్టి, వివిధరకాలుగా హింసించి, ఎన్నో విధాలుగా అవమానించాడు. అయినా విశ్వమోహినిలో మార్పు రాలేదు. సరిదా అతణ్ణి బలహీనమైన జంతువులా చూడ-నారంభించింది. అప్పుడతను ఒకరోజు రాత్రి బాగా తాగి వచ్చి పెద్ద తోటలో గావుకేకలు వేస్తూ చనిపోయాడు. భర్త చనిపోయిన 13వ రోజున తండ్రి ఇంటికి

వస్తుందనిపిస్తే మోహిని. ఇంట్లో తన చెల్లెలు శ్యామల పరిస్థితిని చూసికూడా ఏమీ పట్టించుకోదు. తండ్రి దత్తత చేసుకున్నప్పుడు కూడా ఏమీ మాట్లాడదు. తండ్రి మరణం చూసినప్పుడూ అలాగే పట్టించుకోదు. కాని, శ్యామల కూతురు పద్మజ పుట్టాకనే ఆమెలో మార్పు వస్తుంది. ఆమె ద్వారా భీమసేనరావు (చెల్లెలు భర్త) ఇంటికి వచ్చి అన్నీ ఎన్నో విధాలుగా ప్రోత్సహిస్తూ తిలక్ అభివృద్ధికే తోడ్పడుతుంది.

**హెడియా:-** హెడియా అసలు పేరు హెచ్. దమయంతి. అందరూ ముద్దుగా 'హెడియా' అని పిలుస్తారు. ఈమె తండ్రి కౌన్సిలర్ మందుల భీముడు. ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తుంది. షోకుగా తయారవు క్లబ్బులకు, పిక్నిక్‌లకూ వెళ్ళడం చాలా సరదా.

హెడియాకి ముద్దుగా మాట్లాడ్డం అంటే ఇష్టం. తెల్ల చీరలంటే ఇష్టం. తెల్లని మగవాళ్ళంటే ఇష్టం. నల్లద్దాలంటే ఇష్టం. సెక్సీకి సెక్స్ అంటే ఇష్టం. టూటూ చారియోలంటే ఇష్టం. జీవితంలో ఆమెకి పువ్వులూ, నోట్లూ, పాంట్లూ, కార్లూ, స్వెటర్లూ, మేడలూ, ప్రోగ్రాములూ, సినిమాలూ, పోసీకోములూ వగైరా వగైరాలంటే ఎంతో ఇష్టం. అవి కానివన్నీ ఆమెకి అయిష్టం (పు. 67)" అని హెడియాకి ఏవి ఇష్టమో ఏవి అయిష్టమో కొంటెగా చెబుతూ

ఆమెయొక్క స్వభావాన్ని చక్కగా చిత్రించారు రచయిత్రి.

అంతేకాకుండా చైర్మన్ భీమసేన రావు కూతురు 'మిస్. ప్రేమను' తన తమ్ముడు రంగారావు ప్రేమించడానికి ఆమెతో స్నేహం చేస్తుంది. పేకాటకి కూడా తీసికెళ్ళి తన తమ్ముడి గురించి గొప్పగా చెప్తుంటుంది. కానీ, అప్పుడే పద్మజను పాముల బారినుండి భవానీ శంకర ప్రసాద్ రక్షించడం, వారి మధ్య ప్రేమ అంకురించడం జరుగుతుంది. మధ్యతరగతి వర్గంలో జన్మించిన హెడియా లేన లేండి), తమ్ముళ్ళు మారడంగానే తను కూడా ఉన్నత వర్గానికి ఎగబాకాలనే తాపత్రయ పడుతుంది. అవకాశం కోసం ఎదురు చూస్తుంది.

**వర్ధనమ్మ:-** డిప్యూటీ తహశీల్దారు సుబ్బారావు గారి భార్య అయిన వర్ధనమ్మ భర్త చనిపోయినా పిల్లల చదువు కోసం పట్నానికి వచ్చి అద్దె ఇంట్లో ఉంటుంది. జీవితానుభవం ఉన్న వర్ధనమ్మ కొత్త సాంఘిక వ్యవస్థలోని కుళ్ళు విలువను బాగా ఆకళింపు చేసుకొని జాగ్రత్తగా వ్యవహరిస్తుంది.

అయితే వర్ధనమ్మ మొదట్లో ఇంటి ప్రక్కల వాళ్ళకీ, తెలిసిన వాళ్ళకీ చేబదులు అడగ్గానే ఇస్తూండేది. కానీ, అలా అందరూ వచ్చి అడుగు-తూంటే ఎవరికివ్వాలో, ఎవరికివ్వకూడదో ఒక వేళ ఇచ్చినా వాటిని మళ్ళీ

ఏవిధంగా వసూలు చేసుకోవాలో అర్థం కాక, వాళ్ళకి ఎవరికీ అప్పివ్వ-
కూడదు' అని నిర్ణయించుకుంటుంది. అందుకే ఆమె స్నేహితురాలు
శాంతమ్మ కొడుకు వచ్చి ఒకరోజు ప్రాణాలు కాపాడ్డం కోసం పాతిక రూపాయలు
అడిగితే ఇంట్లో ఉన్నా లేవంటుంది. అప్పుడు కూతురు గిరిజ "సాయం
కాలం నీ దగ్గర డబ్బు చూసాను కదా? పెట్లో ఉంది. మర్చిపోయావా కాబోలు (పు.242)"
అనటల్లేలా) అంటే అప్పుడే ఇంటి యజమాని వచ్చి అద్దె పట్టుకెళ్ళాడని
అబద్ధమాడుతుంది. శాంతమ్మ కొడుకు వెళ్ళిపోయాక కూతుర్ని మంద-
లిస్తుంది.

ఏది ఏమైనా నేటి సమాజంలో బతకనేర్చిన, డబ్బు
విలువ తెలిసిన వ్యక్తిగా ఎంతో జాగ్రత్తపడుతుంది. అందుకు ఎన్ని అబద్ధాలైనా
పలుకుతుంది వర్ధనమ్మ.

## గోవులొస్తున్నాయి జాగ్రత్త!

**కిరీటిరావు:-** జమీందారీ కుటుంబంలో జన్మించిన కిరీటిరావు చిన్నతనం నుండీ ఫ్యూడల్ భావాలను కలిగియున్నాడు. కనీసం విద్యావంతుడై బెంగాల్లో సబ్ డివిజనల్ మేజిస్ట్రేటుగా నియమించబడ్డాక కూడా అతని స్వభావంలో ఏ మాత్రం మార్పు రాలేదు. సరికదా, అతనికి అధికార దర్పం ఎక్కువైంది. నిష్పక్షపాతంగా తీర్పు చెప్పి నిర్దోషుల్ని రక్షించాల్సిన పదవిలో ఉన్నప్పటికీ కిరీటిరావు పాలక (ఉన్నత వర్గాలకు) వర్గానికే వత్తాసు పలుకుతాడు. అంతేకాకుండా అధికారులు, అంటే పాలక వర్గం సామాన్య ప్రజానీకాన్ని ఏ విధంగా అదుపులో పెట్టాలో, వారిపట్ల ఎలా ప్రవర్తించాలో చెప్తాడు. సామాన్య ప్రజానీకానికి బెదరకుండా- "ఎవరు మంచి ఎవరు చెడ్డ అని ఆలోచిస్తూ తర్కించకుండా ఎవరికి ఏది మంచి, ఎవరికి ఏది చెడ్డ అని తర్కించి, దాన్ని నిర్ణయించినట్లయితే బావుంటుందని, అలగా జనం మంచి వారో అయినా వారి మంచి మనకు మంచిదన్నా కాదో తెల్సుకొని వ్యవహరించాలని (గో.జా. పు.207)" అంటాడు. అందుకు

ఉదా॥ తన రాజయోగి పెదనాయన గురించి చెప్పటం పాలకవర్గం ఆయనను వత్తాసు పలకలేకపోవడం వల్లనే నాశనమయ్యాడనీ, కాబట్టి పెద్దలంతా ఏమైనా అప్రమత్తతతో వ్యవహరిస్తేనే తమ అస్తిత్వాన్ని కాపాడుకోగలుగుతారని, లేకపోతే తన రాజయోగి పెదనాయనగారిలాగే నాశనమై అలగా జనమే (సామాన్య జనమే) అధికారంలోకి వస్తుందనీ అప్పుడు ఇలా బంధువా ప్రయోజనముండదనీ చెప్తాడు.

**రాజయోగి:** రాజయోగి పెద్ద జమిందారు. ఆయన తన జమీలోని "సువర్ణసుందరపురం" అను గ్రామంలో ఒక ఆశ్రమాన్ని ఏర్పాటు చేశారు. దాని గురించి రాజయోగి గురించి రాష్ట్రమంతటా తెలుసు. ఆయనకు మూడు సార్లు వివాహమైంది. కాని, వారు పిల్లలు పుట్టకుండా చనిపోయారు. ఆ తరవాత కొన్ని సం॥ల వరకూ వివాహం చేసుకోలేదు.

ఒక రోజు రాజయోగి తన స్నేహితులతో కలిసి వేటకు వెళ్ళి తిరిగి వస్తూంటే రాత్రి అవుతుంది. ఆ రాత్రి తన జమీలోని కరణం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటారు. ఆ కరణంగారింటికి ఒక సామాన్య రైతుకూలి బిడ్డ లచ్చియమ్మ పాలు తెస్తుంది. అప్పుడామెను చూసిన రాజయోగి

మోహించి ఆమె తల్లిదండ్రులకు కబురుపెడితే వాళ్ళు రాజయోగి కోరికను తిరస్కరిస్తారు. ఎంత చెప్పినా వినకపోవడం వలన లచ్చుమమ్మను కిడ్నాప్ చేస్తాడు. అప్పుడు కూడా లచ్చుమమ్మ రాజయోగి కోరికను తిరస్కరిస్తుంది. చివరికి ఒకరోజు లచ్చుమమ్మచేత మద్యం తాగించి తన కోరికను తీర్చుకుంటాడు రాజయోగి. తల్లిలాంగా కాదనుకున్నాడు. తన కొడుకే రాజయోగి (రాజన్నకే) ఆస్తికి వారసుణ్ణి చేయాలని వత్తిడి చేస్తుంది. తనతరువాత సలస్త్రీకి పుట్టిన వాణ్ణి తనవారసుడిగా ప్రకటించడం ఇష్టంలేక మిత్రుడు కేశవరావుతో సంప్రదించి లచ్చుమమ్మను కొడుకుని మాయం చేస్తాడు రాజయోగి.

అప్పటివరకూ మామూలుగానే ఉన్న లచ్చుమమ్మ తన కొడుకు కనిపించకుండా పోయేసరికి రాజయోగిని అనుమానించి అంతం చేస్తాన శపథం చేస్తుంది. రాజయోగి ఆశ్రమంలో పనిచేసే సామాన్య జనమంతా లచ్చుమమ్మ పరిస్థితికి ప్రభావితులై అతణ్ణి అంతం చేయడంలో తమ పాత్రను నిర్వహిస్తారు. ఇలా అర్థబలం, అంగబలం, రాజకీయబలాలను ఉపయోగించి సామాన్యజనాన్ని

ముప్పుతిప్పలు పెట్టిన రాజయోగి చివరికి వారి చేతిలోనే సర్వ నాశనమైనాడు. ఈ విధంగా జరగడమనేది చారిత్రక వాస్తవసత్యం.

**శివకేశవరావు**:- రాజయోగి లక్ష్మయ్యను కిడ్నాప్ చేసి తన ఇంటిలోనే బంధించారని కొంతమంది యువకులు లక్ష్మయ్యకు జరిగిన అన్యాయానికి నిరసనగా గాంధీ సత్యాగ్రహ సంస్కృతి ప్రభావంతో పోలీసులకు ఫిర్యాదు చేసి ఉద్యమాన్ని ప్రారంభిస్తారు. అప్పుడు బ్రిటిషు వారికి వ్యతిరేకంగా జాతీయోద్యమం కొనసాగిస్తున్న కాంగ్రెసు పార్టీ నాయకుడైన శివకేశవరావును సంప్రదిస్తాడు రాజయోగి.

రాజయోగి కథ విన్న శివకేశవరావు "బాదం హల్వాని బంగినపల్లి మామిడి పండునీ వాటి ఇష్టాయిష్టాలడుసుకొండా మనం తినేసినట్టే, ఆడదాన్ని కూడా (అలానే) అనుభవించాలి. దేనికి ఎంత ఇష్టం లేకపోయినా నోటికందేసరికి అదెలా కరుగుతుందో, ఆడది కూడా అలానే కరుగుతుంది (పు.310)" అని ఆయన అన్న మాటల్ని బట్టి రాజయోగి చేసిన పని మంచిదే కాని ఆపద్ధతే బాగాలేదని మందలించి- "ఈ తెల్లవెధవలంటే నాకు మాత్రం కోపం లేదా! వాళ్ళ

పోతే రాజ్యం మన చేతుల్లోకే వస్తుందని నాకు మాత్రం తెలియదా? అంచేత్, నా సహాయం మీకు తప్పకుండా ఉంటుంది. కాని అది రహస్యంగా ఉంటుంది (పు. 312)" అని రాజయోగికి సాయం ఇస్తాడు.

కాంగ్రెసులో ఉండి రాజయోగి ప్రయోజనాలకు అనుకూలంగా నాటకం నడిపించిన శివకేశవరావు పాత్ర చిత్రణ ద్వారా భారత్ దేశంలో ఉన్న ధనవర్గం వారు బ్రిటిష్ వారి మీదున్న కోపంతోనే ఖద్దరు పార్టీలో చేరారు. కాని సామాన్య ప్రజలకు సేవ చేయాలన్న దృక్పథంతో కాదని తెలుస్తోంది. ఇటువంటి నాయకులు ధనిక వర్గ ప్రయోజనాలకే ఉపయోగ పడతారని, సామాన్య ప్రజల బాగోగుల గురించి ఆలోచించరనే విషయాన్ని లక్ష్మయ్యనాయుడు పాత్ర చిత్రణ ద్వారా నిరూపించారు రావిశాస్త్రి.

**సత్యమూర్తి:** ఇతను రాజయోగి దగ్గర పనిచేసే ఒక సామాన్య రైలుకూలి కొడుకు. రాజయోగి ప్రోత్సాహంతోనే చదువుకొని అతని దగ్గరే కొలువు చేస్తున్నాడు. రాజయోగి ఖద్దరు పార్టీలో చేరగానే ఈ సత్యమూర్తి కూడా ఖద్దరు పార్టీలో చేరి చుట్టుపక్కల ఉన్న గ్రామాలలో

చిన్న చిన్న ఉద్యమాలను లేవదీసేవాడు. అయితే రాజయోగి లచ్చయ్యామ్మను బలవంతంగా ఎత్తుకు వచ్చి బందీగా ఉంచినప్పుడు నుండి తన అయిష్టాలను తెలియ చేస్తూనే, లచ్చయ్యామ్మను అండగా వుండి గ్రామ యువకుల రాజయోగి ఆశ్రమంలోనున్న సామాన్య ప్రజల సానుభూతి, అభిమానం ఏర్పడేలా చేస్తాడు. గ్రామ విషయంలో రాజయోగిని కూడా ఎదిరించి దాసు చేయటాని లచ్చయ్యామ్మను బంధ విముక్తురాల్ని చేయడంలో కృతకృత్యుడవుతాడు. ఏది ఏమైనా తన జమిందారు రాజయోగి సహాయంతో చదువుతున్న సత్యమూర్తి ఆయన దగ్గర సేవచేస్తూ ఆయన చేసే అన్యాయాల్ని సహించకుండా, సమర్థించకుండా అలన్ని ఎదిరిస్తాడు. సార్థక నామధేయుడిగా పేరు తెచ్చుకుంటాడు.

**ప్రభుదాసు**:- ఈ ప్రభుదాసు ప్రభువులకు దాసుడు. లచ్చయ్యామ్మ పెదతల్లి కొడుకు. అయితే, ఈ రెండు కుటుంబాలు ఏదో చిన్న తగాదాలతో దూరమయ్యాయి. లచ్చయ్యామ్మను రాజయోగి బలవంతంగా ఎత్తుకు వచ్చినప్పుడు, ఆలరాల్ కూడా రాజయోగికే నమ్మిన బంటుగా

ఉంటాడు. మధ్యమధ్యలో లచ్చయ్యమ్మను క్రమశిక్షణలో పెట్ట-డానికి ఇలాగే ప్రయత్నిస్తాడు. తన చెల్లెలి జీవితాన్ని రాజయోగి నాశనం చేశాడని ఆలోచించకుండా స్వార్థంలేని సేవ చేస్తూ అతనికే అంకితమై పోయాడు. చివరి వరకూ రాజయోగి క్షేమం కోసమే ప్రయ-త్నించాడు. రాజయోగి నమ్మిన బంటుగా ప్రసిద్ధి చెందాడు.

**లచ్చయ్యమ్మ:-** బడుగు వర్గంలో జన్మించిన లచ్చయ్యమ్మ ఒక పాలేరు కూతురు. ఒకరోజు వేటకు వెళ్ళి తిరిగి వస్తూ రాత్రి అవడం చేత రాజయోగి అతని అనుచరులు తన జమీలోని ఒక గ్రామ కరణం ఇంట్లో బస చేస్తారు. అప్పుడే కరణం ఇంటి పాలు తెచ్చిన లచ్చయ్య-మ్మను చూసి మోహించిన రాజయోగి తన కోరికను ఆమె తల్లిదండ్రు-లకు తెలియజేస్తాడు. కాని, లచ్చయ్యమ్మ తల్లిదండ్రులు తమ కూతురిని ఉంపుడుకత్తెగా ఉంచడం ఇష్టంలేక సంప్రదాయం ప్రకారం పెళ్ళి చేసు-కుంటే చేసుకో లేకుంటే లేదని రాజయోగి కోరికను తిరస్కరిస్తారు. పెళ్ళి చేసుకోవడం ఇష్టం లేని రాజయోగి లచ్చయ్యమ్మను బలవంతంగా తెప్పిస్తాడు. లచ్చయ్యమ్మ తల్లిదండ్రులు తమ కూతురుని రాజయోగి బలవంతంగా

వెళ్ళకు పోయాడని అధికారులకి ఎన్ని విన్నపాలు చేసినా లాభం లేక పోయింది.

కిడ్నాప్ చేసిన కొద్దిరోజుల తర్వాత లచ్చాయమ్మ కూడా రాజయోగికి లొంగకుండా అతని కోరికను తిరస్కరిస్తుంది. అప్పుడు ఆమె చేత మద్యం తాగించి తనకోరికను తీర్చుకుంటాడు రాజయోగి. తర్వాతకాలంలో లచ్చాయమ్మ గర్భవతియై కొడుకును కంటుంది. తాను రాజయోగి చెరలో బతుకుతూపోయినా తన కొడుకయినా బాగుపడాలని ఆలోచించిన లచ్చాయమ్మ తన కొడుకునే రాజయోగి వంశానికి వారసుడిగా ప్రకటించాలని తెలియజేస్తుంది. తక్కువ జాతికి చెందిన లచ్చాయమ్మ కొడుకును తనవంశానికి, ఆస్తికి వారసునిగా ప్రకటించడం ఇష్టం లేక లచ్చాయమ్మ కొడుకును మాయం చేస్తాడు. అంతకాలం మరణ భయం చూపి తన మేడగదిలో బంధిస్తాడు లచ్చాయమ్మని. అప్పటికే రాజయోగి గ్రామమంతా పని చేసే సామాన్యజనం అభిమానాన్ని చూరగొంటుంది. అయితే దత్తత చేసుకోవడానికి తన తమ్ముడి కొడుకు కిరీటిని పిలిపించాడని తెలుసుకున్న లచ్చాయమ్మ కోపంతో బంధిఖానా నుండి బయటపడి సత్యమూర్తి,

గోఢాసుల సహాయంతో బయటపడి రాజయోగిని అంతం చేసి
తన వర్గం వాళ్ళైన శ్రామిక వర్గంతో కలిసి కొండల్లోకి పోతుంది

## రత్నాలు - రాంబాబు

**రాంబాబు:-** ఈ నవలలోని కథానాయకుడైన రాంబాబు మధ్యతర-
గతి వర్గానికి చెందినవాడు. తండ్రి ఎవరో ఎక్కడున్నాడో తెలియదు. తల్లి
పెంపకంలోనే పెరిగి పెద్దవాడయ్యాడు. ఏడెనిమిదేళ్ళ వయసులో స్కూల్లో
చదువుతుండగా తన తరగతిలోని ఓ కుర్రాడు (పేరు మాధవరావు) -
"ఒరే రాంబాబూ! మీ అమ్మకి నీవు పుట్టేవు కాని, నీకు నాన్నెవరో తెలుసా?"
అని అన్నప్పుడు ఎంతగానో ఏడ్చాడు. పెద్దవాళ్ళు తమ ఇళ్ళలో అను-
కునే మాటల్ని పిల్లలు విని స్కూల్లో కాని, నలుగురు పిల్లలు కలిసి ఆడు-
కున్నప్పుడు పై విధమైన సంభాషణలు జరగడం సహజం. నలుగురూ అలా
అనుకుని నవ్వుకునే సరికి తలెత్తుకునే పరిస్థితి వుండదు. ఒంటరి వాడై
పోవాల్సి వస్తుంది. అలాంటి పరిస్థితినే ఎదుర్కొన్న రాంబాబు పదేళ్ళ
వయసులోనే తండ్రి మీద పగ పెంచుకొని ఇంటికెళ్ళి పెట్టెలోని తండ్రి
ఫోటోని చింపి పారేసి సెలూన్లో పాపలా ఇచ్చి గుండు చేయించుకొని వచ్చి,
"పాపలాంటి నాన్నని పంపించేసేనమ్మా!" అని తల్లితో చెప్పి కసిని తీర్చుకుం-
టాడు రాంబాబు.

చిన్నతనం నుండే 'బాల మేధావి' అని అందరి చేత అనిపించుకున్న రాంబాబు మంచి తెలివి తేటలు కలవాడు. పెద్దవాడై ఎం.ఏ చదివి ఐ.ఏ.ఎస్ పరీక్ష కూడా రాసి తన ప్రియురాలు వసంత కోసం కృష్ణతో పాటు విశాఖపట్నంలో దిగి కార్లో వస్తుండగా నాలుగు రోడ్ల కూడలిలో షేక్ బంగారప్ప కంపెనీ మనుషుల బారినుండి రత్నాల్ని రక్షిస్తాడు. ఆ తరువాత వసంత ఇంటికి వెళ్ళి ఆమె తండ్రి హనుమంత రావు చేత అవమానింపబడిన రాంబాబు కృష్ణతో కలసి వెళ్ళిన పార్టీలో బాగా మద్యం సేవిస్తాడు. నిషా ఎక్కువైన రాంబాబు రోడ్డు మీద పడిపోవడం అటువేపే వస్తున్న రత్నాలు ముత్యాలు కలిసి అతన్ని ఆస్పత్రిలో చేర్పించడం జరుగుతుంది. రెండు మూడు రోజుల తరువాత కోలుకున్న రాంబాబు తన ప్రాణాల్ని రక్షించి, సేవ చేసిన రత్నాలు పరిస్థితిని ముత్యాలు ద్వారా తెలుసుకొని ఆ వ్యభిచార కూపం నుండి విముక్తురాల్ని చేయడానికి ప్రయత్నిస్తాడు. అందుకు కావాల్సిన వెయ్యి రూపాయలను పంపిస్తానని ఈలోగా ఏ అవసరం, ఆపద వచ్చినా సహాయం చేయమని తన స్నేహితుడు కృష్ణకు చెప్పి తగిన

ఏర్పాట్లు చేస్తాడు. ఆ ఏర్పాట్లలో భాగంగానే బంగార్రాజు స్నేహితులలో అవమానింపబడుతాడు.

రత్తాలు, ముత్యాలు ద్వారా తెలుసుకోలేని నిజాన్ని బంగార్రాజు స్నేహితుల పార్టీలో వేశ్యాగృహం నుండి తీసుకు రాబడిన కొందరు కనకాల వల్ల వేశ్యాగృహాల నగ్నత్వాన్ని తెలుసుకుంటాడు. రత్తాలు, ముత్యాలు లాంటి వాళ్ళు ఏ తప్పూ చేయక పోయినా సమాజమే వారియెడల ఎన్నో ఘోరమైన తప్పులు చేసిందనే సత్యాన్ని స్నేహితుడు కృష్ణతో చెప్తాడు. చదువూ సంస్కారంతో పాటు ఉత్తమ సుగుణాలు ఉన్నత భావాలు గల రాంబాబుని అభ్యుదయ భావాలు గల ఆదర్శ వ్యక్తిగా చిత్రించారు.

**కృష్ణ**:- ఉన్నత వర్గంలో జన్మించిన కృష్ణ ఇన్‌కంటాక్స్ ఆఫీసర్ కొడుకు. రాంబాబు స్నేహితుడే అయినా ఇతడు తన వర్గ దృక్పథాన్నే కలిగియుంటాడు. తమకు కావలసిన ప్రతిదాన్నీ డబ్బుతో కొనగలమనే దృక్పథం వున్న కృష్ణ, రాంబాబును ఆస్పత్రిలో చేర్పించి రత్తాలు అతనికి చేసిన సేవను కూడా ఎంతో కొంత మూల్యం చెల్లించమంటాడు. అప్పుడు రాంబాబిచ్చిన డబ్బు తీసుకోకుంటే రత్తాలు అతన్ని (రాంబాబుని) ప్రేమిస్తోందనే ముందు ముందు

బ్లాక్ మెయిల్ కూడా చేయవచ్చును అనే అనుమానాన్ని వ్యక్తం చేస్తూ- "ఇటువంటి దళిత వర్గాల దమయంతుల్తో వేలంగిస్తే చాలా డేంజరు బాబూ! (ర.రా.-1.పు.145)" అని రాంబాబు అనడంవల్ల అతని వర్గ స్వభావం బయటపడుతుంది. రత్నాల్ని నరసమ్మ కంపెనీ (వేశ్యాగృహం) నుండి విముక్తురాల్ని చేయడంలో స్నేహితుడికిచ్చిన మాటకోసమే శ్రమ తీసుకుంటాడు కాని ఇష్టంతో కాదు.

**బంగారాజు:-** వ్యాపార వర్గంలో జన్మించిన బంగారాజు ఎస్సెస్సెల్సీ వరకు రాంబాబుతో కలిసి చదువుకున్నా, ఆలోచనల చదువబ్బక వ్యాపారంలోకి దిగాడు. పెళ్ళిచేసుకొని పిల్లల్ని కన్నా అందంగా లక్ష్మీకాంతం తొలియింటి స్నేహితులతో కలిసి ఒక క్లబ్బును ఏర్పాటు చేసి దాని ద్వారా తన వాంఛ-లను తీర్చుకుంటూ ఒక విధమైన సంతోషంలోనే జీవిస్తున్నాడని చెప్పవచ్చు. బాల్యం నుండి రాంబాబుతో కలిసి చదువుకున్న బంగారాజుకు అతనంటే ఒక విధమైన గౌరవం వుంది. రాంబాబు ముందు ముందు చాలా గొప్పవాడవు-తాడనే నమ్మకం వుంది.

రత్నాల్ని రక్షించడం కోసం రాంబాబు వచ్చి వెయ్యిరూపాయలు

అప్పుగా అడిగితే తన దగ్గర డబ్బులున్నా ఇవ్వాలా? వద్దా? అని సందే-హిస్తాడు. ఈ విషయాన్నే రచయిత "బంగారాజుకి రాంబాబుకి డబ్బు అప్పు ఇవ్వాలని ఉంది. ఇవ్వక పోవాలని ఉంది. ఇస్తే రాంబాబు ఇంక వేగిరం ఎలాగూ తీర్చలేడు. ఇవ్వడం మానేద్దామా అంటే - కాంపిటీన రాంబాబు ఐఏయస్ పాసయి ఏ పెద్ద ఆఫీసరో అయిపోతే.... ఒకవేళ ఆఫీసరయిన తర్వాత డబ్బడిగినా బాగుండదని, అడిగినా వస్తే ఇవ్వడని, ఇవ్వమంటే వస్తే ఇమ్మని అడగలేమని..... ఇలా పరిపరి విధాల ఆలోచించుకున్న షావుకారు బిడ్డ తన సొంత డబ్బులు ఇవ్వకుండా క్లబ్బుకు సంబంధించిన డబ్బులు, అదీ 500 రూ.లు మాత్రమే ఇవ్వాలని నిర్ణయించుకున్నాడని అంటాడు.

రాంబాబు ఇంటి ముందు, ఇంటి దగ్గర బాల్యస్నేహితుల-దైనా డబ్బు దగ్గరకొచ్చేసరికి బంగారాజు షావుకారు బిడ్డలాగే ఆలోచిస్తాడు. అలాగే ప్రవర్తిస్తాడు కూడా. డబ్బు దగ్గర ఏవిధమైన స్నేహాలూ, బంధాలూ, నమ్మకాలూ ఏమీకి రావని డబ్బుకు ఉన్న బంధమని బంగార్రాజు పాత్ర చిత్రణ ద్వారా స్పష్టం చేశారు రచయిత. ఇలాంటి బంగారాజులు మనకు ఎంతో మంది కనిపిస్తారు సమాజంలో.

**సింహాచలం:-** అట్టడుగు వర్గానికి చెందిన సింహాచలం చిన్నతనం నుండే కోళ్ళ దొంగతనం మొదలు వివిధ నేరాలు చేసేవాడు. పెద్దవాడైన తరువాత కూడా అవకాశమున్న నేరాలన్నీ చేస్తూనే, అమాయకులైన అమ్మాయిలను వ్యభిచార గృహాలకమ్మి బ్రోకరు జీవితాన్ని కూడా కొనసాగించేవాడు. అందులో భాగంగానే వరాలమ్మతో తనకు గల దూరపు బంధుత్వాన్ని ఆసరాగా చేసుకొని పెళ్ళి చేసుకుంటానని రత్తాల్ని నమ్మించి నరసమ్మ కంపెనీకి (వేశ్యాగృహానికి) వెయ్యి రూపాయలకి అమ్మేస్తాడు. డబ్బు కోసం ఏ పనైనా చేయడానికి వెనకాడని సింహాచలంలో మంచికి మారాల్సిన ఏ కోణం కనిపించదు.

**హనుమంతరావు:-** మధ్యతరగతి వర్గానికి చెందిన హనుమంతరావు ఆర్థికంగా బలహీనుడు. ఆఫీసులో క్లర్కు ఉద్యోగం చేసి రిటైరయిన తరువాత భూస్వామి అయిన తన మేనల్లుడు భోగారావు ఆస్తికి సంబంధించిన వ్యవహారాలను చూసుకునేవాడు. తన ఒక్కగానొక్క కూతురు వసంతను మేనల్లుడికిచ్చి వివాహం చేయాలని నిశ్చయించుకుంటాడు. అల్లుడి చేతిలో కీలుబొమ్మ అయిన ఇతడు తన కూతురు వసంత రాంబాబుని ప్రేమిస్తుందని

తెలుసుకొని, వసంతకి వచ్చిన రాంబాబుని 'నీవు కలెక్టరువయ్యినా నా పిన-ల్లుడికి సమానం కాలేవు' అని అవమానిస్తాడు. రాంబాబుకి జ్వరం వచ్చి హాస్పటల్లో చేరినా వసంతను చూడడానికూడా పంపించడు. తన, తనవాళ్ళ క్షేమం తప్ప ఇతరుల గురించి ఆలోచించని, మానవతా లక్షణాలు లేని స్వార్థపూరితమైన వ్యక్తి హనుమంతరావు.

**జోగారావు:-** ఇతడు భూస్వామ్య కుటుంబానికి చెందినవాడు. చిన్నతనంలోనే తల్లిదండ్రులను పోగొట్టుకున్నాడు. మైనరుగానే లక్షాధికారి అయిన జోగారావును సకల దుర్వ్యసనాలు ఆవరించాయి. తనకున్న (ఆస్తితో) మేనమామను లొంగదీసుకొని అతని కూతురు వసంతను పెళ్ళిచేసుకుందామని నిర్ణయించుకుంటాడు. మదరాసు వంటి పట్నంలో ఎం.ఎ చదువుతున్నా కొడుకును కూడా చదివిస్తాడు. భూస్వామి అయిన ఇతను ఎవరినైనా దౌర్జన్యం చేయగల మనస్తత్వం కలవాడు. రాజకీయ పలుకుబడి అధికంగా వున్న ఇతను పోలీసులను, ఉన్నతాధికారులను కూడా ఖాతరు చేయడు. డబ్బులతో ఏదైనా చేయవచ్చునని మనస్తత్వాన్ని కలిగిన జోగారావు ఫ్యూడల్ భూస్వామ్య వ్యవస్థకి ప్రతినిధి.

**అడ్డబుర్ర:-** ఇతడు నరసమ్మ కంపెనీలో నౌకరుగా పనిచేస్తున్నాడు. నరసమ్మకు కుడిభుజం వంటివాడు. ఆమెనే నమ్ముకుని జీవిస్తున్న అడ్డబుర్ర ఆమెకెలాంటి ద్రోహం చేయ తలపెట్టడు. ఆమె యెడల అత్యంత విశ్వాసం చూపిస్తూనే రత్తాలు - రాంబాబులకి సహాయం చేస్తాడు. కాని, కంపెనీ నుండి తప్పించుకున్న రత్తాల్ని తీసుకురావడంలో నరసమ్మకు సహాయం చేస్తాడు. ఇతడు పూర్తిగా దుర్మార్గుడు కాడు. కాని, యజమాను-రాలికి నష్టం కలిగిస్తే ఊరుకోడు. సామాజిక పరిస్థితుల వల్లనే ఈ విధంగా తయారయిన అడ్డబుర్రలో మంచి మానవతావాదపు లక్షణాలున్నాయి.

**రిక్షాజోగులు:-** నరసమ్మ కంపెనీని ఆశ్రయించి జీవనం సాగిస్తున్న రిక్షాజోగులు ముత్యాలుతో మనసు కలిపి ఆమెను పెళ్ళి చేసుకోవడానికి సిద్ధపడతాడు. కాని, ముత్యాల్ని ఆ చెరనుండి విడిపించుకోవాలంటే నరసమ్మకు డబ్బు కట్టాలి. ఆ డబ్బు తన దగ్గర లేదు. ఒకవేళ ఎవరికీ చెప్పకుండా లేవదీసుకెళ్ళినా అధికారుల అండవున్న నరసమ్మ ఊరుకోదు. అంగబలం, అర్థబలం లేని తాను నరసమ్మను ఎదురించే ధైర్యం లేక అవకాశం కోసం ఎదురు చూస్తుంటాడు. రత్తాల్ని నరసమ్మ కంపెనీ నుండి

రక్షించడానికి తనవంతు సహాయం చేస్తూనే ముఠానాయకి సహకరిస్తాడు.

**మాధవరావు**:- ఇతడు సాధారణ ఉద్యోగి. రాంబాబుకి బాల్యస్నేహితుడు. రాంబాబు తల్లిని 'పిన్ని' అని పిలుస్తాడు. ఇతను, బంగార్రాజు, రాంబాబు ముగ్గురూ ఎలిమెంటరీ స్కూలు స్థాయినుండే క్లాస్‌మేట్స్. ఇతడు ఆర్థికంగా బలహీనుడైనా, అక్షరాలు నుండి కాలువగట్టుమీద పడుకొని వున్న రాంబాబుని నిద్రనుండి లేపి అతని పరిస్థితిని తెలుసుకొని బాధగా వున్న రూ.200/-లను రాంబాబు వద్దంటున్నా బలవంతంగా ప్రేమతో ఇచ్చి పంపిస్తాడు. స్నేహానికి కూడా విలువ కట్టే బంగార్రాజుకి ఇతనికి ఎంతో తేడా వుంది. స్నేహా-నికి ప్రతిరూపం మాధవరావు.

**రత్తాలు**:- చిన్నతనంలోనే తల్లిదండ్రులను పోగొట్టుకున్న రత్తాలు పెద్దమ్మ కాఫీకొట్లోనే పెరిగి పెద్దయింది. ఎంతో అందంగా వున్న రత్తాలులో అంతకు సమానమైన అమాయకత్వం, మంచితనం ఉన్నాయి. అంతేగా మించిన తెలివితేటలు వివేచనా ఉన్నాయి. ఎలాంటి మోసమూ, ద్వేషమూ తెలియనిది కావడం వల్ల ఆమెలో భయం కూడా వుంది. చదువు సంధ్యలు లేకుండా పల్లెటూర్లో పెరిగిన రత్తాలు వరుసకి బావయిన, పట్నం వెళ్ళి గొప్ప పెళ్ళిచేసుకుందామన్న

సింహాచలం మాటలు నమ్మి మోసపోయి వ్యభిచార గృహంలో చిక్కుపోయింది. అక్కడే వున్న ముత్యాలు చాలాలో పవిత్రంగా రక్షింపబడుతూ వస్తుంది.

రత్తాలుకు చదువు లేకున్నా పరిస్థితులను ఆకళింపు చేసుకునే సామర్థ్యం, విషయాన్ని అర్థం చేసుకోగల శక్తి ఉండడం వల్లనే షేక్ బంగారప్ప మనుషుల బారినుండి తనను రక్షించాడన్న కృతజ్ఞతా భావంతోనే రోడ్డు మీద పడిపోయిన రాంబాబుని కాపాడి ఆస్పత్రిలో చేర్పించి అతన్ని బ్రతికించుకుంటుంది. అందుకు ఎన్ని ప్రయత్నాలు చేయాలో అన్నీ చేస్తుంది. చివరికి అతన్ని కాపాడటానికి కావలసిన మందుల కోసం అవసరమైతే తన శీలాన్ని ఫణంగా పెట్టడానికి కూడా వెనుకాడదు. అంతటి పట్టుదల, సాహసం కల రత్తాలు ఆ పట్టుదలతోనే చదవడం, రాయడం నేర్చుకుంటుంది. ఈ విధంగా రత్తాలు ఎన్నో సమస్యలనెదుర్కొని సుడిగుండంలాంటి "వేశ్యాగృహం" నుండి పవిత్రంగా బయట పడడానికి గల కారణం ముత్యాలు. ఆ ముత్యాలు అండ, అభిమానం, ఆదరణ, సాహసం, పట్టుదలలే లేకపోతే రత్తాలు జీవితం ఏమై పోయేదో.... ముత్యాలు మాటల్లో చెప్పాలంటే- "రాంబాబు కోసం రత్తాలు ఎన్ని ప్రయాసలు పడిందో, రత్తాలు కోసం ముత్యాలు అన్ని

పుర్రాపటూ బడింది.[1]

**ముత్యాలు:-** ఏడవ ఏటనే పెళ్ళయిన ముత్యాలు భర్తను, తల్లి తండ్రులను పోగొట్టుకొని అన్న వదినల సంరక్షణలో పెరిగింది. పదహారేళ్ళ వయసులో చెరుకుతోటలలో కూలిపని చేస్తూ, అక్కడే ఒక వ్యక్తి మాటలు నమ్మి మోసపోయి గర్భవతి అవుతుంది. అలాంటి సమయంలో అన్న వదినల నిరాదరణకు గురై, గర్భాన్ని తొలగించుకొని తనను నమ్మించిన వ్యక్తి పట్టణంలో వున్నాడని తెలుసుకొని అతని దగ్గరకెళ్తుంది. అతడు నిరాకరించడంతో మార్కెట్లులో కూలీగా జీవితం ప్రారంభించిన ముత్యాలు చివరికి నరసమ్మ కంపెనీకి చేర్చబడుతుంది.

ముత్యాలు తన జీవితంలో మోసానికి, వంచనకు గురై నరసమ్మ కంపెనీలో నీచ నికృష్ట జీవితాన్ని అనుభవిస్తున్న సమయంలోనే అమాయకురాలైన 'రత్తాలు' తీసుకురాబడుతుంది. రత్తాలు పరిస్థితిని తెలుసు-కొని తన 'అప్పులా చూసుకున్న ముత్యాలు, ఆమెను ఏవిధంగానైనా ఈ మురికి కూపం నుండి రక్షించాలని నిర్ణయించుకొని ఎప్పటికప్పుడు వచ్చే

1. తెలుగు వైజ్ఞానిక మాసపత్రిక, మే, 1991, పు.39.

ప్రమాదాలనుంచి కాపాడుతూనే రత్తాల్ని తన పెద్దమ్మ ఇంటికి పంపించ-డానికి తగిన ఏర్పాట్లు చేస్తుంది. రిక్షాజోగులులా మనసు కలుపుతుంది. కాని అతడు కూడా తనలాంటి బలహీనుడే కాబట్టి, నరసమ్మ ఎదిరించే ధైర్యం కాని, తనను విడిపించుకోవడానికి కావలసిన డబ్బు కాని అతని దగ్గర లేకపోవడం వల్ల ఆ రోజుల కోసం నిరీక్షిస్తూ నరసమ్మ కంపెనీలోనే కాలం గడుపుతోంది.

అర్థబలం, అంగబలం, అధికార బలాల అండతో నరసమ్మ కంపెనీల్లాంటి వేశ్యాగృహాలు ఈ దేశంలో నడపబడుతున్నాయని గ్రహించిన ములానాలు - కేవలం ఒక నరసమ్మను మాత్రమే తప్పుపట్టడం వల్ల లాభం లేదనీ, నరసమ్మ కాకపోతే షేక్ బంగారప్ప కంపెనీ, జాఫర్ కంపెనీ కాకపోతే మరో పేర్లతో) వెలుస్తాయనీ, ఈ వ్యవస్థ తాలూకు పెద్దలందర్నీ పట్టుకొని శిక్షించినప్పుడే సమాజం బాగుపడుతుందని చెపుతుంది. ఈ ములానాలు పాత్ర గురజాడ 'కన్యాశుల్కం' నాటకంలోని మధురవాణి పాత్రకు ధీటుగా చిత్రించబడిన పాత్రగా కనిపిస్తుంది. ఏది ఏమైనా ఈ 'ములానాలు'ను రావిశాస్త్రి "మధురవాణి"గా నవలాసాహిత్యంలో నిలిచిపోతుంది.

**వసంత** :- మధ్య తరగతి కుటుంబంలో జన్మించిన వసంత ఆదర్శ లక్షణాన్ని కలిగియుంటుంది. ఎం.ఏ చదివినా తన జీవితాన్ని తాను నిర్ణయించు-కునే స్థితిలో లేదు. ఒక వైపు తండ్రి, మరోవైపు బావ పెత్తనంలో వాళ్ళ మీదనే ఆధారపడి అస్వతంత్రురాలిగా జీవిస్తున్న వసంత తన క్లాస్ మేట్ అయిన రాంబాబుని ప్రేమిస్తున్నానని అతన్నే పెళ్ళిచేసుకుంటానని చెప్పే ధైర్యం లేదు. ఒకసారి అతనికి జ్వరం వస్తే డబ్బిచ్చి ఆదుకోలేదు. అతన్ని ఆసుపత్రిలో చేర్పించలేదు. కాని, అతనిలో వున్న లక్షణాల్ని చూసి అనుమానిస్తుంది. అలాంటి వాన్ని వదిలేయమంటుంది. డబ్బులు లేకపోతే ప్రియునికోసం తన మెడలోనున్న గొలుసు ఇవ్వవచ్చు గదా ఆమాత్రం త్యాగం చేయలేదు. ఆవిషయమే లక్షణాల అడిగితే తండ్రి ఏమయిపోతాడని తన అస-హాయతను తెలియజేస్తుంది.

చెడిపోయిన ఆడవాళ్ళతో సంబంధమున్న రాం-బాబుని పెళ్ళిచేసుకుంటానంటావు కాని, భూస్వామి, లక్షాధికారి అయిన బావను మాత్రం చేసుకోనంటావు అని తండ్రి అన్నప్పుడు "చెడిపోయిన ఆడవాళ్ళ కం-పెనీల గురించి బావకెలా తెలుసో? అని అడ్డగించిన వసంత రాధ ఇంట్లో

పని మనిషిగా చేరిన రత్తాల్ని చూసి 'అమ్మో ఇది ఇక్కడికి ఎలా వచ్చింది? 'అది ప్రాస్టిట్యూట్ అండీ!' అని తనకు బాగా తెలిసినట్లు మాట్లాడుతుంది. కాని, నిజానిజాలు తెలుసుకోవడానికి ప్రయత్నించదు.

**నరసమ్మ:-** ఈమె వేశ్యాగృహాన్ని స్థాపించి స్త్రీల శరీరాలతో వ్యాపారం చేసి డబ్బు సంపాదించడం తప్ప మరేమీ పట్టించుకోదు. ఈ కంపెనీ నడవడానికి పోలీ-సహకారం ఉండాలి కాబట్టి మొదట ఎస్సైగారి సహకారంతో ప్రారంభించింది. ఆ-యన పోయిన తర్వాత హెడ్డు సహకారంతో నడిపిస్తుంది. అలాగే కొన్ని ఇబ్బందులు రావడం వల్ల అలకన్ని పెళ్ళగొట్టి మునిసిపల్ చైర్మన్ తమ్ముడి సహకారంతో కంపెనీ నడుపుతుంది. అనుభవం సంపాదించిన నరసమ్మ నెలకి కొన్ని కేసులు కావాలి కాబట్టి నరసమ్మ కూడా నెలకు ఒకరు ఆడవాళ్ళను కేసుకు అప్పజెప్పి జరిమానాలు కడుతూ తన వ్యాపారాన్ని సజావుగా సాగించుకుం-టుంది. జిల్లానాయకులు వచ్చి జీపు పంపినప్పుడల్లా ఇద్దరు ముగ్గుర్ని పంపి వారి సహకారం కూడా పొందుతుంది. గంగరాజు హెడ్డు సహకారంతో రెయిడింగ్ జరిగే విషయాన్ని ముందే తెలుసుకొని ఎవరూ లేకుండా చూసుకుంటుంది. ఈ విధంగా పోలీసులు, రాజకీయ నాయకుల అండతో తన వ్యాపారాన్ని నిర్వహిస్తుంది.

# సొమ్మొలు పోనాయండీ

**దాసరి బోజి:** దాసరి బోజి ఎకరా నలభై సెంట్ల పొలమున్న సొమ్మన్నా రైతు. ఒకసారి జల్ ఎద్దులు (సొమ్ములు) కొనడానికి ప్రెసిడెంటు దగ్గర 300/- రూ|| అప్పు తెస్తాడు. కొని తెచ్చిన జల్ ఎద్దులు 15 రోజుల లోపలే వాటిని ప్రెసిడెంటు మనుషులు మాయం చేస్తారు. ఎద్దులు పోయిన 10 రోజులకి ప్రెసిడెంటు నా అప్పు తీర్చమని ఒత్తిడి చేస్తాడు. ఇదంతా తన పొలం మధ్యలోవున్న బోడెయ్య పొలాన్ని సొంతం చేసుకోవాలనే ఉద్దేశంతో ప్రెసిడెంటే ఇలా చేయిస్తాడు. అది గమనించి బోడెయ్య ప్రెసిడెంటుకు ఎదురు తిరుగుతాడు. అప్పుడు బోడెయ్య కుటుంబానికి ప్రెసిడెంటు మనుషులతో గొడవ జరుగుతుంది. ఆ గొడవలో బోడెయ్య కుటుంబమంతా కేసుల్లో ఇరుక్కుంటారు. కేసులకి కోర్టు చుట్టూ తిరగడమే కాకుండా ప్లీడర్లకి ఫీజుల కోసం మళ్ళీ అప్పు చేస్తాడు బోడెయ్య. బోడెయ్యకు సహాయం చేసే తలారిని బావమరిది మీద, తమ్ముడి మీద, సింబేశం మీద కేసు పెట్టాడు ప్రెసిడెంటు. (అలా రోజులు కోర్టుల నలుగుతున్న కేసు ఎటూ తేలక

వాటికయినా ఖర్చులు భరించలేక, కోర్టుల చుట్టూ తిరగలేని బోడియ్యా, తన అప్పు పోను మిగతా డబ్బులిచ్చి కోర్టులోనున్న కేసును ఉపసంహరించుకుంటానంటే ప్రెసిడెంటుతో రాజీకి వస్తాడు. కాని, ఆ పొలాన్ని మళ్ళీ కౌలవాలంటాడు ప్రెసిడెంటు. అలానైతే లాభంలో పడిన కరణం తీరా పొలాన్ని కౌలుదాక ఎవరూ ముట్టనంట్లే ఉండదంటాడు. ఇద్దరూ కలిసి తనని మోసం చేస్తున్నారని గ్రహించిన బోడియ్యా తన పొలాన్ని అమ్మనంటాడు. అప్పుడు ప్రెసిడెంటు 40 మంది గూండాలతో వచ్చి బోడియ్యా పొలాన్ని దున్నిస్తాడు. ఈ విషయం తెలిసిన బోడియ్యా, అతని భార్య, బావమరిది జగ్గడు అతని భార్య మొగస వారంతా ప్రెసిడెంటు మనుషులతో ఘర్షణ పడతారు. ఆ ఘర్షణలో బోడియ్యా భార్య, జగ్గడు చనిపోతారు. ఈ సంఘటన తెలిసి ఊరిజనమంతా ఏకమై వచ్చేసరికి ప్రెసిడెంటు, అతని మనుషులు పారిపోతారు. ఆగ్రహావేశంతో తరలి వచ్చిన జనమంతా ఏకమై ప్రెసిడెంటు ఇంటికి నిప్పు అంటించడం, పోలీసులు అరెస్టు చేయడం జరుగుతుంది. కొద్ది

అందర్నీ వదిలేస్తాడు. కానీ బోడియ్యాను, అతని బావమరిదిని వదిలెయ్యడు.

కోర్టుల చుట్టూ తిరిగే సమయంలో కూలీలుగా ఖర్చులవల్ల భార్యను పోగొట్టుకున్న బోడియ్యా, జైలు నుండి బయటకు వచ్చాక, వదలిపెట్టకపోతే జైలుగోడలు బద్దలుకొట్టి అయినా సరే ప్రెసిడెంటుని చంపుతానని ప్రతిజ్ఞ చేస్తాడు.

ప్రెసిడెంటు: ప్రెసిడెంటు గ్రామాధికారులలో ఒకడు. అతడు గ్రామాభివృద్ధికి తోడ్పడాలి. సాధారణంగా అంగబలం, అర్థబలం ఉన్నవాడే ప్రెసిడెంటుగా ఎన్నిక కావడం జరుగుతుంది. కనుక అలాంటి వాడెప్పుడూ గ్రామాభివృద్ధికి తోడ్పడడు. ఎందుకంటే, గ్రామం అభివృద్ధి చెందితే ప్రజలు చైతన్యవంతులవుతారు. ప్రజలు చైతన్యవంతులైతే తమ అధికారం, బలం పనికి రాకుండా పోతాయి. మళ్ళీ ఎలక్షన్లలో గెలవడం జరగదు. అందుకే వాళ్ళు ప్రజలు చైతన్యం కాకుండా చూస్తూ తమ అస్తిత్వాన్ని కాపాడుకుంటుంటారు.

చంద్రునిలో మచ్చలాగ తన పొలం మధ్యలోనున్న

దాసరి బాడియా పొలాన్ని ఎలాగైనా సరే తన సొంతం చేసుకోవాలని అవకాశం కోసం ఎదురు చూస్తుంటాడు ప్రెసిడెంటు.

ఒక రోజు జత ఎద్దులు కొనడానికి అప్పు కోసం వచ్చిన బాడియాకు రూ. 300/- లు 600/- లుగా ప్రోనోటు రాయించుకొని తెచ్చిన ఎద్దులను మాయం చేయిస్తాడు. ఒక పది రోజుల గడువులోగా తన రొక్కం తనకి చెల్లించమని వత్తిడి చేస్తాడు. అది తెలిసిన బాడియా కుటుంబం ఎదురు తిరిగితే అరెస్టు చేయించి కేసు పెడతాడు. ఈ విధంగా ఇరకాటంలో పెట్టి; ఆర్థిక ఇబ్బందులకు గురిచేసి బాడియా పొలాన్ని తన సొంతం చేసుకోవాలని చూస్తాడు. కానీ, బాడియా ప్రెసిడెంటు ఎత్తులకి లొంగకుండా అన్నీ ఎదుర్కొంటాడు. చివరికి 40 మంది గూండాలతో కలిసి బాడియా పొలాన్ని దున్నేస్తాడు. ఊరి జనమంతా ప్రేక్షి బాడియాకు సహాయం చేయడానికి వచ్చినందుకే తన మనుష్యులతో కలిసి పట్టుకోనికి పారిపోతాడు...

**కరణాం:-** గ్రామాధికారులులాగా కరణం కూడా ఒకడు. గ్రామంలో ఉన్న స్థిరాస్తులన్నీ ఎవరెవరికి ఎంత ఉన్నది, ఏయే సర్వేనంబర్లలో ఎంత ఉన్నదన్న విషయం ఈయనకే తెలుసు. ఆ వివరాలు రాయడం ఈయన పని కాబట్టి. ఇదే అదునుగా చూసుకొని ఒకరి భూమి మరొకరికి పట్టా చెయ్యడం, నీ భూమి ఫలానా వారి భూమిలో ఇంత కలిసిందని, ఆయన గెట్టు నీ భూమిలోకి జరిగిందని... ఇలా ఎన్నో విధాలుగ రైతుల మధ్య గొడవలు సృష్టించడం కరణాలకి వెన్నతో పెట్టిన విద్య. అంతే కాకుండా, కుల ఆదాయ సర్టిఫికెట్లను ధృవీకరం చేసినా, పహాణీ, చౌపస్సాలు రాసిచ్చినా, భూమి కొలతలు కొలిచినా ఎంతో కొంత లాగుముకోనిదే పని చెయ్యనటువంటి కరణాలు డబ్బుకోసం ఎన్ని అబద్ధాలైనా పలుకుతారు. ఎన్ని అవస్థలైనా పడతారు. అందుకే ప్రజల్లో కరణాలంటే ఒక విధమైన అభిప్రాయం ఏర్పడింది.

దొసంభూడెయ్యు విషయంలో కూడా ఈ కరణం ప్రెసిడెంటులలో లాలూచీపడి 300/- లకు బదులు 600/-లకు ప్రోనోటు రాస్తాడు. అదెలాగంటే? ప్రెసిడెంటు రూ. 600-లు ఇవ్వమంటున్నాడు. నాకు

ఇచ్చినది మూడు వందలే. ఆ విషయం మీకు తెలుసు. ప్రొనోటు రాసింది కూడా మీరే. మీరే న్యాయం చెప్పండి అంటే, ఆ విషయం నిజమే, నాకు ఆరు వందలకే ప్రొనోటు రాసిచ్చావు కాబట్టి ఆరువందలు ఇవ్వాల్సిందే ఇవ్వకపోతే ప్రెసిడెంటు కోర్టుకు పోతాడు ఆలశ్యాలు నీ ఇష్టం అని అంటాడు.

మరొక సారి దాసరి బోడి లస పోలిస్కు ప్రెసిడెంటుకు అమ్మబోయే ముందు పొలాన్ని కొలిపిస్తే ఎకరా నలభై సెంట్లకే బదులు ఎకరా ముప్పై సెంట్లే ఉందని అప్పుడు కబురు చెప్పడం జరుగుతుంది.

**మునసబు నాయుడు**:- గ్రామంలో ఏదైనా గొడవ జరిగినా, దొంగతనం జరిగినా పోలీసులకు రిపోర్టు ఇవ్వవలసిన బాధ్యత మునసబుది. దాసరి బోడెయ్య జల్ల పోతులు పోయాయని పోలీసులకు రిపోర్టు ఇస్తానంటే - "ఆళ్ళకే లచ్చా తొంభై పన్నెంటే, బోడి సన్నాసిగాడి పోతుల్జల పోయాయన్నేప్పు ఎలాకడానికే పయనమవులా-రేటూ? పయనమయినా ఆళ్ళు కనుసులు నవ్వొట్టుకోగలవా? (పు.౮" ఆ రిపోర్టు ఇవ్వకుండా చూస్తారు. ఇలాను కూడా ప్రెసిడెంటు మనిషే కావడం వల్ల అలా చెయ్యడం జరిగింది.

**జగలీడు:-** ఇతను దాసరి బోడెయ్యకు వరసకి అన్న అవుతాడు. భార్యా పిల్లలు కలవాడు. దాసరి బోడెయ్య కంటే ఆర్థికంగా కొంచెం మెరుగు. అందుకే బోడెయ్యకు కష్టాలు వచ్చినప్పుడు సహాయం చేస్తుండే వాడు. తప్పని సరి పరిస్థితుల్లో ప్రెసిడెంటుకు లొంగిపోయి బోడెయ్య తనకు రాసిచ్చిన ప్రోనోటును ప్రెసిడెంటు పేరు మీద ట్రాన్స్ఫరు చేయిస్తాడు. కాని చివరికి బోడెయ్యతో కలిసి ప్రెసిడెంటు గూండాలనెదుర్కొని తన ప్రాణాన్ని అర్పించాడు.

**దాసరి బోడెయ్య బావమరిది:-** ఇతని పేరేమిటో తెలియదు. కాని దాసరి బోడెయ్య బావమరిదిగానే పరిచయం. ఇతని పాత్ర చాలా చక్కగా చిత్రించబడింది. ఇతను మొదటినుండీ బావ బోడెయ్యకు అండగా ఉంటాడు. అతనితో పాటే కోర్టులకే, జైలుకే వెళ్తాడు. ప్రతి సందర్భంలోనూ సమయస్ఫూర్తితో ఎంతో ధైర్యంగా మాట్లాడడం కనిపిస్తుంది. చివరికి ప్రెసిడెంటు మనుష్యులతో పోరాడి బావతో పాటే జైలుకే వెళ్తాడు.

# మూడు కథల బంగారం

**బంగారు బాబు :-** ప్లీడరు దగ్గర పని చేసే ఒక బీద గుమాస్తా కొడుకు బంగారు బాబు. ఇతనికి ఆరేళ్ళ వయస్సులోనే అక్కపెళ్ళికి చేసిన అప్పు తీర్చడం కోసం తల్లి మెడలోని పుస్తెలతాడును తాకట్టు పెడతారు. అప్పుడే ఇతనికి బంగారం విలువ తెలిసివచ్చింది. "ఈ జీవితంలో బాధల్ని జయించడానికి బంగారం పనికొస్తుందని నాకు ఆనాడు బాగా తెలిసొచ్చింది. బంగారం బంగారం ఓహో బంగారం! (పు.59)" అని తనమనసులో అనుకుంటాడు బంగారు బాబు. ఇతనికి పదేళ్ళ వయసులో తండ్రి చనిపోతాడు. తల్లి, చెల్లెలితో కలిసి బావ పంచన చేరతారు. అక్కడ కొద్ది రోజులకే మూర్ఛరోగం ఉన్న తల్లి నూతిలో పడి మరణిస్తుంది. పుస్తకాలు చదివే రోజుల్లో అతని తను తల్లి కోల్పోయిన (అనాథలాని) చూస్తుంటుంది. కాలేజీ రోజులకి బంగారు చెల్లెలమ్మ బంగారం కోసం చిన్నప్పటినుండి చెల్లెల్ని చంపేస్తాడు. ఇలా తన జీవితంలో మొదట నుంచి చెల్లెమరణం వరకూ (పలు సంఘటనలు బంగారంలో) ముడిపడి వుండటంలో 'బంగారం' సంపాదించడమే అతని ధ్యేయంగా పెట్టుకున్నాడు. నేరమయ జీవితంలో ప్రవేశించాడు.

**బంగారిగాడు:-** బంగారు బాబు నుండి బంగారిగాడుగా మారి రకరకాల నేరాలు చేసి రాములమ్మలో కలిసి మూడునెలలు మందుల కంపెనీ నడిపాడు. 18 సం॥ల వయస్సులో తన

స్నేహితుడు తామూ చెల్లెలు అయ్యేలా సరసాలు ప్రారంభించి సన్నాసెమ్మ నలతలా

అమ్మాయిల్ని తీసికొని రాజమండ్రి లాడ్జిలగా దిగుతాడు. ఆమె దగ్గరున్న బంగారం, డబ్బు

తీసుకొని అమ్మాయిల్ని మోసం చేసి లేచి లేండి స్నేహితుడైన పోలీసు జవాను నరసింహ -

మూర్తి కోసం ఆయుధాల వలన వెళ్ళి అలసోకి రెండు బంగారు గాజులిచ్చి అమ్మాయిల్నమ్మని

చెప్తాడు. ఆ పోలీసు ఆ రెండు గాజులను కాజేసి బంగారిగాణ్ణి పోలీస్ స్టేషన్లో అప్ప

చెప్తాడు. ఇంటరాగేషన్ పేరుతో పోలీసుల చేతుల్లో బాగా దెబ్బలు తిన్న

బంగారిగాడు ఆల్‌రౌండ్ సత్తెకాయ, బిలహరిమురుగదాసు, బెల్లంకొండ గోకర్ణం స్నేహం చేసి

అనేక నేరాలు చేశాడు. దొంగలనాటు మానేసి దొంగ సారా వ్యాపారం కొంతకాలం నడిపాడు.

అందులో లాభపడ్డాక సారావ్యాపారంలో కలిసి దొంగనోట్ల వ్యాపారం చేశాడు. ఆల్‌రౌండ్

తిరుపతి వెళ్ళి పెళ్ళివారలతోను విధవరాలితో ప్రేమాయణం నడిపి వారింటకున్న కంటెలు

బంగారాన్ని కాజేస్తాడు. దానితో "మనిషి కష్టం బంగారం - మనిషి దోపిడీ బంగారం" అని

తెలుసుకొని క్రొత్త జీవితాన్ని ప్రారంభిస్తాడు.

**బంగారయ్య**:- బంగారు బాబు నుండి బంగారిగాడుగానూ ఆల్‌రౌండ్ బంగారయ్యగారిగా

అవతారమెత్తిన ఇతని అసలు పేరు వరవేంకట సత్యనారాయణమూర్తి. కానీ, బంగారయ్య

గారంటేనే అందరికీ తెలుస్తుంది. 1934 సం॥లో జన్మించిన ఇతను 1960 సం॥ వరకూ

ఎన్నో ఒడిదుడుకుల నెదుర్కొంటూ చిత్ర విచిత్రంగా గడిపిన జీవన 'కాంట్రాక్టరు'గా అవతారమెత్తి కోట్లు గడించాడు. అన్ని రంగాల వారికీ దగ్గరవాడయ్యాడు. చివరికి ఆసుపత్రులలో నర్సుగా చేసే విమలతో పెళ్ళవుతుంది. విమల మాత్రం బంగారయ్య గురించి అంతా బావ రామచంద్రయ్య ద్వారా తెలుసుకొని 'చెడిపోయిన మహారాజు' గ్రహించి అతణ్ణి మంచి మార్గాలకు ప్రయత్నిస్తుంది. విమల చెప్పినా సారా వ్యాపారం మానడు. కాని, దాన్ని పరోక్షంగా కొనసాగిస్తుంటాడు. మాదిగల కొడుకు డింగలన్నం ద్వారా బంగారయ్య అసలు స్వరూపాన్ని గ్రహించిన విమల అతనికి తెలియకుండా సుప్తధనం గురించి పై అధికారులకి తెలియజేస్తుంది. గర్భవతిగా ఉన్న విమల దైవదర్శనం కొరకు కొండపైకి వెళ్ళి అక్కడే బంగారం కోసం హత్యగావించబడటం జరుగుతుంది.

విమల మరణం తరువాత పశ్చాత్తాపంతో జైలుశిక్ష అనుభవించిన బంగారయ్య శేషజీవితను గడిపి సమాజానికి శ్రమశక్తి. మాత్రమే (ఆదర్శమనే పరిజ్ఞానంతో) పునర్జీవితలక్ష్యం తన కూలీల కోసం లోగన ఏర్పాట్లు చేసే లేనివాళ్ళనే సర్వనాశనమైన వైరాగి నాయుడితో కలిసి శ్రమ జీవితంలోకి ప్రవేశిస్తాడు బంగారయ్య.

**బంగారు తండ్రి:-** దేముడు ప్లీడరు దగ్గర గుమాస్తా అయిన ఇలసుకి పిల్లా-జెల్లా తప్ప ఆస్తులేమీ లేవు. అసలు సంపాదనే సరిగా లేని ప్లీడరు దగ్గర గుమాస్తా అయిన ఇలసుకి సంపాదన ఏమాత్రం వుంటుందో అర్థం చేసుకోవచ్చు. అందుకే రచయిత ఇలసుని "బీదగుమాస్తా" అని పరిచయం చేస్తారు. ఇంటి అద్దె కట్టుకుంటూ భార్యా బిడ్డలను పోషించలేని బీదగుమాస్తా అయిన ఇలసు జీవించడానికి ఎన్నో సమస్యలను ఎదుర్కొన్నాడు. ఇలసు కొడుకే ఈ నవలలోని కథానాయకుడు బంగారయ్య.

**దేముడు ప్లీడరు:-** ఇతను పేదవాళ్ళ ప్లీడరు. పేదవారు ఫీజులు ఇవ్వలేకున్నా అన్యాయానికి గురైన వాళ్ళ తరఫున వాదిస్తాడు. అందుకే ఇతన్ని దేముడు ప్లీడరు అని అందరూ అంటుంటారు. ఇతనికి ప్లీడరీ వల్ల సంపాదన లేకపోయినా పిత్రార్జితపు భూముల వల్ల జీవితాన్ని నెట్టుకువస్తున్నాడు. బంగారు బాబు లాంటి వారికి తన ఇంట్లోని వంటమనిషి కూతురునిచ్చి వివాహం జరిపిస్తాడు. ఇలసు చనిపోయినప్పుడు కూడా దహనసంస్కారాలకోసం ఆర్థిక సహాయం చేస్తాడు. ఉన్నత వ్యక్తిత్వం, ఉన్నత భావాల వల్ల "దేముడు ప్లీడరు" అనగా వచ్చిన పేరును సార్థకం చేసుకుంటాడు. ఇతరులకి ఆదర్శంగా నిలబడతాడు.

**సూరావు హెడ్డు:-** నేరాన్ని అరికట్టవలసిన సూరావు హెడ్డు పరోక్షంగా నేరస్థులకు సహాయం చేస్తూ వచ్చిన దానికి సగం వాటా తీసుకొని నేరాలను ప్రోత్సహించేవాడు. బంగారిగాణ్ణి దొంగనోట్ల వ్యాపారానికి ప్రోత్సహించి అలాంటి వ్యాపారం చేయించాడు. పై అధికారులు అందులో బదిలీ కాకుండా చూసుకుంటూ తన వ్యాపారాన్ని కొనసాగించాడు. నేరస్థులు తన వాటా తనకు సరిగా (సక్రమంగా) ఇవ్వకపోతే వారిని జైలుపాలుగా కాకుండా చేసే శక్తి సామర్థ్యం ఇతనికుంది. అందుకే ఈ సూరావు హెడ్డు పెద్దల సహకారంతో రెండుచేతులా సంపాదించేవాడు.

**నరసింహామూర్తి జవాను:-** శ్రీముడాల వలస పోలీస్ స్టేషన్లో జవాను అయిన ఇతను భార్యా విధేయుడు. బంగారుబాబులాంటి వాడికి చిన్ననాటి స్నేహితుడు. బంగారిగాడు తెచ్చిన బంగారు గాజులు తీసుకుని నకిలీ గాజులతో ఇంటరాగేషన్ పేరుతో బంగారిగాణ్ణి హింసించి కొట్టిన తప్పు చెప్పడం జరుగుతుంది. పోలీసులు కూడా ఎంతటి స్వార్థపరులో, మోసగాళ్ళో ఈ నరసింహామూర్తి జవాను పాత్ర చిత్రణ ద్వారా తెలుస్తోంది.

**విమల తండ్రి:-** రైల్వే ఇంజనీరు అయిన ఇతను అవకాశం వున్నా లంచాలు తీసుకోనని నిజాయితీపరుడు. అందుకే రచయిత ఇతనిగురించి - " అతను కడిగేసిన

జీతపు రాళ్ళు మరేమీ ముట్టుకోలేదు. అతను నిష్ఠురవాణి, వజ్రపుతునక, నిర్మలాకాశం. నిష్ఠురవాణీ, వజ్రపుతునకలూ మనకి కనబడతాయి, దొరుకు-తాయి. కానీ, నిర్మలాకాశం ఎప్పుడోగాని మనకి కనిపించదు. ఏదో ఒక మేఘ శకలం - అంటే అదే, ఏదో ఒక మబ్బు మరక - ఎప్పుడూ ఉంటూనే వుంటుంది. కానీ, విమల తండ్రి ఏ శకలం లేకుండా ఉద్యోగం లోంచి రిటైరయ్యాడు (పు.9-10)" అని చెప్పడం వలన విమల తండ్రి ఎంత నిజాయితీ పరుడో మనకు అర్థమ-వుతోంది.

ఇద్దరు కొడుకులు, నలుగురు ఆడపిల్లలతో గంపెడు సంసారాన్ని ఈద-లేక అష్టకష్టాలను భరించిన ఇతను రిటైరయ్యేసరికి ఇద్దరాడపిల్లల పెళ్ళి మాత్రమే చేయగలిగాడు. ఉద్యోగాలు చేసే కొడుకులిద్దరూ పెళ్ళి చేసుకొని వేరు కాపురం పెట్టారు. అవకాశం ఉన్నా లంచం తీసుకోకుండా ఆస్తి సంపాదించలేదన్న కోపంతో చెల్లెళ్ళ పెళ్ళి గురించి పట్టించుకోరు. ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయిన తండ్రి తన పెళ్ళి చేయడనే ఉద్దేశంతో తను ప్రేమించిన బలరాం దాసుతో లేచిపోయి మోసపోతుంది. ఇంతలో లాకౌట్ సముద్రంలా దూకి ముంచేస్తోంది. సరళ మరణం దుఃఖాన్ని కలిగించినా చిన్నకూతురు విమల ధైర్యంగా తోడుంటూంది. విమల పెళ్ళి

చెడి కొడుకులకు బుద్ధి చెప్పాలన్న పట్టుదలలో ప్రయత్నిస్తాడు. అంతలో ఆ అవకాశం వచ్చినా కట్నం ఎక్కువగా ఇవ్వాలేదన్న మిషతో విమల పెళ్ళి ఆగిపోతుంది. నిజాయితీ పరుడైన ఒక ప్రభుత్వోద్యోగి రిటైరయిన తరువాత కష్టాల కడలిలో మునిగిపోయి ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులనెదుర్కొంటాడో ఇతని పాత్ర చిత్రణ ద్వారా తెలియజేశారు రావిశాస్త్రి.

**చిలకల ఆంజనేయదాసు:-** ఇతన్ని చిలకలదాసు అంటారు. 14వ ఏటనుండే చదువు మానేసి మేనకా, తిలోత్తమ లాంటి బూతు పుస్తకాలు చదివేవాడు. ఇంజనీరుగారి అమ్మాయి సరళని ప్రేమించిన దాసు కట్నం లేకుండా పెళ్ళి చేసుకుంటానని చెప్పి ఆమెను గర్భవతిని చేసి పెళ్ళి చేసుకోకుండా వదిలేస్తాడు. తనను విశ్వాసపాత్రుడిగా ఉంటూ సరళ విషయంలో మధ్యవర్తిత్వం నడిపిన కనకరాజును పోలీసులు తీసుకెళ్ళడానికి కారణమవుతాడు. చిన్నతనం నుండీ బాధ్యతారహితంగా తిరిగిన చిలకల దాసు సినిమా వాతావరణంలో, ప్రేమ పిచ్చోళ్ళనున్న యువతకు ప్రతినిధి లాంటివాడు. అందిన దాన్ని అందినంత అనుభవించడానికే ప్రయత్నించే రకం. చివరికి సరళ చెల్లెలు విమల చేతిలో చెప్పుదెబ్బలు తిన్న చిలకల దాసు పోలీసులకు డబ్బులిచ్చి తనమీద కేసు లేకుండా చేసుకుంటాడు.

**కనకరాజు:-** చిలకల దాసు స్నేహితుడైన ఇతను సరళ-దాసుల మధ్య ప్రేమ తెలిపి నడిపాడు. వారిద్దరికీ (సరళ-దాసులకి) వివాహం జరగాలని భావించి తాను చేతనయిన ఆర్థిక సహాయం కూడా చేస్తాడు. కానీ, చివరకు సరళను మోసం చేస్తున్నాడని గ్రహించిన కనకరాజు దాసుని బెదిరించి లొంగదీద్దామనుకున్నాడు. అయినా కుదరక పోవడంతో దాసుని కొట్టి పోలీసుల చేతికి చిక్కిపోతాడు. ఆ సమయంలో కనకరాజు సరళతో- "సరళమ్మా తల్లీ నన్ను క్షమించమ్మా! దొంగలంజకొడుకు ఇంత దగుల్బాజి లంజకొడుకు అవుతాడనుకోలేదు తల్లీ! ఉత్తరాలందిచ్చి నేను పాపం చేసేసేనే తల్లీ! నన్ను క్షమిం-చు తల్లీ! (పు. 23)" అని పట్టు లేని చేసిన తప్పుకు పశ్చాత్తాప పడ్డాడు. దాసుడికి భక్తుడిగా ఉండాలనుకొని చివరికి సేవకునిగా మిగిలిపోయిన పాత్ర కనకరాజు.

**విమల చిన్న బావ:-** ఇతను విమల చిన్నక్క భర్త. 40 ఎకరాల మాగాణి, మేడ, రెండు పిండి మిల్లులున్నాయి. విమలను కూడా రెండవ భార్యగా చేసుకోవాలనుకుంటాడు. ఆ ఉద్దే-శంతోనే సరళ దహన సంస్కారాలకి సహాయం చేస్తాడు. అలాంటి తన మనసులోని కోరికను విమలకు చెబితే- "ఈ రోజు నేను దాసుకు చెప్పిన మాటాడే నీకు అక్కడ మా బావ చెప్తుంది. మా అక్క కూడా నాలాంటిదే సరళలాంటిది కాదది (పు. 29)" అని అంటుంది విమల. మరదలు చేతిలో చెప్పు దెబ్బలు తిన్నంతగా భావించి అవమాన

భారంలా ఇంటికి వెళ్ళిపోలాడు. స్థిర, చరాస్తులు కలిగియున్న ఇతను ఫ్యూడల్ భావాలు ప్రతినిధిగా కనిపిస్తాడు.

**వరహాలు:** ఇతను శేషారావు పెద్దకొడుకు. మెట్రిక్యులేషన్‌లో డబ్బులిచ్చి మార్కులు వేయించుకుని పాసయిన ఇతను ఇంటర్మీడియట్ ఫెయిలయినా తొప్పులతో చిన్న ఉద్యోగంలో చేరాడు. విమలతో పెళ్ళి నిశ్చయమైతే కట్న కానుకలు కూడా మాట్లాడుకుంటాడు. 23 సం||లు వచ్చినా తండ్రి ఎవరి మెడలో తాళి కట్టమంటే వాళ్ళ మెడలోనే కడతాడు. వద్దంటే ఊరుకుంటాడు. తండ్రి చాటు కొడుకు. పెళ్ళిపీటల మీద కూర్చొని తాళికట్టే సమయంలో పూర్తి కట్నం ఇవ్వలేదని పేచీపెట్టే తండ్రిమాటను కట్టుబడి తాళికట్ట నిరాకరించాడు. విమల చేతిలో దెబ్బలు తిని ; ఆమె మెడలోనే తాళి కట్టించుకొని అవమానాల పాలయ్యాడు.

**శేషారావు:-** మున్సిపల్ శానిటరి ఇన్‌స్పెక్టర్ అయిన శేషారావు ధైర్యంతో లంచాలు పుచ్చుకోగలడు. ఇచ్చిన వాడికి ధైర్యంగా సహాయం చేయగలడు. ముగ్గురు కూతుళ్ళను (ప్రజాధనంతో) పెళ్ళిళ్ళు చేశాడు. కాని కొడుకులు (ముగ్గురు) మాత్రం చదువుకోకుండా చెడు అలవాట్లకు లోనయ్యారు. పెద్దకొడుకు వరహాలుకు పెళ్ళి జరగదనుకున్న ఇతను అనుకున్న కట్నం అయినా విమలతో పెళ్ళి నిశ్చయం

చేస్తాడు. కాని, అల్లుడుకూడా సర్వప్రేమ వాత్సల్యాన్ని సొంతగా చూపించి కట్నం ఆరునెలలవరకూ పెంచుతాడు. చివరికి ఒప్పుకున్న కట్నం పూర్తిగా ఇవ్వలేదని పెళ్ళి పీటలమీదనున్న పెళ్ళిని అర్థాంతరంగా ఆపుచేయించిన దుష్టస్వభావి.

**సుందరమూర్తి:-** మునిసిపల్ ఆఫీసులో మేనేజర్‌గా పనిచేసి రిటైరయ్యాడు. విమల తండ్రికి స్నేహితుడైన ఇతను లంచాలు పుచ్చుకొనేవాడే కాని, ఎవరినీ ఇంత ఇవ్వమని పీడించలేదు. అందుకే ఇతనికి మంచివాడనే పేరుంది. విమల పెళ్ళి విషయంలో రంగప్రవేశం చేసి విమలతండ్రికి సహాయం చేయడానికి ప్రయత్నిస్తాడు. కాని. శేషారావు ఒప్పుకోక పోవడంతో విమల పెళ్ళి ఆగిపోతుంది. లంచం తీసుకున్నా, మంచి మనసున్న వ్యక్తిగా పేరుతెచ్చుకున్న సుందరమూర్తి మానవతాలక్షణాలు కలిగిన వాడిగా చిత్రించారు రచయిత.

**రామచంద్రయ్య (బంగారుబాబు బావ):-** ఇతను ఎలిమెంటరీ స్కూల్లో టీచరు. జీతం చాలా తక్కువ. ఉదాత్త గుణం కలవాడు. పిత్రార్జితంగా వచ్చిన ఆస్తి పెంకుటిల్లు తప్ప మరేమీ లేదు. మామగారి మరణంతో సవతి తల్లిని తెచ్చి చేయకుండా వారి కుటుంబ బాధ్యతలను స్వీకరించాడు. భార్యామరణానంతరం మళ్ళీ వివాహం చేసుకున్నా మరదలు బావమరిదిపై ఆత్మీయతను కలిగియుంటాడు.

చివరికి బంగారు బాబు బంగారయ్యగా మారిన తర్వాత అతను చేసే వ్యాపారంలో సహాయపడేవాడు. విమలా బంగారయ్యల వివాహానికి కారణమయ్యాడు. ఎన్నో ఉత్తమ సుగుణాల కల రామచంద్రయ్య మంచితనానికి మారుపేరుగా నిలిచిపోయాడు.

**ధనాల వజ్రం:-** హాస్పిటల్లో వార్డు బాయ్ అయిన ధనాల వజ్రం అవినీతి పరుడు. వచ్చిన రోగుల దగ్గర లంచాలు తీసుకుంటాడు. కానీ, విమల అంటే భయపడేవాడు. బంగారయ్యకు విమల వివరాలు చెప్పినందుకు కూడా లంచం తీసుకుంటాడు. బంగారయ్య గురించి కూడా విమల దగ్గర గొప్పగా చెప్పేవాడు. ఇద్దరు భార్యలు, అధిక సంతానం కల ధనాల వజ్రం ఇతరులకు కబుర్లు చెప్పి కూడా డబ్బులు లాగడంలో నేర్పరి.

**సుకుమారం:-** సుకుమారం D.S.P గా ఉన్నప్పటి నుండీ బంగారయ్యకు సహా-యం చేస్తుండేవాడు. ఈ సుకుమారం సూర్యారావు హెడ్డుకి దూరపు బంధువు. బంగారయ్య నౌకరు చేసిన రోజుల్లో ఇతర నేరస్థులపై ఇన్‌ఫార్మర్‌గా ఉండేవాడు. సుకుమారం - బంగారయ్యల మధ్యనుగల స్నేహం చాలా పాతది. రంగాకేంపు కౌసల్య కూడా బంగారయ్యకు సహాయం చేస్తాడు. విమల మరణించిన తర్వాత అఖిలపూర్ణానందగా ఆమె వ్రాసిన

ఉత్తరం వల్ల తప్పుని సరి పరిస్థితుల్లో బంగారయ్యను అర్థం చేస్తాడు. స్నేహానికి విలువనిచ్చే మనిషిగా కనిపించినా అవసరమైతే తన విద్యుక్తధర్మానికి నీళ్ళు వదిలే వాడిగా కనిపిస్తాడు సుకుమారం.

**సత్తరకాయ:-** సత్తరకాయ అసలు పేరు 'సీతారాం'. మొదట అందరూ ఇతన్ని 'సత్తర కాయ' అని పిలిచేవారు. మొదటినుంచీ బంగారయ్యతోనే (బంగారంగాడిగా వున్నప్పటి నుంచీ) ఉండడం వలన "సీతారాం"గారు అయ్యాడు. బంగారయ్య వ్యాపారం చూసుకుంటూ డబ్బుసంపాదించాక ఊరసెంటర్లో లాడ్జింగ్ హౌస్ కట్టించాడు. ఇది మొదట బాలికల హౌస్‌గా ఉండేది కాని, అలనాటి 'మహారాదాల హౌస్' గా మారిపోయింది. బంగారయ్య సహాయంతో బ్యాంకులోను తీసుకొని నాలుగు టాక్సీలను నడు-పుతున్నాడు. మున్సిపల్ కౌన్సిలర్ గా ఎన్నికయి పేరున్న పెద్దమనిషిగా మారి-పోయాడు. బంగారయ్య విమల పెళ్ళి విషయంలో తనవంతు సహాయం చేస్తాడు. మొదట రౌడీషీటర్ గా జీవితాన్ని ప్రారంభించిన 'సత్తరకాయ' క్రమంగా రాజకీయ నాయకుడి దాకా ఎదిగిపోయాడు. నేటిసమాజంలో సత్తరకాయ(సీతారాం గారు)లాంటి రాజకీయనాయకులే అధికంగా వున్నారు. ఈ విషయాన్నే సత్తరకాయ పాత్ర ద్వారా తెలియజేశారు రావిశాస్త్రి.

**రంగాకేంగు:-** ఇతని అసలు పేరు రంగారావు. శేషారావు కొడుకు. విమల చేతిలో అవమాన పడిన వరహాలు తమ్ముడు. ఇతను కూడా ఆ సందర్భంలోనే విమల చేతిలో తన్నులు తిన్నాడు. చదువు సంధ్యలు లేకుండా జులాయిగా తిరుగుతూ గూండా (రౌడీషీటర్)గా మారిపోయాడు. తన అన్నని అవమానపరచిన, తన గుండెల మీద తన్నిన విమలని చంపాలన్న పట్టుదలతో వుంటాడు. చివరికి విమలను చంపాలన్న ప్రయత్నంలో బంగారయ్యను బండరాయితో గాయపరచి పోలీసుల చేతికి చిక్కిపోతాడు.

**సిత్రక్కేగాడు:-** ఇతని అసలు పేరు అప్పలస్వామి. 14 ఏళ్ళ వయసొచ్చినా చూడడానికి ఆడపిల్లమాదిరిగా వుంటాడు. ఎప్పుడు ఎక్కడ దొంగతనం చేయాలో నిర్ణయించే కీలకమైన వ్యక్తి ఇతను. ఇతను బంగారం గాడి ముఠాలోని వ్యక్తి. ఒకసారి తన పిన్నమనితో చీరపేట్లోలని షాపులో దొంగతనం చేసి పట్టుబడ్డాడు. అప్పుడక్కడున్న పోలీసులు, షాపువాళ్ళు కలిసి బాగా కొట్టి హింసించారు. ఆ హింసలోనే మరణించాడు.

**నారాయణా:-** ఇతని అసలు పేరు 'నారాయణస్వామి' కానీ. అందరూ నారాయణా అనే పిలుస్తారు. దొంగవాళ్ళ వ్యాపారం లాగా ప్రముఖ సూత్రధారి ఇతనే.

పోలీసుల సహకారంతో బంగారయ్యతో కలిసి దొంగనోట్ల వ్యాపారాన్ని విరివిగా కొనసాగించారు. ఎంతోమంది అమాయకులను, పేదవాళ్ళ వీధిలో పడేట్లు చేసి అధిక మొత్తాన్ని సంపాదిస్తాడు నారాయణ.

**సింహపాలెం ప్రెసిడెంటు**:- సింహపాలెం గ్రామానికి ప్రెసిడెంటు అయిన ఇతని అసలు పేరు పర్వతాలు. సమితి ప్రెసిడెంటు కావాలన్న కోరిక అమితంగా ఉండేది. సమితి ప్రెసిడెంటు కావాలంటే డబ్బు ఎక్కువగా ఖర్చుపెట్టాలి. కాబట్టి ఏవిధంగానైనా డబ్బు సంపాదించాలనే పట్టుదల అతనిలో అధికమైంది. దొంగ నోట్ల వ్యాపారం జోరుగా సాగుతోందని తెలుసుకొని 50 వేల రూ॥లతో లక్షా 50 వేల రూ॥లు సంపాదించాలనుకుంటాడు. దాని కోసం అనేక అబద్ధాలు పలుకుతాడు. బైరాగి నాయుడు మాటలు విని అత్యాశకు పోయి 50 వేల రూ॥లు నష్టపోయి, లక్షా యాభై వేల దొంగనోట్లు (చిత్తుకాగితాలతో) తో పోలీసుల చేతికి చిక్కి-పోతాడు.

**బైరాగి నాయుడు**:- పేరుకు నాయుడే కాని బతుకు మాత్రం బైరాగి అయిన ఇతనికి ఒకటి ఎకరం మెట్టభూమి మాత్రమే ఉంది. మరో రెండెకరాలు కౌలుకి చేస్తున్నాడు. కాని, పంటలు సరిగా పండక పోవడంవల్ల భార్యాబిడ్డలకి సరియైన తిండిపెట్టడమే కష్టంగా ఉండేది.

అలాంటి భైరాగి నాయుడికి కర్రిపంతులు ఆశకల్పించి ఉన్న ఆస్తిని పోగొట్టుకునేలా చేస్తాడు.

**కర్రిపంతులు:-** 35 సం॥ వయసున్న ఇతని పళ్ళు మిరియాల పళ్ళలాగా ఉండడంవల్ల మిరియాల పంతులనే పేరువచ్చింది. ఎక్కడా స్థిరంగా ఉద్యోగం చేయడు. ఎక్కడా అవకాశమంటూ లేదు. ప్లీడరు గుమాస్తా, చార్టర్ఖండ్ కంపెనీ గుమాస్తా, సినిమా హాల్లో టికెట్లు అమ్మడం, కోమటికొట్లో గుమాస్తా ఇలా ఎన్నో ఉద్యోగాలు చేశాడు. ఎక్కడ ఉద్యోగం చేసినా 'డబ్బు స్వాహా' చేయడం అతని ప్రవృత్తి. అందుకే అపఖ్యాత పురుషుడయ్యాడు. ఉచితంగా వస్తే ఏదయినా వదలడు. దొంగనోట్ల వ్యాపారంలాగా ఐదువేల రూ॥ల ఒక్కపాత్రని తీసుకొచ్చి అందులో నాలుగువేలు వాటా తీసుకొని భైరాగి (భైరవం) బాకీ తీర్చి ఉంపుడుగత్తెను పోషిస్తుంటాడు చేయించిన ఘనుడు ఈ కర్రిపంతులు. చివరికి భైరాగిలాంటి వాడయిన భైరాగినాయుడ్ని కూడా ఈ ఊబిలోకి లాగి అతన్ని సర్వనాశనం చేస్తాడు.

**బంగారుబాబు చిన్నబావ:-** చిన్ననాటినుండి చదువు సరిగా చదువుకోలేకపోయినా ఆస్తిపరులం, ప్రేమలక్షణాలు లేకుండా పెరిగి దుర్మార్గుడయ్యాడు. చివరికి బళ్ళల మూర్ఖంగా ఉద్యోగానికి చేరి చిరపరిచితంగా ఉద్యోగం పోగొట్టుకుంటాడు.

తాగుడుకు, బీడీలకు డబ్బులు దొరక్కపోవడంతో బంగారుబాబు చెల్లెల్ని నమ్మించి ఆమె మీద బంగారం తీసుకొని మాతలగా వాడేస్తాడు. చివరకి పోలీసుల చేతికి చిక్కి శిక్షననుభవిస్తాడు.

**విమల అన్నలు:-** తండ్రి సంపాదనతో చదివి ప్రయోజకులై పెళ్ళిళ్ళు చేసుకుంటారు. నలుగురు చెల్లెళ్ళ బరువు బాధ్యతలు తమ మీద పడకుండా ఉద్యోగాలు చేస్తుంటూ వేరు కాపురాలు పెడతారు. తమ తండ్రి అందరు ఇంజనీర్లమాదిరిగా లంచాలు తీసుకొని, డబ్బు సంపాదించకుండా తమని బీదవారిగా ఉంచాడని విశ్వసకోపం. తాతల నాటి భూమి అమ్మకంలో మునసబు, కరణాలతో కుమ్మక్కై తండ్రికి ద్రోహం చేసి తలపెడ్తారు. విమల వివాహ విషయంలో తండ్రిని తొందర పడవద్దని బోధ చేస్తారు. తల్లి మరణ వార్త తెలిసి వచ్చి! అంత్యక్రియలు చాలా నిరాడంబరంగా జరపడానికి ప్రయ-త్నిస్తారు. చివరకి తమ ఆఫీసు సొమ్ము కాజేసి వాడుకొని పోగొట్టుకున్న తరుణాల విమల ఇంట్లో తెలియకుండా బంగారయ్య దగ్గరకొచ్చి సహాయాన్ని పొందుతారు. వీరిద్దరూ నకిలీ జీవితాల స్వభావాన్ని కలిగియుంటారు. అవకాశవాదంగా ప్రవర్తిస్తారు. ఏ ఎండకా-గొడుగు పట్టే మనస్తత్వం గలవారు. అందుకే వీరిని బంగారయ్య దగ్గరకొచ్చినపుడు 'నక్కల్లాగా' ఉన్నారని వాళ్ళ స్వభావాన్ని బయటపెడతాడు రచయిత.

**విమల:-** ప్రస్తుత సమాజంలో మహిళలు అనునిత్యం ఎదుర్కొనే సమస్యల-న్నింటినీ ప్రదర్శభావాలలో ఎంతో ధైర్యంగా ఎదుర్కొంటూ భావిస్తూ వారికి ప్రతినిధిగా విమల పాత్రను చిత్రించినట్లుగా కనిపిస్తోంది. విమలను కేంద్ర బిందువుగా చేసుకొని మిగిలిన పాత్రలన్నీ చిత్రించబడ్డాయి.

విమల చిన్నతనం నుండే ఎంతో ధైర్యంగా ప్రవర్తించేది. తన చిన్నక్క సరళ చిలకలదాసు చేతిలో మోసగించబడి మరణించిందని తెలియగానే అతనింటికి వెళ్ళి అందరూ చూస్తుండగానే చెప్పులతో కొట్టి వస్తుంది. సరళ దహనసంస్కారాలకి వచ్చిన చిన్నబావ తన కోరికను తెలియజేయగానే, విమల "... మా చిన్నక్క నాకు అక్క కదా, సరళలాంటిది కాదది. నాలాంటిదే. నీ ఈ సంగతి తెలిసిన లాయర్ వెంకు దాసుకి చేసిన మర్యాదే మా చిన్నక్క నీకూ చేస్తుంది. అంచేత వేగిరం వెళ్ళు. అదిగో తలుపు. ఎండగా ఉంది. నువ్వు సుకుమారుడివి. అంచేత ఎడం పెరిగితే తిరుగు అక్కడ దక్కాలు దాయనలాయి (పు. 29)" అని బావకే బుద్ధి చెప్పి పంపేస్తుంది.

ధీరస్వభావం కల విమల తన తండ్రులను మరణాశోకం నుంచి మళ్ళించి నజాబాటికి అలవాటు చేయించింది. భర్తృక్షారం పాసయిన అయిదారొక్క పిల్లలకి బడి పెట్టింది. తనకే వివాహం చేయగలిగితే తన అన్నలూ చెంప దెబ్బలూ ఉంటుందని భావించిన

తండ్రి తెచ్చిన సంబంధాన్ని ఒప్పుకొని పెళ్ళిపీటల మీద కూర్చుంది. కాని, ఆ పెళ్ళికొడుకు తండ్రి పూర్తి డబ్బివ్వనిదే పెళ్ళి జరగదని, తాళికట్టడని పట్టు పట్టడంలో కొద్దిసేపు ఆలోచించిన విమల పెళ్ళికొడుకు చెంపమీద కొట్టి, అతని చేతిలోని 'తాళిని' లాక్కొని అతని మెడలోనే గలగలా కట్టేసి – "నువ్వు నాకు మొగుడిగా ఉండలేవు. అంతేకాదు ఇకమీదట కనీసం నా పెళ్ళాంగా అయినా బతుకు, ఫో! (పు. 51)" అని అతణ్ని వెనక్కి తోసేసి ఇంటికి వెళ్ళిపోయింది. ఆ తర్వాత నర్సుగా కొత్త జీవితాన్ని ప్రారంభించిన విమల ఆసుపత్రిలోని డాక్టర్ల దగ్గర నుండి అటెండర్ల దాకా తన పేరు వింటే చాలు హడలిపోయేట్లు చేస్తుంది. 'నిజాయితీకి మారు పేరు విమల' అన్న పేరు సంపాదించింది. అక్కడే (ఆసుపత్రిలోనే) పరిచయమైన బంగారయ్యతో వివాహమవుతుంది విమలకు.

బంగారయ్య పాత జీవితాన్ని తెలుసుకున్న విమల అతణ్ని పాపాల నుండి విముక్తుణ్ని చేసి కొత్త జీవితం ప్రారంభించేలా చేస్తుంది. తన భర్త సంపాదించిన నల్లధనం గురించి పై అధికారులకి తెలియజేస్తుంది. అంతవరకూ ఏ బంగారం కోసం నేరమయ జీవితాన్ని ఆశ్రయించాడో ఆ బంగారమే విమలను బలితీసుకుంది. విమల కూడా తండ్రిమాదిరిగానే నిప్పురవ్వ, వజ్రపుతునక, నిర్మలాకాశమూను.

**సరళ:-** ఈ సరళ విమల చెల్లెలు. చూడటానికి ఈమె గాజు బొమ్మలా చాలా అందంగా ఉంటుంది. ఈమె మనసు కూడ వెన్నపూస లాంటిది. "గాజు బొమ్మల్ని భద్రంగా చూసుకోవాలి. లేకపోతే అవి విరిగిపోతాయి, పగిలిపోతాయి. అందులోనూ మంచిమనసున్న ఆడపిల్లలు గాజుబొమ్మలైతే వాళ్ళని మరి జాగ్రత్తగా చూసుకోవాలి (పు.12)" అని రచయిత సరళ స్వభావాన్ని తెలియజేస్తాడు. కాని, ఆమె తండ్రి సరళను ఆవిధంగా చూసుకోవడానికి అవకాశం లేకపోయింది.

తండ్రి తనకు కట్నం ఇచ్చి పెళ్ళిచేయలేడని గ్రహించిన సరళ తాని కట్నం లేకుండా పెళ్ళి చేసుకుంటానన్న చిలకల దాసుని నమ్మి అతనితో వెళ్ళిపోయింది. అక్కడ కొంతకాలం తర్వాత చిలకలదాసు తనని పెళ్ళిచేసుకోకుండానే గర్భవతిని చేసి వదిలివేస్తే, సముద్రంలో దూకి మరణిస్తుంది.

16 ఏళ్ళ వయసులో ఊహల్లో విహరించిన సరళ చిలకల దాసుని వివాహమాడితే తండ్రి బరువు తగ్గుతుందని గ్రహించి, ఆవేశంతో వయసు తెచ్చిన ఉద్రేకంలో అతని మాటలు నమ్మి మోసపోయింది. నేటి సమాజంలో టీనేజ్ వయసులో ఆవేశంలో కాలుజారే ఆడపిల్లలకు ప్రతీక సరళ.

**విమల తల్లి:-** విమల లాంటి మాదిరిగానే సాధుస్వభావం కల ఈమె ఉత్తమ గుణాల కోవెల. భర్తను సహకరిస్తూ, గయ్యాళితనం ఏమాత్రం లేకుండా గంపెడు పిల్లలతో ఆర్థిక భారంలో సతమతమయినప్పటికీ సంతోషంగా ఉండేది. ఉన్నదానిలోనే తృప్తి చెందేది. ఈమెకి అన్నానికి బియ్యం వేటలోనే రోజంతా ఖర్చయ్యేది. కూతురు సరళ మరణంతో మనోవ్యాధికి గురైన ఈమె విమల ఉపదేశంతో మనిషిగా మారుతుంది. చివరికి క్యాన్సరు వ్యాధితో మరణిస్తుంది.

**బంగారు బాబు తల్లి:-** బంగారు బాబుకి జన్మనిచ్చిన తల్లి వేముడు ప్లీడరు ఇంటిలోని వంటమనిషి కూతురు. చిన్ననాటి నుండి మూర్ఛ రోగంతో బాధపడేది. ఈ మూర్ఛ వల్లనే మొదటిసారి పీటల మీద పెళ్ళి ఆగిపోయింది. ఈ విషయం తెలిసి కూడా పెళ్ళి చేసుకుంటాడు బంగారు బాబు తండ్రి. మొదటి నుండీ ఈమె భర్తను చేదోడు వాదోడుగా వుంటూ వచ్చింది. ఆర్థిక ఇబ్బందుల వల్ల పుస్తెల-తాడు తాకట్టు పెట్టవలసి వచ్చినపుడు సంతోషంతో అంగీకరిస్తుంది. భర్త మరణంతో కూతురింటికి వెళ్ళిన కొద్దిరోజులలోనే నీళ్ళు తోడుతూ ఉండగా మూర్ఛ రావడంతో నూతిలో పడి మరణిస్తుంది.

**బంగారు బాబు అక్క:-** ఈమె మంచి అందగత్తే కాకుండా ఉత్తమురాలు కూడా. భర్తతో ఎంతో అన్యోన్యంగా ఉండేది. బంగారు బాబు మాటల్లోనే చెప్పాలంటే- "మా అక్క బావ సినిమా-సీతా సినిమా-రాముడులాగా చాలా అందంగా ఉండడమే కాక నిజ సీతారాముల్లాగా అనురాగంగా, అన్యోన్యంగా ఉండేవారు(పు. 57)" అని చెప్పడంవలన భార్యాభర్తలు ఎంత అన్యోన్యంగా ఉండేవారో మనకు తెలుస్తోంది. సవతి అత్తగారితో ఎలాంటి గొడవలు లేకుండా సర్దుకుపోయేది. తల్లి మరణిస్తే తనకు చేయించిన బంగారు గాజులు అమ్మి దానితో సంస్కారాలు చేయించింది. పెళ్ళై ఎనిమిది సం॥ అయినా సంతానం కలగక పోవ-డంతో ఎంతో మధనపడేది. అయితే ఓ సారి గర్భవతి అయిందన్న ఆనందంతో డాక్టరు దగ్గరకెళ్ళి పరీక్ష చేయిస్తే అది గర్భం కాదు కణితి అని తేలడంతో పెరట్లోని బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంటుంది.

# ఇల్లు

**సోమయాజులు:-** సోమయాజులు మున్సిపాలిటీ కౌన్సిలరు. ఆ వార్డు పరిధిలోనే ఉన్న చిట్టెమ్మ తన ఇంటి పన్ను తగ్గించుకోవడానికి సోమయాజుల్ని కలుస్తుంది. ఆవిధంగా పరిచయమైన సోమయాజులు చిట్టెమ్మ ఇంటికి తరచూ వెళ్తూ ఆమెతో సాన్నిహిత్యం పెంచుకొని ఆమె ఇంటిని సొంతం చేసుకోవాలనుకుంటాడు.

చిట్టెమ్మ ఇంట్లో చాలా కాలం నుండి అద్దెకుంటున్న అనంతం వాటాకి నెలకి రు. 60/లు మాత్రమే. అది గమనించిన సోమయాజులు ఇప్పుడయితే ఆ వాటాకి నెలకి రు.400/-లు అద్దె వస్తుందని చెప్పడంతో అనంతం వాటాకి రు.60/-లు నుండి రు.150/- లకి పెంచుతుంది. కానీ, అనంతం మాత్రం ఆమె కోరింది ఇవ్వనంటాడు. అప్పుడు సోమయాజులు చిట్టెమ్మను ఒప్పించి లాయరు ప్లీడర్ని మాట్లాడి నోటీసు ఇప్పిస్తాడు. ఆ తర్వాత కొద్ది రోజులకే గత ఆరు నెలలనుండి అద్దె చెల్లించడం లేదని, నోటీసు ఇప్పించినా ఇల్లు ఖాళీ చేయడం లేదని అనంతం మీద దావా వేయిస్తాడు.

చిట్టెమ్మ అనంతం మీద దావా వేసేటప్పుడు ఆమె

వద్ద డబ్బు తీసుకోవడంలో సోమయాజులు రు.2000/-లు అప్పుగా ఇస్తే, అయిన ప్రొనోటు రాసిస్తానంటుంది చిట్టెమ్మ. అప్పుడు సోమయాజులు లోపల మాత్రం విశ్వాసం కలగడానికి – " అయితే నువ్వు దొంగవా?..... ప్రొనోట్లు, దస్తావేజులు దగా చేసే మనుషులకి! అంతేకాని చట్టాలంటే పాపభీతి తెలియని చిట్టెమ్మకి కాదు (పు. 18)" అలా అంటే, ఆ మాటలకే ముచ్చట పడి పోయిన చిట్టెమ్మ సోమయాజులు ప్లీడరు చేత రాయించాలి, రాయించాలి తెచ్చి అన్నింటిమీదా సంతకం చేస్తుంది చిట్టెమ్మ.

సోమయాజులు చిట్టెమ్మ సంతకాలున్న ఖాళీ దస్తా-వేజు స్టాంపులమీద – చిట్టెమ్మ తన ఇంటిని రు.75,000 లకి అమ్మినట్లు, బయానాగా రు.22,000లు పుచ్చుకున్నట్లు నమ్మకమున్న లాయరు చేత 'క్రయపత్రం' రాయించుకుంటాడు. కాని, ఎదురు ఆరోగ్యం వరకు ఆమెకు సహాయం చేద్దామని అనుకొని అనంతం ఇల్లు ఖాళీ చేయించే విషయంలో తన ప్రయత్నాన్ని విరమించుకోడు.

అయితే! కొద్దిరోజుల తర్వాత చిట్టెమ్మ ఇంటికే మేస్త్రి గవరాజు, నోట్లకామనోహరం ఇద్దరూ వచ్చి వెళ్ళడం గమనించిన సోమయాజులు

వెంటనే వెళ్ళి చిట్టెమ్మని అడిగితే 'లక్ష రూపాయలకి' ఇల్లును అమ్మమంటున్నాడని చెప్తుంది. అప్పుడు సోమయాజులు పంచ్వలి విషయంలో ముందే తొందరపడటం మంచిదని గ్రహించి ఇటు చిట్టెమ్మకూ అటు సోపికా మనోహరానికి ప్లీడరు నోటీసులు పంపిస్తాడు. త్రిలోచన్ సోమయాజులు చిట్టెమ్మకి వచ్చిన ఉత్తరాన్ని పోస్టుమాన్ దగ్గర్నుండి తీసుకొని DSP చిట్టిబాబు దగ్గరకెళ్ళి తనకు సహాయం చేస్తే, నీకూ సహాయం చేస్తానని చెప్తాడు. అప్పుడు సరేనని చెప్పిన చిట్టిబాబు చిట్టెమ్మ ఇంటికి మూడో వాటా కింద మార్చి సోమయాజులకిచ్చి, ఒక వాటా సోపికా మనోహరానికి మరోవాటా తన అల్లుడి పేరుమీద రాయించుకుంటాడు.

చిట్టెమ్మను మోసం చేసి పూర్తిగా ఆస్తి కాజేయాలనుకున్న సోమయాజులు D.S.P. చిట్టిబాబు చేతిలో మోసగించబడ్డాడు. ఇలాంటి నయవంచకులయిన సోమయాజులెందరో మనకి సమాజంలో అనునిత్యం దర్శనమిస్తూనే ఉంటారు. స్థానిక రాజకీయాలలో అధికార స్థానాలలో ఉన్న వాళ్ళు, తమ పాలనాపరిధిలో ఉన్న ఓటర్లయిన ప్రజలను సహాయపడుతున్నట్లు నటిస్తూనే స్వప్రయోజనాన్ని కాపాడుకునే వారికి ప్రతినిధిగా చిత్రించబడ్డాడు.

**అనంతం:-** అంతులేని పేదరికాన్ని కలిగిన అనంతం (ప్రభుత్వ) ఆస్పత్రిలో గుమాస్తా ఉద్యోగి. వార్డుల్లో పనిచేసే డాక్టర్ల చీటీల మీద నర్సులకి మందులివ్వడం ఇతని పని. ఇతనికి భార్యా, ఇద్దరు కూతుళ్ళూ, ముసలి తండ్రి ఉన్నారు.

అనంతం ఎంత పేదవాడో అతని భార్య శాంతమ్మ తన దూరపు బంధువులతో అన్నమాటలు వింటే బాగా మనకి తెలుస్తుంది. "... లక్ష కాదు, యాభై వేల రూకలు పోస్తే, కాంతమ్మని ఎవరైనా కళ్ళకి అద్దుకొని పెళ్ళిచేసుకుంటారు ది. కానీ, ఈ పేదవాని ముండాకొడుకు - "మొగుడు విధవ" - ప్రేమ నేల మీద పడితే నాలుకతో నాకేస్తాడు. పిట్టనే ఎవరైనా భోజనం పెడతామంటే లక్షణం బ్రాహ్మడు కారైనా లేచిరాలేని పోగలడు - "ముష్టి చచ్చిన విధవ! మందుల ఉద్యోగంలోను మరో ఉద్యోగం చెయ్యలేడు. చాలా కాదు, వాలా కాదు. పండగలకి వచ్చినప్పుడైనా పండుగెద్దులా కోలుచుకోడు. ఈ పిరికిగెద్దుని చూసి ఇతర వాళ్ళు మహారాజులైపోతారని భయం - ముష్టి ముండాకొడుకు! (పు.7)" అని సాక్షాత్తూ సింగరాజు లింగరాజుగారికి తమ్ముడు నా ఇంటి మొగుడు అని చెప్పుకుంటుంది అనంతానికి.

ఆరు నెలల క్రిందట నెలకి రూ. 60/- లకి నాలుగు

గదుల్లో అద్దెకు దిగిన ఆనంతం ఇప్పటికీ అదే అద్దె చెల్లిస్తున్నాడు. అది సోమయాజులు చెల్లెమ్మకి నాలుగు గదులకే రూ.400/-లు అద్దెవస్తుందని చెపితే 400/-లు కాకుండా రూ.150/-లకి పెంచుతుంది. కాని ఆనంతం మాత్రం 75/- రూపాయలకంటే ఎక్కువ ఇవ్వనంటాడు. అప్పుడు చెల్లెమ్మ సోమయాజులు సహాయంతో కోర్టు నోటీసు ఇప్పించడం, దావావేయడం జరుగుతుంది. అయినా ఆనంతం అద్దె పెంచకుండా, ఇల్లు ఖాళీ చేయకుండా తాను కూడా ప్లీడర్ని పెట్టుకుని కేసు వాదిస్తాడు. ఇలా చేయడం వల్ల ఇద్దరికీ ఖర్చులవ్వు మరేం లాభం లేదు. ప్లీడర్లకి వందలయితే ఖర్చు చేస్తాడు కాని, అద్దెమాత్రం పెంచడు. పెద్ద కూతురికి వయసు వచ్చినా ఉద్యోగం చేయిస్తాడు కాని ఆమెకి మాత్రం పెళ్ళి చేయడు. ఆఫీసుల లోనకు రావాల్సిన కమీషన్ మామూలుగానే వస్తుంది.

చివరికి ఆనంతం ఇల్లు ఖాళీ చేయించడానికి కోర్టు నుండి మనుషులు రావడం, వాడికి ఆనంతం భార్యకి మధ్య ఘర్షణ జరగడం, అప్పుడే చెల్లెమ్మ మొగుడు అరుణప్రకాశం వచ్చి ఇద్దరి మధ్య సంధి కుదిర్చి 150/- రూ.కి అద్దె ఒప్పించడం జరుగుతుంది.

**అరుణప్రకాశం:-** అరుణ ప్రకాశం వెంకటలక్ష్మికి చిన్న కొడుకు. చిట్టెమ్మ మేనల్లుడు. ఇతను పుట్టకముందే తండ్రిని పోగొట్టుకున్నాడు. చిన్నతనం నుండి మేనత్త (చిట్టెమ్మ) ఇంట్లో ఉండడం వల్ల అరుణ్ అంటే చిట్టెమ్మకు ప్రేమ. ఇతను మెట్రిక్యులేషన్ చదువుతున్నప్పుడు అన్న 'ఉదయభాస్కరం' "ఇది దొంగల రాజ్యం అమ్మాయీ!" అని చెప్పి అడవుల్లోకి వెళ్ళిపోయాడు.

అరుణ ప్రకాశం మెట్రిక్యులేషన్ చదివే వరకూ చాలా చలాకీగా ఉండేవాడు. కాని, అన్న ఇల్లు వదిలి వెళ్ళిపోయాక చాలా గంభీరంగా మారిపోయాడు. తను కూడా తన పుస్తకాలతో పాటు అన్న చదివిన పుస్తకాలు కూడా చదివేవాడు. కాని, ఇతను ఉదయభాస్కరం లా అడవుల్లోకి వెళ్ళలేదు. కాని ఉద్యమానికి తన వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాడు. అరుణ B.Sc ఆఖరు సం॥లో వాళ్ళకి కొన్నాళ్ళకు వ్యాధి వస్తే రాయవెల్లూరు వెళ్ళి ఆపరేషన్ చేయించినా లాభంలేక తల్లి మరణిస్తుంది.

అరుణ ప్రకాశం రాయవెల్లూరులో ఉన్నప్పుడే చిట్టెమ్మకి ఉదయభాస్కరం నుండి ఉత్తరం రావడం దాన్ని సోమయాజులు తీసుకొని DSP చిట్టిబాబుకిస్తాడు. అందువల్ల నక్సలైట్ల

పథకాన్ని తెలుసుకున్న చిట్టిబాబు పోలీసు బందోబస్తును గట్టిగా ఏర్పాటుచేసి ఇద్దరు నక్సలైట్లను చంపుతాడు. నక్సలైట్ల పథకం దెబ్బ తినడమే కాకుండా ఇద్దరు నక్సలైట్ల మరణానికి అరుణాప్రకాశే కారణమని భావించి అతన్ని తీసెయ్యాలని ప్రయత్నించగా అతని లోపమేమీ లేదని తెలుస్తుంది. చివరికి అరుణాద్వారా తల్లి మరణవార్తను తెలుసుకున్న ఉదయభాస్కరం తమ్ముడికి రెండు మార్గాలను సూచించి ఏ మార్గం కావాలో ఎంచుకోమ్మని వెళ్ళిపోతాడు. కాని, అరుణాప్రకాశం మాత్రం జానకిరాణిని పెళ్ళిచేసుకొని ఒక ట్యుటోరియల్ కాలేజీని స్థాపించి సమాజంలో మేధావి వర్గంగా ఉంటూనే విప్లవోద్యమానికి తన వంతు కర్తవ్యాన్ని నిర్వహించవచ్చని నిశ్చయించుకొని పొలిటిక్స్‌ని కొనసాగించడానికి పూనుకుంటాడు.

**ఉదయభాస్కరం**:- ఆర్థికంగా బాగా చితికిపోయిన కుటుంబంలో జన్మించిన ఉదయభాస్కరం చిన్నతనంలోనే తండ్రిని పోగొట్టుకున్నాడు. తల్లి వెంకటలక్ష్మి కొంతమంది ఇళ్ళలో పాచిపని, వంటపని చేస్తూ డిగ్రీ వరకూ చదివిస్తుంది. కాని, డిగ్రీ పూర్తయినా ఏ ఉద్యోగమూ దొరకపోవడం స్నేహితులతో కలిసి తిరుగు ఉండడం వలన వాళ్ళతో పాటు తాను కూడా నక్సలిజంవైపు ఆకర్షితుడై నక్సలైట్లలో

చెరిపోలేరు. నేటి సమాజంలో డిగ్రీలు చదివినా ఉద్యోగాలు లభించక ఎంతో మంది నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారు. నిరుద్యోగ జీవితంలో విసిగి వేసారిన వారు వ్యవస్థపై తిరుగుబాటు చేసే కొందరు దోపిడీ దొంగతనాలు చేసే గూండాలుగా (వీధి రౌడీలుగా) మారిపోతే ఇంకొందరు రాజకీయనాయకుల దిగజారారు. మరికొందరు ఈ సామాజిక వ్యవస్థను కూకటి వేళ్ళతో పెకలించి సమూలంగా నాశనం చేసే మాలిన వ్యవస్థా నిర్మాణానికి ఉద్యుక్తులవుతారు. ఈ కోవకు చెందినవాడే ఉదయభాస్కరం.

ముఖ్యమంత్రిని చంపడానికి తాము వేసిన పథకం బెడిసికొట్టడమే కాకుండా ఇద్దరు కామ్రేడ్స్ ఎన్‌కౌంటర్ లో మరణించడానికి తన ప్రవర్తనే కారణమని భావించి తిరిగొస్తే అతని లోపమే లేదని తెలుస్తోంది. అప్పుడు తనవాళ్లు రాయబల్లూరిలా చనిపోయేముందు 'ఉదయం, ఉదయం' అని పలవరిస్తూ చనిపోయిందని తెలుసుకున్న ఉదయభాస్కరం కొద్దిక్షణాలు బాధపడి తరువాత — "అమ్మాయ్! అయితే! నీ మాట నమ్మలేకున్నాం.... ఆమె చెప్పినట్లు ఉంది. పొట్టకోసుకోక పోయినా.... సరే! సుఖంగా ఉండగలిగితే ఉండండి! ఆకాలం దాటి వెళ్తే

ఓ సంగ్రామం లేస్తుంది. ఒకరోడు బస్సు మార్గం చూపిస్తారు. ఇటువైపు మా దారి. మీకే సుఖం కావాలనుకుంటే ఆ దారి! ఇప్పుడు కష్టపడినా, అందరూ సుఖపడాలనుకుంటే మా దారి! మరి మేం వస్తాం! అలిగో ముఖం కడుక్కోడానికి ముంతెడు నీళ్ళు, ఇలిగో తాగడానికి ముంతెడు గంజి. మరి మేం వస్తాం (పు.82)" అని అమ్మాయి (అరుణా ప్రకాశంలో) చెప్పి వెళ్ళిపోవడం వల్ల, నక్సలైట్లు ఉన్మాదులూ, ఉగ్రవాదులూ కారని, సమసమాజ స్థాపనే వారి ధ్యేయమని ఉదయ భాస్కరం పాత్ర చిత్రణ ద్వారా తెలియజేసారు రావిశాస్త్రి.

**చిట్టిబాబు (D.S.P):-** మొదట పోలీసు డిపార్టుమెంటులో జవానుగా చేరిన చిట్టిబాబు D.S.P దాకా ఎదిగాడు. అలాగే ఇంకా ఒకటిన్నర సం॥ల సర్వీసుంది. A.S.P గా రిటైరవ్వాలని అతని చివరి కోరిక. అంతేకాకుండా బాగా డబ్బుసంపాదించాలన్న కోరికా వుంది. అందుకే దొంగలతో డబ్బు అక్కర్లేనివాడుంటూ వెడుని – "కష్టపడే వాడికే వాడి కష్టానికి ఫలితం డబ్బు కావాలి. మిగతావాళ్ళకి కష్టపడకుండా డబ్బుకావాలి. ఆ మిగతా వాళ్ళమే మనం! మనం అంటే మరెవరో కాదు – దొంగలం!!! (పు.60)" అంటూ

నేటి సమాజంలోని అసలు దొంగలెవరో స్పష్టంగా తెలియజేస్తాడు.

'శ్రమ పడే వాడికి వాడి శ్రమను తగిన ఫలితం వస్తే చాలు ఏ గొడవా చెయ్యడు. కాని మిగిలిన డబ్బంతా మనమే పంచుకోవాలి' అనే సిద్ధాంతం (ఫిలాసఫీ) చెల్లిబాబుది. ఇంతకు ముందే సి.బి.సి.ఐ.డి. బ్రాంచిలో ఉన్నప్పుడు పట్టుకున్న బంగారమంతా ఒక్కడే స్వాహా చేశాడనే నేరంతో సస్పెండ్ అయ్యాడు. మళ్ళీ, నెల తిరక్కుండానే స్పెషల్ బ్రాంచిలో ప్రమోషన్ పొందాడు. నేర్పుంటే చాలు ఎక్కడున్నా సంపా-దించవచ్చుని — "గంటలు కొట్టే వాడు లాగాలంటే పెద్ద తాకో దగ్గరా లాగ్గలడు, చిన్న తాకో దగ్గరా లాగ్గలడంటూ – ఊళ్ళో బాగా పులుసున్న బుర్రతిరుగుడు నాకొడుకూ ఎవడో కనిపెట్టడం, వాడి కొడుకే ఉగ్రవాదు-లకే వెనక దన్నుగా ఉన్నాడూ – కళ్ళు బాడువనక్కరలేదు. కొట్లో పడేస్తే చాలు! కావాలంటే కట్న కానుకలకి కొదవుండదు (పు. 61)" అని చెల్లిబాబు తాను స్పెషల్ బ్రాంచిలో ఉన్నప్పుడుకే డబ్బు ఏ విధంగా సంపాదించేది దాపరికం లేకుండా చెపుతాడు.

పైన చెప్పిన చెల్లిబాబు మాటలను బట్టి చూస్తే

పోలీసులు డబ్బు కోసం నేరం చేయని వాళ్ళపై కూడా నేరాన్ని ఎలా సులభంగా మోపుతారో తెలుస్తోంది. సోమయాజులు తెచ్చిన చిట్టెమ్మ కేసులో కూడా సోమయాజులు, మనోహరాచారి చిట్టెమ్మకి డబ్బు ఇప్పించి తాను డబ్బులు తీసుకుండా మూడో వాటా కింద తెంపేయాడు. సోమయాజులు ఇచ్చిన ఉత్తరం ద్వారా ముఖ్యమంత్రిని కాపాడి ఇద్దరు నక్సలైట్లని చంపి ASP గా ప్రమోషన్ పొంది తన చిరకాలవాంఛను నెరవేర్చుకుంటాడు.

**చిట్టెమ్మ:-** చిట్టెమ్మ అసలు పేరు సుందరమ్మ. పేరుకు తగ్గట్టే అందంగా ఉంటుంది. కాని, అమాయకురాలు. పెళ్ళయిన నాలుగేళ్ళకే భర్తను పోగొట్టుకుంటుంది. పిల్లలు లేరు. ఎవరూ లేని తనను తోడుగా తన ఆడపడుచు వెంకటలక్ష్మిని తన ఇంట్లోనే ఒక వాటాలా ఉంచుకుంటుంది. మరో వాటాలో ప్రభుత్వ ఆస్పత్రిలో గుమాస్తా ఉద్యోగి అయిన అనంతం అద్దెకుంటున్నాడు. నెలకి 60 రు.ల అద్దెతో ఆరు నెలలు గడిచాయి. ఇంటి పన్ను పెరిగింది కాని, అద్దె మాత్రం పెరగలేదు. ఆమె పెంచలేదు కూడాను.

పెరిగిన ఇంటిపన్నును తగ్గించుకోవడానికి తను వార్డు కౌన్సిలర్ సోమయాజులును కలుసుకొని తగ్గించుకుంటుంది. ప్రతిఫలంగా

పరిచయమైన సోమయాజులు అందంగా వున్న చిట్టెమ్మను, ఆమె ఇంటిని సొంతం చేసుకోవాలనే ఉద్దేశంతో చిట్టెమ్మతో చనువు పెంచుకున్నాడు. తక్కువ వడ్డీ వస్తుందని తెలుసుకున్న సోమయాజులు వడ్డీ పెంచమని చెప్పలేదు. చిట్టెమ్మ పెంచిన వడ్డీని ఇవ్వాలంటాడు అనంతం. అప్పుడు సోమయాజులు సలహామీదనే అనంతం మీద దావా వేస్తుంది. తన దగ్గర డబ్బులు లేకపోవడంతో సోమయాజులు దగ్గర రెండువేల రూపాయలు అప్పు తీసుకుంటుంది. ఆవిధంగా తనకు సహాయం చేస్తున్న సోమయా-జులమీద విశ్వాసం పెరిగిన చిట్టెమ్మ అతను తెచ్చిన ప్రోనోటు మీద, ఇతర కాగితాల మీదా సంతకాలు చేస్తుంది. వాటిమీద చిట్టెమ్మ తనకు 75,000/- రూ.లకు ఇల్లు అమ్మినట్లు, 22,000/- రూ.లు బయానా కూడా తీసుకున్నట్లు క్రయపత్రాన్ని రాయించుకుంటాడు సోమయాజులు. ఆవిధంగా సోమయాజులును గుడ్డిగా నమ్మి మోసపోతుంది చిట్టెమ్మ. చివరికి ఆ ఇంటిని లక్ష రూపాయలకి అమ్మి తన మేనల్లుడికి చెరొ ఇచ్చి శేష జీవితాన్ని కాశీలో గడపడానికి వెళ్ళిపోతుంది.

ఎవరినయినా సులభంగా నమ్మే ఒట్టి అమాయకురాలు

చిట్టెమ్మ. తప్పున్నా సరే క్షమించగలిగే మనస్తత్వం ఉన్న మంచి మనిషి. తల్లి కాలేక పోయినా మాతృ హృదయం కలిగి ఉన్న సహృదయురాలు. సాత్వికురాలైన ఈ చిట్టెమ్మ పాత్రను చాలా సహజంగా చిత్రించారు రచయిత.

**శాంతమ్మ:-** శాంతమ్మ చిట్టెమ్మ ఇంట్లో అద్దెకుంటున్న పిసినారి అనంతం భార్య. పేరుకు శాంతమ్మ అయినా అశాంతిని సృష్టిస్తుంది. పాలవాళ్ళు కూరలవాళ్ళు ఈవిడను 'లంకిణమ్మగారూ!' అని పిలుస్తారు. పైకి గయ్యాళిలా కనిపించినా ప్రస్తుత సామాజిక పరిస్థితులను అర్థం చేసుకునే తెలివితేటలున్నాయి. భర్త పిసినారితనాన్ని వ్యతిరేకిస్తుంది. చదువు రాకపోయినా లోకం పోకడ తెలిసిన మనిషి. ఇల్లు ఖాళీ చేయించడానికొచ్చిన కోర్టు మనుష్యులను ఎంతో నేర్పుగా ఎదుర్కొంటుంది. భర్త పిసినారితనమే ఈ పరిస్థితికి దారితీసిందని కోపంలో ఇతరులున్నారని చూడకుండా భర్తను కొట్టడానికైనా వెనుకాడదు. తన చిన్న కూతురు (జోస్యలక్ష్మి) చిన్న యుక్తవయస్కురాలైన అయినా ఒకర్ని ప్రేమిస్తుందని తెలుసుకొని సంతోషిస్తుంది. తన పిసినారి మొగుడు ఎలాగూ తమ పిల్లల పెళ్ళి చేయడని గ్రహించిన శాంతమ్మ చిన్నకూతుర్ని మనసులో మెచ్చుకుంటుంది. అదేవిధంగా పెద్దకూతురు కూడా ఎవర్నైనా ప్రేమిస్తే బాగుండునని బాధపడు-

యుంది కూడా. శాంతమ్మని గయ్యాళిగా కనిపించినా లోపల మంచిదయితే మంచిగానే ప్రవర్తిస్తుంది. ఆడది శాంతంగానే కాదు అవసరమైతే ఉగ్ర-రూపాన్ని కూడా ధరించగలదని నిరూపించింది.

**వెంకటలక్ష్మి:-** వెంకటలక్ష్మి చిట్టెమ్మకి ఆడపడుచు. భర్త, ఇద్దరు కొడుకులున్నారు. ఈమె భర్త తాగుడుకు అలవాటుపడి ఉన్న ఉద్యోగాన్ని పోగొట్టుకుంటాడు. అటువంటి పరిస్థితుల్లో కొడుకుని తీసుకొని చిట్టెమ్మ ఇంటికి వస్తుంది. అదే రోజు చిట్టెమ్మ తమ్ముడు చనిపోవడం, చిట్టెమ్మను తోడుగా ఉండేట్లు రావడం జరుగుతుంది. అక్కడే ఉంటున్నా, చిట్టెమ్మ వద్దంటున్నా పూర్తిగా ఆమె మీదనే ఆధారపడడం ఇష్టంలేక పాచిపని, వంటపని చేస్తూ జీవనం సాగిస్తుంది. కొన్నాళ్ళకే భర్తను పోగొట్టుకుంటుంది. ఆవిధంగా చేస్తూ ఇద్దరు కొడుకులను చదివిస్తున్న వెంకటలక్ష్మి పెద్దకొడుకు 'ఉదయ-భాస్కరం' డిగ్రీ పూర్తయినా ఉద్యోగం దొరక(పోవడంతో) స్నేహితులతో) బాగా తిరిగి క్రొత్త రాజకీయ పార్టీలో 'ఇది దొంగల రాజ్యమని' చెప్పి నక్సలైట్లలో చేరిపోతాడు. అటు భర్తను, ఇటు కొడుకును దూరం చేసుకున్న వెంకటలక్ష్మి గుండెనిబ్బరంతో చిన్నకొడుకు 'అరుణప్రకాష్ని' చదివిస్తూ బతుకీడుస్తూ కన్నీరు బాధలో మరచిపోతుంది.

నిజజీవితంలో ఎన్నో కష్టాలనుభవించినా, ఎన్ని ఒడిదుడుకులు

ఎదురైనా అన్నింటినీ తనలోనే దిగమింగుకొని ఇతరులను ఏ మాత్రం ఇబ్బంది పెట్టకుండా కొడుకుల అభివృద్ధి కోసం పాటుపడుతూ బతుకు బాటలో పయనించిన 'వెంకటలక్ష్మి' పాత్ర చిత్రణ ద్వారా "స్త్రీ" ఎంతటి సహనమూర్తో నిరూపించారు రావిశాస్త్రి.

**జోసెఫీను:-** జోసెఫీను శాలెమ్మ, ఉమాకాంతంల చిన్నకూతురు. అందరూ ఈమెను ముద్దుగా 'చిన్ని' అని పిలుస్తారు. చిట్టెమ్మ మేనల్లుడు అరుణప్రకాశాన్ని ప్రేమిస్తుంది. టీనేజ్ కుర్రాళ్ళందరిలాగే వీళ్ళిద్దరూ ప్రేమలో పడ్డారు.

ఇల్లు ఖాళీ చేయవలసిందిగా కోర్టు నుండి వచ్చిన వారితో ఎంతో నేర్పుగా మాట్లాడి ఆస్పత్రికెళ్ళి తండ్రిని తీసుకొచ్చే వరకే తల్లి వాళ్ళతో గొడవపడుతుంది. ఈ పరిస్థితుల్లో ఏం చెయ్యాలో అర్థంకాక బాధపడుతున్న జోసెఫీను అరుణప్రకాశం రాగానే తట్టుకోలేక అతన్ని కౌగిలించుకొని అందరిముందు తన ప్రేమ వ్యవహారాన్ని బయటపెడుతుంది. చివరికి అరుణ ప్రకాశాన్ని వివాహం చేసుకొని ట్యుటోరియల్ కాలేజి స్థాపించి కొత్తజీవితాన్ని ప్రారంభిస్తుంది.

**డా॥ సువర్ణ సుందరి:-** ప్రస్తుత సమాజంలో ఏ చిన్న నొప్పి వచ్చినా హాస్పిటల్ వెళ్ళి పరీక్ష చేయించుకోవడం అలవాటయింది. అది గమనించిన డాక్టర్లు ప్రతి చిన్న దానికీ ఆపరేషన్ చేయాలంటారు. స్త్రీలకు కడుపు నొప్పి వచ్చిందని డాక్టరు దగ్గరకెళ్తే లోపలుందని (అవసరం ఉన్నా లేకున్నా) గర్భసంచి పాడయింది తీసివేయాలంటారు. ఇది నేడు చాలా సర్వసాధారణమైపోయింది. అందుకే సామాన్య ప్రజలు హాస్పిటల్ కెళ్ళాలంటే (ఆపరేషన్ చేస్తారని భయం) భయ-పడడం సహజం. అది ప్రైవేటు హాస్పిటల్ అయితే చెప్పనక్కర లేదు. ఈ కోవకు చెందినదే డా॥ సువర్ణ సుందరి.

'కేన్సరు' వ్యాధి అంటే అందరికీ భయం. అందుకే "కేన్సరు వచ్చిపోయినప్పటికీ మీ ఆడవారి గర్భకోశానికి ప్రమాదం ఉన్నదంటుంది డా॥ సువర్ణసుందరి. గర్భసంచి తీసిపారేస్తుంది - ఎడమ చేత్తో అవలీలగా. దాన్తో మీ ఆడవారికి తొందరగా కేన్సరు 'అతిప్రమాదం' మీద అతి సులభంగా పోతుంది. అందుకే మీకు వెలకి వెల ఖర్చవుతుంది (పు. 42)" ఈ మాటల వల్ల డబ్బు సంపాదనే ధ్యేయంగా పెట్టుకున్న డాక్టర్లు ఆపరేషన్ల పేరిట వెలకి వెల దోచుకుంటున్నారని తెలుస్తోంది. ఒకవేళ నిజంగానే 'కేన్సరు' అయినా ఆపరేషన్

చెప్తుంది. దానికి నయమైతే అవుతుంది. లేకపోతే ఏ బొంబాయికో, రాయవెల్లూరుకో పొమ్మంటుంది. అక్కడికి వెళ్ళినా తప్పకుండా చనిపోతారు. ఆ చనిపోయేది చాలా దూరంగా చనిపోతారు. కాబట్టి తనకే చెడ్డపేరు రాదు.

నేటి వ్యవస్థలో చావు బతుకుల్లో వున్న మనిషికి ప్రాణం పోసే వైద్యరంగం వ్యాపార రంగంగా మారిపోయి ప్రజలను ఏవిధంగా దోచుకుంటున్నారో డా॥ సువర్ణసుందరి పాత్ర [illegible] ద్వారా స్పష్టం చేశారు రచయిత.

రావిశాస్త్రి నవలల్లో అన్ని వర్గాలకు చెందిన పాత్రలు కనిపించినా లంపెన్ వర్గానికి, మధ్యతరగతికి చెందిన పాత్రలే ఎక్కువ. ఇంకా స్పష్టంగా చెప్పాలంటే వీరిలో సమాజంలో ఏదో ఒక స్థాయిలో అధికారానికి, దోపిడీకి గురై బతుకు తెరువు కోసం లంపెన్ వర్గంగా మారిపోయిన వాళ్ళు, చాలీ చాలని జీతాల(సంపద)తో బతకడం కోసం తమలో తాము సంఘర్షించుకునే వాళ్ళు, మోసాలకు, నయవంచనలకు గురై దగాపడ్డ స్త్రీలు ఎక్కువగా కనిపిస్తారు.

రావిశాస్త్రి గారి స్త్రీ పాత్రల విషయానికొస్తే అన్నా-

యూనికి బలైపోయిన, బీదరికంలో బాధపడుతున్న పాత్రల పట్ల సాను-
భూతి కనిపిస్తుంది. కాని, ప్రత్యేకంగా స్త్రీల పట్ల సానుభూతి కనిపించదు.
కొన్ని స్త్రీ పాత్రలు ఆడంబరంగా ఉన్నా వ్యంగ్యంగా అసహ్యించుకునేట్లు
చూపిస్తారు. కొన్ని విషయాలలో బలహీనతలున్న స్త్రీలను మొరటుగా
చూపిస్తారు. విమల పట్ల సానుభూతి ఉన్నా అకటాడకరలా వ్యంగ్యంగా
చిత్రించడం జరిగింది. <u>ఉదా॥</u> "అవున్రా నా బంగారు దొంగలంజా.....
కొడుకా! నాకు బిడ్డ బిడ్డ బిడ్డలు కావాలి!!, అంటూ సివంగి సింహాన్ని
ముద్దులాడినట్లు నన్ను ముద్దులతో గుద్దేసింది (మూ.రి.బం.పు.252)" మొదలైనచోట్ల.
సానుభూతి చూపించాల్సిన కొన్ని పాత్రల పట్ల సానుభూతి కనిపించదు.
మొత్తానికి ఈ పాత్రలన్నీ సమాజంలో ఒకోట కొన్ని తారసపడతాయే
కాని ప్రత్యేకంగా ఒక వ్యక్తిత్వంతో ఎదిగిన పాత్రల్లా కనిపించవు.

రావిశాస్త్రి నవలలు

# వర్ణనలు

తెలుగు నవలా సాహిత్యంలో రావిశాస్త్రి నవలలకు ప్రత్యేక విశిష్టత వుందని విమర్శకుల అభిప్రాయం. మార్క్సిజాన్ని అంగీకరించనివారు, లోపాలను ఎత్తిచూపే వారు కూడా ఆయన నవలలకు ఒక ప్రత్యేకత వుందని అంగీకరిస్తారు. ఈ విధమైన విశిష్టతను సంపాదించి పెట్టిన లక్షణాలేమిటో సవిమర్శకంగా పరిశీలించటమే ఈ అధ్యాయంలోని ప్రధానాంశం.

రావిశాస్త్రి నవలలను మొత్తం మీద సమాహారంగా పరిశీలించినపుడు ఒక విషయం స్పష్టంగా కనిపిస్తుంది. అది, వస్తుప్రధానమైనవి కావు, వ్యాఖ్యాన ప్రధానమైన నవలలని. అంటే, సాధారణ నవలల మాదిరిగా బీజంలా ప్రారంభమై పాఠకుల కుతూహలాన్ని (సస్పెన్స్) పెంచుకొంటూ పతాక స్థాయికి ఎదిగి ఒక అద్భుతంతోనో లేదా అపూర్వసంఘటనలతో ముగింపుకు రావు. రచయిత ధ్యేయం పాఠకుల్ని కుతూహలంలో చదివించడం కాదు, ఆలోచింపజేయడం. సమాజ స్వరూపానికి సంబంధించిన గతితార్కిక చారిత్రక అవగాహనను భౌతిక దృక్పథంలో కలిగించడం. ఈ కారణం వల్ల ఈయన కథనం రేసుగుర్రంలా పరుగెత్తదు. ప్రతికేంద్రం దగ్గర (Centre point of situation) ఆగుతూ దానికి సంబంధించిన

సమాజ సంవిరూపం పాఠకుడే గ్రహించేవిధంగా ఇతివృత్తాన్ని సూచిస్తున్న వ్యాఖ్యానాలు చేస్తుంది. వ్యంగ్యోక్తులు విసురుతుంది. పాఠకుడి మనస్సును హత్తుకోదేమో అన్న అనుమానం వస్తే వర్ణనాత్మకమైన (చిత్రం) బొమ్మ గీస్తుంది.

రావిశాస్త్రి కథాకథన శిల్పంలో రచయితగా చొరబడే తత్వం కనిపిస్తుంది. కథాకథనం సంభాషణల ద్వారా సాగుతున్నా మధ్యలో తాను చొరబడి రచయిత వ్యాఖ్యానిస్తాడు. ఆయా సన్నివేశాలకు తగిన వర్ణనలు చేస్తాడు. అందుకే రావిశాస్త్రి వర్ణనలలో ఆయన ఆత్మీయతా ముద్ర వుంటుంది. కవి, భావుకుడు, శిల్పి, అభ్యుదయ వాది అయిన రచయిత మనసు ప్రతి వర్ణనలోనూ కనిపిస్తాడు.

ఇకపోతే గమనించవలసిన ప్రధానమైన అంశం ఏమిటంటే, రావిశాస్త్రి ఏ నవలలోనూ (కథలలోనూ) స్పష్టంగా తాను చెప్ప- దలచుకున్న సందేశ సారాంశాన్ని సూత్రప్రాయంగా గాని, ఉపన్యాస రూపంగా గాని ఇవ్వడు. అది ఎప్పుడూ వ్యంగ్య, చమత్కారాల మాటున ధ్వనిమయంగానే వుంటుంది. కాని, ఈ వ్యంగ్యం, ధ్వని అతి స్పష్టంగా

ఇతివృత్తంలోని ఆ సందర్భానికి సంబంధించిన సమాజ యదార్థ స్వరూ-
పాన్ని అంటే దాని లోటుపాటులతో, లోటు పాటులతో పతిత మానసిక
ప్రపంచంలో ఆవిష్కరిస్తుంది. ఇందుకు రావిశాస్త్రి ఎంచుకున్న ప్రధానమైన
ఉపకరణం వర్ణనలు. ఈ వర్ణనలను 1, ప్రకృతి వర్ణనలు 2, ప్రతీకా-
త్మక వర్ణనలు 3, పాత్రల స్వరూప వర్ణనలు 4, అలంకారిక వర్ణనలు అని
నాలుగు రకాలుగా విభజించి పరిశీలించడం జరిగింది. ప్రకృతి వర్ణనలను
మళ్ళీ, 1, పాత్రలతో సహానుభూతిని కలిగించే వర్ణనలు 2, ఇతివృత్తంలోని
సన్నివేశంలో సంవదించే వర్ణనలు 3, స్వభావాన్ని వ్యాఖ్యానించే వర్ణనలు,
4, భావార్థ సూచక వర్ణనలు అని విభజించవచ్చు. ఈ విధమైన వర్ణనలు,
సన్నివేశాలు పాఠకుని ప్రభావితుల్ని, మరింత పరిపుష్టిని కలిగిస్తాయి. పాఠ-
కుని శ్రేయోభివృద్ధిని కలుగజేస్తాయి.

రావిశాస్త్రి నవలల్లో వర్ణనలు అనేకం. ఈ
సిద్ధాంత వ్యాసంలో వాటన్నిటిని కాకుండా స్థాలీపులాక న్యాయంగా
పరిశీలించడం జరిగింది.

# 4.1. ప్రకృతి వర్ణనలు

## 4.1.1. పాత్రలతో సహానుభూతిని కలిగించే ప్రకృతి వర్ణనలు

"రాత్రి పదకొండున్నర గంట దాటింది. ఆకాశంలోని చంద్రుడు వృద్ధి చంద్రుడే కాని వృద్ధ చంద్రుళ్ళా రాములవారి గుడి గోపురం వెనకకి దిగి పోతున్నాడు. చుక్కలు చచ్చిన చేపల్లా తేలిపోతున్నాయి. శవాలు కొరడు బారి బిగిసి పోయినట్టు గాలి బిగిసి పోయింది. చిన్న ఇన్ఫెంటు క్లాసు చదివే కుర్రవాడి చవక పలకలా ఆకాశం నీలంగా కాకుండా నల్లగానైనా కాకుండా బూడిద బూడిదగా ఉంది. రాముల వారి కోవెల ముందున్న సందు బుగ్గి బుగ్గిగా ఉంది (మూ.క.బం-పు.46)"

ఈ వర్ణన విమల వివాహ సందర్భంగా చేసినది. ప్రకృతిని పాత్రలతో సహానుభూతి చెందుతున్నట్టుగ వర్ణించడం చక్కని సాహిత్య శిల్పం. ఈ పద్ధతి మనకు తిక్కన నాటినుండే సాహిత్యాలలో కనిపిస్తుంది. (మహాభారతం. కర్ణపర్వంలో తన కుమారుడు, ధర్మపరుడైన కర్ణుడు చనిపోయిన తరువాత వచ్చే సూర్యాస్తమయ వర్ణన యిలాంటిదే. ఇందులో సూర్యుడు ఆగ్రహంతో కళ్ళెర్ర చేస్తున్నట్టు వర్ణించారు తిక్కన).

జరుగుతున్నది దారుణమైన అన్యాయం. దానికి సాక్షి రాముల వారు. పెట్టుబడి దారీ వ్యవస్థలో దేవుడు కూడా డబ్బును అమ్ముడు పోయాడు. వైభవోపేతంగా వున్న గుళ్ళో పెళ్ళి చెయ్యడానికి కూడా డబ్బు కావాలి. ఆ డబ్బు ఖర్చు పెట్టగలిగే శక్తి కొద్దిమంది (ధనవంతుల)కే వుంటుంది. కొన్ని కొన్ని దేవాలయాలు ఏ కారణం వల్లనో ప్రసిద్ధిలోకి వస్తాయి. ఇందుకు కారణం కొందరి గురువుల స్వార్థపరత్వం కావచ్చు. లేదా ప్రత్యేక వ్యక్తులకు వుండే ప్రత్యేకమైన మమకారాలు కావచ్చు. ఒకరు ఎందుకో ఫలానా దేవుడికి మహిమ వుందని ప్రచారం చేస్తారు. అది మరికొందరు నమ్ముతారు. వాళ్ళు మరింత ప్రచారం చేస్తారు. ఆవిధంగా ప్రచారం జరిగిన దేవునికి భక్తులు పెరిగి, ఆదాయం పెరిగి వైభవం పెరుగుతుంది. అలాంటి ప్రచా-రాలేవీ లేకుండా ఏదో ఒక గుళ్ళో వెలసినంత మాత్రాన దేవుడికి వైభవం రాదు.

నిజమైన సాహిత్యంలోని నాయకునికి గుర్తింపు లేకపోయినా అబద్ధాల సాహిత్యంలోని నాయకుడికి మంత్రి పదవులు, మహా వైభవాలు లభించి-నట్లుగానే దేవుని విగ్రహం వున్నంత మాత్రాన భక్తులు గుర్తించరు. అటువంటి రాముని గుళ్ళో జరుగుతోంది విమల పెళ్ళి. ఆ పెళ్ళికి చంద్రుడు, ఆకాశం,

భూదేవి సాక్షులు. జరుగుతోన్న అన్యాయానికి ఆ వృక్షాలు శత్రువులు సహితం తెల్లబోయి చిన్నబోయాయి. వృద్ధి చంద్రుడయినా వృద్ధ చంద్రుళ్ళా వెనక్కి వాలి పోయాడు. ఆకాశం ఇంద్రనీల మణిలా మెరిసి పోవడానికి మారుగా చదువు రాని పిల్లవాని పలకలా వుంది. బూడిద కొట్టుకుపోయినట్టుగా వుంది. అంతే అజ్ఞానం అలుముకున్నట్లుగా వుంది. ఇంకా నేల కూడా బుగ్గి బుగ్గిగా తయారయింది. ఇక్కడ రచయిత ప్రయోగించిన పదం బురద కాదు బుగ్గి. వర్షంలా కొంచెం పడిస్తే బురద వస్తుంది. కాలిపోతే బుగ్గి వస్తుంది. ఏదో కాలిపోయింది. ధర్మం, న్యాయం, మానవత్వం మొదలైన వన్నీ కాలి కాలి రాతి బొమ్మలా వైభవ హీనంగా నిలబడివున్న దేవుడి ముందు బుగ్గి బుగ్గిగా పరుచుకున్నాయి.

నిస్సహాయురాలైన ఆడపిల్ల జీవితాన్ని సర్వనాశనం చేయడానికి పూనుకున్న వృక్షాల విశ్వరూపాన్ని ఈ వర్ణనలో ధ్వనింప చేశారు రావిశాస్త్రి.

"మబ్బులు తేలిపోయాయి. వాన వెలిసి పోయింది. ఆకాశం ఎలా ఉంది? ఉతికి వేసి, సాగదీసి, ఆరవేసిన నీలిరంగు పట్టుపంచెలా ఉంది. భూదేవి ఎలా ఉంది? తల్లి అవని తల్లిలా ఉంది. సూర్యుడు

ఎలా ఉన్నాడు? లోకంలో ఎన్ని రంగులున్నాయో అన్ని రంగుల్నీ వెలిగిస్తూ ఉన్నాడు. గాలి ఎలా ఉంది? ఆఫీసర్ల అమ్మాయిల చేతుల్లా మెత్తగా ఉంది. ఆఫీసర్ల ఫ్రిజ్జుల్లోంచి తీసినట్లుగా చల్లగా ఉంది. చెట్లూ చేమలూ ఎలా ఉన్నాయి? ఇరవై నాలుగు గంటల కిందట పుట్టిన నూనె దీపాన్ని చూసినట్లు సూర్యుణ్ణి నిశ్చలంగా చూస్తున్నాయి. నిలబడి పోయిన ఆ చెట్లవి చూపులా చికిలా అనుభవాల ఆకులు ఎలా ఉన్నాయి? నూనె దీపాన్ని చూసే చంటి-పిల్లలు కొళ్లూ చెతులా ఆడించినట్లుగా సూర్యుణ్ణి చూసి ఆడుకొంటున్నాయి (మూ.క.బం-పు-315)[30] అని వర్ణిస్తారు.

ఈ వర్ణన విమల అప్పటి మనస్తత్వాన్ని (ప్రతిఫ-లించేట్లుగా వుంది. అంతేకాకుండా ఇది సంఘర్షణను, పశ్చాత్తాపాన్ని ధ్వనిం-పజేస్తుంది. విమల ఎంతో సంఘర్షణకు అనుభవించిన మీదట తానే స్వీ-యంగా బంగారయ్య మీద పై అధికారులకు రిపోర్టిస్తుంది. అప్పుడామె మనసు నిర్మలంగా వుంటుంది. తెలిసో తెలియకో అధర్మం జరిగినా అది ప్రక్షాళితమైంది. సూర్యుడు అన్ని రంగుల్నీ కలిపి ప్రసరిస్తున్నాడు అని అనడంలో సృష్టిలోని మానవ జీవితమందలి అన్ని కోణాలు స్ఫురిస్తున్నాయి.

విమల జీవితంలోనూ ఎన్నో అంచులు కనిపిస్తాయి.

నిస్సహాయురాలైన అబలగా - విధి వంచితగా - విధిని ఎదురొడ్డిన ధీరగా - బంగారయ్య భార్యగా ఆమె జీవితంలో ఎన్నో రంగుల్ని చూసింది. అన్ని రంగుల మధ్య సూర్యకాంతిలా స్వచ్ఛంగా నిల్చింది.

'చెట్లనూ - చెట్ల ఆకులనూ వర్ణించడంలో భావార్థసూచన వుందని ముదిగొండ వీరభద్రయ్య గారు తమ "రీతిశాస్త్ర ధర్మేతిహాసం (పు. 88)" అన్న గ్రంథంలో పేర్కొన్నారు. విమల అప్పటి మానసిక స్థితి నిర్మలమైన పసిపాప మనసులా వుంది అని కూడా ధ్వనింపజేస్తుంది. చివర కొండ - కొండమీది గుడి వర్ణన ఇలా సాగుతుంది -

"కొండంతా ఏడు రంగుల్లోనూ, రంగు రంగుల కలల్లాంటి కలయికల్లోనూ, భగవంతుడు ఇక్కడ నా శిఖరం మీద కాక ఇంకెక్కడ ఉం- టాడు అన్నట్టుగా గర్వంగానూ, నిర్మలాకాశం కింద నిశ్చలంగానూ, నిర్మలం- గానూ మరెంతో వినయంగానూ ...... కొండమీదికి వెళ్ళే ఆమెట్లు ఆ దినం ఎలా ఉన్నాయంటే స్వర్గానికి వెళ్ళే కలకాలపు సోపానాల్లా నిర్మానుష్యంగా ఉన్నాయి (పు. 315-316)" అనే వర్ణనలో దేవుడు నిస్స-

వాళ్లూ తేడు ఎక్కడా పవిత్రత, నైర్మల్యం ఉంటాయో అక్కడే దేవుడుం-టాడని భావం. చిత్రంగా స్వర్గానికి వెళ్ళే సోపానాల్లా వున్న గుడికి వెళ్ళే మెట్లు విమలను స్వర్గానికే తీసుకుపోయాయి. అంతటా పవిత్రతలోనూ, నైర్మ-ల్యతలోనూ కలకోలపు వ్యవస్థ వుంది. అందుకే 'కలకోలం' అనే మాట వాడారు రచయిత. ఈ వర్ణన విమల మనస్తత్వాన్ని సంపూర్ణ రూపంలో వ్యక్తపరుస్తుంది.

## 4.1.2. ఇతివృత్తంలోని సన్నివేశంతో సంబంధించె ప్రకృతి వర్ణనలు

'గోవులొస్తున్నాయి జాగ్రత్త' లో - రాజయోగి దర్శనం చేసుకోవడానికి తన తమ్ముని కొడుకు 'కిరీటి'ని పంపిస్తాడు. రైల్వేస్టేషన్లో దిగిన కిరీటి గుర్రపు బగ్గీలో రాజయోగి ఇంటికి బయలుదేరుతాడు. ఇంటికి రెండు కిలోమీటర్ల దూరం నుండే కనిపించె రాజయోగి బంగళాని చూపిస్తాడు ప్రభుదాసు. అప్పుడు ఆ బంగళాని పరిసర ప్రాంతాలని చూసిన కిరీటికి కనిపించిన విధానాన్ని క్రిందివిధంగా వర్ణిస్తారు రచయిత.

"ఈ మధ్య దూరంలో రోడ్డు అర్ధచంద్రాకారంగా చెరువు గట్టులో రైలు కట్టలా కొంచెం ఎత్తుగా షోగ్గా రిబ్బన్‌లా పరిగెడు-

తోంది......... ఆ పొడుపుని ఆరోడ్డుకి అవతల వైపు దట్టంగా పచ్చటి
తోటలున్నాయి. పెద్ద ఉయ్యాల తొట్లెలో పిల్లలందర్ని పడుకోబెట్టి చుట్టూ
నిలబడి పరీక్షగా చూస్తున్న తల్లుల్లా ఆ తోటలు ముద్దుగా ఉన్నాయి.
ఆ తోటల మధ్యలో గోపురం లేచినట్లు ఒక నారింజరంగు మేడ నిల్చుంది.
వనరాజు కిరీటంలా ఆ మేడ ఆ ఉదయపు ఎండలో నిగనిగ మెరుస్తోంది.
ఆ తోటల్లోనూ, వాటికెదురుగా చేల మధ్యనూ అక్కడక్కడా తాడిచెట్లు
కనిపిస్తున్నాయి. ఆకుపచ్చ టోపీలు పెట్టుకున్న నల్లసిపాయిల్లా నిశ్చలంగానూ
నిటారుగానూ నిల్చున్నాయవి..... ఆ తోటల వెనకనించి ఉదయించిన
సూర్యుడి కిరణాలు బంగారు పాముల్లా మహారాజయోగి పెదనాయన
గారి మేడ చివర చుట్టుకొంటున్నాయి. మంచుకు తడిసిన తాటికమ్మలు
కూడా ఆ లేత ఎండకే ఇనప టోపీల్లా మెరుస్తున్నాయి (స.జా.పు.228-229).

ప్రకృతిని ఇతివృత్తంలోని సన్నివేశంతో సంబంధం-
చేసి వర్ణించడం ఒక వర్ణనా శిల్పం. రాజయోగి బంగళా పరిసర
ప్రాంతంలో 'గోపురం లేచినట్టు ఒంటరిగా నిల్చుంది' అని వర్ణించడం
వల్ల ఆ చుట్టు ప్రక్కల పొలాల్లో రాజయోగి ఒక్కడే సంపన్నుడిగా

వదిగాడనీ ; 'సూర్యకిరణాలు బంగారపాముల్లా చుట్టుకున్నాయని' అనడంలో రాజయోగి స్వభావం పైకి బంగారంలా మెరిసినా లోపల విషపూరితమైననీ; 'తాటిచెట్లు ఆకుపచ్చ టోపీలు పెట్టుకుని సిపాయిల్లా నిటారుగా నిల్చున్నాయనడంలో విషపూరిత స్వభావంగల రాజయోగికి రాజకీయ యంత్రాంగం యొక్క అండదండలున్నాయని ధ్వనింపజేస్తుంది పై వర్ణన.

'రత్తాలు- రాంబాబు' నవలలో నరసమ్మ కంపెనీ, ఆ కంపెనీ చుట్టూ వున్న వాతావరణాన్ని ఇలా వర్ణిస్తారు.

"మేడ మీద గదిలోంచి ఇద్దరూ మేడ వరండా లోకి వచ్చారు. వాకిలంతా నీడలో మునిగి ఉంది. వాకిట్లో కోటలో తులసి మొక్క వడలి ఉంది. చుట్టు పక్కల పాతకాలపు మేడలు ఏనాడో చెక్కిన పాతకాలపు పెనువాలి పాము పడగల్లా ఉన్నాయి. అక్కడక్కడ కొబ్బరిచెట్లు చెడిపోయిన ఋషుల్లా ఉన్నాయి. దూరాన ఏదో గుడి గోపురం ఎత్తుగా రాక్షస కిరీటంలా నల్లగా భయంకరంగా మనోహరంగా వీరెండలో నిల్చుంది. గాలి చలి చల్లగా వడివడిగా మలేరియా మందుకోసం పరిగెడుతున్నట్టుగా ఉంది (ర.రా.1- పు.74-75).

వ్యవస్థను రాచపుండు లాంటి బ్రోథల్ హౌస్ ను (వేశ్యావాటిక అనడం లేదు. ఎందుకంటే, వేశ్యలకు సమాజంలో ఒక విధమైన గౌరవం ఉండేది. వారు సంగీత సాహిత్యాది కళల్లో నిపుణులై వుండేవారు. వారికి గృహస్థులలో సమాన స్థానం లేకపోయినా దారిద్ర్య బాధ వుండేది కాదు. ఆధునిక వ్యవస్థలోని బ్రోథల్ హౌస్ లలో ఆభాగినులు జీవచ్ఛవాల వంటి వారు. వారి జీవితాలు దినదిన గండం నూరేళ్ళాయుష్షు. వ్యభిచార నిరోధక చట్టం స్త్రీలను వ్యభిచారిణులుగా మారే దౌర్భాగ్యం నుంచి కాపాడ-లేక పోయింది. కాని గత్యంతరం లేక అలా మారిపోయిన వారి జీవి-తాలను మరింత నరకకూపాలుగా మార్చటానికి మాత్రం పనికి వచ్చింది.) వర్ణించే సందర్భం లోనిదీ వర్ణన. నిజంగా దేవుడే వుంటే ఇంతటి దుర్మా-ర్గాన్ని సహించి ఊరుకునేవాడా? అందుకే దేవుడి గోపురాన్ని రాక్షసుని కిరీటంలో పోల్చారు రచయిత. ఆ భయంకర మనోహరత్వం బ్రోథల్ హౌస్ కు చెందినదే.

పైకి చల్లగా హాయిగా సాగే ఆ వాతావరణంలో భయం-కరమైన వ్యాధులెన్నో మాటువేసుకున్నాయని "గాలి చలిచలిగా వడివడిగా

మలేరియా మందుకోసం పరిగెడుతూన్నట్లుగా వుందని వర్ణించాడు. అక్కడ ఆ ఒక్క మేడ మాత్రమే కాదు అన్ని మేడలూ స్త్రీల జీవితాన్ని కాటేసే పాము పడగలే. ఈ విషయాన్నే 'చుట్టు పక్కల పాతకాలపు మేడలు పెనుతాటి పాము పడగల్లా ఉన్నాయని వర్ణించారు రాచకొండ.

### 4.1.3. వ్యవస్థను వ్యాఖ్యానించే ప్రకృతి వర్ణనలు

"ఊళ్లో సెంటర్లో వెంకటేశ్వర స్వామి వారి గుడి పాల రాతిలా తెల్లగా, వెండి గోపురంలా ఇంకా తెల్లగా, బొమ్మలో పచ్చగా పచ్చగా రంగు రంగుగా అందంగా బొమ్మలు బొమ్మలుగా ఉంటే సందులో రాముల వారి గుడి శిథిలావస్థలో నల్లనల్లగా నాచు నాచుగా పెచ్చులు పెచ్చులుగా గోడల-నించీ గోపురం లోంచీ చెట్లు చెట్లుగా ఉంది. వెంకటేశ్వర స్వామి వారి గుళ్ళో కావలసిన కంటె హెచ్చుగా విద్యుద్దీపాలున్నాయి. రాముల వారి కోవెలకి ఆ వైభవం లేదు, ఆ దీపాలు లేవు. వెంకటేశ్వర స్వామి పంచదార మిల్లు ప్రెసిడెంటులాగా మాంగనీసు వ్యాపారం చేసే మార్వాడీ షావుకార్లాగా ధగ ధగ లాడుతూ ఉంటే అన్ని మొఖాసాలూ టముటమాకి వెళ్ళిపోగా అంతా చెడిపోయిన పాతకాలపు మొఖాసాదార్లా రాముల వారు వెలవెలబోతున్నారు" (మా.బం.పు.45).

పెట్టుబడి దారీ వ్యవస్థలో గొప్పవారిని మరింత గొప్పగా బీదవారిని మరింత హీనంగా చూడడం జరుగుతోంది. ఇదే వ్యవస్థలో నేటి దేవాలయాలను, దేవుళ్ళనూ తప్పడం లేదు. అందుకే ప్రాచీన కాలంలో నిర్మించిన రామాలయం శిథిలావస్థలో వుంది. ఆదరణా లేదు. ఆదాయమూ లేదు. మరమ్మత్తులూ లేవు. కాబట్టి నల్ల నల్లగా నాచు నాచుగా పెచ్చులు పెచ్చులుగా గోడలనించి గోపురంలోంచి చెట్లు చెట్లుగా వుండి దీపాలు లేకుండా వైభవ హీనంగా వుంది. ఈ రాముల వారు బతికి చెడిపోయిన వారికి, బడుగు వర్గానికి ప్రతీకగా నిలిచారు. చెడిపోయిన మొఖాసా దార్లా వెలవెలబోతున్నారు.

పాలరాతి మేడల్లో, ఏ.సి. గదుల్లో నివసించే పెట్టుబడి దారీ ధనిక వర్గాల అవసరానికి మించిన డబ్బు (సంపద)ను కలిగి ఏవిధంగా వెలిగిపోతున్నారో అదేవిధంగా వెంకటేశ్వరస్వామి కూడా అవసరానికి మించిన విద్యుద్దీపాలతో ఎంతో వైభవంతో మార్వాడీ షావుకార్లా వెలిగిపోతున్నాడు.

నేటి సమాజంలో డబ్బున్న వారిని గౌరవిస్తున్నట్లే డబ్బున్న దేవుళ్ళనే గౌరవిస్తున్నారు. ఆదరిస్తున్నారు. ఇదే విషయాన్ని రాజు-మహిషి

నవలలో – "దేవాలయాల్లో బంగారు దేవాలయాలు, మసీదుల్లో మార్బుల్ మసీదులూ అంటే మానవులకి ఎటువంటి గౌరవం లేదో తెలుసుకో మిస్టర్ (పు.66)" అని అన్న మునిసిపల్ ఛైర్మన్ భీమసేనరావు మాటలు వాస్తవానికి దగ్గరగా వున్నాయి.

ఈ రాములు వారి గుడికీ వెంకటేశ్వర స్వామి వారి గుడికీ మధ్య గల వ్యత్యాస వర్ణనలో నేటి మన సామాజిక వ్యవస్థ స్వరూపాన్ని ప్రతిబింబింప చేశారు రచయిత.

"ఆ వూరి రాజవీధి ఒకప్పుడు రాజవీధి. ఆ తరువాత బజారు వీధి కింద మారింది. ఆ తరువాత మెయిన్ రోడ్ అని పేరు పెట్టుకుంది. రాజవీధిగా ఉండేటప్పుడు ఎలా ఉండేదో ఎవరికీ తెలియదు. బజారువీధిగా ఉన్నప్పుడు మాత్రం అది ఇరుగ్గా వంకర టింకరగా తయారయింది. మెయిన్ రోడ్డు కింద మారాక అది ఇంకా ఇరుగ్గా వంకర టింకరగానే కొనసాగుతూ మరికొన్ని టింకర వంకరగా, వీధిలో విసిరివేసిన పాత చొక్కాల్లా మారిపోయింది. చచ్చిన పాము నిండా చీమలు పాకినట్లు జనం అక్కడ తిరుగుతూ వుంటారు (ఇల్లు-పు.22)" అని 'ఇల్లు' నవలలో మెయిన్ రోడ్డుగా మారిన రాజవీధిని వర్ణిస్తూనే ఈ వ్యవస్థలోని స్వరూపాన్ని వ్యాఖ్యానిం-

స్తున్నాడు రచయిత. 'రాజవీధి' అనడంలో ఫ్యూడల్ వ్యవస్థ ధ్వనిస్తోంది. ఇప్పుడు ఆ ఫ్యూడల్ వ్యవస్థ స్వరూపమే మారిపోయింది. అందుకే 'రాజవీధి' ఎలా ఉండేదో ఎవరికీ తెలియదంటాడు. 'బజారు వీధి' అనడంలో పెట్టుబడి-దారీ వ్యవస్థ ధ్వనిస్తోంది. ఈ వ్యవస్థలోని సమాజ స్వరూపం వర్గవిభేదాలలో అరాచకీయాలతో, పీడనలతో అతలాకుతలం అయిపోయింది. దానినే "...ఇరుగ్గా వంకరటింకరగా తయారయిందని" వర్ణించాడు. పెట్టుబడిదారీ వ్యవస్థ పోయి ప్రజాస్వామ్య వ్యవస్థ రావడమే 'మెయిన్‌రోడ్డు'గా వర్ణించాడు. నిజానికి ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలే పాలకులు గనుక ప్రజాజీవితం ఎంతో ఆనందమయంగా ఉండాలి. కాని 'ప్రజాస్వామ్యం' అనే పేరు ఈనాటి వ్యవస్థలో నేతిబీర-కాయలా తయారయింది. దీనినే మెయిన్‌రోడ్డు వర్ణనలో చూపించారు. మెయిన్‌రోడ్డుగా మారినందుకు విశాలంగా మిట్టపల్లాలు లేకుండా ఉండడానికి మారినా బజారు వీధి కంటే అధ్వాన్నంగా తయారయిందని వర్ణిస్తున్నారు.

"చచ్చిన పాము నిండా చీమలు పాకినట్లు జనం అక్కడ తిరుగుతూ ఉంటారు" అని అనడంలో ఈ వ్యవస్థ జుగుప్సితం అయిపోయింది. దీనిని నిర్మూలించి నూతన వ్యవస్థను నిర్మించుకోవడానికి మార్గంగా అందుకనే మనం "చీమల్లా తిరుగు-

తున్నాం అని ధ్వనింప జేశారు రబాయిల్.

"ఆ మర్నాడు మబ్బులు విడాయి. చీకట్లు తొలగేయి. సూర్యుడు రాజుగార్లా గంభీరంగానూ, నవాబుగార్లా బద్ధకంగానూ ఉదయించేడు. ఊరవతల చెరువుగట్టున చెట్లమీద పక్షులు, పిచ్చికలా పెద్దింటి ఆడపిల్లల్లా కిల కిల మన్నాయి. కొమ్మెక్కిన కమలాలు ఆ చెరువులో పబ్లిగ్గా సిగ్గువిప్పుకు వికసించేయి. మత్తెక్కిన మధుపాలు పిచ్చి పిచ్చి పాటలు పాడుతూ వాటి చుట్టూ తిరిగి తిరిగి వాటి మీద వాలేయి. చెరువులో తామరాకుల మీది నీటి బిందువులు మాయవజ్రాలు మెరిసేట్టు పాలరాతి మందిరాల్లో దొంగ సన్యాసులు మురిసేనట్టు మెరిసి మురిసేయి. ఎవరో గొప్ప చక్రవర్తి తన ప్రియురాలితో రహస్యంగా చూసుకొందికి ఆనందించు కొందికి వీలుగా ఎవరో గొప్ప కళాకారుడు చిత్రించిన శృంగార చిత్రంలా అక్కడ అదంతా మోహనంగా మనోహరంగా ఉంది. వాటన్నింటి మధ్యా అక్కడ ఆ చెరువులో తెప్పగా తేలిన శాంతమ్మ భర్త శవం మాత్రం ఆ ప్రకృతి సౌందర్యా-న్నంతటినీ అసహ్యంగా పాడు చేసింది.

అరే అల్లా! బరే అద్భుతం! హరే భగవాన్!

మీరంతా సుఖపడండగ - అన్నట్టుగా ఉంది ఆ చచ్చిన ఆసామీ ముఖం.

అలా చచ్చిన వాళ్ళ ముఖాలు అలా ఉండవ్ ఇంకెలా ఉంటాయి (రాజు-మహిషి-పు. 42)".

రాజు-మహిషి నవల మొత్తంలో వ్యవస్థ స్వరూపం, ప్రాధాన్యత వహిస్తుంది. ఈ నవలలో ఉన్నవారి కాల్పనిక ప్రణయానికి లేనివారి దౌర్భల్య జీవితానికి మధ్యనుండే వ్యత్యాసాన్ని చూపించారు రచయిత.

పై వర్ణనలో డబ్బు పేరుకుపోయిన గొప్పింటి వాళ్ళ వినో- దాలు విలాసాలు, కొవ్వెక్కిన ప్రేమలు మధ్య సామాన్యుడి జీవితం ఎలా వుంటుందో ధ్వనింపజేస్తున్నారు. అందుకే సూర్యుడు రాజుగార్లా, నవాబుగార్లా ఉన్నాడని, పక్షులు గొప్పింటి వాళ్ళ ఆడపిల్లల్లా వున్నాయని చెప్పడం మొ॥న వర్ణనలన్నీ ధనవంతుల దర్పాన్ని, అహంకారాన్ని వారి వికృత శృంగారాన్ని ధ్వనింపజేస్తూ వాటి మధ్య సామాన్యుడి జీవితం ఎలా వుంటుందో శాంతమ్మ భర్త శవం ద్వారా చూపిస్తున్నారు రచయిత.

"అంటురోగాల ఆస్పత్రి చీకటిగా భయంకరంగా ఆడాక్ పెను భవనంగా మారిన అదేదో మందుల వాసన అంటురోగంలా ఉంది. అది

ఎత్తుగా ఎదురుగుండా పక్కలకే మాత్రం పెద్ద పురుగులూ పాకిపోయి ఉంది. దాని వెనక పక్క ఎవరిదో పెద్ద చింతతోపు ఉంది. తోపులోని చెట్లు భూతాల్లా మోడు అవేవో రోగాల్లా ఉన్నాయి. అందర్నీ వణవణ వణికించే చలిగాలి ఆ చింత తోపులో ఆ భూతాల బాధలకి నలిగిపోయి తానే వణవణ వణికిపోయి ఆక్రం-దనం చేస్తోంది. గాలి వీచే ఆ యెడారి చింతాకుల్లో చొరబడిపోయి నాలుగు పరుపుల కింద నలిగిపోయే చింతపిల్ల ఏడుపులా అమానుషంగా హృదయ విదార-కంగా ఉంది. ఆస్పత్రిలో దీపాలు కనిపిస్తున్నాయి కాని, అవన్నీ కళ్లూ కాంతీ లేకుండా చావబోయే రోగుల్లాగా చచ్చిపోయిన కళ్లల్లాగా ఉన్నాయి.

ఆ ఆస్పత్రి దగ్గరికి రిక్షా వెళ్లేసరికి బాగా చీకటిపడింది. ఆ అంటు జబ్బుల ఆస్పత్రిని చూస్తే చూసిన వాళ్ళకి అదిరి గుండె జబ్బు వచ్చేలా ఉంది (ర.రా.-1.పు.213-214)".

ఇది వ్యవస్థను నిరసించే వర్ణన. ప్రభుత్వ ఆస్ప-త్రులు రోగాలను తగ్గించేవే గాక మరింత ఎక్కువగా పెంచేవిగా వున్నాయి. ఈ విషయాన్ని పై వర్ణన ద్వారా వ్యాఖ్యానిస్తున్నారు రచయిత.

ఎత్తుగా పెరగడంలేని జీవనల్లానే వుంది. అందుకే

ఆస్పత్రి ఎత్తుగా పెరగలేదు. అడ్డంగా పెరగడంలో విశ్వాల ధ్వని వుంది. అందుకే ఆస్పత్రి అడ్డంగా పెరిగింది. చింతతోపుల దేవాలయాలను, భూతాలను, బ్రహ్మరాక్షసులను స్థావరాలనడం జనపద కవిసమయం. అంటురోగాల ఆస్పత్రికి దగ్గర్లోనే వున్న చింతతోపుల భూతాలను నిలయంలా తోచింది రచయితకే. ఆ పెను భూతం ఈ వ్యవస్థ. ఆ వ్యవస్థను చూసి చింతగాలి కూడా గజగజ వణికింది. ఈనాటి ప్రజాస్వామ్య వ్యవస్థ ఎంత అధ్వాన్నంగా ఉందో ప్రవర్తన ద్వారా వ్యాఖ్యానించారు రచయిత.

ఇదే నవలలోని ప్రభుత్వాసుపత్రిలో రాంబాబును వుంచిన గదివర్ణన ఇలా కొనసాగుతుంది.– "ఆ గది విశాలంగానే ఉంది. కాని అందులో ఫర్నిచరూ అదీ చాలనంత లేకపోవడంవల్ల చాలా బోడిగా ఉంది. డాబా చూరునించి ఓ చావబోయే దీపం చావనందుకు విచారిస్తూ ఉరిపోసినా ఇంకా బతికేవున్న మనిషిలా వేళ్లాడుతోంది. డాబా చూరుని నీరు ఊరిసి అంటిపోయిన మరకలు ఎరుపుపోయిన ఏనాటివో నెత్తుటి డాగుల్లా ఉన్నాయి. దీపం క్రింద ఓ బల్లా బల్లపక్క కుర్చీ ఉన్నాయి. అవి మరకలు మరకలుగా ఉన్నాయి. ఆ కుర్చీ వీపు మీద ఓ మాసిపోయిన

ఉహాపిలుంది. బల్లమీద ఏవేవో కాయితాలూ కొన్ని పెద్దపెద్ద పుస్తకాలూ ఉన్నాయి. రోగుల్ని పరీక్ష చేసే బల్ల ఒకటి ఓ వారగా ఉంది. ఆ బల్లకూడా నాలుగు కర్రకాళ్ళ మీద పడుకొని పాతదుప్పటి కప్పుకున్న ఎండు శవంలా ఉంది. మరో వార మనుష్యులు కూర్చుండడానికి ఓ పొడుగాటి చెక్కబల్లొకటుంది (ర.రా.1.పు.215-216).

ఇదికూడా వ్యవస్థను వ్యాఖ్యానించే వర్ణనే. "డాబా చూరు నించి ఓ చావబోయిన దీపం చావనందుకు విచారిస్తూ ఉండిపోయినా ఇంకా బతికే ఉన్న మనిషిలా వేళ్ళాడుతోంది"—అంటే, సమాజంలో ఎక్కడా వెలుగు, విజ్ఞానం, వికాసం లేదు. అందుకే ఈ వ్యవస్థను ఎదిరించడానికి ఎవరూ పూనుకోవడం లేదు. "డాబా చూరుని నీరు ఉరిసి ఆరిపోయిన మరకలు ఎగిరిపోయిన ఏనాటివో నెత్తుటి జెసల్లా ఉన్నాయి"—అంటే, ఒకవేళ ఎవరైనా ఎదిరిస్తే వారినెత్తురు చారికలు గట్టి ఎండిపోవాల్సిందే తప్ప వ్యవస్థను మాత్రం మార్చలేరు. "ఆ బల్లకూడా నాలుగు కర్రకాళ్ళమీద పడుకొని పాతదుప్పటి కప్పుకున్న ఎండు శవంలా ఉంది" అని అంటే ఇలాంటి వ్యవస్థలో ప్రభు-త్వ ఆసుపత్రి పాలైన సామాన్యుల గతి ఏమిటో, ఎలా ఉంటుందో వ్యాఖ్యానిస్తోంది ఈ వర్ణన.

## 4.1.4. భావనార్థ సూచక ప్రకృతి వర్ణనలు

ఒకరోజు మధ్యాహ్నం తన బావ జోగారావు ఇంటికి బయలుదేరింది వసంత్. భూస్వామి అయిన జోగారావు ఇల్లు ఊరి చివరన తోట మధ్యలో వుంటుంది. ఆ తోటను, పరిసరప్రాంతాన్ని ఇలా వర్ణిస్తారు.

"తోటంతా నిశ్శబ్దంగా ఉంది. గాలి వీయడం లేదు. ఎండి రాలిన ఆకులన్నీ చచ్చిన పురుగుల్లా పడున్నాయి. చెట్ల సందుల్లోంచి ఎండ భయపడ్డ దొంగలా అక్కడక్కడ చప్పుడు చెయ్యకుండా దిగుతోంది. ఇదివరకు ఎన్నోసార్లు చూసిన అక్కడ లేని ఊడుతున్న మామిడి చెట్లే అయినా వాటిని చూస్తే వసంత్ కెందుకో గాని భయం వేసింది. అడవుల్లో అక్కడక్కడ ఎక్కడో గాని అవేవో మాంసాహారపు చెట్లల్లా మొసలి దెయ్యాల్లా దగ్గరకెళ్తే కబళించేసే కళ్ళుపోయిన రాబందుల్లా కనిపించాయి అవి ఆ రోజున ఆమె కంటికి (ర.రాం-2.పు.162)".

ఈ ప్రకృతి వర్ణన భావనార్థ సూచకంగా వుంది. "వాతావరణం నిశ్శబ్దంగా ఉంది" అనడంలో జరగబోయే భయంకర సంఘటనను ప్రకృతి సహితం స్తంభించిపోయింది. 'ఎండి రాలిన ఆకులు

చచ్చిన పురుగుల్లా ఉన్నాయనడం" ఏదో హాస్యానికి కాదను, సూర్యకిరణాల చెట్లసందుల్లోంచి భయపడ్డ దొంగల్లా దిగుతున్నాయనడం- ఏదో రహస్య వ్యాపారాన్ని, "చెట్లు... మాంసాహారపు చెట్లల్లా, ముసలి దెయ్యాల్లా, కళ్లు పోయిన కబంధుల్లా కనిపించాయనడం" - బలవంతులు, దుర్మార్గులు, బలహీనుల్ని, అమాయకుల్ని నిర్దాక్షిణ్యంగా కబళించి వేస్తారని ధ్వనిమయంగా వర్ణించారు రావిశాస్త్రి.

## 4.2. ప్రతీకాత్మక వర్ణనలు

ప్రతీక వేల సంవత్సరాలుగా ఎన్నో అర్థాలు పొందుతూ కొన్నింటిని తొలగించుకుంటూ నేటికీ సజీవంగా దర్శనమిస్తోంది. మానవ జాతి అభివృద్ధి చెందుతూ నిత్య వ్యవహారాలలో ఒకరి భావాలు మరొకరు అర్థం చేసుకోవాలనే ఆకాంక్ష మొదలైనప్పుడే భావవ్యక్తీకరణ కోసం ఆసరాలు వెతుక్కోవడం జరిగింది. అందులో ప్రతీక ఒకటి. ఈ ప్రతీక వేదాల్లో మొదలై నేటి వరకు కొనసాగుతూ పుష్టివంతమైన మానవ జీవితాలలో భాగాలైన ఆధ్యాత్మిక, సామాజిక, దార్శనిక, సాంస్కృతిక క్షేత్రాలలో ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. చివరికి అలంకారిక ప్రాధాన్యాన్ని పొంది ఒక వాదంగా (ప్రతీక వాదం) బలపడడం జరిగింది.[1]

ప్రతీక ఒక ప్రతిరూపం అనే అర్థంలోనే నేటికీ ప్రయోగింపబడుతుంది. ప్రతీకను "Symbol" అనే ఆంగ్ల పదానికి సమానార్థకంగా వాడుతున్నాం. Symbol అనే ఆంగ్లపదానికి గుర్తు, చిహ్నం, మార్కు అనే అర్థాలు కూడా ఉన్నాయి. అయితే ఈ ప్రతీక ఎన్ని విధాలు? అనే

---

1.

విషయం మీద ఏకాభిప్రాయం లేదు.

ప్రతీకలలో ఉపమేయం, ఉపమానం అనే భావన ఉండదు. కాని, అందులో ఆ వస్తువు యొక్క (విషయం యొక్క) స్వభావం స్పష్టంగా గోచరిస్తుంది. ఏదో ఒక రూప, గుణ, భావ సాదృశ్యాన్ని స్ఫురింప జేస్తుంది. ఏ రచయిత అయినా 'ప్రతీక' అంటే ఏమిటో చెప్పడు. ఒక వస్తువులో పోల్చి చెప్పడు. కాని, ఏదో ఒక అంశాన్ని గురించి వ్యాఖ్యానిస్తున్న-ప్పుడు ఆ శబ్ద ప్రాధాన్యం చేత (శబ్ద బలం చేత) మనకు ఒక విధమైన భావన స్ఫురిస్తుంది. ఆ భావనే ప్రతీక అని చెప్పవచ్చు.

రావిశాస్త్రి గారి వచన శైలి కవితాత్మకమైనది. కాబట్టి, ఆయన నవలల్లో ప్రతీకాత్మకమైన వర్ణనలు ఏ విధంగా చేశారో పరిశీలించడమే ఈ వ్యాసం యొక్క ప్రధాన ధ్యేయం.

"ఆమె,

విగ్రహానికి గాజుబొమ్మలా ఎంతో అందంగా ఉండేది.

ఆమె మనసు కూడా వెన్నపూసలాంటిది.

అయితే.

విగ్రహం కనిపిస్తుంది,

మనసు మాత్రం కనిపించదు (మూ.క.బం-పు.12)"

అసలే ఆడపిల్లలు (స్త్రీలు) సుకుమారంగా ఉంటారనే భావన లోకంలో వుంది. అందులోనూ, వయసులోను, అందం-గానూ వున్నది సరళ. అలాగే "గాజుబొమ్మ" కూడా చూడడానికి అందంగానూ ముట్టుకుంటే సుకుమారంగాను వుంటుంది.

అప్పటికే ఇద్దరు అక్కలకి పెళ్ళి చేసిన అప్పుల్లో కూరుకుపోయి రిటైరయిన తన తండ్రికి నెలనెలా వచ్చే పెన్షన్ డబ్బులు చేసిన అప్పుల తాలూకు వడ్డీలకే సరిపోయేదికాదు. సరికదా తమకు రోజూ తినడానికి తిండే కరువయ్యేది. అటువంటి పరిస్థితుల్లో తనకి కట్నం ఇచ్చి పెళ్ళి చేస్తారనే నమ్మకం లేదు సరళకి. సరళ కుటుంబ పరిస్థితులను గమనించిన చిలకల ఆంజనేయదాసు కట్నం లేకుండానే పెళ్ళి చేసుకుం-టానని ప్రేమ ఉత్తరాలు రాస్తే నమ్మిస్తాడు సరళని. ఆ విధంగా "వెన్న-పూసలాంటి" సరళ మనసు కరిగి పోయి చిలకల దాసుతో లేచిపోయింది. విగ్రహానికి 'గాజుబొమ్మే' అయినా "మనసు వెన్నపూస" అని ఎలా చెప్పగలమన్న

(ప్రశ్న) జనిస్తుందనే కావచ్చు. బహుశా! రావిశాస్త్రి–

'అయితే,

విగ్రహం కనిపిస్తుంది

మనసు మాత్రం కనిపించదు' అని ముందే వ్యాఖ్యానించారు.

ఇదేవిధంగా ఇంకోచోట చిలకల దాసువోల్ సరళని–

"పిల్ల ఎలాగుంటుందంటే-

గాజుబొమ్మ

గులాబీ పువ్వు

గంధపు గిన్నె (పే.17)" అనిపిస్తాయి రచయితకి.

ఇక్కడ రావిశాస్త్రి

గాజుబొమ్మను – విగ్రహానికి, సుకుమారానికి

వెన్నపూసను – మనసుకు

గులాబీపువ్వును – సౌందర్యానికి

గంధపుగిన్నెను – స్వచ్ఛతకు, ప్రతీకలుగా తీసుకొని

వర్ణించాయి సరళని.

"రాజ-మహిషి" నవలలో వర్ధనమ్మ పెదతండ్రి కూతురు సరసను –

"ఇరవై నాలుగేళ్ళ యవ్వనంలో
పచ్చగా అందంగా,
నిప్పులా పవిత్రంగా,
కొండలా గంభీరంగా, నిలబడింది సరస (పు.199)"

సరస తల్లిదండ్రులు దుర్వ్యసనాలకులోనయి ఉన్న ఆస్తినంతా ఖర్చు చేస్తారు. తనగురించి ఏమాత్రం పట్టించుకోరు. తనకంటె నాలుగేళ్ళు చిన్నదైన చిన్నాన్న కూతురు వర్ధనమ్మకు పెళ్లి బాబు కూడా కుదురుతాడు. అప్పటికే సరస వయస్సు 24 సం॥లు. అప్పటి వరకూ – ఎప్పటి-కయినా పెళ్ళవుతుందన్న ఆశతో, తల్లిదండ్రులంటే తనకు కలిగిన ఘోర-మైన అసహ్యం వల్ల కలిగిన పట్టుదలవల్ల కూడా తన అందాన్ని, శీలాన్ని పవిత్రంగా కాపాడుకుంటూ గుండెనిబ్బరంలో నిప్పులా జీవించి, చివరికి వంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకుని ఆత్మహత్య చేసుకుంటుంది.

ఇకబడు –

పచ్చదనాన్ని – అందానికి (సౌందర్యానికి)

నిప్పును – శీలపవిత్రతకు

కొండను – గాంభీర్యానికీ, సందుబ్బరతకు

ప్రతీకలుగా తీసుకున్నారు రచయిత. 'అల్పజీవి'లో వెన్నెల్లో నడుస్తున్న మనోరమను గూర్చి— "వెన్నెల,

ఆమె మీద పడి చెదిరిపోతోంది చిందరగా వందరగా,

ఎగురుతోంది ఆమె పైట మెరిసే బావుటాలా,

కనిపిస్తోంది ఆమె నడిచే వెలుగులా (అల్పజీ.పు.194)"[95] అని

వర్ణిస్తారు. జాలి, సానుభూతి తప్ప స్వార్థం లేని మనోరమ రచయిత దృష్టిలో ఆదర్శమానవత్వానికి ప్రతీక. అందుకే వెన్నెల చెదిరిపోయేటంతటి కాంతిపుంజం అయింది మనోరమ. ఇక్కడ 'వెలుగు'ను ఆదర్శమానవత్వానికి ప్రతీకగా వాడారు రావిశాస్త్రి. ఇదే విధంగా ఇంకో చోట—

"భీకరంగా ఉంది సముద్రం.

మనోహరంగా ఉంది సముద్రం.

సముద్రంలో కెరటాలు లేస్తూ లేస్తూనే ఉన్నాయి.

సముద్రం కదుల్తూ కదుల్తూనే ఉంది.

ఈసముద్రం కదలకుండా ఎప్పుడుంది...(అల్పజీవి-పు.198)"

'ఇక్కడ సముద్రాన్ని జీవితానికి ప్రతీకగా వాడారు రచయిత. సుడిగుండాలు ఏర్పడినప్పుడు, కెరటాల తాకిడి ఎక్కువైనప్పుడు సముద్రం భీకరంగా వుంటుంది. అది లేనప్పుడు మనో-హరంగా వుంటుంది. అలాగే జీవితంలో కూడా కష్టాలు, సమస్యలు వచ్చి-నప్పుడు చాలా భయంకరంగా, దుర్భరంగా వుంటుంది. ఏ సమస్యలూ లేనపుడు హాయిగా వుంటుంది. సముద్రంలో కెరటాలు లేస్తూనే వుంటాయి. జీవితంలో కష్టాలు వస్తూనే వుంటాయి. అలాగే సముద్రం కదలకుండా వుండనట్లే, జీవితంలో కష్టాలు లేకుండా సమస్యలు రాకుండా వుండవు. ఇక్కడ సముద్రపు లోతు తెలుసుకోవడం, జీవితం యొక్క పరమార్థం సాధించడం ఒకటే అని ఇందులో భావం.

"సాయంకాలం అయింది,

చీకటి మూసుకు వచ్చింది,

రాత్రి మళ్ళీ వచ్చింది (అల్పజీవి-పు.177)"

ఇక్కడ వెలుగును సుఖాలకు, చీకటిని కష్టాలకు, రాత్రిని నిరాశకు ప్రతీకగా వాడారు రావిశాస్త్రి. ఒకనాడు గవరయ్య భార్య రామాయమ్మ ఇంట్లోంచి వెళ్ళిపోయినప్పుడు గవరయ్యని చీకటి రాత్రి (నిరాశ) ఆవరించు-కుంది. (తెల్లరాలేని చీకట్లలో) వెలుగును (సంతోషాన్ని) విజయాన్ని సాధించ-లేకపోయాడు. ఇప్పుడు రామాయమ్మ వెంకటావు ఉంపుడుకత్తెగా వెళ్ళిందట కనిపించే సరికి వెలుగు మాయమౌతుంది. రాత్రి మళ్ళీ వచ్చింది.[1]

"ఆమె కమ్మని జారు వాసన వేస్తోంది.

అతని కోరిక మంటలా మండుతోంది (ఇల్లు-పు.4)"

ఎవరూ లేని, ఎంతో అందంగా వున్న చిట్టెమ్మతో చనువు పెంచుకొని ఆమెనూ, ఆమె ఇంటినీ ఎలాగైనా తన స్వంతం చేసు-కోవాలనే ఉద్దేశంలో వుంటాడు సోమయాజులు. అందుకే సోమయాజులు తరచూ చిట్టెమ్మ ఇంటికి వచ్చిపోతూండేవాడు. యథా ప్రకారంగానే ఓ రోజు చిట్టెమ్మ ఇంటికి వస్తాడు సోమయాజులు. ఆయన రాగానే గదిలో ఓ రాత్రి వేసిన లాంతరు (చిట్టెమ్మ గుమ్మంలో) కింద గూర్చుంటుంది. ఇద్దరూ

1. నవలా విమర్శ (అనుబంధం-I), పు. 178.

మాట్లాడుకుంటుంటారు. మాటల సందర్భంలో పిల్లల ప్రస్తావన వస్తుంది. దాంతో చిట్టెమ్మనికి తన పరిస్థితి (చిన్నవయసులోనే భర్త పోవడం, పిల్లలు లేకపోవడం) జ్ఞాప్తికి వచ్చి ఏడుస్తుంది. కష్టంలో వున్న ఆడదాన్ని కౌగిలించుకుంటే అదెట్ల చెప్పుదని అనుభవం మీద తెలుసుకున్న సోమయాజులు చిట్టెమ్మ భుజాలు పట్టుకొని తీసుకెళ్ళి మంచం మీద కూర్చోబెడతాడు. ఆమె ఏడుస్తూనే వుంటుంది. కానీ, రానురాను కోరిక చెలరేగుతోంది. అదేసమయంలో ఆ గదిలోనే ఓ వార కిరసనాయిలు స్టవ్‌మీద చారు సలసల మరుగుతోంది. చారు వాసన గదినిండా అలుముకొంది." అని వాతావరణాన్ని సృష్టి చేసిన రావిశాస్త్రి–

కమ్మని చారును – చిట్టెమ్మను

మంటను – సోమయాజులు కోరికను ప్రతీకలుగా స్వీక-రించి సందర్భోచితమైన వర్ణన చేశారు.

ఈ నవలలోనే ఇంకోచోట –

"ఎండ తీవ్రంగా వుంది. పండుటాకులు మెల్లగా నేలకి విశ్రాంతి తీసుకొంటున్నాయి. ఈగలకే రెస్టు అక్కర్లేదు. అవి విరామం లేకుండా తిరుగుతూ శ్రమిస్తున్నాయి – దేనిమీద వాలిపోయి ఏమి తిందామా అని!

సోమయాజులు కూడా శ్రమిస్తున్నాడు (ఇల్లు-పు.105)" అని వర్ణిస్తారు.

పై వాక్యాలలో సమకాలీన సామాజిక వాతా-వరణం వర్ణింపబడింది. వాటికి క్రింది విధంగా అర్థం చెప్పుకోవచ్చు.

ఎండ తీవ్రంగా వుంది = దుర్మార్గం ఎక్కువగా వుంది.

ఈగలు విశ్రాంతి లేకుండా తిరుగుతున్నాయి
దేని మీద వాలిపోయి ఏమి తిందామా అని! = సోమయాజులు కూడా కీటకం(ఈగ) లాంటివాడే. అందుకే విశ్రాంతి లేకుండా తిరుగుతున్నాడు. ఎప్పుడు ఏమి దోచుకుందామా, ఎవరిని ఎలా మోసం చేద్దామా! అని.

ఇక్కడ, 'ఎండను - దుర్మార్గానికి,
ఈగను - సోమయాజులుకు'. ప్రతీకలుగా తీసుకుని ఎంతో చక్కగా వర్ణించాడు రచయిత.

## 4.3. పాత్రల స్వరూప వర్ణన

రావిశాస్త్రిది ప్రధానంగా వచన కవితాశైలి. ఆయన పాత్రల పరిచయంలో కూడా అదే పద్ధతిని అనుసరించారు. ఈ పద్ధతి వల్ల పాత్రల స్వరూప స్వభావాలు, గుణగణాలు, నడవడి, ఆలోచనా విధానం మొ॥ వన్నీ (అలంకారికంగా) వర్ణనాత్మకంగా చిత్రించబడ్డాయి.

'మూడు కథల బంగారం' నవలలో విమల లాండ్రీని ప్రవేశపెడుతూ అలసు గుణాన్ని ఇలా తెలియజేస్తారు.

"అలసు కడిగేసిన జీతపు లాట్లు తప్ప మరేమీ ముట్టుకోదు. అలసు నిప్పురవ్వ, వజ్రపు తునక, నిర్మలాకాశం. నిప్పురవ్వలూ, వజ్రపు తునకలూ మనకి మనకి కనబడతాయి, దొరుకుతాయి. కాని నిర్మలాకాశం ఎప్పుడోకాని మనకి కనిపించదు. ఏదో ఒక మేఘ కళంకం - అంటే అదే, ఏదో ఒక మబ్బు మరక - ఎప్పుడూ ఉంటూనే ఉంటుంది. కాని విమల లాండ్రి ఏ కళంకం లేకుండానే ఉద్యోగం లోంచి రిటైరయింది (పు. 9-10)"

కష్టపడి పనిచేసేవాడికి, చెమటోడ్చి సంపాదించేవాడికి శ్రమ విలువ తెలుస్తుంది. దాని మీద గౌరవం ఏర్పడుతుంది. శ్రమ ఫలాలాన్ని

అనుభవిస్తేనే వాటికి ఒక విధమైన తృప్తి మిగులుతుంది. విమల తండ్రి కష్టపడి పని చేసేవాడే తప్ప అంటే, ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తించేవాడే తప్ప లంచాలు పుచ్చుకోలేదు. అక్రమార్జన చేయలేదు. జీతపు రాళ్ళు తాను చేసిన శ్రమకు ఫలితం. అందుకే అవి కడిగేసిన జీతపు రాళ్ళయ్యాయి.

ఇంకో, 'అతను నిప్పురవ్వ, వజ్రపు తునక, నిర్మలాకాశం. నిప్పురవ్వలూ, వజ్రపు తునకలూ మనకు కనపడతాయి. దొరుకుతాయి కాని, నిర్మలాకాశం ఎప్పుడో కాని మనకి కనిపించదు. ఆకాశంలో ఏదో ఒక మేఘ శకలం -అంటే అదే, ఏదో ఒక మబ్బు మరక - ఎప్పుడూ ఉంటూనే ఉంటుందంటారు ఖగోళశాస్త్రం.

మనిషన్నవాడు జీవితంలో ఎప్పుడూ కాకపోయినా, ఎప్పుడో ఒకప్పుడు అంటే, కనీసం ఒక్కసారైనా తప్పు చేయడానికి అవకాశముంటుంది. విమల తండ్రి ఇంజనీరు. అందులోనూ రైల్వే ఇంజనీరు. లంచాలకు (అక్రమార్జనకు) అవకాశముండే డిపార్టుమెంటు అది. అయినా విమల తండ్రి ఎలాంటి అక్రమార్జనకు పాల్పడకుండా 'నిర్మల. ఆకాశం'లా ఏ కళంకమూ లేకుండా పవిత్రంగా జీవించాడు. అలాగే

పదవీ విరమణ చేశాడు. ఇదే నవలలో ఇంకో చోట దేముడు ప్లీడరు గురించి చెప్తూనే ఆయనకీ, బంగారుబాబు లాంటికి మధ్యగల రూప భేదాన్ని చక్కగా తెలియజేస్తారు రచయిత.

"దేముడు ప్లీడరు బక్కగా పొడవుగా కొంగకి పాగా పెట్టినట్టు ఉండేవారు. మానాన్న అంతగా పొట్టివాడు కాకపోయినప్పటికీ ఎందువల్లనో గాని పిల్లికి పాగా పెట్టినట్టు ఉండేవాడు. పిల్లులు కొన్ని దర్జాగా దాబుగా ఉంటాయి. కొన్ని పిల్లులు క్రూరంగా కఠినంగా ఉంటాయి. మరికొన్ని అందంగా సుకుమారంగా ఉంటాయి. కాని, మానాన్న బోడబాపనమ్మ ఇంట్లో మజ్జిగ మెతుకులు తినే ముసలి పిల్లిలా జాలిజాలిగా ఉండేవాడు. అతన్ని చూస్తే, ఈపిల్లి ఎలుకలతో చెలగాటాలాడగలిగిన పిల్లి ఎన్నటికీ కాదని ఎవరికైనా సరే తెలిసిపోతుంది (మూ.క.బం-పు.84)".

'దేముడు ప్లీడరు' అంటే, ఇక్కడ పేదవాళ్ళ ప్లీడరని అర్థం చేసుకోవాలి. అన్యాయంగా దొంగ (అక్రమ) కేసుల్లో ఇరుక్కుపోయిన పేద ప్రజలంతా ఈ దేముడు ప్లీడరు దగ్గరికే వస్తారు. పేదవారు కాబట్టి వాళ్ళు ఎక్కువ ఫీజులివ్వలేరనే స్థితిలో వుంటారు. కొంతమంది

అసలు ఫీజే ఇచ్చే స్థితిలో ఉండరు. కాబట్టి ఫీజు లేకున్నా (ఇవ్వకున్నా) న్యాయం కోసం (వారి బాగు కోసం, వారి క్షేమం కోసం) వాళ్ళ తరపున నిలబడి వాదించేవాడు. అందుకే రచయిత- "ఆ ప్లీడర్ని అందరూ దేవుడు ప్లీడరు గారని అనేవారు. అంత మంచి వాడు కనుక. కానైతే, దేవుడు ప్లీడర్లకి డబ్బులు దూరంగా వుంటాయి. అందుచేత, ఆ ప్లీడరు గారు కూడా అలానే వాటికి దూరంగా ఉండేవారు. అయితే ఆయనకి ప్లీడరీవల్ల సంపాదన లేకపోయినప్పటికీ పిత్రార్జితపు భూముల వల్ల కొద్దిగా రాబడి ఉండేదట. దాని మీదనే అలాగు నెట్టుకు పోయేవాడు (పు. 53)" అని చెప్పడం వలన దేవుడు ప్లీడరు సంపాదన లేకపోవడం వలన బక్కగా, సన్నగా కొంగలా ఉండేవాడు.

అదేవిధంగ, బంగారు బాబు తండ్రి కూడా చాలా పేద కుటుంబం నుండే వచ్చినవాడు. చదువూ, పిత్రార్జితపు ఆస్తి రెండూ లేక పుట్టు పేద కాబట్టి వారసత్వంగా తండ్రి లాగానే తను దేవుడు ప్లీడరు దగ్గరే గుమాస్తాగా చేరి జీవితం సాగిస్తున్నాడు. పేరుకు పెళ్ళి అయినా పెళ్ళాడే ఏమి భోగం (సుఖం) లేదు. అందుకే బోడబావనమ్మ ఇంట్లో మజ్జిగ మెతుకులు తినే పిల్లి మాదిరి జీవిస్తున్నాడు.

"ఆడికి యాపయ్యేళ్ళుండొచ్చుగాని ఏ అరవయ్యేళ్ళ వోళ్ళాగ్గా ఉన్నాడు. గాని అందంగానే ఉన్నాడు; గాని ముసిలైపోయిన సెందురుడ్లా నింపాదిగ నెమ్మదిగ ఉన్నాడు; ముసలం సీటకి మొగుడ్లా ఉన్నాడు; పెయ్యాకి ఇయ్యానియ్యనోడు, పంచినోరి పిల్లలకి ఇయ్యానియ్యక నిచ్చెపూరు పాంపులొచ్చి పొట్లేగుంస్తున్న గోపులాగ్గ ఉన్నాడు. ఆణ్ణి జూస్తే నాకు జాలేసింది. బిడ్డ బతుకోసరం పాలిరొచ్చేం సెరుపున్న తల్లిలాగ్గ ఉన్నాడా బైరాగినాయుడు (మూకే.బం.-పు142)"

బైరాగినాయుడు సన్నకారురైతు. ఒక ఎకరం మెట్టభూమి మాత్రమే కలవాడు. మరో రెండు ఎకరాల మెట్టభూమిని కౌలుకు తీసుకొని దున్నేవాడు. కాని పంటలు సరిగా పండకపోవడం వల్ల భార్య ఎనిమిదిమంది ఆడ పిల్లలకి తిండి పెట్టడమే కష్టమయ్యేది. అలాంటి పరిస్థితుల్లో దొంగనోట్ల వ్యాపారంతో సంబంధమున్న ఆటోరాం కర్రిపెంటయ్య ప్రోద్బలం వల్ల ఇంట్లో ఉన్న బంగారం, పంటను అమ్మి కొంత అప్పుతెచ్చి మొత్తం ౪000/- రూలను తీసుకొని దొంగనోట్ల వ్యాపారం చేయాలనుకొని మోసపోతాడు.

బైరాగి నాయుడు పేరుకే నాయుడే కాని ఆర్థికంగా ఏమీ లేనివాడు. ఎవరికీ ఎలాంటి అన్యాయం చేయనట్టివాడు. భార్యా బిడ్డలకు

మూడు పూటలా తిండి పెట్టడం కోసమే మనసు చంపుకొని అలా ప్రవర్తించ-డం జరిగింది. అందుకే, రచయిత భైరాగి నాయుణ్ణి "బిడ్డ బతుకోసం పాలిరొమ్మెం పెరుపుతున్న తల్లిలాగ్గా ఉన్నాడని చెప్పాడు.

అదేవిధంగా కల్లు పంతులుకూ, భైరాగి నాయుడికి గల భేదాన్ని కూడా — "ఈ లంజకొడుకుని జూస్తే ఈడు తోక తెగ్గిపోయిన, కాళ్ళు-తెగిపోయి తాటికాయ నెత్తిమీద పడిపోయిన గునుగు నక్కలాగ్గ ఉన్నాడు. ఆడు జూస్తే అడివిపులు గాండ్రుమంటున్నట్టు ఉన్నాడు (పు.142)" అని వర్ణిస్తాడు

ఇకపోతే కల్లుపంతులు జిత్తులమారి నక్క స్వభావం కలిగిన వాడు, అందుకే నక్కలా పోల్చాడు. భైరాగినాయుడు పేరుకు నాయుడే గాని బతుకేరు మాత్రం భైరాగి వంటివాడు అందుకే అడివిపులితో పోల్చాడు.

'విమల' పనిచేసే ఆసుపత్రిలో వార్డుబాయ్‌గా పనిచేసే-

"ధనాల వజ్రం బోర్లించిన గంటకి మీద వైపు లాగా అదుగను కాళ్ళు తగిలించినట్టుగా ఉంటాడు. అలాగే కనీసం యూత్రై-

సంవత్సరాల్లైనా ఉంటాయి. ముట్టుకుంటే అతను ఉసురు ముసలాలా ఉంటాడూ అలాని భాష్యా చెప్తే మనం ఆశ్చర్యా పోనక్కర లేదు. ఆ విషయం మన చూపుకే స్పష్టంగా తెలుస్తుంది. అతను నడిచేటప్పుడు ఎడమ వైపుకి ఓసారి వంగుతాడు, కుడివైపుకి మరోసారి వంగుతాడు. అలా వంగుతూ ముందుకి తూల్తాడు. అతను ఆస్పత్రి పాటూరోట్ల మీదా లంచాల డబ్బుల్తో ఇంటి దగ్గర వడ్డించుకున్న కోడి వేపుడూ చేపల పులుసుల మీదా అప్పన సెంటర్లో మేలు రకం సారా మీదా పెరిగిన వాళ్లాగే కనిపిస్తున్నాడు. కాని. ఉప్పుగంజీ ఉల్లిపాయ ముక్క మీద పెరిగిన వాళ్ళ ఎంతమాత్రమూ కనిపించలేదు. అతనికి ముస్తాబు చేసి సూటు తొడిగించి ఆస్పత్రి తెల్లకోటు కూడా చెలికిస్తే 'ఈ ఆస్పత్రికి అరోసెంబరు సర్జన్ని నేనే' అని దబాయించి వ్యవహరించగలిగిన ప్రముఖుల్లా ఉంటాడతను (ముం. కొ. బం - పు. 190-191)"

ఏ ఎండకి ఆగొడుగు పట్టే మనస్తత్వం ధనాలవజ్రానిది. లంచానికి అలవాటు పడిన ధనాల వజ్రం లంచం లేనిదే ఏ పనీ చెయ్యలేడు. అందుకే ఎముల గురించి చెప్పే బంగారయ్యా దగ్గర లంచం పుచ్చుకుంటాడు. డాక్టర్లు పేషంట్ల దగ్గర వందలు పుచ్చుకుంటే లంచం కాని మేం పాపాలా

పుచ్చుకుంటే అది లంచమెలా అవుతుందని అతను సమర్థించుకుంటాడు. విమల ఆ ఆసుపత్రికి నర్సుగా వచ్చినప్పటినుండీ ఎవరికీ లంచం దొరకడం లేదు. అంటే ఎవరినీ లంచం తీసుకోనివ్వడం లేదన్నమాట. అందుకే విమల గురించి బంగారయ్యతో "బాబో, అది ఆడది కాదు బాబూ, మా పాలిటి పీనేసం (పు.191)" అని అనడం వలన విమలపై ఎంత కోపం వుందో తెలుస్తోంది. పాత్రల స్వరూపంతో పాటు, స్వభావాన్ని కూడా వర్ణనాత్మకంగా వ్యాఖ్యానించడం రావిశాస్త్రి ప్రత్యేకత.

'ఇల్లు' నవలలోని గోపీకామనోహరం స్వరూపవర్ణన ఈ విధంగా కొనసాగుతుంది.—

"అతను అందంగా ఉంటాడు. శ్రీకృష్ణుడు నీలమేఘశ్యాముడంటారు. అయితే గోపీకామనోహరం గారు మురళి పట్టుకుంటే పాలరాతితో చేసిన పాండురంగళ్ళా ఉంటాడు. ఆయన కులాతీతుడు, మతాతీతుడు.., ద్వైతాతీతుడు.., రాష్ట్రాతీతుడు...,దేశాతీతుడు. కాని... డబ్బుకి మాత్రం 'అతీతుడు' కాడు..... మనిషిని "మునుముందుకు సాగించేది" వాడికి 'పెనునిద్దుర వదిలించేది' డబ్బు డబ్బేనని అతను గ్రహించుకున్నాడు, తెలుసుకున్నాడు, నిర్ణయించుకున్నాడు. అందుచేత ఆ

ప్రకారం నడవటం నేర్పుతున్నాడు, నడుచుకుంటున్నాడు (ఇల్లు-పు.88-89)"

గోపికా మనోహరం కులమతాలను పట్టించుకోడు. దైవాన్ని నమ్మడు. అంతే కాకుండా రాష్ట్రీయుడు, దేశీయుడు అని అంటారు రజియల్. అంటే, ప్రపంచంలోని అన్ని దేశాల ప్రజలను సమాన - దృష్టితో చూసేవాడని అర్థం చేసుకోవాలి. ఎందుకంటే, పూర్వ జీవితంలో ఈ గోపికా మనోహరం - మార్క్సిజాన్ని బాగా చదివి, ఉపన్యాసాలిచ్చి, ఉద్యమాల్లో పాల్గొని "ప్రపంచ కార్మికులారా ఏకం కండి!, సమ సమాజ స్థాపనే మన ధ్యేయం" వంటి నినాదాలిచ్చిన సామ్యవాది" అన్న విషయం రజియల్ ప్రత్యక్షంగా మనకు ఎక్కడా చెప్పరు. కాని, ఇతని గురించి D.S.P.- చిట్టిబాబు -

"ఈ మనోహరం గాడు అప్పట్లో అందరి డబ్బూ అందరికీ పంచాలి అనేవాడు. ఇప్పుడు అందరి డబ్బూ కొందరమే పంచుకుందాం రమ్మంటాడు. అప్పటికీ ఇప్పటికీ వచ్చిన తేడా అంతే, అదే! ది మోస్ట్ డేంజరస్ బగర్ ఆన్ ది ఫేస్ ఆఫ్ ది ఎర్త్!...(ఇల్లు-పు.126)" అని సోమయాజులుగారి అన్న మాటల ద్వారా అర్థం చేసుకోవాల్సిందే తప్ప

మరో మార్గం లేదు.

అయితే, ఈ ఉద్యోగాల వల్ల కష్టాలూ, నష్టాలే తప్ప సుఖసంతోషాలు లేవనే విషయాన్ని గ్రహించిన మనోహరం లాంటివాల జెండా ఎర్ర రంగును దిగులుగా మార్చి బూడిదలాగా మారాడు. అందుకే అలనాడెప్పుడు - "హోమజ్వాలల భుగభుగలు, అగ్నికిరీటపు ధగధగలు లక్ష్యపెడు"- అని వ్యంగ్య బాణాన్ని సంధిస్తారు రావిశాస్త్రి.

నేటిసమాజంలో డబ్బు సంపాదించే మార్గాలలో ఒకటి "రాజకీయ రంగం" అయితే రెండవది "వైద్యరంగం" అంటే అతిశయోక్తి కాదేమో! ఎందుకంటే, 'డబ్బుకు డబ్బు - సేవకు సేవ' హాయిగా చేసుకోవచ్చు. అంటే, పుణ్యం పురుషార్థం రెండూ దొరికాయన్నమాట. అందుకే-నేమో లక్షలైనా వెరవకుండా విదేశాల్లోనూ, ఇతర రాష్ట్రాల్లోనూ 'వైద్యవిద్యను' అభ్యసించడం (అభ్యసింపచేయడం) జరుగుతోంది.

డబ్బులు గుంజడానికి ఆపరేషన్లా లేక ఆపరేషన్లు చేయడం ఫ్యాషన్ అయిందో తెలియదుగాని ప్రతి చిన్నదానికీ ఆపరేషన్ చేయాలంటారు నేటి డాక్టర్లు. 'గైనకాలజిస్టులకైతే' ఇది రాజమార్గమే. వారి

గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అందుకే రావిశాస్త్రి గారు కూడా తన 'రెల్లు'(నవల)లో వేటు డెక్టేర్స్‌ను (నమూనా పాత్రను సృష్టించారు) పాటు విధ్వంసం కల్పించారు. ఆవిడే డా॥ సువర్ణ సుందరి. కడుపు నొప్పి వస్తుందని ఆవిడదగ్గరకెళ్తే చాలు గర్భసంచి పోతుందనో లేక గర్భసంచికి పుండు అయిందనో చెబుతుండట. అందుకే – "మీ ఆడవాళ్ళకి కొన్నాళ్ళు ఉన్నప్పటికీ, లేనప్పటికీ కొన్నాళ్ళు బాధిస్తుంది, ఆ బాధనుండి వారిని విముక్తుల్ని చేసి ముక్తుల్ని చేయగలది ఆమె (ఇల్లు-పే.80)" అని వ్యాఖ్యానిస్తారు రాచ-కొండ విశ్వనాథ శాస్త్రి.

ఒక్కొక్క నిజంగా కొన్నాళ్ళు ఉంటే చాకేల్నట్టోస్తుంది. దానికి లొంగితే లొంగుతుంది. లేకపోతే సరియైన పంపకాల లేక బొంబాయో, మద్రాసో, రాయవెల్లూరో అర్జంటుగా పోవాలని, అది మీ మంచికోసమే చెబు-తున్నానని వారిని భయపెడుతుంది. ఈ విధంగా భయపోయే వాళ్ళుంటే వారు దూర ప్రాంతాలుగా పోతారు. కాబట్టి ఆవిడకి చెడ్డపేరు రాదు. ఈ విధంగా వైద్య-వ్యవస్థ (రంగం) లోని దుర్మార్గాన్ని చక్కగా చిత్రించారు రావిశాస్త్రి.

## 4.4. ఆలంకారిక వర్ణనలు

"అలంకారం అన్నది ఆధునిక కావ్యాలకు ప్రధానమైన అభి-వ్యక్తి పద్ధతి. నవలలో అన్ని ప్రక్రియలలాగాని అంశాలను - పద్ధతులను రచయితలు శిల్పం కోసం వాడుకొనవచ్చును. అలంకారాన్ని సార్థకంగా వాడుకొన్నప్పుడు ఆ నవల చాలా ఆకర్షకంగా ఉంటుందనడానికి శాస్త్రి గారి రచనలు మించిన ఉదాహరణలు దొరకవు."[1]

అభ్యుదయ వచన సాహిత్యంలో వచనకవి, "రావిశాస్త్రి" అని అంటే తప్పు కాదేమో! ఎందుకంటే, ఆయన శైలి కవితాత్మకంగా ఉంటుంది. అందులోనూ ఆలంకారిక వర్ణనలు అధికం. వాటిలో 'ఉపమ' లే ఎక్కువ. 'ఉపమ' ఆయనకు ఊపిరి.

ఈ ఆలంకారిక వర్ణనల వల్ల ప్రధాన ప్రయోజనం, రచయిత తాను చెప్పదలచుకున్న విషయం పాఠకుని మనోనేత్రంలో ఒక దృశ్యంలా (చిత్రంలా) నిలిచిపోయేటట్లు చెయ్యడమే. అందుకే రావిశాస్త్రి ఈ మార్గాన్ని ఎన్నుకున్నారు. ఏయే సందర్భాలలో ఏ విధమైన వర్ణనలు

1. రావిశాస్త్రి గారి ధర్మేతిహాసం (మూడుకథల బంగారం నవల - విమర్శ), పు. 94.

చేశారా ఉదాహరణ పూర్వకంగా పరిశీలించడమే ఈ వ్యాసోద్దేశం.

విమల పెళ్ళి రాముల వారి గుళ్ళో జరపడానికే నిశ్చయించారు. ఆ రాముల వారి గుడి చాలా పాతది. అంటే, అది నిర్మించి చాలా కాలం అయిందన్నమాట. కొత్త దేవుళ్ళు వచ్చాక ఆ దేవుడు కూడా పాతవాడైపోయాడు. అందుకే ఆ రాముల వారి గుడికి ఆదరణ లేదు. జనమూ రారు. విమల తల్లిదండ్రులు కూడా పేదవారే కాబట్టి ఆదరణ, ఆదాయమూ లేని రాముల వారి గుళ్ళోనే జరుగుతుంది. గుళ్ళల్లో, బళ్ళల్లో భేదాలున్నట్టే అన్నింటిలోనూ భేదాలుంటాయి. కాబట్టి భేదాలున్నటువంటి మంగళవాయిద్యాలలో కూడా పేదది, ఆదరణ తగ్గిన, తక్కువ ఖర్చుతో వచ్చే సన్నాయినే పెట్టారు విమల పెళ్ళికి. ఆ సన్నాయి వాయిద్యాన్ని కొంచెం దూరం నుండి వింటే—

"ఆ సన్నాయి వాయిద్యం కూడా కొత్తగా ఇప్పటి వాయిద్యాంలా కాకుండా చచ్చిపోయిన సంగీతం మరో జన్మ కోసం ఆకాశపుటంచుల మీంచి కిందికి దిగలేక, భూమి పొరల్లోంచి బైటికి పడలేక, బాధపడుతున్నట్టుగా ఉంది (మూ.క.బం-పు.45)"[31] అని ఎంతో అలంకారికంగా వర్ణిస్తారు రావిశాస్త్రి.

'బతకలేక బడిపంతులు ఉద్యోగం చెయ్యాలి' అనే భావన

ఉన్న రోజుల్లో ఒక ఎలిమెంటరీ స్కూలు టీచరు తన భార్యను ఏ విధంగా చూసుకొనే వాడో 'బంగారు బాబు'- "మా అక్క బావ సినిమా-సీతా సినిమా- రాముడులాగ చాలా అందంగా ఉండడమే కాక నిజసీతా రాముల్లాగ అనురాగంగా, అన్యోన్యంగా ఉండేవారు(మూ.క.బం-పు.57)" అని చెప్పాడు.

టీచరు పేదవాడయినా అతని ప్రేమ పేదగా ఉండక పోవచ్చు కాని, అతని ఇల్లు, జీవితం, సమస్త వాతావరణం పేదగా ఉండే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఒక పల్లెటూరులోని పాత పెంకుటింట్లో తన అక్క ఎలా ఉండేదో చక్కగా వర్ణిస్తాడు - "గోడలకి చాలచోట్ల చెక్కు సున్నం పోయి ఇటుకలు ఎర్రెర్రగా గాయాల్లా కనిపించేవి. ఆ ఇంట్లో మా అక్క బూజుపట్టిన పాత ఫ్రేములో పంచరంగుల క్యాలెండర్ ఫోటో పెట్టినట్టు ఉండేది (పు.57)." ఈ వర్ణన వల్ల ఒక పేద టీచరు యొక్క ఆర్థిక పరిస్థితి ఎంత దుర్భరంగా వుందో పాఠకుని కళ్ళముందు ఒక దృశ్యంలా గోచరిస్తుంది.

తన తల్లిమెడలో పసుపుతాడు ఉన్నప్పుడు, తెంపినప్పుడు

రూపంలో వచ్చె (కనిపించె) తేడాని గమనించిన బంగారు బాబు –

"మెళ్ళో పుస్తెలతాడు లేనప్పుడు మా అమ్మ పువ్వులన్నీ తెంపేసిన బంతి మొక్కలా బోసిగా ఉండేది. పుస్తెలతాడు మెళ్ళో వేసికోగానే మాత్రం మా అమ్మ హరివిల్లులో ఆకాశం వెలిగినట్టు వెలిగింది (మూ.క.బం-పు.61)" అని అంటాడు.

బంగారు బాబు తండ్రి చనిపోయిన తరువాత తన అక్క ఇంటికి వెళ్తారు. అక్కడికెళ్ళిన కొంతకాలానికి తల్లి, మరికొంత కాలానికి అక్క మరణిస్తారు. అప్పుడు బంగారు బాబు స్నేహితుడు రామూ ఇంటికి తరచూ వెళ్తుండేవాడు. ఒకరోజు తన చెల్లెల్ని కూడా వాళ్ళింటికి తీసుకెళ్ళాడు. అప్పుడు ఆ కుటుంబంలోని వాళ్ళందరి మధ్యా తన చెల్లి ఏ విధంగా వుందో –

"పనస పళ్ళ మధ్యకి కమలా పండు వచ్చినట్టు, సున్నుండల మధ్యకి రసగుల్లా చేరినట్టు, మైనగోర్ల మధ్యని రామచిలుక వాలినట్టు వాళ్ళింటికి వచ్చింది మా చెల్లి (మూ.క.బం-పు.76)" అని చక్కగా వర్ణిస్తాడు.

బంగారుబాబు అక్క చనిపోతే మళ్ళీ పెళ్ళి చేసుకుం-

కూడు వాళ్ళ బావ. ఆవిడ ఒక వంటమనిషి కూతురు. ఆవిడ తన తల్లి మాదిరి వుందా? తెలుపు ఎలా వుందో చెప్పడానికి వంటకి సంబంధించిన వాతావరణాలోంచి ఉపమానాలు తీసుకొని ఎంతో చక్కగా —

"ఆవిడ మా అమ్మలాగే ఓ వంటవాడికి వంటరి కూతురు. దబ్బరొట్టెలా ఉండేది. కాని తెల్లగా కొబ్బరికాయ ముక్కలా ఉండేది. అయితే బాగా ముదిరిపోయిన కొబ్బరి ముక్కలా ఉండేది. కొరకడం కష్టం. నమిలితే రుచి తగలదు (మూ.క.బం-పు.71)" అని కొంటెగా కూడా వర్ణిస్తారు రచయిత.

ఒక రోజు అమావాస్య రాత్రి బంగారయ్య ఇంట్లోని ఒక గది గోడల్లో రహస్యంగా దాచబడిన గుప్తధనం (బంగారం) కోసం ఒక దొంగ (మాదిగల కొడుకు) —

"లక్ష్యంగా కొంటున్న కప్ప కోసం పాము తొందర తొందరగా మెలికలు తిరిగినట్టు వాడు ఒక్కోసారి అటూ ఇటూ మెలికలు తిరిగి పోతున్నాడు. కొత్త వస్తువుల్ని సుకరలు మూడుజాముల కాలంలో రాసినట్టు వాడు — చేతిలో చిన్న గునపం అనుకున్నాను — దాన్తో గోడని నెమ్మదిగా కాని, తొందరగా కొడుతూ గోడలకి చెవి ఆనిస్తున్నాడు. నెట్టుపెడి తారి గబగబా

గోడ ఎక్కేస్తున్న బల్లికోసం పిల్లి వెనకాళ్ళమీద నిలబడి ముందుకాళ్ళతో గోడని బరికేస్తున్నట్లు వాడు తనకి అందని గోడభాగాల్ని అసహనంతో బరుబరుకుతున్నాడు, పొడుస్తున్నాడు (మూ.క.బం-పే.296).[37] నిత్య జీవితంలో మనందరికీ పరిచయం అయిన జంతువుల (లక్షణాలను)నే ఉపమానాలుగా స్వీకరించి బంగారం కోసం దూదిపుల్ల కొడుకు వెతికే విధానాన్ని కూడా ఎంతో నిశిత పరిశీలనా దృష్టితో వర్ణించారు రచయిత.

ఊరవతల ఒంటరిగా ఒక బంగళా వుంది. ఆ బంగళాలోని ఒక గదిలో సాయంత్రం 6-30 గం||లకే సోఫామీద మిస్ ప్రేమ కూర్చొని వుంటుంది. ఆ గదిని, గదిలోని వస్తువులను, సోఫాపై కూర్చున్న మిస్ ప్రేమను ఎంతో అలంకారికంగా వర్ణిస్తారు రావిశాస్త్రి.

"హాల్లో ఓ సోఫాలో మిస్ ప్రేమ కూర్చొనుంది. ఆ హాలు గోడలు నీలంగా ఉన్నాయి. గోడల్ని రెండు ట్యూబులైట్లు సాగదీసి వెలిగించిన గాజుపాముల్లా, నీలినీలిగా వెలుగుతున్నాయి. లావు లావు బాగాబలిసిన వింత జంతువుల్లా నాలుగు సోఫాలు నీలంగా నిల్చున్నాయి. వాటి మధ్యన లతలు చెక్కిన మేజా ఒకటి వినయంగా వంగి నిల్చొంది. ఆ మేజామీద, అద్దాలు పొదిగిన

చకోరిని చిన్నారి నీలిరంగు జాకెట్ ఒకటి – ముస్తాబై పెద్దల మధ్య భయపడుతూ నిల్చున్న అలనాటి భోగపు కన్నెలా–అసహాయంగా నిల్చొంది. ఆ కన్నెపిల్ల తలలో పువ్వుల్లో, జెయిల్లో పసిపిల్లల్లా – ఆ జాకెట్లోంచి చాలగా జారిన పూలతోట్లో పూసిన పూలు నీలిరంగు పూలు బిగుసు బిగుసుగా చూస్తున్నాయి. ఆ నీలిరంగు పూల్లో సముద్రం మధ్య శ్రీదేవిలా మిస్. ప్రేమా బి.సేన్. ప్రకాశిస్తోంది. సముద్రం మీద వెన్నెల మెరిసినట్లు ఆమె కట్టుకున్న నీలిరంగు డెకరాన్ చీర మిలమిల మెరుస్తోంది. ఆమె తొడుక్కొన్న పల్చని నీలిరంగు జాకెట్టు ప్లాస్టిక్ పూలగుత్తుల్లా పొంగింది. పూలగుత్తుల మీద పాకే అల్లరి తాచుపాము పిల్లల్లా ఆమె జుట్టు రెండు పాయలుగా విడిపోయి గుండెలమీదికి జారింది (రా.మ. పు.12-13)."

చైర్మన్ భీమసేనరావు కూతురు మిస్ ప్రేమ తన పుట్టిన రోజున చకోరిగా ముస్తాబై తన ప్రియుని కోసం ఎదురుచూస్తోంది. ఆ సమయంలో మిస్ ప్రేమకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడానికి ఆఫీసుకే వచ్చిన గిరిజను చూసి –

"తెల్లని పాలరాతిలో అందంగా చెక్కి చెక్కి ఆ రాయిని మెత్తగా దూదిలా మార్చి మార్చి, నిండా ముత్యాల పౌడరు అద్దినట్లుగా

గిరిజ ఎంత బావుంది!! అద్దాల తలుపుల్లోంచి కనిపించే బంగారు చెరువుల్లో ఆకాశంలో మెరిసే అందాల చుక్కల వెలుగుల్లో (రా-మ.పు.15)" అని లేనకటే అందంగా ఉన్న గిరిజను చూసి మనసులో పై విధంగా అనుకుంటుంది.

మధ్యాహ్నం రెండు గంటలయింది. అప్పటివరకూ ఎండ ప్రచండంగా వుంది అకస్మాత్తుగా కారు మేఘాలు దట్టంగా కమ్మి అంధకారం అలుముకున్నది. ఆ కారు మేఘాల వర్ణన ఇలా కొనసాగుతుంది..

"స్వచ్ఛమైన పుణ్య హిమాలయాలన్నీ అంతటినీ నల్లని పాపపు విష సర్పాలుగా మారిపోయి, అంత బరువులోనూ ఆకాశంలో సుళ్ళు తిరుగుతూ, అంత బరువులోనూ కిందకి దబ్బున పడి అంత భూమిని బద్దలు చేస్తాయా అన్నట్టుగా ఉన్నాయి మేఘాలు. .... లోకం అంతటినీ ఒకే సారి లాక్కు పోవడానికి వచ్చిన యమ పాశాల సమూహంలా ఉన్నాయి. చచ్చిన కోట్లానుకోట్ల నిట్టూర్పుల పొగలాగ, మండి పోయిన వాళ్ళ దేహాల పొగలాగ, సమస్త భగవత్సృష్టికే ఆఖరి దశలాగ ఆ మేఘాలు మిక్కిలి భయంకరంగా ఉన్నాయి (రా-మ.పు.33)" అని మేఘ వర్ణన చేసి —

"హోరుమని ఈదురుగాలి ప్రళయ నాదంలో

పరిగెడుతోంది. గుడ్డి దీపాన్ని పైరుగాలి ఆర్పేసినట్లు ఆగాకే ఆ సూర్యుణ్ణి ఆర్పేసిందా అన్నంత జోరుగా, హోరుగా గాలి వీస్తోంది (రా.మ.పు.33).[30] అని ఈ అంధకారం అలుముకోవడానికి ఈ హోరుగాలే కారణమేమోనన్నట్లు గాలి తీవ్రతను తెలియజేస్తారు రచయిత.

చైర్మన్ భీమసేన రావు కూతురు మిస్ ప్రేమ (పద్మజ), హుడియా ఇంటి పార్టీకి వెళ్ళడం ఇష్టం లేకపోయినా బలవంతంగా వెళ్తుంది. లోన అతిరథులకెళ్ళిన వారందరూ తనని ప్రత్యేకంగా ఒక విధమైన గౌరవంతోను అభిమానంతోను చూసేసరికి చాలా గొప్పగా అనుభూతి చెందుతుంది. అప్పుడు వాళ్ళందరి మధ్యనున్న పద్మజ—

“హైకోర్టులో లాయర్ల మధ్య యూనివర్సిటీ ప్రొఫె-సర్ల, గుమాస్తాల టీ పార్టీలో డిప్యూటీ కలెక్టర్ల, ప్లీడరు గుమాస్తాల విందులో పెద్ద జడ్జీగార్ల, మిస్ ప్రేమకి ఆరోజున చాలా ఎక్కువ మన్నన లభించింది.” అని చెప్తూనే— “అడుసులకి మడుసులొత్తే నల్లవాళ్ళంటే తెల్లదొరలకి ఒక విధమైన అభిమానం ఏర్పడినట్టు అనర్హులూ, డాబుల్లో, చిన్న వెధవల్లో అంటే ఆమెకి ఒక విధమైన అభిమానం ఏర్పడింది (రా.మ.పు.46).[31] అని

గొప్పగా చెపుతూనే వ్యంగ్యంగా వ్యాఖ్యానిస్తారు రాచకొండ.

కౌన్సిలర్ అయిన లవ్వోల మండుల భీముడు మంత్రసాని అయిన కల్రాధతో తనకుగల సంబంధాన్ని పూర్తిగా తెంచుకున్న రోజున - "నిప్పుసెగకే కొవ్వు కరిగి కారినట్టు, ఆమె మెదడులోని మంటకే ఆమె కళ్ళు కరిగి పోయి కారిపోతున్నాయా అన్నట్టుగా ఆమె కన్నీరు కార్చింది (రా.మ.షి. 86)" అని కల్రాధ ఏడ్చిన తీరును ఎంతో హృద్యంగా వర్ణించారు రచయిత.

చిట్టిబాబుకి ఆడవాళ్ళంటే వ్యామోహం ఎక్కువ. ఒకసారి తన స్నేహితుడి ఎదురింటికి కాకినాడ నుండి ఒక అమ్మాయి వస్తే, ఆమె మీద వ్యామోహంతో ఏ పని లేకున్నా స్నేహితుడింటికి వెళ్ళి ఆమె కోసం ఎదురు చూస్తుండేవాడు. ఈ విధంగా నాలుగు రోజులు గడిచిన తర్వాత ఆమె చిట్టిబాబు రావడం గమనించి ఇంట్లోనుండి సంతోషంతో పరుగెత్తుకుంటూ వస్తుంది. అది గమనించిన చిట్టిబాబు ఏదో జరుగబోతోంది. ఏదో జరుగబోతోందని ఊహించిన చిట్టిబాబు – "పోయిన బాగా మండే ముందు పొగతాగబోయే చుట్టనల్లె ఆనందపుటుల్లాసానికి ముందుగా అతను ఉద్రేకంతో ఉక్కిరిబిక్కిరయ్యాడు (రా.మ.షి.247)" అని చిట్టిబాబు యొక్క అవస్థను సహజమైన సాదృశ్యంతో పోల్చి చూపారు రావిశాస్త్రి.

ఒక రోగి ప్రాణాన్ని కాపాడడానికి పాతిక రూపాయల కోసం అర్థరాత్రి వచ్చిన భవాని శంకర ప్రసాద్‌లాగా 'ఇంట్లో డబ్బులున్నాయని చెప్పి తల్లిని నిద్రనుండి లేపుతుంది. కానీ, ఇకనుండి ఎవరికీ అప్పు కానీ, చేబదులు కానీ ఇవ్వకూడదని నిర్ణయించుకున్న వర్ధనమ్మ తన స్నేహితురాలు శాంతమ్మ కొడుకు వచ్చి అడిగినా డబ్బులు లేవని ఖచ్చితంగా చెప్తుంది. ఆ సమయంలో-

"అందుగురించి ఆమె (గిరిజ) విలవిలలాడిపోయింది. గులాబీని పురుగు కొరికేసినట్టు, తాజ్‌మహల్ మీదికి రాళ్ళు రువ్వినట్టు, చంద్రకాంతిలాగా విషం దూసినట్టు, చంద్రమతి కొడుకుని పంతానికి రుషి పీడించినట్టు, విడీవిడని మల్లె-మొగ్గ ఆకలాకలని అరిచి శోషపోయినట్టు, మతకలహాల్లో పసిపిల్లల్ని నిలు-వునా చీరినట్టు- అతను అసహాయంగా బాధపడ్డం చూసి సహించలేకపోయింది గిరిజ (రా-మ.పు.171-172)" ఆ తనొజేలా ఉన్న గిరిజ అతను ముందు తన పరువు పోయిందని, ఇంట్లో డబ్బులున్నా లేవని చెప్పడం వల్ల తన మనసులో పడే వేదనను ఎంతో సహజంగా వర్ణించారు.

'గొప్పులొస్తున్నాయి జాగ్రత్త' లో వెన్నెల రాత్రి-

"ఆకాశంలో చంద్రుడు దేవుడి ముద్దు

కొడుకులు దివ్యంగా వెలుగుతున్నట్ట. తెలిమబ్బుల వయసు పిల్లలు ఒకదానివెంట ఒకటి హంసల్లా ఆకాశంలో ఎగురుతున్నాయట. పచ్చటి పైరగాలి జోలాల్లోని సొంతలా జోరుగా పరుగెడుతోందట. ఆహాహా! ఆ గాలి వాసన గోదావరి నీటి వాసనలా చల్లగా ఉందట, ఆడదాని కొప్పులో మల్లెపూల గుత్తిలా మెత్తగా ఉందట. అసలో అందించిన నా ప్రియురాలి అధరంలా మధురాతి మధురంగా ఉందట!" అని ప్రకృతి సన్నివేశాన్ని వర్ణిస్తూనే - అదే సమయంలో ఊరి మధ్య రాముల వారి గుడి దగ్గర్నుంచి పదిమంది చేరి పాడే భక్తి పాటొకటి అక్కడికి ఎలా వినిపిస్తుందో యిలా వర్ణిస్తారు-

సీతాదేవి శోకంలా, గాంధారి గద్గద స్వరంలా, ఊర్మిలమ్మ నిద్రలేని శబంలా, అధర్మయుద్ధంలో చచ్చిన కర్ణుడి ఆఖరి కేకలా, చచ్చిన కోటానుకోట్ల నిర్భాగ్యుల నిట్టూర్పుల నిప్పుల వాసనల ఊపిర్లా అకలాడికే వినవచ్చిందట! అది భక్తిపాటే అయినా భయంకరమైన బాధల్లో ఉన్నవాళ్ళు భగవంతుడికిచ్చిన శాపంలా ఉందట ఆ పాట (గో.బా-పు.329)" అని ఆయనే వ్యాఖ్యానిస్తారు. ఈ విధంగా దేని గురించి అయినా వర్ణిస్తూనే చివరికి వ్యాఖ్యానించడం వీరి ప్రత్యేక లక్షణంగా కనిపిస్తోంది.

రాజయోగి భవనంలో బంధించబడిన లక్ష్మయ్యమ్మ సర్వనాశనమైన తన కొడుకూ, కుటుంబమూ గుర్తుకువచ్చి ఏడుస్తోంది. ఆ ఏడుపు-

"సముద్రపు హోరులా ఆ ఏడుపు నన్నెంతకీ వదల్లేదు.... తాడు తెగిన ఆడపెనుము అడవిలో అలమటించినట్టు ఉందది. కొండల మీద కుంభవర్షం కురిసినట్టుగానూ, కొత్త నీటి జోరులో కొండవాగులు కొట్టుకు పోతున్నట్టు, రాత్రివేళ ఫిరంగాలు ఆకాశానికి తూటాలేస్తున్నట్టు, కంపించే ముందు భూమి అంటినట్టుగా ఉందది (గో.జా.-పు.388-389)"[33] అని లక్ష్మయ్యమ్మ ఏడ్పు తనకు ఏవిధంగా వినిపించిందో అదే భవనంలో మరో గదిలోనున్న కిరీటి ప్రకృతి సహజమైన ఉపమానాలతో చక్కగా వర్ణిస్తాడు.

చిన్నతనంలో దొంగతనంగా కోళ్ళనెత్తుకుపోయిన సింహాచలం పెద్దవాడైనాక కూడా అమాయకురాలైన ఆడపిల్లలను మోసంచేసి వ్యభిచార గృహాలకు అమ్మేటూ బ్రోకరుగా పనిచేసేవాడు. అవకాశం వస్తే ఏ నేరమైనా చెయ్యడానికి వెనకాడడు. అలాంటి సింహాచలం వరాలమ్మతో తనకు గల దూరపు బంధుత్వాన్ని ఆసరాగా చేసుకొని రత్తాలుకు సన్నిహితుడు-వుతాడు. కొద్ది రోజుల తర్వాత పిల్లల ప్రస్తావనతెచ్చి రత్తాలు కోరికను తెలుసు-

మన్న – "సింహాచలం ఆమె వైపు ఎత్తున పోయి ఎందుకనో కోడిపెట్ట వైపు చూసినట్టు చూసేడు (ర.కాం-1.పు. 22)". తన కోరిక నెరవేరబోతోందన్న ఆశతో రత్నాల వైపు చూసిన సింహాచలం యొక్క చూపు ఎత్తున పోయి ఎందుకనో కోడిపెట్ట వైపు చూసినట్టుందని ప్రతీకాత్మకంగా వర్ణించారు రచయిత.

(బతుకు తెరువు కోసం ఉన్న ఒక్క కొడుకుతో) సహా పట్నం చేరిన సబ్బాలు నరసమ్మ కంపెనీకి చేర్చబడుతుంది. ఆకోడ జ్వర పీడితుడై, వైద్యంలేక మరణించిన కొడుకును గూర్చి ఏడుస్తోంది. –

"అలనాడేనాడే పాలిపెట్టిన ఆడమనిషి నోరెలాంటి గోలపెట్టినట్టుగా ఉందా ఏడుపు. సాకలోళ్ళ సోవగాల్ల మూటి కట్టేసిన పందిమూలుగులా ఉందా ఏడుపు. పాము కరిచిన పోలావు అడవిలో అరిచినట్టుగా ఉందా ఏడుపు. అప్పుడు పుట్టిన పాప నిప్పులో పడి ఏడ్చినట్టుగా ఉన్నదా ఏడుపు (ర.కాం-1.పు. 78)" రత్ని సబ్బాలు ఏడ్పును అదో కంపెనీలోని పైగదిలో ఒంటరిగా కూర్చొని వున్న రత్నాలను ఏవిధంగా వినిపించిందో వర్ణించారు.

తనని పెళ్ళి చేసుకుంటానని నమ్మించి పట్నం తీసుకు వచ్చిన సింహచలం పెళ్ళి చేసుకోకుండానే వ్యభిచార గృహానికి అమ్మేస్తాడు. ఆకోడే

వున్న ముళ్ళాలు సహకారం వల్ల తన శీలాన్ని కాపాడుకుంటూవస్తుంది. ఆ సమ-యంలోనే రాంబాబుని ఆసుపత్రిలో చేర్పించడం, అతనికి సేవ చేయడం జరుగుతుంది. రాంబాబు'కు జ్వరం తగ్గిన తరువాత, కొద్దిరోజుల ముందే రౌడీల బారినుండి తాను రక్షించిన 'రత్నాలుని గుర్తుపట్టి 'నువ్వు వీధిలో మనిషివి కదా!' అని అన్నప్పుడు మాటలు భరించలేక ఏడుస్తూ ఇంటికి వచ్చిన రత్నాలు ఏడుస్తూ-ఏడుస్తూనే.. నిద్రపోతుంది. మరుసటిరోజు ఉదయం - "ఎండిపోయిన పువ్వులు పెంటమీంచే శూన్యంలోకి చూస్తూ ఉండిపోయినట్లు, గట్టు మీద కూర్చొని తడిసిన కళ్ళతో ఆమె శూన్యంలోకి చూస్తూ కూర్చుండి పోయింది(ర.రాం.2.పు.96)" అని నాటి గట్టు మీద కూర్చొని తన పరిస్థితిని తలుచుకొంటూ నిరాశా నిస్పృహలలో ఆకాశంలోకి చూస్తున్న రత్నాల్ని ఎంతో హృద్యంగా వర్ణించారు రావిశాస్త్రి.

'ఇల్లు' నవలలో డా॥ సువర్ణసుందరి గురించి -

"ఆమెవి అవి చేతులా? ఏ గర్భకోశాన్ని అయినా సరే నొప్పిలేకుండా కోసి అవతలికి పారేయగలిగిన మెత్తని కత్తులు, ఎంతటి డబ్బు అయినా సరే ఆకర్షించగలిగే అయస్కాంతపు మరలు (పు.41)" అంటూ వర్ణిస్తారు

ప్రస్తుత సమాజంలో సమస్త విలువల కంటే 'డబ్బుకే'
అత్యంత ప్రాధాన్యత చోటుచేసుకోవడం వల్ల, డబ్బున్న వాళ్ళంటే గౌరవం
ఉండడం వల్ల "డబ్బు సంపాదించడం" వైపే అందరి దృష్టి కేంద్రీకరించ-
బడింది. ప్రాణం పోసే 'వైద్య రంగం' డబ్బు సంపాదించడానికి రాజమా-
ర్గంగా మారిపోయింది. అందుకే వైద్య(వృత్తి) రంగంపై అసహ్యం అధికమైంది.
అందులో భాగంగానే ప్రయివేటు 'నర్సింగ్ హోం'లు ప్రారంభించి ఆపరేషన్ల
పేరుతో లక్షలు సంపాదిస్తున్నారు. ఏ చేతులైతే ఆపరేషన్లు చేసేటప్పుడు కత్తు-
లుగా మారుతున్నాయో ఆ చేతులే డబ్బును ఆర్జించే అయస్కాంతపు
మరలుగా మారిపోయాయని గొప్పగా వర్ణిస్తానే డా॥ సువర్ణసుందరి దోపిడీ
తత్వాన్ని ఘాటుమయంగా చెప్పారు రచయిత్రి.

చిట్టెమ్మ ఇంట్లో అద్దెకుంటున్న 'అనంతం' వాటాని
ఖాళీ చేయించమని కోట్ల వారు మనుష్యుల్ని పంపిస్తారు. ఆ సమయంలో
అనంతం ఇంట్లో ఉండడు. ఆసుపత్రికెళ్తాడు. అప్పుడు అనంతం చిన్న
కూతురు జ్యోతిర్మయి వారికి నచ్చజెప్పి తన లాయర్ని తీసుకొని రావడానికి వెళ్తుంది.
అప్పుడు శాంతమ్మ అన్ని సౌకర్యాలున్న ఇంటికి అద్దె పెంచమంటాడే, కోట్ల మను-

షాలు వచ్చేలామని ఇబ్బంది పెడుతున్న పట్టింపుతోనుండా ఆసుపత్రికెళ్ళిన లాన పేసినారి మొగుడి మీద కోపంతో అలాను ఎప్పుడు వస్తాడా ? ...ఏం చెప్తామా.. అని ఎదురు చూస్తూ వుంటుంది. అస్థిరంగానున్న శాంతమ్మ కోపం అనే నైరూప్య విషయాన్ని పాఠకుల కళ్ళముందుంచడం కోసం —

"శాంతమ్మ అప్పటికే అన్నం ఉడికినట్టు గుల గుల-లాడ్డం లేదు. నిశ్శబ్దంగా నీరు మరిగినట్టు మొగుడి మీద కోపంతో మరుగుతోంది (ఇల్లు-పు.58)" అని ఎంతో బాగా దృశ్యమానం చేస్తూ పోల్చి చెప్పారు రావెల్.

ఇదే నవలలో ఇంకో చోట —

"చీకట్లో, అడవిలో ఓ వారగా నక్కిన పొదల కనిపెట్టిన ఆకలి పులి కళ్ళల్లా మెరిసేయి సోమయాజులు కళ్ళు (పు.116)" అని వర్ణిస్తారు. ఇక్కడ చిట్టెమ్మ ఇంటిని కాజేయాలనుకున్న సోమయాజులు ఇంటి అద్దె పెంచాలని అనుకోవడానికి ప్లీడరు చేత నోటీసు ఇప్పించిన సందర్భంలో చిట్టెమ్మకు రెండువేల రూకలు అప్పున ఇచ్చి ఆమె చేత అన్ని కాగితాలలో పాటే ప్రోనోటు మీద కూడా సంతకం చేయించుకుని లాగిన 75000/- రూ.ల ఇల్లు కాజేయాలని,

అందుకు బయానాగా 22,000/- రూ॥లను ఇచ్చినట్లు రాయించుకుంటాడు. చిట్టెమ్మ ఇంటిని లక్ష రూ॥లకు కొనడానికి మనోహరం కూడా ముందుకు రావడంతో ఇద్దరికీ ప్లీడరు చెల్ నోటీసులు ఇప్పిస్తాడు. అంతే కాకుండా చిట్టెమ్మను బెదిరించడానికి బలమైన కారణం కోసం ప్రయత్నిస్తున్న సమ-యంలో సోమయాజులు ఇంటికి పోస్ట్‌మేన్ రావడం, అతను దగ్గరున్నది చిట్టెమ్మకు వచ్చిన ఉత్తరాన్ని తీసుకొని చూడడం జరుగుతుంది. చిట్టెమ్మ మేనల్లుడు నక్సలైట్లలో చేరిన ఉదయభాస్కర్ నుండి వచ్చిన ఉత్తరం అది. దాన్ని చూడగానే సోమయాజులు కళ్ళు ఆశగా 'ఆకలిపులి కళ్ళలా' మెరిశాయని ఎంతో బాగా వర్ణించారు రావిశాస్త్రి.

"ధ్వని రాత్మా ఇతి కావ్యస్యః". కావ్యానికి ధ్వనే ఆత్మ అని ప్రాచీన ఆలంకారికులు నిర్ధారించారు. ఇక్కడ ధ్వని అంటే రసధ్వని అని అర్థం. మార్క్సిస్ట్ దృక్పథం కల రచయిత అయిన రాచకొండ విశ్వనాథ శాస్త్రి గారి నవలలకు 'ఆత్మ' ధ్వని. ఇది వ్యంగ్యా-ర్థ ధ్వని. సందర్భోచితమైన ఉపమానాలలో, సన్నివేశానుగుణమైన వర్ణనా-నాలలో పాత్ర స్వభావానుగుణమైన సంభాషణాలలో, సన్నివేశాలలో నైపు-

ధ్వన్యంగా ఉపకరించే పరిసర వర్ణనలలో ఈ ధ్వనిని సాధించారు రచయిత. రాచకొండ వారి వ్యంగ్యం ఛలోక్తిగా హాస్యం వున్నా కేవలం నవ్వు తెప్పించేది కాదు. ఈ వ్యంగ్యం సామాజిక అస్తవ్యస్థతల మీద ఎక్కు పెట్టిన మార్క్సిస్టు బాణం. ఆయన సృష్టించే హాసం పెట్టుబడిదారీ విధానాలను ఊచకోత. సమాజంలోని పచ్చి నిజాలను కళాత్మకంగా పాత్రల ముందుంచుతూ హాస్యం సృష్టిస్తారు. దానికి వ్యంగ్య ధ్వని ఒక నిశితమైన ఉపకరణం.

రావి శాస్త్రిని మార్క్సిస్టు దృక్పథం కల రచయిత అని ప్రత్యేకించి చెప్పవలసిన అవసరం లేదు. అయితే సుదీర్ఘమైన ఉపన్యాసాలు గాని, కొలమానికమైన పాత్రలు గాని, వాస్తవ సామాజిక జీవితంలో సంబంధం లేని శృంగారం గాని వీరి రచనలలో "సెక్సు ఫైటు" లో వెతికినా కనిపించవు.

కథల్లో, నవల్లో మధ్యతర విషాద జీవితాల్ని పాత్రల మనోవైకల్యం ముందుకు తేవడం, సునిశితమైన వ్యంగ్యంతో పాత్రల మీదను చురకలు వేస్తూ సమాజం పట్ల, సమాజాన్ని దిద్దే-

గలిగే ఈదుస్తున్న పెట్టుబడి దారీ విధానం పట్ల పాఠకులలో అవ-గాహన కలిగించడం వీరి ప్రత్యేకత.

ఈ లక్షణాలే ఆ నాటి నుండి ఈ నాటి వరకూ రావిశాస్త్రి గారిని మార్క్సిస్టు దృక్పథం గల రచయితలలో అగ్రగామిగా నిలుపుతున్నాయి.

రావిశాస్త్రి నవలలు

# శైలి

"Style" అనే ఇంగ్లపదానికి 'శైలి' అని అర్థం. ఈ శైలి అనేది వ్యక్తిగతమైనది. ఎందుకంటే, ఒక సంఘటనను చూసిన ఏ ఇద్దరు (వ్యక్తులు) రచయితలు ఒకే విధంగా చెప్పరు. ఆ సంఘటనపై తమకేర్పడిన అనుభవాలను, అనుభూతులను, అభిప్రాయాలను ఒక్కొక్కరు ఒక్కో విధంగా చెపుతారు. ఒక్కో పద్ధతిలో చెపుతారు. ఒక్కో బాణీలో చెపుతారు. ఆ విధానాన్నే ఆ పద్ధతినే, ఆ బాణీనే ఆ రచయిత యొక్క "శైలి" అని చెప్పవచ్చు.

ప్రతి రచయిత తన వ్యక్తిత్వానికి తగిన శైలిని రాయగలడే గాని, పూర్తిగా తన శైలిని మార్చుకోలేడు. మరొకరిలా రాయలేడు. అలా రాసినా అది అనుకరణే అవుతుంది. కాని సొంతం కాదు. అందులో జీవం వుండదు. అందుకే శైలి వ్యక్తిగతమైందని చెప్పడానికి గల కారణం, రచయిత స్వీయానుభూతిని వెలువరిస్తూ అతని యొక్క విశిష్టమైన బాణీని తెలుపుతుంది కనుక. ఇదే విషయాన్ని "Murray Middleton" తన "The Problems of Style" అన్న గ్రంథంలో - "A Style must be individual, because it is the expression of an individual

mode of feeling"[1] అని తెలియచేశాడు.

## శైలిని గూర్చి నిర్వచనాలు

"Style means that personal idiosyncrasy of expression by which we recognize a writer. whatever goes to make a man's writing recognizable is included in his style."[2]

"ఆడంబరమైన శైలి రాయటం చాలా సులభం. కాని, తేటైన తేలికైన శైలి రాయటం చాలా కష్టం.- సోమర్ సెట్ మామ్."[3]

"పాఠకుడికి తేలికగా కనిపించే శైలిని రాయటానికే రచయిత చాలా కష్టపడి ఉంటాడు. అందులో కళను తెరమరుగున ఉంచటం అన్న అదనపు కళ ఉంటుంది.- జి. డబ్ల్యు. టర్నర్"[4]

"కవి లేక రచయిత తనలో అంతర్లీనమైన భావాలను

1.

2.

3. నవలాశిల్పం, పు. 80.

4. నవలా శిల్పం, పు. 80.

క్రమబద్ధంగా , సుస్పష్టంగా శబ్దమైత్రి ద్వారా అభివ్యక్తీకరించేదే శైలి."[1]

"ఒక రచయిత శైలి అతని ఆలోచనలతో దృఢంగా సంబంధాన్ని కలిగి ఉంటుంది. రచయిత వ్యక్తిత్వాన్ని శైలి ప్రతిబింబిస్తుంది. రచనలో రచయిత తన ఆలోచనలను క్రమానుగతంగా అమర్చటం ద్వారా శైలి ఏర్పడుతుంది.- లూకాస్"[2]

"అందరు రచయితలూ ఒకే రకంగా భాషను ఉపయోగించరు. ఒక్కొక్కరి భాష ఒక్కొక్క రకంగా ఉంటుంది. అంతే కాదు. విషయాన్ని బట్టి , సందర్భాన్ని బట్టి , మాట్లాడుతున్న వ్యక్తిని బట్టి , వింటున్న వ్యక్తిని బట్టి భాష మారుతూ ఉంటుంది. కాబట్టి ఒక నిర్దిష్ట శ్రోతకు చెబుతూ ఉన్నప్పుడు భాష ఉపయోగించబడ్డ పద్ధతిని "శైలి" అని స్థూలంగా నిర్వచించవచ్చు."[3]

ఒక రచయిత తన రచనలలోని అన్ని పాత్రలూ ఒకే

---

1.

2.

3. నవలాశిల్పం, పు. 78.

విధమైన భాషను ఉపయోగించడం మంచిది కాదు. ఆవిధంగా ఉపయోగిస్తే రచన సహజత్వాన్ని కోల్పోయి కృత్రిమత్వాన్ని చోటుచేసుకుంటుంది. పాఠకునికి రచయితకూ మధ్య అవగాహనకోసం ఏర్పడిన ఒక వారధి వంటిదే శైలి. కాబట్టి ఏ రచయిత అయినా కథకూ కథనానికీ మధ్య చక్కని సమతౌల్యాన్ని కుదుర్చుకుంటూ (కాపాడుకుంటూ) పాత్రోచితమైన భాషను ఉపయోగించాలి. అప్పుడే ఆ రచనలలో శైలీ నిర్మాణం చక్కగా జరుగుతుంది.

రావిశాస్త్రి శైలి గురించి 'లక్ష్మీపతి' గారు - "చెప్పగలదేమైనా ఉన్నప్పుడే పటిష్టమైన శైలి ఏర్పడుతుంది. చెప్పేదంటూ ఒకటుండటమే శైలికి మూలాధారం. జీవితాన్ని గురించి స్పష్టమైన దృక్పథం, చెప్పవలసిన విషయం గురించి నిర్దుష్టమూ, నిర్దిష్టమూ అయిన అవగాహన ఉన్నందువలననే ఈయన శైలికంత బలం. జీవం. ఈయన శైలిని అనుకరించే వారిలో విషయం ఉత్కృష్టం కాని సందర్భాల్లో ఆ రచన గడ్డిపరకమాదిరిగా తేలిపోవడం స్పష్టం కనిపిస్తూనే ఉంటుంది. వస్తౌన్నత్యం లేనప్పుడు శైలి ఎంత ఉత్కృష్టంగా ఉన్నా - అసలట్లా ఉండడానికి వీలులేదు. శైలి దుస్తుల గాదు చర్మం. ఆ రచన పేలవంగా నీరసంగా

ఇంకా సరిగా చెప్పాలంటే అందమైన మనిషి శవంలా ఉంటుంది. ఈయన రచన అందమూ, ఆరోగ్యమూ, మంచి మనసూగల పరోపకార జీవి[1] అని తెలియజేస్తే, "సంజీవమ్మ" గారు - "తెలుగు వచన రచయితల్లో ప్రత్యేకమైన శైలి- విశిష్టమైన సొంత శైలి కలిగిన వాడు రావిశాస్త్రి. దాన్ని ఇతరులు అనుకరించ ప్రయత్నించడంలో ఆ శైలి గొప్పతనం తెలుస్తుంది. రచయితలకు తాము చెప్పదలచుకున్న విషయం పట్ల ఎంతో అభినివేశము, నిబద్ధత వున్నందువల్లనే ముఖ్యంగా అలాంటి శైలి ప్రతిభావంతులైన వారి రచనలకు అబ్బుతుందనేది స్పష్టం. ఇందుకు గొప్ప ఉదాహరణ చలం, రావిశాస్త్రి ఒకప్పుడు చలం శైలిని ఎంతగానో మెచ్చుకున్నారు పాఠకులు, విమర్శకులు. ఈనాడు రావిశాస్త్రి శైలిని అంతకంటే ప్రత్యేకంగాను మెచ్చుకుంటున్నారు. ఆ శైలిలో భాషది ప్రత్యేక స్థానం. ఈయన తన రచనల్లో అచ్చమైన విశాఖ మండలం మాండలికాన్ని- అందునా సామాన్య జనం వ్యావహారాన్ని చాలా అనువుగా ఉపయోగించుకున్నారు. అక్కడక్కడ సందర్భానుగుణంగా కృత్రిమమైన గ్రాంథికాన్ని చాలా సహజంగా ప్రయోజనాత్మకంగా ప్రయోగిస్తూ వుండటం ఆయన శైలిలో ప్రత్యేకత. ముఖ్యంగా

1, "సృజన" (సాహిత్య మాసపత్రిక). ఆగష్టు-72, సంపుటి. 35, పుట. 34

ఎగతాళి చేస్తూ వ్యంగ్యంగ చెప్పే సందర్భాల్లో ఆవిధమైన భాష ఉపయోగిస్తాడు. ఈ భాష వ్యంగ్యానికి మరింత పదును పెడుతుంది."[1] అని రావిశాస్త్రి గారి శైలి విశిష్టతను చక్కగా వివరించారు.

నవల(కథ)లో కథ చెప్పే వ్యక్తిని దృష్టికోణం అంటారు. అతడు రచయిత అయితే "సర్వసాక్షి దృష్టికోణం" అని, నవల(కథ)లోని ప్రధాన పాత్ర అయితే "ఉత్తమ పురుష దృష్టికోణం" అని అప్రధాన పాత్ర తన దృష్టికోణం నుండి కథను చెపితే దాన్ని "ప్రథమ పురుష దృష్టికోణం" అని అంటారు. నవలలోని శైలి ఎవరి దృష్టికోణం నుంచి కథ చెప్పబడుతుందో అతడికే తగినట్లుగా ఉండాలి."[2]

రావిశాస్త్రి నవలల్లోని శైలి పైన చెప్పబడిన అభిప్రాయానికనుగుణంగా ఉందో, లేదో ఒకటి రెండు ఉదాహరణాల ద్వారా నిరూపించడం జరుగుతుంది.

"సొమ్ములు పోనాయండి" నవలలోని కథ దాసంబొడెయ్యా

1. తెలుగు నవలలో సామాజిక చైతన్యం, పు. 65-66.

2. నవలా శిల్పం, పు. 83.

దృష్టికోణం నుంచి 'ఉత్తమ పురుషుడి'గా చెప్పబడింది. దీనిలో ఎన్నోసార్లు ప్రెసిడెంటు, కరణాలచే మోసం చేయబడ్డ దాసం బోడయ్యా - ఒక ఎకరం నలభై సెంట్లున్న తన పొలాన్ని ఒక ఎకరం ముప్పై సెంట్లే వుందని చెప్పుడు కొలతలలో తనను మరోసారి మోసం చేయబోయిన కరణంతో-

"అందుచేత ఏటంటే; నలభై సెంట్లకీ నాలుగేలు - నను కున్న పేకారం - తలాదు గట్టు (ఇదే ఉత్తరం శిఖరం బాకీలన్ని ఇలాయీ సూసుకొని తూరపు దుబ్బు చేద్దాం చేసి పూంపులు శింపులు కోసి రెడీగుంచమని నీ పెసిడెంటులోని నువ్వు చెప్పు. వప్పుడు ఈ దాసం సనాసి కొడుకు దాసం బోడయ్య క్రియసేత రయ్యాబ్బి ఏలుముద్దరేసి అప్పు సెయ్యాబ్బి ఇస్తడు. నేకపోతే నేను. ఇది దేవుడు సెప్పిన మాట. దీనికి తిరుగునేదు (పు.76)"

అని కోపంలో అంటాడు.

ఇది దాసం బోడయ్యను తాగిన శైలం. దాసం బోడయ్యను కాకుండా రచయితతో పాటు ఉన్నతవర్గానికో, కులానికో చెందిన పాత్రలతో చెప్పిస్తే సహజంగా కాదు. అందులోని సహజత్వం లోపించేది.

"రాజు-మహిషి" నవలలో మునిసిపల్ ఛైర్మన్ భీమ-

సేనరావుకు చిన్న కారు ఏక్సిడెంటు అవుతుంది. అది తెలిసి పుర ప్రముఖులంతా తమ చైర్మన్ ను చూడడం కోసం, సానుభూతి తెలపడం కోసం వస్తారు. అప్పుడే చైర్మన్ కూతురు 'పద్మజ' కౌన్సిలర్ మందుల భీముడి కొడుకు రంగారావు లు మొదటి ఆటసినిమాకెళ్ళి వచ్చేసరికి ఇంటినిండా వున్న జనాన్ని చూసి ఏమైందోనని కంగారుపడతారు. అప్పుడు మందుల భీముడు తాపీగా — "మరేం భయం లేదు. పెద్దకారుకి చిన్న పిసరేక్సిడెంటు; మైనరు ఏక్సిడెంటు. డాడీకి దెబ్బలేం తగల్లేదు. కారు చెడిపోయింది. కానీ, మా అయ్యా-కేం దెబ్బలు తగల్లేదురా రంగా! తెలివొచ్చింది. నాతో సుబ్బరంగా మాట్లాడేడిప్పుడే! మన పెద్ద డాట్రు, చిన్న డాట్రు కారేసుకొని వచ్చి అప్పుడే వాల్లారు? చెకింగ్ చేసి మరేం భయం లేదన్నారు. మేడమంటి ఇప్పుడే మీరొచ్చేముందే కబురొచ్చింది. మరేం భయం లేదు. బేగెళ్ళి చూసొస్తే రండి (పి.కర)" అని హడావిడిగా చెప్పేడు.

జీవితంలో ఎన్నో ఒడిదుడుకులనెదుర్కొని, ఎన్నో ఫిట్లు, మోసాలు చేసి మున్సిపల్ కౌన్సిలర్ అయిన చదువురాని మందుల భీముడి మాటలు ఎంతో సహజంగా వున్నాయి.

## కవితాత్మక శైలి

అభ్యుదయ కవిత్వంలో శ్రీశ్రీకి ఉన్న స్థానమే నవలా (కథా) సాహిత్యంలో రావిశాస్త్రికి వున్నది. ఆయన రాసేది వచనమే అయినా ఆ వాక్యాలు వచన కవితా పంక్తుల్లాగ ఒకదానిలో మరొకటి భావగర్భితంగా అల్లుకుపోయి ఆయన శైలికి ఒక విధమైన కవితాత్మకతను కలిగిస్తాయి. "వచనం రాసే వాళ్లలో ఆయన నికరమైన కవి"[1] అనే విషయ నిరూపణకు కొన్ని ఉదాహరణలు.

"మూడు కథల బంగారం" నవలలో బంగారయ్య తన బావ రామచంద్రయ్యను గుండెపోటు వస్తే ఆసుపత్రికి తీసుకెళ్తాడు. కాని అక్కడ ఎవరూ కనిపించరు. స్ట్రెచర్ కోసం కేకలేస్తూ ఆసుపత్రిలోని గదులను వెతుకుతుంటాడు బంగారయ్య. అక్కడే ఓ గదిలో నర్సు వేషం లోకి మారుతున్న "విమల" సౌందర్యాన్ని చూసి తన మనసులో—...

"అహా! అందమా,

నువ్వొక శరత్కాలపు చల్లచల్లని పూర్ణ చంద్రుని రేఖవే!

---

1. సృజన (సాహిత్య మాస పత్రిక) - ఆగష్టు. 72 , సంచిక.35, పు.34.

ఓహో! అందమా,

నువ్వు మాఘమాసపు ఉదయ కాలపు సూర్యకిరణపు శోభవే!

అవునందమా,

నువ్వు ఎండవేళల పంచరంగుల మంచుకొండల వన్నెవన్నెల వెలుగువే!

అందమా,

నువ్వు వేయి రాత్రుల నీలి వెన్నెల మంచు సోనల జల్లువే!

అవునందమా,

నువ్వు పొంగిపొర్లే ఎర్రనెర్రని గోదావరి ఎర్రనీటి వరదవే వరదవే!

అందమా అందమా,

నువ్వే పూలతోట లోటువే, తోట లోటుల పూలవే!

ఓ అందమా,

నువ్వు చీకటికి కాంతినిచ్చే కంటికాటుక రేఖవే!

ఓ అందమా అందమా;

నువ్వే నీలాల నింగిని కూడా వెక్కిరించే

ధిక్కరించే నీలి మహా సముద్రానివే!

ఓహో అందమా,

ఓ అందమా .... (పు.178)"

ఇదే నవలలో ఇంకొక పాట విమల అన్నలెవరూ తమ కుటుంబాన్ని పట్టించుకోరు. చిన్నదైన సరళ (ఆత్మహత్యతో) విమల తల్లిదండ్రులు శోకసముద్రంలో మునిగి పోయారు. అలాంటి పరిస్థితిలో కుటుంబ భారం విమలపైనే పడుతుంది. అప్పుడు ఆనాటి సామాజిక పరి-స్థితులను గూర్చి —

" అటు చూస్తే కొండబండలు,
ఇటు చూస్తే రాక్షసి జోంకలు,
కాని, ఇది విమల.
అటు చూస్తే పెద్ద పులుల కోరలు,
ఇటు చూస్తే పడగ లెత్తిన పాములు,
కాని, ఇది విమల.
అటు చూస్తే సెగలు సెగలు,
ఇటు చూస్తే పొగల సుడులు,

కాని, ఇది విమల.

అటు చూస్తే దొరికే ఎండలు,

ఇటు చూస్తే కొరికే నీడలు,

కాని, ఇది విమల.

అటు చూస్తే ఎక్కు దొరకని మంచు మహా పర్వతాలు,

ఇటు చూస్తే లోతు చిక్కని లోతు అగాధాలు,

తోడా, ఒడ్డు తెగని మహా సముద్రాలు,

కాని, ఇది విమల.

అటు చూస్తే అన్నలిద్దరూ దూరాలు,

ఇటు చూస్తే అబ్బాలిద్దరికే ఎనెనెన్నో భారాలు,

అటు చూస్తే నాన్న కళ్ళనిండా మౌనాలు.

ఇటు చూస్తే అమ్మ కంటి నిండా శోకాలు,

అటు చూస్తే అద్దెకోసం ఇంటి వారి అరుపులు

ఇటు చూస్తే ముద్దకోసం కడుపంతా పేగుల కేకలు

కాని, ఇది విమల విమల! (పు. 26)" అని వర్ణించడం జరుగుతుంది.

ముందు చూస్తే నుయ్యి, వెనక చూస్తే గొయ్యి అన్న చందంగా విమలను ఎటు చూసినా కష్టాలే వున్నాయని కవితాత్మకంగా చెపుతూనే "కానీ, ఇది విమల" అన్న మాటల్తో ఎన్ని కష్టాలు వచ్చినా వాటిని గుండె నిబ్బరంతో, ఎంతో ధైర్యంగా ఎదుర్కొంటుందని సూచిస్తారు రావిశాస్త్రి. దీని ద్వారా శ్రీశ్రీ అలవోకగా రాసిన 'మహాప్రస్థానం' లోని 'సంధ్యాసమస్యలు' కవితను మరింత గాఢత కలిగించారు రావిశాస్త్రి.

'రాజు-మహిషి' నవలలో వర్ధనమ్మ కూతురు గిరిజ ఒకరోజు రాత్రి పదిగంటలకి మేజామీద దీపం పెట్టుకొని కుర్చీలో కూర్చుని "రోమియో అండ్ జూలియట్" ఇంగ్లీషు డ్రామా చదువుకుంటుంది. కొంచెం సేపు చదివిన తర్వాత బద్ధకంలో చదవడం మానేసి వాటిని ఊహించుకుంటోంది. ఆ సమయంలో ... ఇంటిముందు తలుపు తట్టిన చప్పుడవుతుంది. అప్పుడు-

" ఈ అద్దాల గూడు తెరిస్తే
ఏ అందాల కలలు కనిపిస్తాయి?
ఈ రంగుల కిటికీలు తెరిస్తే
ఏ పూల సముద్రాలు కనిపిస్తాయి?

ఏ పూలబాసలు వినిపిస్తాయి ?

ఈ చల్లని గాలులు

ఏ కమ్మని గంధర్వ గానాలనెక్కణ్ణుంచో తెస్తాయి ?

ఆ చల్లని వెల్తురుని మబ్బుల దూదిపింజలు,

ఏ బంగారు వర్ణాలు,

ఏ అమృతాల జల్లులు కురిపిస్తాయి ? ఏడజల్లులాయి ?

నిగ నిగలాడే ఆ నీలాకాశానికే

వెనకేగా వెళ్ళి చూస్తే

ఏ సుందర దృశ్యాలు అగుపిస్తాయి?

ఏ స్వర్గలోకాలు సాక్షాత్కరిస్తాయి ? ..... (పు. 167)" అంటూ

కలలు కంటుంది గిరిజ.

రావిశాస్త్రి తాను సమాజానికి చెప్పదలుచుకున్న సందేశం ఈ క్రింది కవితాత్మక వాక్యాలలాగ ఇవ్వడం ద్వారా చెప్తాడు.

"అయిదు వందలు వెయ్యిగా మారి

వెయ్యాన్ని పోటునాలుగా పడి

కాలు కాలు

మసిగా మసిగా

మాడిపోయెను!!

నా కష్టాలన్నీ తీరిపోయెను

నా బాధలన్నీ ఎగిరిపోయెను (అల్పజీవి. పు. 177-178)"

"గవరయ్య బిళ్ళ తన దగ్గర వున్నాయి కనుక సుబ్బయ్య గవరయ్య దగ్గర రూ.500/-ల లంచం తీసుకున్నాడు.- ఇది చిన్న దోపిడి. గవరయ్య చాలాలా గుండెలున్నాడు కనుక సుబ్బయ్య తీసుకున్న 500/-లను 1000/-రు.గా మార్చగలిగాడు.- ఇది పెద్ద దోపిడి. దోపిడీ శ్రేణీయించినపుడు సగటు వ్యక్తులలా ఏకమై ఎదురొంటారు. వెంకట్రావు, అవధాని, మనోరమ అందరూ సహకరించ-డంవలన సుబ్బయ్య ఆదెయ్యని పొయ్యిలో పడేసి మసిమసిగా మార్చగలి-గాడు.- ఇది సంఘటిత శక్తి సాధించిన విజయం".[1]

"మూడు కథల బంగారంలా రెండు రోజులు లప్పాను వచ్చి తెలిసిన లోకాల "విమల బంగారయ్య"తో కలిసి కొండ మీద గుడికి

1. నవలా విమర్శ (అనుబంధం-I), పు. 119.

బయలు దేరలారు. అప్పుడు ఆసమయంలో వున్న వాతావరణాన్ని చూసి-

"అహా, ఆకాశమా,

నువ్వే మా తండ్రివే తండ్రివే!

అవనవని తల్లీ,

నువ్వే మా తల్లివే తల్లివే!

ఓహో సూర్యుడా సూర్యుడా,

ఈ మా అందం పుట్టుకకు కారణం, అసలు కారణం నువ్వే నువ్వే!

పవనమా పవనమా,

నువ్వే మా ఊపిరివే ఊపిరివే!

నీరమా నీరమా,

నువ్వే మా ప్రాణం ప్రాణం కదటే కదటే!

పక్షులారా, చెట్లులారా, చేపలారా,

క్రిమికీటకములారా, సరీసృపములారా,

సర్వ జీవరాశులారా,

మీరలా మా సోదరులే సోదరులే! (పు-315)" అని

ప్రభాల్ వర్ణన చేశారు.

పెళ్లి చేసుకుంటానని తీసుకెళ్లి, వ్యభిచార గృహానికి అమ్మబడిన రత్నాలు అక్కడే ఉన్న 'ముల్లాబాయి' చొరవతో, రాంబాబు స్నేహితుల సహాయంతో తిరిగి తన పెద్దమ్మ కౌశికోట్లకు వస్తుంది. కాని ఊళ్లోవున్న గ్రామ మునసబు, సన్నమ్మగారు వలన తన పెద్దమ్మ మరణవార్త తెలుసుకొని, ఇదంతా తన వల్లనే జరిగిందని ఏడుస్తూ, ఏడుస్తూనే...నిద్రపోతుంది. అతిథంగా నిద్రపోతున్న రత్నాలుకి కల వస్తుంది. ఆ కలలో—

"ఎవడు వీడు ?

గుడ్డి గుడ్డి వెన్నెల్లో తెలతెల్లని దెయ్యంలా

ఎవడు వీడు?

మసక మసక చీకట్లో నలనల్లని లాచులా

ఎవడు వీడు?

పొదలోంచి దూకిన పెను పులిలా

మింగ జూసుకొచ్చిన కొండచిలువలా

ఎవడు వీడు? ఎవడు వీడు ?

ఏ పాపం చెయ్యక పోయినా
పగబట్టి పడగెట్టుకొచ్చి
పడగెత్తిన నాగుపాములా
ఎవడు వీడు ?
దండం పెడితే
దేవుడు నాకిచ్చిన శాపంలా
ఎవడు వీడు ?
చేసిన చీమంత తప్పుకే
దొరలా ఏనుగంత శిక్షవేసి
నరకపు దొంగ యముళ్ళా
ఎవడు వీడు ? ఎవడు వీడు ?
కోడి మెడ కొరికే నక్కలా
వెంటాడే వేటకుక్కలా
ఎవడు వీడు ? ఎవడు వీడు ?

. . . . . . . . . . . . . .

. . . . . . . . . . .

దేవాన్నయినా!! ఎవడు వీడు ?? (ర.కా-3, పు.123-124)" అని భయంతో) పెనుకేక వేస్తుంది రత్తాలు.

"రావిశాస్త్రిది అలంకారిక శైలి. మాండలికం దాని బలం. పద ప్రయోగ వక్రత, వాక్య విన్యాస వక్రత రావిశాస్త్రి శైలికి విన్యాసం. ఉపమ దానికి ఊపిరి. వర్ణన దానికి అలంకారం. వ్యంగ్యం దానికి కంఠస్వరం. రావి-శాస్త్రిది ఈనాటి నవలా సాహిత్యంలో అత్యంత ఆకర్షణీయమైన శైలి...... రావిశాస్త్రిది వచన కవిత్వం ఎంత మాత్రమూ కాని కవితా శైలి. తెలుగు నవలా సాహిత్యంలో విశ్వనాథ సత్యనారాయణ తరవాత వచనంలో అంతటి ధీటైన కవిత్వాన్ని - రాసిన గౌరవం రావిశాస్త్రికే మాత్రమే దక్కుతుంది"[1] అని అన్న 'వల్లంపాటి' మాటలు అక్షరసత్యాలు.

---

1. నవలా శిల్పం · పు.97.

# ఉపసంహారం

తెలుగులో అభ్యుదయ సాహిత్యయుగం దేశ స్వా-తంత్ర్యానికి పూర్వమే శ్రీశ్రీతో ప్రారంభమైందని చెప్పవచ్చు. శ్రీశ్రీ తన 'మహాప్రస్థానం' లో — " నేడే,

ఈనాడే, ఈనాడే

జగమంతా బలివితర్ది!

నరజాతికి పరివర్తన!

నవజీవన శుభసమయం! అభ్యుదయం!" అని

అభ్యుదయానికి సంకేతాత్మక నిర్వచనమిచ్చాడు శ్రీశ్రీ. అంటే సాయుధ పోరాట మార్గంలో పీడితులు పీడకులపై తిరగబడి జగత్తునే బలివేదిగా మార్చి నరజాతిలోనే పరివర్తన కలిగించి నవజీవనానికి ప్రగతి పథంలో శుభోదయాన్ని కలిగించడమే అభ్యుదయమని నిర్వచించాడు. ఈ అభ్యుదయ దృక్పథానికి గతితార్కిక చారిత్రక భౌతిక వాదమే తాత్విక ప్రాతిపదిక.

కవిత్వ శాఖలో శ్రీశ్రీ ప్రారంభించిన అభ్యుదయ విప్లవాన్ని వచన శాఖలో రాచకొండ అందుకున్నాడు. శ్రీశ్రీ ప్రభావం రావిశాస్త్రి మీద వుందని నిర్ద్వంద్వంగా చెప్పడానికి శ్రీశ్రీ కవితా ఖండిక 'ఋక్కులు' పేరు-

తోనే రాచకొండ వ్రాసిన 'ఋక్కులు' కథానికలు ప్రబల సాక్ష్యాలు. రావిశాస్త్రి 'నిబద్ధత' వున్న రచయిత. 'నిబద్ధత' అనే పదానికి మార్క్సిస్టు దృక్పథానికి కట్టుబడి వున్న రచయిత అని గూఢార్థం. ఎక్కడో... ఎవరో... ఏ ఒకరిద్దరో రాచకొండ రచనలలో మార్క్సిస్టు దృక్పథం లేదని పెడవాదం చేయవచ్చునేమో గాని, రావిశాస్త్రిని మార్క్సిస్టు రచయితగా విమర్శక లోకమంతా ఏకగ్రీవంగా అంగీకరించింది. ఆధునిక నవలా రచయితలలో ఆయనకు ఒక ప్రత్యేక స్థానాన్ని కల్పించింది కూడా మార్క్సిస్టు దృక్పథమే.

రాచకొండ నవలా ప్రపంచంపై సాగిన నా ఈ పరిశోధనలో ఎందరో విమర్శకాగ్రేసరులు రావిశాస్త్రి నవలలపై చేసిన విమర్శలన్నీ యథావకాశంగా వినియోగించుకున్నాను. మొత్తంమీద పరిశీలించినపుడు విమర్శక లోకమంతా అంగీకరించేవి, ఏ మాత్రం అవకాశానికి సందేహం లేకుండా స్పష్టపడేవి రెండు విషయాలు. అవి- రావిశాస్త్రి తన రచనకు ఏ వస్తువును ఎన్నుకొన్నా దానిలో సమాజ స్వరూపంపైన వ్యాఖ్యానం, పీడితుల పట్ల సానుభూతి, వారిని పీడించే వారి పట్ల తిరస్కారం విధిగా వుంటాయనే విషయం మొదటిదైతే; ఆయన శైలికే ధ్వని ప్రాణమని, ఆ ధ్వనిని సాధిం-

చడానికి ఎన్నెన్నో అలంకారాలను ఆయుధాలుగా వాడుకుంటారనే విషయం రెండవది.

అలంకారాలు సాహిత్యానికి కొత్త కాదు. నవలా వస్తువులా వర్గ సంఘర్షణ చూపడానికి రావిశాస్త్రి మొదటి వాడు కాదు. ఇది ఉన్నవ మాలపల్లిలోనే కనిపిస్తుంది. అయితే మాలపల్లెలో వర్గ సంఘర్షణలతో పాటు ఒక రాజకీయ ధోరణి, సర్దుబాటు గొంతు కనిపిస్తాయి. వినిపిస్తాయి. రావిశాస్త్రిలో రాజకీయ ధోరణికి బదులు తిరగబడమనే రోషావేశాలు, వ్యంగ్య పూరిత వెటకార స్వరము కనిపిస్తాయి. విని-పిస్తాయి. అందుకే నవలా రచనలో అభ్యుదయ యుగం 'రావిశాస్త్రి' నుండే ప్రారంభమైందని చెప్పుకున్నా (శ్రీశ్రీ చెప్పిన అర్థంలో) తప్పుకాదేమో.

రావిశాస్త్రి ఎన్నుకునే వస్తువులన్నింటికీ మౌలికమైన రాజకీయ ప్రాతిపదిక అయినా, ఇతివృత్తాలలో ఎంతో వైవిధ్యముంది. పేద-రికం మనిషిని ఎలా అల్పాతి అల్పంగా మారుస్తుందో తెలియపరిచే మనోవైజ్ఞానిక కథనం (అల్పజీవి), లేని వాళ్ళు, ఉండీ లేనివాళ్ళు, ఉన్న వాళ్ళు ఉన్నా ఈ సమాజంలో కొందరు తిండికి లేక ఏడుస్తుంటే

మరికొందరు దోచుకు తినలేక ఏడుస్తుంటే, ఇంకొందరు ఏమీ తోచక అబద్ధాల ప్రేమకోసం ఏడుస్తారనే విషయం (రాజు-మహిషి), పల్లెటూరి అమాయక ప్రజానీకంపై అధికార యంత్రాంగం జరిపే దౌర్జన్యం (గోవులొస్తున్నాయి జాగ్రత్త), గిరిజనుల అమాయకత్వాన్ని నగరంలోని అధికారులు, గూండాలు సొమ్ము చేసుకొనే పరమ ఆటవిక సామాజిక స్థితి (సొమ్ములు పోనాయండి), అభాగినులైన స్త్రీలను వేశ్యలుగా మార్చి వారిపైన సొమ్ము చేసుకునే వ్యభిచారపు సమాజం (రత్తాలు-రాంబాబు), పాలలాంటి స్వచ్ఛమైన బంగారు మనసు రాక్షసుల దోపిడీకి గురై పరమ కర్కోటంగా మారి లోకంలోని బంగారాన్నంతా దోచుకోవాలనే కసిలో బంగారం లాంటి మనసుని పారేసుకుని, అది తెలుసుకునే ప్రయత్నంలో అన్యాయంగా సంపాదించిన డబ్బు (సంపద) నంతా చేతులారా వదిలేసుకున్న, మానవత్వం వున్న సగటు మనిషి జీవితం (మూడు కథల బంగారం), మనిషికి నీడనిచ్చే ఇల్లు సొంత కోర్కె ప్రతీకగా మారినప్పుడు సగటు మనిషి కేమవుస్తుందనే దాన్ని ఎదుర్కొనేది చూపాకి మాత్రమేనని వివరించడం (ఇల్లు) మొదలైన అనేక వైవిధ్యాలలో ఈయన నవలా ప్రపంచం సమాజం

యిటీవల విశ్వరూపాన్ని మనకు సాక్షాత్కరింప జేస్తుంది.

రావిశాస్త్రి శైలిని విమర్శక లోకమంతా ముక్త కంఠంతో ప్రశంసిస్తుంది. చిక్కని చక్కని తెలుగు నుడికారంతో, విశాఖ మాండలికంతో ఒంపులు తిరుగుతూ సాగిపోయే ఆ శైలికే ప్రాణం ధ్వని చేత వ్యంగ్యం.

రావిశాస్త్రి ధ్వని ప్రధానమైన శైలిని ఎందుకు ఎంచుకున్నారు? ఈ విషయాన్ని పరిశీలించాల్సివస్తే, బహుశా రచయిత ఏరి కోర్చుకొని ఎంచుకున్న శైలి కాదేమో, భావావేశమూ, అభివ్యక్తీ అవినాభావంగా అల్లుకున్న శైలి ఇలాగే వుంటుందేమో అనిపిస్తుంది. వర్తమాన వ్యవస్థలోని అవినీతిని, అరాచకాలన్ని, దౌర్జన్యాన్ని తూర్పార బట్టడం రచయిత ధ్యేయం. ఆక్రోశం, నిరసన సూటిగా వున్నప్పటికంటే వ్యంగ్యంగా వున్నప్పుడే తీవ్రతరమవుతాయి. మరింత ఆలోచింపజేస్తాయి. మనం సూటిగా ఎవరినైనా తిడితే అతడు తిరిగి తిడతాడు. అది పోట్లాటగానూ మారుతుంది లేదా విషాదంగానైనా మారుతుంది. అలాకాక ఎదుటి వ్యక్తిని తిట్టినట్టుగా లేకుండా వెటకారంగా సూటిపోటి మాటలు విసిరితే ఆ వ్యక్తి తిరిగి పోట్లాడలేక వుడు-

కుటుంటాడు. రోష పడుతాడు. ఈ ధోరణి మిగిలిన వాళ్ళకు నచ్చచెప్పిం-చడంలో అతడి క్షోభ మరింత తీవ్రమవుతుంది. ఇది దైనందిన జీవితంలో అందరికీ అనుభవైకవేద్యమే.

వ్యవస్థను విమర్శించడంలో రావిశాస్త్రి ఈ వ్యంగ్య, వెటకారపు ధోరణిని అవలంబించారు. ఆయన రచనల్లోని వ్యంగ్యం పాఠకులకు అర్థమయ్యేటందుకు ఆ వ్యంగ్యపు వాడికి మరింత పదును పెట్టుకునేందుకు అలంకారాలను వాడుకున్నారు.

పై అంశాలన్నీ ఆయా అధ్యాయాలలో సంవిధానంగా సోదాహరణంగా వ్యాఖ్యానించాము. రావిశాస్త్రి ప్రభావం తరువాతి నవలా రచయితల మీద, కథకుల మీద ఎంతో వుంది. రచయిత ప్రతిభకు ఇంతకంటే నిదర్శనం అక్కర్లేదు. కారా, భూషణం, పతంజలి, అల్లం రాజయ్య మొదలైన వారెందరో రావిశాస్త్రిచే ప్రభావితులయ్యారు. ఇంచుమించుగా చాలామంది రావిశాస్త్రిని అనుకరించారు.

# ఉపయుక్త గ్రంథసూచి

1. ఆనందారామం, సి. 'నవలా విమర్శ', పద్మావతీ ఆర్ట్ ప్రింటర్స్, హైదరాబాదు, 1994.

2. కాత్యాయనీ విద్మహే, 'ఈ దశాబ్దపు తెలుగు నవల (వ్యాసం), ఈ దశాబ్దంలో తెలుగు సాహిత్యం (1980-90), యువభారతి ప్రచురణ, హైదరాబాదు.

3. కాత్యాయనీ విద్మహే, మార్గం యాదయ్య, 'రావిశాస్త్రి సాహిత్య దృక్పథం', జిజ్ఞాస ప్రచురణ, వరంగల్, 1996.

4. దక్షిణామూర్తి, పోరంకి. 'తెలుగు కథానిక స్వరూప స్వభావాలు', విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాదు. 1988.

5. దక్షిణామూర్తి, పోరంకి. 'తెలుగు నవల', ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి, హైదరాబాదు. 1975

6. నరసింహారావు, అత్తలూరి (సం). 'జులై-30' (రావిశాస్త్రి షష్టిపూర్తి సంచిక), అరుణా పబ్లిషింగ్ హౌస్. విజయవాడ. 1982.

7. బీనాదేవి. 'రాధమ్మ పెళ్ళి ఆగిపోయింది.

8. భూషణం. "కొండగాలి కొన్ని కథలు", ఆర్.కె.పబ్లికేషన్స్, విశాఖపట్నం, 1987.

9. రామకృష్ణారావు, వై. "ఆధునికాంధ్ర సాహిత్యంలో శైలీస్వరూపం", సాహితీ సాంస్కృతిక సంస్థ ప్రచురణా విభాగం, హైదరాబాదు, ప్రథమ ముద్రణ, 1987.

10. రామచంద్రారెడ్డి, రాచమల్లు. "సారస్వత వివేచన", విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, విజయవాడ, 1976.

11. రంగనాథాచార్యులు, కె.కె.(సం). "ఆధునిక తెలుగు సాహిత్యంలో విభిన్నధోరణులు", ఆంధ్ర సారస్వత పరిషత్తు, హైదరాబాదు.

12. విద్యాసాగరం. "తెలుగు నవల - మనోవిశ్లేషణ", నిలిన్ ఎంటర్ ప్రైజెస్, హైదరాబాదు.

13. విశ్వనాథశాస్త్రి, రాచకొండ. "రావిశాస్త్రీయం", అరుణా పబ్లిషింగ్ హౌస్, విజయవాడ, 1982.

14. వీరభద్రయ్య, ముదిగొండ. "రావిశాస్త్రి గారి ధర్మేతిహాసం"

(మూడు కథల బంగారం నవల-విమర్శ),
యువభారతి ప్రచురణ, హైదరాబాదు, 1998.

15. వెంకట సుబ్బయ్య, వల్లంపాటి. "నవలా శిల్పం", విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాదు, 1989.

16. శరత్ జ్యోత్స్నా రాణి, ఎస్. "వోల్గా రచనలు-సమగ్ర పరిశీలన", అనురాధ ఆర్ట్ ప్రింటర్స్, హైదరాబాదు, 1991.

17. సంజీవమ్మ, పి. "తెలుగు నవలల్లో సామాజిక చైతన్యం", అరసం, కడప, 1985.

18. సుదర్శనం, ఆర్.ఎస్. "సాహిత్యంలో దృక్పథాలు", నవోదయ, విజయవాడ, 1982.

## తెలుగు వ్యాసాలు

1. ఉషాదేవి, ఎ. "రావిశాస్త్రి రచనల్లో స్త్రీ", తెలుగు వైజ్ఞానిక మాసపత్రిక, తెలుగు అకాడమి, హైదరాబాదు, సంపుటి: 5, సంచిక: 5, మే 1991.

2. నవీన్. "తెలుగులో ఆధునిక నవల", కళాకేళి సాహిత్య మాస పత్రిక. సం:2, సంచి:2, ఏప్రిల్.1969.

3. రమణారెడ్డి, కె.వి. 'కొడవటిగంటి నవలలు-ఒక పరిశీలన', భారతి సాహిత్య మాస పత్రిక, సంపు: 43, సం: 2, ఫిబ్ర.1966.

4. లక్ష్మీపతి. 'రాజమహిషి-ఒక పరిశీలన', 'సృజన' సాహిత్య మాస పత్రిక, సంచిక: 5, ఆగ.1972.

5. వెచ్చేటి రామయ్య, ఎమ్మెలు. "అభ్యుదయ సాహిత్యం", ఆంధ్ర ప్రదేశ్ దర్శిని (కళలు, సంస్కృతి, సాహిత్యం), విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాదు, 1987.

6. సత్యవతి, పి. "నవలా సాహిత్యం", ఆంధ్ర ప్రదేశ్ దర్శిని, విశాలాంధ్ర, హైదరాబాదు. 1987.

7. సీతాదేవి, వాసిరెడ్డి. "ఆధునిక నవలా పరిణామం", ఆంధ్ర ప్రదేశ్ దర్శిని, విశాలాంధ్ర, హైదరాబాదు. 1987.

8. సుదర్శనం, ఆర్.ఎస్. "తెలుగు నవల సమకాలీనత", తెలుగు నవల నూరు సంవత్సరములు (వ్యా.సం.), ఆంధ్రప్రదేశ్

సాహిత్య అకాడమీ, హైదరాబాదు.

## సిద్ధాంత వ్యాసాలు

1. కామేశ్వరీ దేవి, సి. "అభ్యుదయ కవిత్వంలో ప్రతీక", పి.హెచ్.డి. పట్టం కోసం హైదరాబాదు విశ్వవిద్యాలయానికి సమర్పించినది, 1990.

2. చెన్నారెడ్డి, జి. "భూషణం కథలు - పరిశీలన", ఎం.ఫిల్. పట్టం కోసం హైదరాబాదు విశ్వవిద్యాలయానికి సమర్పించబడి, 1992.

3. భుజంగరెడ్డి, బి. "సమకాలీన తెలుగు సాహిత్యంలో స్త్రీవాదం", ఎం.ఫిల్. పట్టం కోసం హైదరాబాదు విశ్వవిద్యాలయానికి సమర్పించబడి. 1991.

4. శ్రీదేవి, వి. "చలం మ్యూజింగ్స్ - శైలి పరిశీలన", ఎం.ఫిల్. పట్టం కోసం హైదరాబాదు విశ్వవిద్యా-లయానికి సమర్పించబడి, 1994.

5. శుభశ్రీ. "కృష్ణశాస్త్రి కృష్ణపక్షం - శబ్దశక్తి పరిశీలన",

ఎం.ఫిల్ పట్టం కోసం హైదరాబాదు విశ్వ

విద్యాలయానికి సమర్పించబడిన, 1993.

## ఆంగ్ల గ్రంథాలు

1. Hudson, William Henry. "An Introduction to the Study of Literature", Kalyani Publications, N.Delhi, 6th edn. 1975.

2. Murrey Middleton. "The Problem of Style", London, 1975. Sixth impression, First Edn. 1922.

3. Namboodripad, EMS. "Selected writings", National Book Agency, Calcutta, 1982.